

THE LARGEST CIRCULATED TELUGU WEEKLY
స్వాతి
ESTABLISHED 1984
₹ 20
13.4.2018
సపరివార పత్రిక
పిచ్చమ్మకి అన్నీ భయాలే
SMYFRIENDS.COM



GRT
JEWELLERS
Since 1964
అక్షయ త్రితియ
సెలెబ్రేషన్స్
పవిత్రమైన రోజు సందర్భంగా
వెలకట్టలేని ఆభరణాలు
బంగారు ఆభరణాల కొనుగోలుపై
ప్రతి గ్రాముకు* తగ్గింపు ₹50
వజ్రాలు మరియు అనకట వజ్రాలపై
15% తగ్గింపు*
సొలిటలీస వజ్రాలపై ఆఫర్ వర్తించదు
బంగారు నాణాలకు వేస్టేజ్ లేదు (VA)
వెండి గొలుసులకు మజూరీ లేదు (ప్రత్యేక రకాలు కానివి)
మీ జ్యువెలరీని ముందుగానే బుక్ చేసుకోండి, బంగారం ధరల హెచ్చు తగ్గుల నుండి సురక్షితంగా ఉండండి.
అక్షయ త్రితియ రోజున (18 ఏప్రిల్)ధరలు తగ్గితే, ఆ వ్యత్యాసపు సొమ్ముని మీకు తిరిగి ఇచ్చేయబడుతుంది.
10% off*
అద్భుతమైన డిజైన్.
ఆశ్చర్యకరమైన ధరలో.
అమూల్యమైన వజ్రాల నెక్లెస్ ధర కేవలం
₹99,900*
GUNTUR
BRODIPET
Ph: 0863-221 1515
TIRUPATHI
PRAKASAM ROAD
Ph: 0877-228 1515
VISAKHAPATNAM
SAMPATH VINAYAGA TEMPLE ROAD
Ph: 0891-253 1515
GAJUWAKA
Ph: 0891-257 1515
HYDERABAD
CHANDA NAGAR
Ph: 040-4020 1515
KUKATPALLY
Ph: 040-4025 1515
SOMAJIGUDA
Ph: 040-2333 1515
Tamil Nadu | Puducherry | Karnataka
Dubai | Singapore
Shop online at: www.oriana.com | mail@grtjewels.com



అక్వాఫ్రెష్ కూల్‌తో
వేడిని జయించండి!
ఆక్వాఫ్రెష్ కూల్ వేయక ముందు పైకప్పు (50.2°C)
ఆక్వాఫ్రెష్ కూల్ వేసిన పైకప్పు (39.2°C)
AquaFresh Cool
మీ ఇంటి పైకప్పుని అక్వాఫ్రెష్ కూల్‌తో పెయింట్ చేసి
మీ ఇంట్లో వేడిని తగ్గించుకోండి.
For enquires send SMS to
+91 98166 68822
AquaFresh
NO ORDINARY PAINT
MRF CORP. LIMITED : Regd. & HO: Tarapore Towers,
V Floor, 826, Anna Salai, Chennai - 600 002.
P: 044-2852 1033, 2855 0297, 2855 0298
F: 044-2852 0912 | E: vapocure.ho@mrfmail.com
ZONAL OFFICES : Chennai: 044-2861 0022 / 0044 / 0066
DEPOT : Hyderabad: 040-6535 3366, 73387 37572
Vijayawada : 0866-2474393
www.mrfpaints.com
MRF Vapocure Paints
FIFTH ESTATE : 9067

THE LARGEST CIRCULATED TELUGU WEEKLY

స్వాతి

సపరివార పత్రిక

FOUNDER PROPRIETOR EDITOR : VEMURI BALARAM

మంచి చెయ్యండి

పరిత్యాగం మన జీవితాల్లో ఓ భాగం కావాలి. ప్రతి ఏటా పది కొత్తబట్టలు కొనుక్కోవడానికి మీరు అలవాటుపడివుంటే, ఈ ఏడాది ఒకటి తక్కువగాను, వచ్చే ఏడాది రెండు తక్కువగాను కొనుక్కోండి.

అలా క్రమక్రమంగా మీ బట్టల సంఖ్య తగ్గించుకుంటూ వుంటారు. మీకు నిజంగా అవసరమైనవాటి కన్నా ఎక్కువ లేకుండా చేసుకుంటారు. ఈ విధంగా చేయడం వల్ల పదిమంది ఆదాచేసే సొమ్ము ఒక నిరుపేదకుగాని, వికలాంగుడికిగాని ఒక ఇల్లు కట్టించి ఇవ్వడానికి సరిపోతుంది.

మీ నిస్వార్థతనూ, ధార్మిక జీవనమార్గాన్నీ ఇతరులు గమనించినప్పుడు వాళ్ళు కూడా మారతారు. విలాసవస్తువుల ఖర్చులు తగ్గించండి.బట్టల ఖర్చులే కాదు, ప్రతి ఒక్క ఇతర ఖర్చుకూడా.

దానివల్ల మీరు ఆదా చేసే సొమ్మును ధార్మిక ప్రయోజనాలకు ఖర్చుపెట్టండి. మీ రాబడిలోంచి, ఇతరులకు సహాయం చెయ్యడం కోసం కొంతభాగం కేటాయించి పెట్టండి. ఆ సొమ్ము అవసరంలోవున్న వాళ్ళకు నేరుగా ఇవ్వడం సాధ్యం కాకపోతే,ధార్మిక కార్య కలాపాలను నిర్వహిస్తున్న ఏదైనా ఒక ఆశ్రమానికి కాని, ఆధ్యాత్మిక సంస్థకుగాని ఇవ్వవచ్చు.

అర్పణకోసం ఒక వ్యక్తి ఒక పువ్వు కోశాడంటే దాని అందాన్నీ, సువాసనను చూసి మొదట ఆనందించేవాడు అతడే. అలాగే, మన నిస్వార్థచర్యలు మనలోని ఆత్మను జాగృతం చేస్తాయి.

ప్రతిరోజూ కనీసం ఒక గంటసేపు ఇతరులకు సేవచెయ్యడానికి వినియోగించండి.

మీకు టైము లేకపోతే, కనీసం వారానికి కొన్ని గంటల సమయాన్నయినా ఇతరుల కోసం ఏదో ఒక మంచి పనికి వినియోగించండి.

మంచి ఆలోచనలతో నిండిన మన శ్వాస ఇతరులకు ప్రకృతికంతటికీ మేలు కలిగిస్తుంది.

-శ్రీ మాతా అమృతానందమయిదేవి



పాఠక దేవుళ్ళకు నమస్కారం

ఎడిటర్

వేమూరి బలరామ్

ESTABLISHED 1984 | సంపుటి 34 | 13.4.2018 | సంచిక 41

అనిల్ బిల్డింగ్స్ సూర్యారావుపేట పోస్ట్ బాక్స్ 339 విజయవాడ 520 002

Work produces virtue, and virtue honour

ముఖచిత్రం : పూజా హెగ్డె

చందాను www.swatipublications.com వెబ్‌సైట్ ద్వారా చెల్లించవచ్చు
E-mail: advtswati@gmail.com swativja@eth.net

విడిప్రతి ₹20 12 నెలలకు ₹1076
విదేశాలకు సంవత్సర చందా (ఎయిర్ మెయిల్) ₹6666 (100 డాలర్లు)

Editor : VEMURI BALARAM Swati Publications Anil Buildings Suryaraopet Vijayawada 520 002 Printed and Published by the owner VEMURI BALARAM
Printed at Anil Swati Press Autonagar Vijayawada Cover at Kala Jyothi Process Pvt.Ltd., Hyderabad
Tel.: (0866) 243 1862 243 4017 Advt. 243 1233 Mktg. 243 3938 Fax: 0866-243 0433

అత్యధిక సర్క్యులేషన్‌గల ఏకైక తెలుగు వారపత్రిక



30.3.2018

బాపు బొమ్మలతో శ్రీరామనవమి ఫీచర్ రామభక్తులందరికీ అమందానందం కలిగించింది.

మార్గదర్శక సూత్రాలు ఉపయుక్తంగా ఉండి ఆలోచింపజేశాయి.

'వేడెక్కిన ఆంధ్ర రాజకీయం'లో కీలకాంశాల వివరణ చాలాబాగుంది.

కొత్త సీరియల్ 'వేట' సస్పెన్స్‌తో చక్కగా సాగుతోంది.

అలాగే 'హృదయం ఎక్కడున్నదీ...', 'సామ్రాట్ సముద్ర గుప్త' సీరియల్స్ పోటీపడి రంజింపజేస్తున్నాయి.

కథలు, ఫీచర్ల ప్రత్యేకత నిలుపుకుంటూ ఆకట్టుకుంటున్నాయి.

'మష్రూమ్స్‌లో పోషకాలు' ఆరోగ్య కారకాల గురించి తెలుసుకున్నాం.

కె.వింధ్యరాణి కాకినాడ

'వేట' సీరియల్ ఆసక్తిని కల్గిస్తూ విడువకుండా చదవాలనే ఉత్సుకతని మాలో ఎక్కువగా కలిగిస్తోంది.

'మనిషిలో మనిషి', 'హృదయం ఎక్కడున్నదీ...', 'సామ్రాట్ సముద్ర గుప్త' సీరియల్స్ అన్నీ ఇంట్రెస్టింగ్‌గా సాగుతున్నాయి. 'అనిల్' శీర్షిక మమ్మల్ని బాగా ఆకట్టుకుంది.

కె.శివానందరావు కర్నూలు

'మనిషిలో మనిషి' సీరియల్ చాలా ఆసక్తికరంగా సాగుతోంది.

'నేనెవరో తెలుసా!' శీర్షిక బాగుంది.

'చిలిపి' శీర్షిక బాగుంది.

'అనిల్' శీర్షికలోని వివిధ దేశాల్లోని వివిధ ప్రాంతాలు బాగుంటున్నాయి.

'B హ్యాపీ' శీర్షిక చాలా బాగుంది.

విన్నా ఖమ్మం

ఇతరులకు సహాయపడుతూ నిస్వార్థంగా సేవచేసేవాణ్ణి దాసుడు అంటారు అని 'శ్రీరామనవమి' స్పెషల్ ఫీచర్‌లో రచయితగారి విశ్లేషణలో తెలుసుకున్నాం.

శారీరక వ్యాయామం క్రమంతప్పకుండా చేస్తూ, ఆహారపు అలవాట్లను మార్చుకోవటంద్వారా రక్తపోటును తగ్గించుకోవచ్చని 'పోటు ఎక్కువ' వ్యాసంలో డా॥ జె.శ్రీమన్నారాయణ గారు చక్కగా తెలియజేశారు.

నేటితరం అమ్మాయిల మనోభావాలను చక్కగా వివరించింది 'ఈ తరం అమ్మాయిలు' ఆర్టికల్.

'విలువలు' కథ చాలా బాగుంది.

వచ్చేవారం స్పెషల్
మెదడు చెప్పేమాట

సీరియల్స్ 'మనిషిలో మనిషి', 'హృదయం ఎక్కడున్నదీ...', 'సామ్రాట్ సముద్రగుప్త', 'వేట'వారంవారం ఆసక్తికరంగా చదివిస్తున్నాయి.

జి.వి.మురళీమోహన్‌రావు కోటరామచంద్రపురం

శ్రీరామనవమి సందర్భంగా శ్రీమద్రామాయణం మనకు నిత్యజీవితంలో ప్రతిక్షణమూ మార్గదర్శకంగా నిలుస్తుందనీ, స్త్రీని వివాహం చేసుకోవడం లేదా ఆ మోహానికి గురికావడం ద్వారా పురుషుడు దుఃఖానికి లోనవుతారని సోదాహరణంగా తెలిపారు.

రామాయణం మనకు ఎలా మార్గదర్శకమో సవివరంగా తెలిపారు.

ఎస్.శ్రీనివాసరాజు వనస్థలిపురం

ఇది మంచి సమయం



5.4.2018 నుండి 11.4.2018 వరకు శ్రీ విలంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంతఋతువు, చైత్రమాసం, కృష్ణపక్షం.

5.4.2018 గురువారం
తిథి: పంచమి సా. 7.01 వరకు
నక్షత్రం: అనూరాధ ప.9.19 వరకు
వర్జ్యం: మ. 3.29-5.15 వరకు
దుర్ముహూర్తం : ప. 10.03-10.52 వరకు. మ. 2.59-3.48 వరకు
రాహుకాలం: మ.1.38-3.09 వరకు
మంచి సమయం : ఉ. 6.00-6.20 వరకు
సూర్యోదయం: 5.57కి
సూర్యాస్తమయం: 6.15కి

6.4.2018 శుక్రవారం
తిథి: షష్ఠి రా. 9.04 వరకు
నక్షత్రం: జ్యేష్ఠ ప. 11.42 వరకు
వర్జ్యం: రా. 8.39-10.27 వరకు
దుర్ముహూర్తం: ప.8.24 నుండి 9.13 వరకు. మ. 12.30-1.19 వరకు
రాహుకాలం: ప.10.34-12.05 వరకు
మంచి సమయం: ఉ. 5.10-5.40 వరకు. మ. 2.45-3.20 వరకు
సూర్యోదయం: 5.56కి
సూర్యాస్తమయం: 6.15కి

7.4.2018 శనివారం
తిథి: సప్తమి రా. 11.30 వరకు
నక్షత్రం: మూల మ. 2.33 వరకు
వర్జ్యం: మ. 12.45-2.33 వరకు. రా. 1.23-3.11 వరకు
దుర్ముహూర్తం: ఉ. 5.55-7.34 వరకు
రాహుకాలం: ప. 9.01-10.33 వరకు
మంచి సమయం:ఉ.7.50-8.05 వరకు
సూర్యోదయం: 5.55కి
సూర్యాస్తమయం: 6.15కి

8.4.2018 ఆదివారం
తిథి: అష్టమి రా. 2.05 వరకు
నక్షత్రం:పూర్వాషాఢ సా.5.36 వరకు
వర్జ్యం: రా. 2.37-4.25 వరకు
దుర్ముహూర్తం: సా.4.36-5.25 వరకు
రాహుకాలం: సా.4.42-6.14 వరకు
మంచి సమయం: మ. 2.30-4.30 వరకు
సూర్యోదయం: 5.54కి
సూర్యాస్తమయం: 6.15కి

9.4.2018 సోమవారం
తిథి: నవమి తె. 4.34 వరకు
నక్షత్రం:ఉత్తరాషాఢ రా. 8.39 వరకు
వర్జ్యం: రా. 1.07-2.54 వరకు
దుర్ముహూర్తం : మ. 12.31 నుండి 1.20 వరకు.మ. 2.58-3.47 వరకు
రాహుకాలం: ఉ. 7.32-9.04 వరకు
మంచి సమయం: ఉ. 6.20-8.00 వరకు
సూర్యోదయం: 5.53కి
సూర్యాస్తమయం: 6.15కి

10.4.2018 మంగళవారం
తిథి: దశమి పూర్తి
నక్షత్రం: శ్రవణం రా. 11.24 వరకు
వర్జ్యం : రా. 3.47-5.32 వరకు
దుర్ముహూర్తం: ప.8.26-9.15 వరకు రా.10.57-11.46 వరకు
రాహుకాలం: మ. 3.10-4.41 వరకు
మంచి సమయం: మ. 2.55-4.10 వరకు
సూర్యోదయం: 5.53కి
సూర్యాస్తమయం: 6.16కి

11.4.2018 బుధవారం
తిథి : దశమి ఉ. 6.41 వరకు
నక్షత్రం: ధనిష్ఠ రా. 1.40 వరకు
వర్జ్యం: లేదు
దుర్ముహూర్తం : ప. 11.42 నుండి 12.31 వరకు
రాహుకాలం: మ.12.06-1.38 వరకు
మంచి సమయం: ఉ. 7.00-7.45 వరకు. మ. 2.15-4.15 వరకు
సూర్యోదయం: 5.52కి
సూర్యాస్తమయం: 6.16కి

* మీకు ఉపయోగపడేవి చాలా ఉన్నాయి.



ప్రపంచ నవీన వింతలు

డాక్టరు కోడెల శివప్రసాదరావు కుటుంబం

ప్రాంతం దక్షిణ అమెరికా

ప్రపంచంలో ఎన్నో వింతలు. జాగ్రఫీ క్లాస్‌లో టీచర్ ఆ యాదేశాలలోని విశేషాలు చెప్పగానే వాటిని ఇంటిదగ్గర అట్లాస్‌లో వెతికి చూసేవాడిని. అప్పుడు నాకు ఒకటే సందేహం-

ఆ వింతలు, విశేషాలలో ఏ కొన్ని అయినా నేను ఒక్కసారైనా చూడగలనా! అని. ఇక టెలివిజన్ ఛానల్స్‌లో ఆ యా ప్రాంతాలప్రజలు, ఒకనాటి, నేటి సంస్కృతి, నిర్మాణాలు ఆశ్చర్యం కలిగించేవి.

వాటిని చూడాలన్న నా కుతూహలాన్ని ఒకరోజు మాటల్లో మా తాతగారితో(డా॥ కోడెల శివప్రసాదరావు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్) పంచుకున్నాను.

నా ఆసక్తిని గమనించిన తాత గారు నన్ను దక్షిణ అమెరికా ఖండానికి తీసుకువెళతాను అని చెప్పగానే సంతోషంతో పొంగిపోయాను.ఏదేశం వెళతాము, అక్కడ చూడదగిన ప్రదేశాలు ఏవి అని వెతుకుతున్న నాకు, ఎదురుచూస్తున్న డిశంబర్ 5వ తేదీ రానేవచ్చింది.

ఉత్సాహంగా తాతగారి చెయ్యి పట్టుకుని హైదరాబాద్ విమానాశ్రయానికి చేరాను.దుబాయ్‌వరకు ఒక విమానం, అక్కడనుండి మరో విమానంలో దక్షిణ అమెరికాకి బయలుదేరాం. మా తొలి మజిలీ బ్రెజిల్.



కోడెల గౌతమ్

ప్రపంచంలో విస్తీర్ణపరంగా ఐదవ స్థానం, జనాభాపరంగా ఆరవస్థానం బ్రెజిల్‌ది. ప్రపంచంలోని పెద్ద నదులలో ఒకటైన ఎమెజాన్‌నది, దానిలో నివసించే పెద్ద పాము అనకొండ గుర్తుకువచ్చాయి. కాఫీ ఉత్పత్తి, ఎగుమతుల్లోనూ నెంబర్‌ఒన్.

ఆర్థికంగా అతివేగంగా ఎదుగుతున్నది. కాబోయే అగ్రరాజ్యం. అలా బ్రెజిల్ గురించి ఆలోచిస్తూండగానే రియో నగరంలో దిగబోతున్నామన్న ప్రకటన వచ్చింది. సాయంత్రం వేళ రియోలో విమానం దిగి, ప్రయాణపు అలసటతో ఆ రాత్రి హాయిగా నిద్రపోయాను. మరుసటిరోజు నుండి చూడబోయే విశేషాలు అలా కలలలో వెంటాడుతూనేవున్నాయి ఆ రాత్రి.

ఉదయం రియోనుండి గంటన్నర విమాన ప్రయాణం తర్వాత అర్జంటీనా, బ్రెజిల్ దేశపు సరిహద్దుల్లో వున్న ఇగౌజు జలపాతం చూసేందుకు వెళ్ళాము. ఆ జలపాతం ప్రకృతిమాత సృష్టించిన ఒక మహా వింత. ప్రపంచంలోని అత్యంత వెడల్పైన జలపాతం ఇగౌజు. ఎటుచూసినా నీరు జాలువారటమే. మొత్తం 73 జలపాతాల సమహారం అది.

మధ్యలో నిలబడి చుట్టూ కొండల మీదనుండి దుమికే జలపాతాలను చూసేందుకు సౌకర్యం కల్పించారు. ఒకచోట ఒక మోస్తరు ధారగా, మరోచోట అతిపెద్ద జలపాతంగా రూపుదిద్దుకున్న ఇగౌజు పాలధారలు కురుస్తున్నట్టుగా వుంది. నీరెండ జలపాతంమీద పడినప్పుడు వింత వింత రంగులలో మరింత అందంగా కనిపించింది.


మరుసటి రోజు బ్రెజిల్‌లోని అతిపెద్ద నగరమైన రియోడిజనెరోని చూశాను. భూగోళాన్ని రక్షించేందుకు కొత్త ఆలోచనలతో ప్రపంచ దేశాధినేతలు ధరిత్రి సదస్సును నిర్వహించిన నగరం ఇది. రెండేళ్ళక్రితం ఒలింపిక్స్‌కి ఆతిథ్యం ఇచ్చిన నగరం ఇది. పర్వతాలు, పచ్చని అడవులు, అందమైన బీచ్‌లు, ఒంపులు తిరిగిన వీధులు.

సంవత్సరం పొడవునా పర్యాటకులు అధికసంఖ్యలో వచ్చేచోటు అది. జపాన్ ముఖాలు ఎక్కువగా కనిపించాయి. వతే వారంతా స్థానికులేనట. జపాన్‌కి ఆవల జపాన్‌జాతీయులు అధిక సంఖ్యలో నివాసముంటున్న దేశం బ్రెజిల్ అని ఆ తర్వాత తెలిసింది.

రియోనగరపు ప్రత్యేక ఆకర్షణ కారకోవాడా కొండపై వున్న క్రీస్తు ది రిడీమర్ విగ్రహం. ప్రపంచపు నవీన వింతలలో ఒకటి ఆ క్రీస్తు విగ్రహం.

ఎనిమిది మీటర్ల ఎత్తైన పీఠంమీద నిలబడిన ఆ విగ్రహం ఎత్తు 22 మీటర్లు. ప్రజలందరినీ అక్కున చేర్చుకునే శాంతిదూత క్రీస్తురూపం చేతులు చాచి పిలుస్తున్నట్టుగా అనిపించింది.

23 మీటర్ల వెడల్పున చాచిన చేతులు అవి. ఆ విగ్రహం చూడగానే భక్తితో నమస్కరించాను.



రియోలోని గుణబారాబే ముఖద్వారంలో వున్న ఒక కొండరూపం ప్రత్యేకంగా కనిపిస్తుంది. దీనిని సుగర్‌లోఫ్ కొండ అంటారు. అతిపెద్ద నౌకాశ్రయంని ఆనుకుని 396 మీటర్ల ఎత్తున నిలిచిన ఆ కొండ పూర్తిగా గ్రానైట్ కొండ.

పంచదార కుప్పపోస్తే ఏ రూపంలో వుంటుందో ఆ రూపంలో వున్నందున ఆ పేరు వచ్చింది. ఈ ఏకశిల కొండ చేరేందుకున్న కేబుల్ కార్ ప్రయాణం మరపురాని అనుభవం. బ్రెజిల్ ఫుట్‌బాల్ క్రీడకు పెట్టింది పేరు.ఎక్కడ చూసినా ఫుట్‌బాల్ గ్రౌండ్స్. వయసును మరచిపోయి అందరూ ఎంతో ఉత్సాహంగా ఫుట్ బాల్ ఆడుతున్నారు.

ప్రపంచంలోని అతిపెద్ద ఫుట్‌బాల్ స్టేడియం అయిన మరకానా స్టేడియం. దాదాపు లక్షమంది అభిమానులు ఒక్కసారిగా కూర్చుని ఆటను తిలకించగలిగిన సౌకర్యాలు ఉన్నాయి. రియో నుండి నాలుగు గంటల విమానయానం తర్వాత మా రెండవ మజిలీ అయిన పెరూ చేరాం. ప్రపంచమంతా నేడు ఎంతో ఇష్టంగా తినే బంగాళాదుంపకు పుట్టిల్లు పెరూ.

పెరూదేశానికి రాజధాని లిమా. కాని ఆ దేశ చారిత్రక రాజధాని కస్కు. ఏండెస్ పర్వతశ్రేణులలోని ఉరుముంబా లోయ దగ్గరున్నది కస్కు.

దీని నిర్మాణం వెనుక అక్కడి ప్రజలు పురాణగాథలను చెపుతారు. ఇది సూర్య భగవానుడు ఎంపికచేసి నివాసముండమని నాడు చెప్పాడట.



రియోనగరంలోని కారకోవాడా కొండపై వున్న క్రీస్తు ది రిడీమర్ విగ్రహం

ఆ తర్వాతి కాలంలో 'ఇంకా' సామ్రాజ్యపు రాజధాని అయింది. ప్రపంచ వారసత్వసంపదగా యునెస్కో ప్రకటించింది కస్కుని.

కస్కు తర్వాత చూడదగినది మచుపిచ్చు. ఇది సముద్రమట్టానికి 2,430 మీటర్ల ఎత్తున్న, పవిత్ర లోయకు పైన పర్వతప్రాంతంలో వున్నది.

ఇది ఒకనాటి ఇంకాస్ పాలకుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన నగరం. యునెస్కో ప్రపంచ వారసత్వసంపదగా ప్రకటించిన మచుపిచ్చు నవీన ఏడు వింతలలో ఒకటిగా ఇంటర్నెట్ పోలింగ్‌లో ఎన్నికైంది. లిమా నుండి మూడు గంటల విమానయానం తర్వాత మా మూడవ మజిలీ అయిన చిలీ దేశం చేరాం.

చిలీనిచూస్తే ఆంధ్రప్రదేశ్ గుర్తుకొచ్చింది.సన్నని సముద్రతీర భూభాగం. మనకు తూర్పుకనుమలు వున్నట్టు వారికి ఏండెస్ పర్వతశ్రేణి వుంది. ఆర్థికంగా సముద్రతీరాన్ని, పర్వతాలలోని ఖనిజసంపదను ఆధారం చేసుకుని ఆర్థికశక్తిగా ఎదిగినదేశం చిలీ.

ఇంకాస్ సంస్కృతిలో విలసిల్లినప్రాంతం. స్పానిష్ కాలనీగా ఆ తర్వాత మారింది. నవీనకాలంలో శాంటియాగో రాజధానిగా సుస్థిర పరిపాలన సాగుతున్నటువంటి ప్రదేశం.

విశేషమైన ఖనిజసంపద చిలీ సొత్తు. దానిద్వారానే వారి ఆర్థికవ్యవస్థ నడుస్తున్నది.

ప్రపంచంలో ఉత్పత్తి అయ్యే కాపర్‌లో మూడవ వంతు వరకు చిలినుండే వస్తుంది. చిలీ వాతావరణం, ప్రశాంతత సహజంగా కవిత్వం తెస్తుంది అంటారు. అందుకే చిలీదేశాన్ని కవులదేశమని పిలుస్తారు.

గాబ్రియల్ మిస్ట్రల్, పాబ్లో నెరుడాలు సాహిత్యంలో నోబెల్ బహుమతి గెలుచుకున్నవారు.

చిలీలోని ఒక ప్రాంతంలోనే పలువురు కవులు పుట్టటంకూడా ఒక ప్రత్యేకత. మా మూడు దేశాల పర్యటనలో భారతదేశ దౌత్యకార్యాలయాల సిబ్బంది అందించిన సహకారం వుంది.

అందులో కొందరు తెలుగు అధికారులున్నారు. సుదూర ప్రాంతంలో సాటి తెలుగువారిని చూసి, వారితో మాట్లాడే అవకాశం రావటం ఆనందం కలిగించింది. వారంరోజుల తర్వాత తిరిగి హైదరాబాద్ చేరుతున్నప్పుడు లెక్క చూస్తే నేను విమానయానంలోనే 72 గంటలు, అంటే మూడురోజులు గడిపానని అర్థమైంది. ఎంత పెద్దది ఈ ప్రపంచం.

ఒక మూల నుండి మరోచోటుకు ఎంత దూరం ఉంది. అయినా ఆ వింతలు, విశేషాలు చూడటానికి ఆ మాత్రం ప్రయాణం చెయ్యాల్సిందే కదా!

ప్రపంచంలోని అతిపెద్ద ఫుట్‌బాల్ స్టేడియం అయిన మరకానా



అనిల్

Nature draws more than ten oxen

వయస్సుకు తగినట్లు

ఆరేడేళ్ళ వయస్సుగల పిల్లలు తోటివారు ఏంచేస్తే అది తామూ చేయడం, వాళ్ళు ఏదైనా చెప్తే రెండో ఆలోచన లేకుండా అనుకరించడంవంటివి చేస్తుంటారు.

ఈ విషయంలో పిల్లలకు సరైన అవగాహన కల్పించాలి. ముఖ్యంగా ఇతర పిల్లలు చెప్పారని తాము చేసే ధోరణి సబబుకాదన్న సంగతిని వారి కర్థమయ్యేలా వివరిస్తుండాలి.

తనకు ఇష్టంలేని, నచ్చని పనిని తోటివారు చెప్పినప్పుడు మొహమాటంగానో, బలవంతంగానో చేసేస్తుంటారు. ఇది పిల్లల సహజ నైజం. ఇటువంటి ధోరణిని పరిస్థితులపట్ల అవగాహన కల్పిస్తూ నెమ్మదిగా మాన్పించాలి.

ఆ అద్దం ఎందుకు?

కారు, లారీ, బస్సువంటి వాహనాలకు కుడివైపున పల్చని అద్దం అమరుస్తారు. దీనిని 'రియర్ వ్యూ మిర్రర్' అంటాం. వాహనాలను నడిపేవారు ప్రతిసారి కూడా వెనక్కి తిరిగి చూడడం ఇబ్బంది, సాధ్యపడదు.

ఈ అద్దంద్వారా వెనుక వచ్చే వాహనాలను గుర్తిస్తారు. ఈ అద్దానికి కుంభాకార దర్పణం వాడతారు.

దీని ఉపరితలం పైకి బాగా ఉబ్బెత్తుగా ఉండడంవలన వివిధ కోణాల నుంచి ఎక్కువ కాంతికిరణాలు పడుతుంటాయి. అద్దం ఎంత చిన్నదే అయినప్పటికీ ఎక్కువ ప్రదేశాలనుంచి కిరణాలను గ్రహించడంవల్ల చాలా దూరం వరకు స్పష్టంగా కనిపిస్తుంటుంది.

దూరంగా వెనుకగల వాహనాలను చూసే వీలు చిక్కుతుంది.

ఆరోగ్యం

అనేకమంది పిల్లల్లో ఆస్తమావంటి సమస్యలు ఉంటుంటాయి. ఇందుకు కారణం నగరాల్లోని వాహన కాలుష్యమేనంటున్నారు నిపుణులు.

వాహనాల నుంచి వెలువడే వివిధ వాయువుల్లో ముఖ్యంగా నైట్రోజన్ ఆక్సైడ్ ప్రభావంవల్ల చిన్నారులు ఉబ్బసంవంటి సమస్యలకు గురవుతున్నారని ఇంగ్లండ్ శాస్త్రవేత్తలు తమ అధ్యయనాల్లో గుర్తించారు.

పిల్లలను వీలయినంతవరకు ఈ వాహన కాలుష్యం నుంచి పరిరక్షించాలని వారు సిఫార్సు చేశారు.



అధిక శక్తి

పిల్లలకు చదువుకోవడం, రాయడమంటే తెలియకుండానే చాలా శక్తి ఖర్చయిపోతుంది. చదువుకోవడంతోనే కాకుండా, అందుకు సంబంధించిన ఒత్తిడి, ఆందోళన ప్రభావం వారిపై ఉంటుంది. నిద్ర కూడా తగ్గిపోతుంటుంది. కనుక చదువుకునే పిల్లలకు ఎక్కువ శక్తి కావాలి.

వారిలోని ఒత్తిడి, ఆందోళనలను తగ్గించే విధముగా ఆత్మస్థయిర్యాన్ని ఇవ్వడంతోపాటు చక్కని పోషకాలతో కూడిన ఆహారపానీయాల్ని ఇస్తుండాలి. ఆందోళన ఉన్నప్పుడు పిల్లలు ఘన పదార్థాలు సరిగ్గా తినలేకపోతుంటారు. అటువంటప్పుడు వారికి ద్రవపదార్థాలనే ఎక్కువగా ఇస్తుండాలి.

పండ్లు, పండ్లరసాలు, మజ్జిగ, పాలువంటివి మంచి పానీయాలు.

తీపి పదార్థాలు అతిగా తినడం మంచిదికాదు కాని, వీటిలో మెదడుకు చురుకు దనాన్ని పెంచే శక్తి ఉంటుంది కాబట్టి, రోజుకు ఒకటి, రెండు స్వీట్లు ఇవ్వడం మంచిదే.

ఆందోళన కలిగించవద్దు

కారణాలు ఏవైనా కాని, ఈ రోజులలో ఆడపిల్లలు చాలా త్వరితంగా అంటే పదీ, పన్నెండేళ్ళ మధ్యలోనే రజస్వల అవుతున్నారు.

అంటే వారా సమయానికి ఏ ఐదారు తరగతుల్లోనే ఉంటుంటారు. రుతుక్రమం మొదలయ్యాక వారు ఆ సమయంలో చేయాల్సిన, చేయకూడని పనుల జాబితా విప్పి, వారిని మరింత కంగారు పెడుతుంటారు.

ఇది శారీరక సహజ ప్రక్రియ. ఆ సమయంలో పిల్లలు ఆటలు ఆడకూడదని కట్టడి చేయడంవల్ల భయపడిపోతారు. నిజానికి సరయిన మంచి శానిటరీ ప్రత్యామ్నాయాలు ఉన్నప్పుడు వారు సౌకర్యంగా ఫీలవుతున్నప్పుడు రొటీన్‌పట్ల ఎటువంటి ఆంక్షలూ విధించాల్సిన అవసరం లేదు.

రుతుక్రమంలో ఆటలు ఆడకూడదన్న నిబంధన ఏ పుస్తకంలోనూ లేదు. ఒకవేళ శారీరకంగా నొప్పులున్నప్పుడు అలసటకు గురికాకుండా విశ్రాంతి తీసుకోవాల్సివుంటుంది మినహా మరేమీ లేదు. అనవసరమైన అపోహలతో ఈ వయస్సు పిల్లలను మరింత గందరగోళానికి గురిచెయ్యకూడదు.

బొమ్మల పజిల్

ఈ పదాల్లో మిస్సయిన తొలి అక్షరాలను పూరించండి.

	Igloo		_sland
	_ouse		_ouse
	_ce cream		_omato
	_uice		_umpkin
	_otdog		_enguin

పేలు బాధిస్తున్నాయా?

పిల్లల తలలో పేలు పడడం అనేది సర్వసాధారణమయిన విషయం.

ఈ పేలవల్ల దురదతో ఇబ్బందిపడుతుంటారు. వీటిని తొలగించుకోవడానికి ప్రత్యేక షాంపూలు వాడుతున్నా, కొన్ని ఇంట్లో పాటించగల చిట్కాలతో వాటిని తొలగించుకోవచ్చును.

పేలు, ఈర్పులను తొలగించడానికి ఉద్దేశించిన దువ్వెనలు మార్కెట్‌లో లభిస్తాయి. ప్రత్యేకంగా తయారుచేయబడిన వీటితో రోజూ దువ్వుకుంటే పేలు రాలిపోతాయి.

వేపనూనెను నేరుగా మాడుకు పట్టించి 15-20 నిమిషాలు ఆగి వాష్ చేసుకుంటే పేలుచచ్చి రాలిపోతాయి.

హెన్నా పేస్ట్ అప్లయ్‌చేసి కొద్దిసేపాగి శుభ్రంగా వాష్ చేసుకోవాలి.

దీనిలోని గాఢమైన వాసనకు పేలు స్పృహ తప్పుతాయి. ఆ సమయంలో దువ్వెనతో దువ్వి పేలను సులువుగా తొలగించుకోవచ్చును.

ఆయుర్వేద దుకాణాల్లో లభించే 'విదాంగ' పొడిని కొబ్బరినూనెతో కలిపి మాడుకు అప్లయ్‌చేసి వాష్‌చేసుకోవాలి. ఈ విధంగా వారంలో ఒకటి రెండు సార్లు చేయడంవలన తలలో పేలు పూర్తిగా తొలగిపోతాయి.

ఉసిరి రసం, గుడ్డులోని తెల్లసొన, భృంగరాజ్ కలిపి క్రమంతప్పకుండా రాస్తున్నా ఫలితం ఉంటుంది.



ఒక చిన్నమాట

అతి చిన్నప్రశ్న, అయితే కష్టమైన ప్రశ్న ఏది అంటే మనం ఏమి జవాబు చెపుతాం? మన జీవితానుభవాలనుబట్టి, మన అవగాహననుబట్టి, మన దృక్పథాన్నిబట్టి ఏదో ఒక ప్రశ్న తోచక మానదు. తర్వాత అది కష్టమైనదో, సులభమైనదో చెపుతాం. ఆత్మవిశ్వాసం, ధైర్యం, సాహసం ఉన్నవాళ్ళు "మాకు ఏ ప్రశ్నా కష్టం కాదు" అని కూడా చెప్పవచ్చు..

కాని వేదాంతంలో, దర్శనశాస్త్రంలో, చివరకు తర్కంలో కూడా ఖచ్చితంగా సమాధానం దొరకని ప్రశ్న 'నేనెవరు?'. 'నేను' ఉన్నందునే ప్రపంచం ఉంది. 'నేను' లేకపోతే ప్రపంచమేమిటి, విశ్వమేమిటి. ఏదీ ఉండదు. ఇంత గంభీరమైన, జటిలమైన ప్రశ్నను మనం తేలిగ్గా తీసుకోవచ్చు.

ఆ విధంగా తేలిగ్గా తీసుకోటానికి మనకు సాయపడేవారు కోకొల్లలు. వారి నడక, మాటతీరు, వ్యవహరించే విధానం, చుట్టూ ఉన్న ప్రపంచాన్ని చూసే చూపు మనల్ని ఒకే ప్రశ్న అడుగుతుంది. 'నేనెవరో తెలుసా?' మనకు తెలియకపోతే మనం గొప్ప అజ్ఞానులమని అవతలి వ్యక్తి అనుకుంటాడు.

దీనికి సంబంధించిన ఒక జోక్ కూడా ప్రచారంలో ఉంది. మొదట ఇది అమెరికాలో ఒక విమానాశ్రయంలో జరిగినట్టు నమోదైనా ఆ తర్వాత ఒక 'టీ' ప్రచారానికి దీనిని ప్రకటనగా వాడుకున్నారు.

విమానాశ్రయంలో చెక్-ఇన్ కౌంటర్లో చాలామంది వరుసలో నిలబడి ఉంటారు. ఒకాయన అందరినీ దాటుకుని ముందుకు వెళ్తాడు. కౌంటరు దగ్గర ఉన్న మహిళ "మీరు వెళ్ళి క్యూలో నిలుచోండి" అని చెపుతుంది. "లేదు. నేను తొందరగా వెళ్ళాలి" అంటాడు.

"మీకు తొందరైనాసరే. వరుసలో నిలబడవలసిందే" అని ఆమె వినయంగా చెపుతుంది.

"ఏమనుకుంటున్నావు నువ్వు? నేనెవరో నీకు తెలుసా?" అని కాస్త కోపంగా అడుగుతాడు అతను. ఆ అమ్మాయి చిరునవ్వుతో మైకు దగ్గరకు వెళ్ళి అనౌన్స్ చేస్తుంది.

"దయచేసి వినండి. ఇక్కడున్న వ్యక్తికి తానెవరో తెలియటంలేదు. మీలో ఎవరైనా వచ్చి ఆయన జ్ఞాపకం చేసుకోటానికి సాయపడండి"

ఈ సంఘటన నవ్వు తెప్పించినా ఇటువంటి సందర్భాలు మనకు ఎన్నో ఎదురవుతుంటాయి.

'నేనెవరు?' అని మొదట్లో లేవనెత్తిన ప్రశ్న ఆత్మకు సంబంధించినది. ఈ ప్రశ్నను రమణ మహర్షి ప్రాచుర్యంలోకి తెచ్చారంటారు.

ఈ ప్రశ్న ప్రతి వ్యక్తీ తనకు తానుగా వేసుకోవాలన్నది రమణ మహర్షి అభిమతం. మనల్ని మనం లోతుగా తరచి చూసుకోవాలి. మనకే మనమెవరో తెలియకపోతే ఇక ఏ విషయం తెలుస్తుంది?

ఆధార్‌కార్డ్, ప్యాన్‌కార్డ్, ఓటర్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్ ఇవన్నీ మనకొక పేరు, చిరునామా ఇస్తాయి. 'నేను' అనేది ఒక పేరుకు, పదవికి, చిరునామాకు, బంధుత్వానికి పరిమితం కాదు.

'నేను'గా మనల్ని మనం గుర్తించుకుంటున్నవన్నీ పైపొరలు. అవన్నీ విడదీస్తే అంతరాళంలో దీపం మిణుక్కుమన్నట్టు సమాధానం దొరకవచ్చు. ఈ ప్రశ్నకు సమాధానం మీకే దొరుకుతుంది. మీరే వెతకాలి. కొన్ని సంస్థలు, మేధావుల సదస్సులు, సాహిత్య వేత్తల, కళాకారులసభలలో ప్రఖ్యాతవ్యక్తులను పిలిచి 'నేనెవరు?' అని సభాసదులకు చెప్పమంటారు.

ఎవరు చెప్పగలిగినా తమ ప్రారంభం, తమమీద ఇతరులప్రభావం, తమ అభీష్టాలు, చదువుకున్న, రాసిన, వెలిబుచ్చిన విషయాలవంటివి చెప్పి తాము తాముగా ఈ స్థానం ఎలా చేరుకున్నదీ చెప్పగలరు. కాని ఖచ్చితంగా 'నేనెవరు?' అనే ప్రశ్నకు సమాధానం చెప్పలేరు. ఆదిశంకరాచార్య అద్వైత సిద్ధాంతం మనకు 'నేనేబ్రహ్మను' అనే సూత్రం చెపుతుంది.



డాక్టర్ జె.భాగ్యలక్ష్మి
E-mail: jbhagyalakshmi43@yahoo.in

విశ్వమంతా వ్యాపించింది దేవుడే, చరాచరము, దృశ్యాదృశ్యాలు అన్నీ ఈశ్వరుడు గాక మరెవరూ లేరు, విశ్వంలో ఒక అంశమైన మనమూ ఈశ్వరాంశే అని తెలియజెపుతుంది.

ఇంత జ్ఞాని, సర్వం ఈశ్వరమయం అన్న మహానుభావుడు గంగానదికి వెళుతూ ఎదురైన చండాలుని (మురికి ఓడుతున్న వ్యక్తి అనుకుందాం), అతని కుక్కలను పక్కకు తొలగమంటాడు.

ఆ వ్యక్తి వేదాలు, ఉపనిషత్తులు ఆపోసన పట్టిన శంకరుని ఒక ప్రశ్న అడుగుతాడు.

"ఎవరిని పక్కకు తొలగమంటున్నారు? ఈ శరీరాన్నా? లేక శరీరం లోని ఆత్మనా? మీ శరీరం, నా శరీరం ఒకే పదార్థంతో తయారయ్యాయి.

కుండలు ఏ రూపంలో, ఏ పరిణామంలో ఉన్నా తయారయ్యేది మట్టితోనే. కాబట్టి అటువంటి శరీరం మరొక శరీరాన్ని దూరంగా ఉండమని అడగరాదు. రెండూ భ్రమలోని భాగాలే కదా!"

ఆ జ్ఞానోపదేశం చేసిన వ్యక్తి సాక్షాత్తూ ఈశ్వరుడేననే భావనతో, దాని ఫలితంగానే 'భజ గోవిందమ్' రూపొందిందంటారు.

"ఏకం శాస్త్రం దేవకీ పుత్రగీతం" అనే విశ్వమత గ్రంథమైన భగవద్గీతలో "సమస్త జగత్తునకు ఉత్పత్తి కారణమైనవాడను" అని శ్రీకృష్ణుడు చెపుతాడు.

"నేనీ జగత్తునంతను ఒక్క అంశంచేతనే వ్యాపించియున్నాను" అని వివరిస్తాడు. ఎల్లెడల సమభావంతో, సమస్త ప్రాణులకు హితం చేకూర్చటంలో

ఆసక్తి కలిగి నిర్వికారమైన, నిత్యమైన అక్షర బ్రహ్మను ధ్యానించటంలోనే పరమాత్మను పొందగలరని చెపుతారు. ఆ పరమాత్మ మరెక్కడో లేడు. అది మన చైతన్యమే. మన దైవభక్తి మన స్వాప్నికావస్థను (సబ్‌కాన్షియస్ మైండ్) తట్టిలేపటమే.

అందుకే అంటారు "ఖజానా నీ లోపలే ఉంది. నీ మనసులోని కోరికకు సమాధానం నీలోనే ఉంది" అన్ని యుగాలలో గొప్పవారు తమ అంతరచేతనలోని శక్తిని విడుదలచేయగలిగారు.

సాధనతో అది అందరికీ సాధ్యమే. ఇప్పుడు స్ఫూర్తిదాతలు ఎక్కువగా సబ్‌కాన్షియస్ మైండ్ గురించి మాట్లాడుతున్నారు.

2019కి రాహుల్‌గాంధీ రెడీనా!

అన్ని పార్టీలు 2019 లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. వచ్చే ఎన్నికలలో గెలిచి తిరిగి అధికారంలోకి వస్తామంటున్నది భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు అమిత్ షాలో కనిపిస్తున్న గెలుపు ధీమాతో రాజకీయ పరిశీలకులు ఏకీభవించకపోయినా అత్యధిక సీట్లు గెలుచుకున్న పార్టీగా అవతరిస్తుందని అంగీకరిస్తున్నారు.

భారతీయ జనతా పార్టీని అధికారంలోకి రాకుండా అడ్డుకుని తీరతామంటూ ప్రాంతీయ పార్టీలు గళం విప్పి చురుకుగా వ్యవహరిస్తున్నాయి.

కలకత్తా వేదికగా ఫెడరల్ ఫ్రంట్ పురుడు పోసుకున్న వారం తిరగకుండానే ఢిల్లీకి చేరామన్నారు ప్రాంతీయ పార్టీల నేతలు.

ఫెడరల్ ఫ్రంట్‌కి ఒక రూపం ఇవ్వటానికి మంతనాలు మొదలయ్యాయి. మమతా బెనర్జీ చొరవ తీసుకుని అన్ని వర్గాలనూ కలుస్తున్నది.

చివరికి బి.జె.పి.లో అసమ్మతి నేతలుగా గుర్తింపు పొందిన శత్రుఘ్నసిన్హా, యశ్వంత్‌సిన్హా, అరుణ్‌శౌరి వంటివారిని కలిసింది.

ఒకనాటి బి.జె.పి. మనిషి రామ్ జత్మలాని ఇప్పటికే 'మమతా బెనర్జీ నాయకత్వానికి నా ఓటు' అంటూ ప్రకటించాడు. జాతీయ రాజకీయాల్లోకి వెళ్ళాలన్న ఆలోచనలో వున్న కొత్త నేత కె.సి.ఆర్.

ప్రాంతీయ పార్టీలన్నింటితో సత్సంబంధాలు కలిగిన చంద్రబాబు నాయుడు కూడా ఢిల్లీకి చేరటంతో అక్కడి రాజకీయం వేడెక్కటం ఖాయం. అధికారంలో వున్నవారిని గద్దె దించి ఆ స్థానంలో తాము వుండాలనే కోరిక రాజకీయ పార్టీలన్నింటికీ వుంటుంది. అందుకు తగిన ఉత్సాహం అవి ప్రదర్శిస్తాయి.

అయితే ప్రస్తుతం అధికారంలో వున్న బి.జె.పి.ని సవాలు చెయ్యాల్సిన ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌లో ఇంకా ఆ ఉత్సాహం కనిపించకపోవటమే ఆశ్చర్యం.

దేశవ్యాప్తంగా వ్యవస్థాగత నిర్మాణం కలిగిన పార్టీ కాంగ్రెస్. పలు దశాబ్దాలు దేశాన్ని పాలించిన అనుభవం వున్న పార్టీ అది. రాజకీయ ఎత్తుగడలు వేయటంలో దిట్టలు వున్న పార్టీ. అయినా ఆ పార్టీలో ఎందుకో స్తబ్దత నెలకొనివుంది.

ఎన్నికలకు ఒక సంవత్సర సమయం మాత్రమే మిగిలివుంది. ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ దృష్టి దేశవ్యాప్త విజయం మీదకన్నా అధికారంలో వున్న రాష్ట్రాలను నిలబెట్టుకోవటంలో కేంద్రీకృతమయింది. బహుశా అది ఆ పార్టీలో స్తబ్దతకు కారణం కావచ్చు.

కాంగ్రెస్ పార్టీలో యువ నాయకత్వం కొత్త ఉత్సాహం తెస్తుందని భావించారు. తమ చిరకాల వాంఛ తీరుతుందని అనుకున్నారు. కాని ఆ పార్టీలో కదలిక ఆశించినమేరకు కనిపించటంలేదు.

2004లో కాంగ్రెస్ అత్యధిక సీట్లు సంపాదించిన పార్టీగా యు.పి.ఎని ఏర్పాటుచేసుకుని అధికారం చేపట్టింది.నాటినుండి ఆ పార్టీ నాయకులంతా తమ లక్ష్యం రాహుల్‌గాంధీని ప్రధానిపదవిలో కూర్చోపెట్టటం అని ప్రకటించారు. ఆ లక్ష్యం 2009 ఎన్నికల తర్వాతకూడా సాకారం చేసుకోలేదు.

2009 ఎన్నికల్లో సీట్లు పెరిగాయి. అయినా రాహుల్‌గాంధీకి ప్రధానమంత్రి పదవి ఇచ్చే సాహసం చెయ్యలేదు. దేశ నాయకత్వం చేపట్టగలిగిన పరిపక్వత రాహుల్‌కి రాలేదని పార్టీ పెద్దలు భావించి తమ లక్ష్యాన్ని 2014 నాటికి సవరించుకున్నారు.

ఆ మధ్యకాలంలో రాహుల్‌గాంధీని పార్టీలో పెరగనిచ్చారు. ప్రధాన కార్యదర్శి పదవి నుండి ఉపాధ్యక్ష పదవికి తీసుకువెళ్ళారు. అయినా 2014 ఎన్నికల వేళ మా ప్రధాని అభ్యర్థి రాహుల్‌గాంధీ అని ప్రకటించే సాహసం చెయ్యలేకపోయారు.

2014 ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌కి చేదు అనుభవం మిగిల్చాయి.గతంలో ఎన్నడూ లేనంత తక్కువ స్థాయికి ఆ పార్టీ బలం పడిపోయింది.

2014 తరువాత ఎన్నికలు జరిగిన రాష్ట్రాలలో పంజాబ్‌లో తప్పించి మరెక్కడా కాంగ్రెస్ గెలవలేదు. ఓడినచోట ఘోరంగా ఓడిపోయింది. గోవా, మణిపూర్‌వంటి చిన్న రాష్ట్రాలలో అధిక సీట్లు గెలుచుకున్నా, ఇతరుల మద్దతు కూడగట్టుకుని ప్రభుత్వాలను ఏర్పాటు చేయలేకపోయింది. ఇప్పుడు ఆ పార్టీ చేతిలో మిగిలి వున్న రాష్ట్రం కర్ణాటక.

మరో ఏడు వారాలలో ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి ఏమిటో తెలిసిపోతుంది. పార్టీ పరిస్థితి దిగజారుతుంటే పార్టీలో రాహుల్‌గాంధీ పదవి మరింత పెరుగుతున్నది. గత సంవత్సరం చివరిలో కాంగ్రెస్ పార్టీకి రాహుల్‌గాంధీ అధ్యక్షుడయ్యాడు.

తల్లి సోనియాగాంధీ నుండి పార్టీపగ్గాలు చేపట్టాడు. ఇక కాంగ్రెస్ పార్టీకి సర్వసేనాని రాహుల్‌గాంధీ. ఆ పార్టీని పూర్తిగా ఆయన చేతిలో పెట్టింది ఇటీవలి కాంగ్రెస్ ప్లీనరీ.

పార్టీలోని ఇతర స్థానాలను భర్తీ చెయ్యటం, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులను నియమించటం వంటి బాధ్యతలన్నింటినీ పార్టీ అధ్యక్షుడికి దాఖలు పరుస్తూ పార్టీ తీర్మానం చేసినతర్వాత రాహుల్‌గాంధీ మకుటం కలిగిన మహారాజు అయ్యాడు.

ఇక ఇప్పుడు ఆ నెహ్రూ కుటుంబ వారసుడు పార్టీని ఎలా నడిపిస్తాడనేది ప్రశ్న.

బి.జె.పి. పరిస్థితి అంతగా ఆశాజనకంగా లేదని ఇటీవల జరిగిన యు.పి. బీహార్ లోక్‌సభ ఉప ఎన్నికలు నిరూపించాయి. అయితే కాంగ్రెస్ పరిస్థితి బి.జె.పి.కన్నా అధ్వాన్నంగా వుంది.

ఆ ఉపఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థులందరూ డిపాజిట్లు కోల్పోయారు. రాహుల్ ముందుండి నడిపించిన ఎన్నిక గుజరాత్ రాష్ట్ర ఎన్నికలు.

ఆ ఎన్నికలలో బి.జె.పి.కి గట్టి పోటీ ఇచ్చింది కాంగ్రెస్. అయితే ఆ గెలుపు ఆ రాష్ట్రంలో మూడు కీలక సామాజిక వర్గాలైన పటేల్, షెడ్యూల్డ్ కులాల, బి.సి. వర్గాల ఓటర్లను నడిపించిన హార్దిక్, జిగ్నేష్, అల్పేష్ వంటివారి ఖాతాలోకి చేరింది.

రాహుల్‌గాంధీ స్వతంత్రంగా నేను సాధించిన గెలుపు అని చెప్పుకునేందుకు నేటివరకు ఒక్క ఎన్నిక కనిపించదు. ఈ నేపథ్యంలో రాహుల్‌గాంధీ నాయకత్వం 2019 ఎన్నికల పరీక్షను ఎదుర్కోవాల్సివుంది.

ఇటీవలి ప్లీనరీ తర్వాత తనకంటూ ఒక సొంత జట్టును ఏర్పాటుచేసుకునే యత్నం రాహుల్‌గాంధీ చేస్తున్నాడు.

కాంగ్రెస్‌లోని సీనియర్ నేతలను

> రాజ్యసభ ఎన్నికలు రాజకీయ ఎత్తుగడలతో జరిగేవి. ఆ ఎత్తుగడల్లో బాగా రాటుదేలిన బి.జె.పి. గెలిచింది.
> -మాయావతి, బి.ఎస్.పి. అధ్యక్షురాలు



పూర్తిగా తొలగించలేడు. వారి అనుభవం పార్టీని నడపటానికి అవసరం.

అయితే ఆ పాతతరపు కాలం చెల్లిన ఆలోచనల వల్ల పార్టీకి లాభంకన్నా నష్టం ఎక్కువ.

అలాగని అటువంటివారందరినీ ఒక్కసారిగా వదిలించుకోలేడు. ఇది రాహుల్‌గాంధీ ఎదుర్కొంటున్న అంతర్గత ఇబ్బంది.

పాత తరం నేతలకు మారుమూల గ్రామాలలోని కార్యకర్తలతో పరిచయాలు, సంబంధాలు వున్నాయి. అటువంటి సంబంధాలు రాహుల్‌గాంధీకి లేవు. దీని వలన వ్యవస్థాగతంగా పార్టీని కదిలించగలిగిన నాయకుడిగా రాహుల్‌గాంధీ గుర్తింపు పొందటంలేదు.

కాంగ్రెస్ సొంతంగా బి.జె.పిని ఎదుర్కోగలిగిన పరిస్థితి లేదు. ప్రాంతీయ పార్టీల మీద ఆధారపడాల్సిన పరిస్థితి. ఆ ప్రాంతీయ పార్టీల నాయకులకు రాహుల్‌గాంధీమీదకన్నా సోనియా గాంధీమీదే ఎక్కువ నమ్మకముంది.

- పార్టీ సంపూర్ణ సారథిగా రాహుల్‌గాంధీ
- పార్టీమీద పట్టుకై రాహుల్ కసరత్తు
- యువ సలహా బృందం సిద్ధం
- కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్ ఎన్నికలు కీలకం

ప్రతిపక్ష పార్టీల సమావేశములు సోనియాగాంధీ నేతృత్వంలోనే జరుగుతున్నాయి. రాహుల్‌గాంధీని, ప్రతిపక్షాన్ని నడిపించగలిగిన నేతగా ఇతర పార్టీలు భావించటంలేదు.

కాంగ్రెస్ పార్టీలో ఏర్పడిన ఈ బలహీనపరిస్థితిని తమకు అనుకూలంగా మలచుకుని, తమ జీవిత కోరిక అయిన ప్రధాని పదవిని దక్కించుకునే యత్నం శరద్‌పవార్‌వంటి వృద్ధనేత చేస్తున్నాడు.

జాతీయ పార్టీగా ప్రతిపక్ష రాజకీయాలను నడపాల్సిన కాంగ్రెస్ ఆ నాయకత్వాన్ని మమతా బెనర్జీ వంటివారు తన్నుకుపోతుంటే ప్రేక్షకుడిలా చూస్తున్నాడు రాహుల్‌గాంధీ.

ఇది రాహుల్‌గాంధీకి వ్యక్తిగతంగా, కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా మేలు చేయదు. రాహుల్‌గాంధీ కాంగ్రెస్ పార్టీమీద సంపూర్ణ పెత్తనం సాధిస్తున్నాడని ఆయన సలహా బృందం అంటున్నది.

రాజకీయ నేతగా ఆయన విశ్వరూపం త్వరలోనే ప్రదర్శిస్తాడని వారు చెపుతున్నారు. రాహుల్‌గాంధీ తన సలహా బృందాన్ని తయారుచేసుకున్నాడనేది కథనం.ఇప్పటికే రాహుల్‌గాంధీ తన ముఖ్య సలహాదారులుగా శ్యామ్ పిట్రోడాని ఎంపికచేసుకున్నాడు.

శ్యామ్ పిట్రోడా భారతదేశపు కమ్యూనికేషన్ విప్లవంలో కీలక పాత్ర వహించినవాడు. రాజీవ్ గాంధీకి అప్పుడు. ఆయనను సాంకేతిక సలహాదారుడిగా, ఆర్థిక అంశాల సలహాదారుడిగా పి.చిదంబరం, వ్యవస్థాగత సలహాదారుడిగా కమల్‌నాథ్, రాజకీయ సలహాదారుడిగా అహ్మద్ పటేల్‌ల సేవలు రాహుల్‌గాంధీ వినియోగించుకుంటున్నాడు.

ఈ సలహా బృందమంతా ఒకప్పుడు రాజీవ్ గాంధీకి,ఆ తర్వాత సోనియాగాంధీకి ఆప్తబృందంగా వ్యవహరించినదే. ఆ బృందపు ఆలోచనలు ఎలా వుంటాయో, వారికున్న స్వార్థం గురించి రాహుల్‌కి తెలియనిది కాదు. అందుకే తనకోసం ఒక యువ బృందం నిర్మించుకుంటున్నాడు.

అందులో జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన సచిన్ పైలెట్, జ్యోతిరాదిత్య సింధియా, రణదీప్‌సింగ్ సుర్జేవాలా, గౌరవ్ గొగోయ్ వంటివారున్నారు. అయితే ఈ బృందానికి ఒక స్పష్టత రావాల్సివుంది. కాంగ్రెస్ పార్టీలో ప్రియాంక వాద్రాకి ఎటువంటి బాధ్యతలు కల్పిస్తారనేది తేల్చుకోవాల్సివుంది.

రాహుల్‌గాంధీ ఎదుర్కొంటున్న మరో ఇబ్బంది గత నాలుగైదేళ్ళలో పలువురు ముఖ్య నాయకులు పార్టీని వీడటం. అలా పార్టీని వీడినవారంతా భారతీయ జనతా పార్టీ గెలుపుకు సహకరించటం.

కీలక రాష్ట్రాలలో బి.జె.పి. గెలుపు వెనక ఫిరాయించిన కాంగ్రెస్ నేతలు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ లోటుపాట్లు అన్నీ తెలిసిన కాంగ్రెస్ నేతలను తమ పార్టీలోకి తీసుకున్నందుకే బి.జె.పి. ఈశాన్య భారత రాష్ట్రాలలో గెలుపు సాధించింది.

భారతీయ జనతా పార్టీ ఎంతగా ఎదిగినట్టు కనిపించినా అది పూర్తిగా సొంత బలంమీద జరిగిందన లేము. అటువంటి ఫిరాయింపులు ఆపటం రాహుల్ గాంధీకి సాధ్యమా! అన్నది ప్రశ్న.

పార్టీని వీడి వెళ్ళిన నేతలు అందరూ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వస్తారని, వారిని ఆకర్షించగలిగిన శక్తి రాహుల్‌గాంధీలో వుందన్న విశ్వాసం కల్పించటం జరిగేనా. కాంగ్రెస్ పార్టీ నిధుల కొరత ఎదుర్కొంటున్నది. మొన్నటి ప్లీనరీని ఢిల్లీకి ఆవల జరపాలని భావించినా నిధులు లేక ఢిల్లీలో నిర్వహించారు.

గడచిన నాలుగేళ్ళలో కాంగ్రెస్ ఆర్థికంగా ఎదగకుండా కట్టడి చెయ్యగలిగింది భారతీయ జనతా పార్టీ. కార్పొరేట్‌లు కాంగ్రెస్‌ని ఆదరించటంలేదు.

అనేక దశాబ్దాలుగా పార్టీ కోశాధిపతి మోతీలాల్ ఓరా. వయసుమీదపడి కొత్తతరం పారిశ్రామికవేత్తలతో ఆయనకు సంబంధాలు ఏర్పడటంలేదు.

ఆ లోటును రాహుల్‌గాంధీ భర్తీచేసి, పార్టీకి నిధుల సేకరణ భారీస్థాయిలో చేస్తే తప్పించి 2019 ఎన్నికల ఖర్చును భరించటం కష్టం.

పరిస్థితులు కాంగ్రెస్‌కి అనుకూలంగా మారకున్నా బి.జె.పి. మీది వ్యతిరేకతను తమకు అనుకూలంగా మలచుకోగలమనుకుంటున్నది కాంగ్రెస్.

రాహుల్ గాంధీ నేతృత్వంలో తొలిసారిగా రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో గెలుపు సాధించి తీరతామని కార్యకర్తలు ధైర్యంగా చెపుతున్నారు. పరిస్థితులు అందుకు అనుకూలంగానే వున్నాయి.

కాని అంతర్గత నాయకత్వ పోరాటాలే కాంగ్రెస్‌కి ఇబ్బంది. వాటిని పరిష్కరించగలిగిన నేర్పు రాహుల్ గాంధీ సాధిస్తే రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో గెలుపు అంత కష్టం కాదేమో!

రాహుల్‌గాంధీ తన రాజకీయ భవిష్యత్తును కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్‌ల ఫలితాలతో ముడివేసుకున్నాడు.

2019 ఎన్నికలలోపు జరిగే ఈ రాష్ట్రాల శాసనసభల ఎన్నికలను గెలుచుకోగలిగితే లోక్‌సభ ఎన్నికల్లో గట్టి పోటీ ఇవ్వగలమని రాహుల్‌గాంధీ బృందం భావిస్తున్నది.

రాహుల్‌గాంధీ ఇమేజ్ ఇంకా మారాల్సివుంది. అయితే ఆయన ఎంచుకునే సరికొత్త హిందూవాద ఇమేజ్ లాభం తెస్తుందో లేదో చూడాలి.

మహాభక్తుడిగా మఠాలు, గుళ్ళు,గోపురాల చుట్టూ తిరగటం ఎన్నికల వేళ మారుమనసు పొందటంగా ప్రత్యర్థులు ఎద్దేవా చేస్తున్నారు. తన సాంప్రదాయ మైనారిటీ వర్గాలు దూరమవుతాయనే భయం సీనియర్ కాంగ్రెస్ నేతల మనసుల్లో లేకపోలేదు.

అయినా కాంగ్రెస్ పార్టీకి రాహుల్‌గాంధీ తప్పించి మరొక దిక్కులేదు. పార్టీ నిర్మాణం గత అనేక దశాబ్దాలుగా కుటుంబ నాయకత్వ కేంద్రంగా జరిగింది. అది వరంగా కొంతకాలం సాగింది.

ఇప్పుడు శాపమవుతున్నది. ఈ సంధికాలంలో రాహుల్‌గాంధీ నాయకత్వం చేపట్టాడు.

2019 ఎన్నికలు కాంగ్రెస్‌కి, రాహుల్‌గాంధీకే కాదు దేశానికీ కీలకం. మరి అటువంటి కీలక ఎన్నికల్లో పార్టీని నడిపించేందుకు రాహుల్ రెడీనా!

డా॥ దుగ్గరాజు శ్రీనివాసరావు



ఇక్కడ వ్యక్తిగత వివరాలు ప్రభుత్వానికి ఇవ్వలేమంటారు... తెల్లవారు వీసా సమయంలో ఏమి అడిగినా ఇస్తారు.
-ఆల్ఫోన్స్, కేంద్రమంత్రి



Courtesy: MAJI SAHELI

లవ్ రూల్స్

ఏ బాంధవ్యాన్ని ఐనా చక్కగా పెంచి పోషించుకున్నప్పుడే అది పదికాలాలపాటు పెనవేసుకుపోతుంది. భార్యాభర్తల బంధం మరింత దృఢంగా పెనవేసుకోవాలంటే ఎప్పటికప్పుడు తగిన పోషణ ఇస్తూండాలి.

ఎదురయ్యే చిన్నిచిన్ని ఆటంకాలను సమర్థవంతంగా పరిష్కరించు కుంటూ,బాంధవ్యానికి పోషణ ఇస్తూ సాగాలి. అందుకోసం ఇరువురూ తమ వంతు ప్రయత్నాలను కొనసాగిస్తూండాలి.

కలిసి గడిపే సమయం

ఇద్దరూ వీలయినంత ఎక్కువ సమయాన్ని కలిసి గడుపుతూండాలి.సెల్‌ఫోన్లు, నెట్‌వర్క్‌లను పక్కనపెట్టేయాలి. ఈ రోజుల్లో డిజిటల్ ప్రపంచానికి అతుక్కుపోతూ, భార్యాభర్తలు ఎవరి పనిలో వారు నిమగ్నమైపోతున్నారు.

మన ముందున్న వాస్తవాలను మరుగున పడేస్తున్నారు. స్మార్ట్‌ఫోన్‌కు తొలిస్థానం ఇవ్వడానికి మించిన ఇరిటేషన్ మరొకటి ఉండదు.

భార్యాభర్తలు ఇద్దరూ తాము మాట్లాడుకుంటున్న సమయంలో సెల్‌ఫోన్‌ను పక్కన పెట్టేయడాన్ని అలవాటుచేసుకోవాలి. చక్కని, పటిష్ఠమైన బాంధవ్యంలో పాటించాల్సిన మొట్టమొదటి రూల్ ఇది.

జరిగిపోయినవాటిగురించి పదేపదే తలపోయడాన్ని, భవిష్యత్ ఆలోచనలు ఆపేసి, ఆ క్షణాన్ని ఆస్వాదించగలగడాన్ని అభ్యసించాలి.

వర్తమానం


వర్తమానాన్ని ఇద్దరూ చక్కగా ఎంజాయ్‌చేస్తుండాలి. భవిష్యత్ గురించి మాట్లాడుకోవాలి. కాని, అతిగా దాన్నే తవ్వుకుంటూ, వర్తమానాన్ని విస్మరించకూడదు. వచ్చే ఏడాదికో, రెండేళ్ళకో ఏం జరుగుతుందో తెలియదు. వర్తమానంలో ఎక్కడ ఉన్నామో అవగాహన చేసుకుంటూ, ఆస్వాదించాలి.

ఆ ఆనందంతో భావికి బాటలు పరుచుకోవాలి కాని, భవిష్యత్ ఆలోచనలతో ప్రస్తుతాన్ని నిర్లక్ష్యం చెయ్యకూడదు. భవిష్యత్ ముందుంది. కాని, వర్తమానం మళ్ళీ రాదన్న సంగతిని మర్చిపోవద్దు.

కలిసికట్టుగా సాహసాలు

ఇక్కడ సాహసాలంటే నిజంగా సాహసాలు చేయమని అర్థంకాదు. ఏదో ఒక కొత్తదనాన్ని కలిసి ప్రయత్నించడం అన్నమాట. ఎప్పుడూ వెళ్ళే రెస్టారెంట్‌కు కాకుండా కొత్త ప్రదేశాన్ని వెతుక్కోవాలి. పూర్తిగా కొత్తపదార్థాలు ట్రై చెయ్యాలి.

ఏదో ఒక యాక్టివిటీని కలిసి చేస్తూండాలి. ఏవి చేసినా వాటిలో సరికొత్త ఆకర్షణ అవసరం. నెలకోసారి ఇటువంటి కొత్తదనాన్ని ప్రయత్నిస్తూండాలి. దీనివల్ల ఇరువురి నడుమా ఎప్పుడూ తాజాదనం, కొత్త ఆలోచనలు వుంటుంటాయి.



Courtesy : UNISHKURI

వాదాలు కాదు కబుర్లు

ప్రతి విషయాన్నీ వాదించుకుంటూ కాకుండా, మాట్లాడుకోవాలి. ఏదైనా పోటీ అనేది విజయంతో ముగుస్తుంది. విజయం పొందినవారు ఆనందిస్తారు. ఓడిపోయినవారు బాధపడతారు.

కాని భార్యాభర్తల బంధంలో ఈ జయాపజయాలకు తావులేదు. ఎవరూ కూడా ఇంకొకరివల్ల నొచ్చుకోకూడదు. ఏదో ఒక అంశంలోగల దృఢమైన భావాల వల్లనే వాదోపవాదాలు తలెత్తుతుంటాయి.

ఈ వాగ్వివాదాల్లో పోటీపడవద్దు. వాదాన్ని, చర్చలను మామూలు కబుర్లు, మాటలుగా మలుచుకోవాలి. స్పష్టంగా ఒకరికొకరు కమ్యూనికేషన్ ఏర్పరచుకోవాలి. పోటీకంటే చక్కని మాటలు మరింత నిర్మాణాత్మకంగా వుంటాయి.

నిందలు వద్దు

'నువ్వేం చేశావ్' అంటూ పరస్పరం ఆరోపణలు చేసుకునే బదులు, నేనేం చేశాను, ఏం చేయాలిఅన్న దృక్పథాన్ని అలవరచుకోవడంవల్ల ఉత్తమంగా వుంటుంది. 'నేను' అన్న పదాన్ని 'మనం'గా మలుచుకోవాలి. రెండోవారు ఏవో తప్పులు చేసేస్తున్నారని, వాటిని మార్చుకోవాలని పదేపదే ఎత్తిచూపే బదులు, స్వీయ ప్రవర్తనను మార్చుకోగలగాలి.

ఇద్దరూ ఎవరి లోపాలను వారే గుర్తించి, సరిదిద్దుకుంటుంటే బాంధవ్యం ఆనందంతో వెల్లివిరుస్తుంది.



అలా కాకుండా ప్రతిసారీ ఒకరి తప్పుల్ని మరొకరు ఎంచుకోవడం శ్రేయస్కరం కాదు.

మాటల యుద్ధంలో ఒకరిపై ఒకరు విజయం సాధించాలన్న దిశగా వాదాలు పెట్టుకోవచ్చు. పరస్పర ఆరోపణలు చేసుకోవడం అసలే సబబు కాదు.

అనుకూల ఆలోచనలు

భార్యాభర్తల నడుమ విషయాలు దిగజారుతున్నా యనిపించినప్పుడు ప్రతికూల ఆలోచనలు చుట్టుముట్టేయడం సహజం. దీనివల్ల పరిస్థితులు మరింత క్లిష్టంగా మారిపోతాయి. బాంధవ్యంలోగల అనుకూల విషయాలనే పదేపదే స్మరించుకోవాలి.

వీటిపైనే దృష్టి వుంచాలి. ఇలా చేయడంవల్ల క్లిష్ట పరిస్థితుల్లో ప్రతిస్పందించే తీరు మారుతుంది.

వాగ్వివాదాలు తగ్గుతాయి. ప్రతికూలతలు నియంత్రణలోకి వస్తాయి.

రాజీధోరణి

ఏ బాంధవ్యంలోనైనా అసంతృప్తి, అసమ్మతనేవి వుంటుంటాయి.వాటిని చక్కగా పరిష్కరించుకోవడం ముఖ్యం. ఏ విషయాన్ని కూడా తెగేవరకు లాగవద్దు. అనేక విషయాల్లో ఇద్దరూ రాజీధోరణి ప్రదర్శించాలి. బంధాన్ని దృఢపరుచుకునే దిశగా ఇరువురూ ఆసక్తి ప్రదర్శిస్తూండాలి. ఒకరికి నచ్చేవిధంగా ఇంకొకరు రాజీపడడంలో తప్పులేదు.

ఇక్కడ అహాలకు ఆస్కారం ఇవ్వకూడదు.

ఒకరికి నచ్చినట్లు ఇంకొకరు తమ అలవాట్లను మార్చుకోవడంవల్ల ఒకరిపట్ల ఇంకొకరికి అనురాగం ఇనుమడిస్తుంది. తనకోసం ఇంకొకరు చేసే పనులు ఆప్యాయతానురాగాలను పెంచుతాయి.

మూడో వ్యక్తి వద్దు

మూడో వ్యక్తి జోక్యంవల్లనే చాలా వైవాహిక బంధాల్లో అపశృతులు దొర్లుతున్నాయి. మూడోవారి ప్రభావం అతిగా వుంటున్నది.

ఎవరి తల్లిదండ్రులనో, తోబుట్టువులనో తమ నడుమకు తెచ్చుకోకూడదు.ఏవైనా అభిప్రాయభేదాలుంటే భార్యాభర్తలే పరిష్కరించుకోగలగాలి కానీ, ఇతర కుటుంబసభ్యుల జోక్యం వద్దు.

నిర్ణయాలు తీసుకోవడంలో ఎవరివైపు తల్లిదండ్రుల ప్రభావాన్నీ పరిగణనలోకి తీసుకోవద్దు.

సాధారణంగా ఎవరి అమ్మానాన్నలు తమ పిల్లల పక్షానే వుంటారు కాబట్టి, వారి ప్రభావంతో భార్యాభర్తల మధ్య మనస్పర్థలు మరింత ముదిరిపోయే అవకాశాలు ఉంటాయి. కాబట్టి, వైవాహిక బాంధవ్యంలోకి మూడోవారి వేలు పెట్టనీయకూడదు.

శృంగారం

భార్యాభర్తల నడుమ స్పార్క్ పెరగడానికి మరిం తగా దోహదపడుతుంది.

ఇది బిజీ యుగమే. కానీ మానసిక, శారీరక ఆరోగ్యాలకు సెక్స్ అవసరం. మంచి మూడ్‌కు, బంధం దృఢపడడానికి కావాల్సిన డోస్ ఇది.

టైమ్ లేదని సర్దిచెప్పుకోవద్దు. వెకేషన్ ప్లాన్ చేసుకోవాలి. అలాగే అబ్బురపరిచే పార్టీలు ఇచ్చుకోవాలి. ఎంత బిజీగా వున్నా దేని ప్రాధాన్యం దానిదే. భార్యాభర్తలు ఎప్పుడూ తమ వ్యక్తిగతాన్ని ఆస్వాదించాలి. అనురాగానికి ఎల్లవేళలా సంసిద్ధంగా వుండాలి.

టి.భవాని

నిత్య రహస్య నోము

₹10,000 బహుమతి కథ

గంటి రమాదేవి

సెల్ : 94901 90908

వాసంతి స్నానం చేసి బయటకు వచ్చింది. డ్రెస్సింగ్ మిర్రర్ ముందు నిలుచుంది. టర్కీటవల్ వంటిని పూర్తిగా తుడవలేదు.

శరీరాన్ని పూర్తిగాకప్పలేదు. టవల్ కిందికి జారి పోకుండా పట్టుకుంది. భుజం,ముఖం, కాళ్ళు ఇంకా నీళ్ళతో మెరుస్తున్నాయి. నిగనిగలాడే నిమ్మపండు మీద నీటిచుక్కలా, శరీరానికి అంటీఅంటకుండా పట్టుకుని ఉన్నాయి. కాలేజీకి టైమ్ అవుతోంది... తొందర! "వాసంతీ! నువ్వు కాలేజీకి వెళ్ళేలోపు నాకు ఓ నిమిషం టైమ్ ఇవ్వు! నీకో మాట చెప్పాలి" అని నాయనమ్మ లోపలినుంచి అరిచింది.

"ఆ... అలాగే!... డ్రెస్ చేసుకుని వచ్చి నీ మాట వింటా!" అనివాసంతితిరుగుసమాధానంఇచ్చింది. వాసంతి 'విద్యానికేతన్' జూనియర్ కాలేజీలో గణితోపన్యాసకురాలు. ఎమ్.ఎస్.సి. మ్యాథ్స్ పూర్తయిన వెంటనే ఉద్యోగం వచ్చింది. తాతా, నాన్నా పల్లెటూర్లో వ్యవసాయం చేస్తున్నారు. నగరంలో వాసంతిని ఒక్క దాన్నే ఉంచడం ఇష్టంలేక, నాయనమ్మని తోడుగా పంపించారు. జారిపోయే టర్కీ టవల్ విసుగ్గా అవతల పడేసి, తనకిష్టమైన నీలంరంగు చీరకోసం వెతికింది. అది దొరకలేదు.

బంగారపు జరీ పోసిన గోధుమ రంగు కేరళ చీర కనిపించింది. ఏదో ఒకటి... దానికి మ్యాచ్ అయ్యే జాకెట్ వెతుక్కుని వెనక్కి తిరిగింది.

డ్రెస్సింగ్ మిర్రర్ అక్కడ జరిగే విన్యాసం దాచలేదు. గదినిండా పరచుకున్న కాంతిలో ఆమె పరువాలు తళుక్కుమన్నాయి. అద్దం ఆ అందం దాచలేక పూర్తిగా చూపించింది. వెనక్కి తిరిగిన వాసంతికి తన ప్రతిబింబం జిగేల్‌మని దృగ్గోచరమైంది.

తుహినా సుందరుడికి ఈర్ష్య కలిగించే గుండ్రటి ముఖం! పెద్ద కలువపూల రేకులవంటి కళ్ళు! పిరుదులు దాటే జడ! సన్నటి మెడ! మెడలో వేలాడే గొలుసు. ఆపై ఉన్నదంతా ఎదపొంగులు...

"వాసంతీ!" మరోమారుపిలిచింది నాయనమ్మ.

ఈవిడకి వేరేపనిలేదు. "పెళ్ళి... పెళ్ళి..." అని చంపుతూ ఉంటుంది. ఈ అపురూపమైన ఈ అందం, ఏదో ఓ..మగాడికి అప్పనంగా సమర్పించడం వాసంతికి ఇష్టంలేదు. గణితశాస్త్రంలో ప్రతిదానికీ, కారణకార్య సంబంధం ఉంటుంది. అలాంటి 'ఈక్వేషన్'కి తగినట్టుగా ఏ మగాడూ కనపడలేదు.

చదువు ఉంటే... అందం ఉండదు... అందం ఉంటే విలక్షణమైన మేధ ఉండదు. రెండూ ఉంటే వాడికి డబ్బు యావ! కట్నాలు... ఆస్తులూ దండిగా కావాలి. పైగా పరస్త్రీల వైపు దొంగ చూపులు. మృగానికి ఉండే కామ లక్షణాలు. ముఖ్యంగా పెళ్ళామంటే నిర్లక్ష్యం అనే ప్రత్యేక ఆకర్షణ కూడా! ఇప్పటి మగాళ్ళని కాచి వడబోసింది వాసంతి.

తన దృష్టిలో మగాడికి రసహృదయం ఉండాలి. సంగీతం, సాహిత్యాలకి స్పందించే మనసు ఉండాలి. కాలేజీలో మెగా లెక్చరర్లూ ఉన్నారు.

కానీ ఒక 'మగ' లెక్చరరూ లేడు. ఇక స్టూడెంట్స్! వాళ్ళదంతా ఓ అయోమయపు జీవితం.

తోటి ఆడ లెక్చరర్లందరికీ పెళ్ళిళ్ళు అయిపోయాయి. వాళ్ళ మాటల్లో ఓ నిర్వేదం. ఏ ఒక్కరూ సంతోషంగా లేరు. ఏదో నెట్టుకు వస్తున్నారు. వాళ్ళకి మొగుళ్ళుగా వచ్చిన బడుద్దాయిలు అంతంత మాత్రమే! బయటకు వచ్చింది వాసంతి. తెల్లచీరెలో మెరిసిపోతూ ఉంది.

నాయనమ్మ చేసే కామెంట్‌కోసం ఎదురుచూసింది. ఇంకేముంది? 'పెళ్ళి... పెళ్ళి...' అనే గొడవతప్ప. "ఓనం పండగ నాటి మల యాళ అందాలభామలా ఉన్నావే! ఇక నీకు వచ్చేవాడు ఎలా ఉంటాడో! ఆ మాటకేం గానీ... సరే విను. నాదో మాట!" అంది ఆవిడ.

"నా పెళ్ళిమాట ఎత్తితే, నిన్ను తాతయ్యదగ్గరకి పంపించేస్తా! తోడులేక నీకు తోచడంలేదనుకుంటా!" బెదిరిస్తూ అంది వాసంతి.

"సర్లే! ముసలిబతుక్కి దసరా పండగ అని. నీ కంటే... సమయం, సందర్భం వయసూనూ! ఏ టైములో జరగవలసినముచ్చట అప్పుడు జరగాలి. నాకెందుకుగానీ, నీ పెళ్ళిసంగతి చెపితే 'కస్సు'మంటావు! "రోజూఉండే నసేకదా! మొదలుపెట్టు"

"నీ పెళ్ళి సంగతి కాదు కానీ... నాదో మొక్కుబడి మిగిలిపోయింది. దానికి నువ్వే.. ఏదో చెయ్యాలి"

"పెళ్ళికి, దానికి ఏదో లింక్‌పెట్టే ఉంచుతావుకానీ అదేదో తొందరగా చెప్పు...నాది ఫస్ట్ పీరియడ్"

"నాకు 'పదహారు ఫలాల నోము' నోచుకోవాలని ఉంది. దానికి ఏర్పాట్లు చెయ్యి"

వాసంతి దిమ్మెరపోయి అంది... "పదహారు ఫలాలా! అలాంటి ఓ వ్రతం ఉందా?"

"ఉంది... నీలాంటి పెళ్ళి కానివాళ్ళు చెయ్యడానికి లేదు. అయినా ఈ చదువులూ, ఉద్యోగాలు అని మీరంతా ముందుకు వచ్చిన తర్వాత మన వ్రతాలు, నోములు వెనకపడిపోయాయి"

"నాకు దీని గురించి ఏమీ తెలియదు. దీనికన్నా పెళ్ళి చేసుకోవడం బెటర్‌లా ఉంది. కాలేజీ మా తోటిమహిళా లెక్చరర్లని అడుగుతా"

"లాభం లేదు. వాళ్ళూ నీలాగే! మీ తెలుగు లెక్చరర్ని అడుగు" "తెలుగా!"

"అవును... తెలుగే! వాళ్ళకే తెలుస్తుంది. కాలేజీలో ఎవరో ఉంటారు కదా... 'తెలుగే' అని అలుసుగా చూడకు. అది మన అస్తిత్వం.. ప్రాణం!"

"ఇప్పుడు నీకోసం ఓ పిలక, పంచెకట్టు, ముక్కుపొడుం,ముసలాయన్నివెతికిపట్టుకోవాలి అంతేగా!"

"ఇప్పటి లెక్చరర్లు అలా లేరు కానీ, మీ కాలేజీలో 'హల్దర్ రావు' అనే తెలుగు మాస్టర్ ఉన్నాట్ట. ఆయన్ని కనుక్కో" అంది నాయనమ్మ.

వాసంతి ఆశ్చర్యంగా చూసి అంది. "మా కాలేజీలో తెలుగు లెక్చరర్ సంగతి నీకెలా తెలుసు. పేర్లతోసహా! ఈ హల్దర్ నీకెక్కడ తగిలాడు. 'వశ్యం వశ్యకరం'అని నీకు ఓ ముక్కుపొడుం పట్టు ఇచ్చాడా ఏమిటి? ఈ పొడుంపట్టు తెలుగుపంతులు గురించి వివరాలు చెప్పు. నేనెప్పుడూ ఆయన్నిచూసిన గుర్తులేదు"

"నాకు పొడుం అలవాటులేదు. చూడు నావ్రతం... అదే పదహారు ఫలాల వ్రతం గురించి అడుగు"

"సరే!" అంది వాసంతి అదోరకంగా చూస్తూ!

మొదటి పీరియడ్డైనతర్వాత వాసంతి తెలుగు డిపార్ట్‌మెంట్ వైపువెళ్ళింది. పదహారు ఫలాల నోము గురించి తనకేమీ తెలియదంది ఫిజిక్స్ లెక్చరర్! బోటనీ, ఇంగ్లీషు లెక్చరర్ల సంగతీ అంతే!


"ఇప్పటికే చస్తున్నాం... ఈ కాలేజీ పనితోనూ... ఇంటిపనితోనూ... ఇక రాత్రి అయితే ఆ మొగుడు గారు పెట్టే..." అని నాలుక కరుచుకుని "అయినా నీకెందుకు? పెళ్ళికాని పిల్లవు.." అని సాగదీశారు.

కాలేజీ వరండాలో ఉంది తెలుగు డిపార్టుమెంట్. అక్కడ ఎవరూకనబడలేదు. తొంగిచూసింది చూసి... తెలుగు డిపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించింది. కుర్చీలో కూర్చున్న యువకుడినిచూసి అడిగింది. 'ఇక్కడహల్దర్ రావు'గారని లెక్చరర్.. ఆయన ఎక్కడుంటారు?"

"నేనే! మీరు... మీరు గణితం చెప్పే ఉపన్యాసకురాలు వాసంతి కదూ!" క్రీమ్‌కలర్ ప్యాంటు... ఆపైన తనకిష్టమైన నీలిచారల చొక్కా! టక్ చేసుకుని వున్న యువకుడిని తేరిపార చూసింది. పచ్చటి శరీరఛాయ. నల్లటి ఒత్తయిన జుట్టు! విశాలమైన నొసలు... మీదికి జుట్టు జారుతూ ఉంది.

చేతిలో 'కళా పూర్ణోదయం' పద్యకావ్యం ఉంది. ఆశ్చర్యంగా అతనికి కళ్ళజోడు లేదు. లోతైన, చక్కటి

స్వాతి సపరివార పత్రిక 13.4.2018



కళ్ళు. ఇంతఅందం...ఇతను తెలుగుపంతులా! పిలకా లేదు, పొడుంకాయా లేదు.

కనీసం గుండూలేదు. ఈ స్మార్ట్గై తెలుగుపాఠాలు చెబుతాడా! ప్చ్! ఈ తెలుగు ఉపన్యాసాలతో ఇతని జీవితం వృధా అయిపోతుందే" అని మనసు చివుక్కుమంది. నాయనమ్మకు ఈయన తెలుసు! మరి ఈయనకి తనెలా తెలుసు?"

"నేను మీకు తెలుసా?... ఎలా?"

"అడవిలో, సరస్సులో ఎక్కడోవున్న పద్మపు జాడ తుమ్మెదకి తెలియకుండా ఉంటుందా? మనం ఒకటే కాలేజీలో పనిచేస్తున్నాం కదా ఆమాత్రం తెలియదా!" వాసంతికి అతని ఉద్దేశ్యం అర్థం కాలేదు "పద్మం... తుమ్మెదా... అంటే!"

"సారీ... తెలుగు ఉపన్యాసకులకి కించిత్ కవిత్వం వస్తుంది. రూపకాలంకారార్థం అలా చెప్పాను. మీరు లెక్కలు బాగా చెబుతారని అందరికీ తెలుసనీ,మీకు తెలుసా? అలాగే నాకూ తెలుసు... ఒకప్పుడు నేను లెక్కలుట్యూషన్‌కోసంమీదగ్గరకురావాలనుకున్నా"

చక్కటి బేస్ వాయిస్! దానికి తగ్గ శరీర సౌష్టవం. ఇతడు గొంతు ఎత్తి పద్యం పాడితే ఎలా ఉంటుంది? "అయినా గణితానికున్న విలువ తెలుగుకేముంది? తనకి పోస్ట్ గ్రాడ్యుయేషన్ పాసవగానే ఉద్యోగం వచ్చింది. ఈ తెలుగు మాస్టారు ఉద్యోగం కోసం ఎన్ని అవస్థలుపడ్డాడో! నేను ఇతనికి తెలుసు. కానీ నాకు ఇతనెవరో తెలియదు" ఆమెకి కొంచెం గర్వం కలిగింది. కానీ ఈ పండితుడు ఇంత అందంగా, హుందాగా ఎలా ఉన్నాడు? మాటల్లో ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతోంది.

"నాకో సలహా కావాలి. అందుకే వచ్చాను!"

"అడగండి!"

"మా నాయనమ్మ 'పదహారు ఫలాల నోము' గురించి తెలుసుకోమన్నారు"

'ఈయనకి మాత్రం తెలిసి ఉండదు. పదహారు ఫలాల పేర్లు ఐనా చెప్పగలడా?' అనుకుంది.

"ఈ నోములూ, వ్రతాలు పేరుచెప్పి దానధర్మాలు చేసుకునే వ్యవస్థ మనది.

ఇప్పుడు ఇవ్వడం అనేది లేదు. అందుకే ఆ వ్రతాలు మరుగునపడ్డాయి. 'పదహారు ఫలాల' వ్రతంలో అరటిపండు ఉండదు.మామిడిపళ్ళు, జామ పళ్ళు, మంచి గుమ్మడి పళ్ళూ, కొబ్బరిబోండాలు, పనసపళ్ళూ, ఖర్జూర, నిమ్మ, బత్తాయి, పంపర పనస, ద్రాక్ష, దానిమ్మ, దబ్బపళ్ళూ, వెలగపళ్ళూ, మాదీఫలాలు, రామాఫలాలు మరీ... తరిభూర్జ ఫలాలు. ఇలా పదహారు పళ్ళు!. దీనికి వ్రత విధానం ఉంది. ఈ పదహారు పళ్ళూ, పదహారు సువాసిని స్త్రీలకి వాయినం ఇవ్వాలి"

పర్వాలేదు! పళ్ళ పేర్లు చెప్పేశాడు. "వీటిలో నేను రెండు, మూడుపళ్ళ పేర్లు వినలేదు. అవి బజారులో దొరకవు. అదీకాక పదహారు ఫలాలు, పదహారు ముత్తయిదువులు... అంటే రెండువందల యాభై ఆరుమంది. ఇది అయ్యే పనేనా? వీలుకాదని చెబుతాను" విసుగ్గా అంది వాసంతి.

ప్రయాణాలంటే ఇష్టం

ఎప్పుడు, ఎక్కడ సమయం చిక్కినా పునరుత్తేజం కోసం సదా ప్రయత్నిస్తానని చెప్తున్నది అమీరా దస్తర్. ప్రయాణాలు అందుకోసం అద్భుతంగా ఉపకరిస్తాయన్నది అమీరా అభిప్రాయం.

"ప్రయాణాలను సాదాసీదాగా కొనసాగించను. ఎడ్వెంచర్ స్పోర్ట్స్‌కు ప్రాధాన్యం ఇస్తాను. ఇవి నాలోని సంశయాలను, భయాలను దూరంచేస్తాయి. నాలోని సరికొత్తప్రక్రియకు శ్రీకారంచుడతాయి.

విభిన్న సంస్కృతులకు చెందిన విభిన్న వ్యక్తులను కలిసే అవకాశాన్ని కూడా ప్రయాణాలు కల్పిస్తాయి" అంటున్న అమీరా దస్తర్‌కు దక్షిణాది చిత్రపరిశ్రమలు అన్నింటిలోనూ తనదైన గుర్తింపు పొందాలన్న కోరిక వుందట. భాష అనేది సరిహద్దు కానేకాదంటున్నది.



"తొందరపడకండి! అన్నీ నేను చూసుకుంటాను. ఐనా మీరు గణితశాస్త్రం ఉపయోగించారు. ఇక్కడ అది అవసరంలేదు. ఈ పదహారు పళ్ళూ, పదహారు మందికి ఒక్కసారి ఇవ్వనక్కరలేదు. ఒక్కోఫలం ఒక్కసారి.ముందు కొబ్బరిబోండాలతో మొదలెడదాం"

"ఈ పట్నంలో ఇవన్నీ ఎక్కడ దొరుకుతాయి?"

"నేనున్నానుకదా! మీరు నిశ్చింతగా ఉండండి. ఈ పదహారుపళ్ళూ మా పొలాల్లోపండుతాయి. ఊర్లో మాకు విస్తారంగా పొలాలున్నాయి"

"మీరు చూసుకుంటారని మా నాయనమ్మకు చెప్తాను. మీరు ఆవిడ్తో మాట్లాడండి"

"నేను సాయంత్రమే మీ ఇంటికి వస్తాను"


"మాఇల్లు మీకు తెలుసా?... ఇంత పెద్ద ఊరిలో!"

"అది సమస్యకాదు. తెలుసుకుంటా"

ప్రతిదీ సమస్యగా చూసే ఈ కాలపు యువతకి భిన్నంగా ఉన్నాడు ఈ హాల్‌ధర్! ఇతన్ని కొంచెం 'క్లోజ్'గా చూడాల"ని వాసంతి అనుకుంది.మధ్యాహ్నం ఖాళీగా ఉన్నప్పుడు హాల్‌ధర్ క్లాస్‌కి వెళ్ళింది.

"ఆంధ్ర దేశీయ భాష అజంత భాష, క్షీర నీరాను రక్తి, సంస్కృతము గూడి, స్వరుచి ప్రకటించి, భాష సర్వప్రశస్తి, భాష ఒదిగెడు, నవధాన బంధమందు' తెలుగు గురించి సోదాహరణంగా అతడు చెప్పే పాఠానికి ఆమె ముగ్ధురాలైంది.

హాల్‌ధర్ చెప్పినట్టే నాయనమ్మవ్రతం పూర్తి చేయించాడు. ఆ వ్రతానికి, వాసంతి తల్లి వచ్చింది.



సాంకేతికతవల్ల ఇతరులకు మేలు కలిగినప్పుడే నిజమైన వేడుక అవుతుంది.

-సత్య నాదెళ్ళ, మైక్రోసాఫ్ట్ సి.ఇ.ఓ.

భోజనాల టైములో తాతా, తండ్రి వచ్చారు. పదహారు మంది సువాసినులను, తన వ్యాన్‌లో తీసుకువచ్చాడు హాల్‌ధర్. సంతృప్తికరంగా నోము ముగిసింది. "ఇంతమందిని ఎలా తెచ్చాడు?" అని ఆశ్చర్యపడుతూ ఉండగా బామ్మగారూ! మీ మిగిలిన పళ్ళ నోము నేను జరిపిస్తాను" హాల్‌ధర్ అన్నాడు.

"నీ ఋణం ఎలా తీర్చుకోగలను. ఇంతకష్టం నా గురించి..."

"కష్టం ఏమీలేదు. నాది వ్యవసాయకుటుంబం. మేము అన్నీ పండిస్తాము. చదువుకోవడం, చదువు చెప్పడం నా ప్రవృత్తి" హాల్‌ధర్ తిరిగివెళ్ళిపోతూ ఉంటే... వాసంతి అంది. "మీకు ఎలా కృతజ్ఞతలు చెప్పాలో తెలియడంలేదు"

"అది సులువే... నేను చేసే వ్రతానికి మీరు సాయంచెయ్యాలి"

"అది ఏమివ్రతం? మగవాళ్ళూచేస్తారా వ్రతాలు!"

"మగాళ్ళు మాత్రమే చేసే వ్రతం! దానిపేరు 'షోడశ చుంబన' వ్రతం. మీరు సాయం చేస్తారా?"

"తప్పకుండా నేనే దగ్గరుండి చేయిస్తా. కావాలంటే కాలేజీకి సెలవుపెడతా! మీరు చెప్పినపేరు నాకు నోరుతిరగలేదు. కానీ ఈ చుంబనం అనేది... తిమ్మనంలా తోస్తోంది. తియ్యగా ఉండే పదార్థాలను కుంటా"హాల్‌ధర్‌చిన్నగా నవ్వుకున్నాడు.

ఈమెకి 'షోడశ చుంబనం వ్రతం' అనే పదానికి అర్థం తెలిసినట్టు లేదు. దాని అర్థం తెలిస్తే... పాపం చుంబనం అంటే తిమ్మనం అనుకుంటోంది.

రెండింటికీ పోలికఉందా! ఆ ఒక పోలిక ఉంది. రెండూ తియ్యగా ఉంటాయి.

"అబ్బాయి లక్షణంగా ఉన్నాడు. మన వాసంతికి ఇరవైనాలుగు వెళ్తున్నాయి. ఇతని వివరాలు తెలుసుకో" అని వాసంతి వినేటట్టు కొడుకుతో చెప్పింది వాసంతి నాయనమ్మ!

వాసంతి ప్రతిస్పందన కోసం ఎదురు చూశారు వాసంతి తాతా, తండ్రీ, తల్లీ. ఆమె ఎప్పటిలా కసురుకోలేదు.

బయటకువచ్చి అంది "అన్నీ బానే ఉన్నాయి. ఈ తెలుగు లెక్చరర్‌కి భవిష్యత్తు ఏమిఉంటుంది? అదొక్కటే వెలితి" ఇక అక్కడితో ఆ టాపిక్ ఆగిపోయింది. వారంతర్వాత హాల్‌ధర్ వాసంతి ఇంటికి స్వీట్ డబ్బాతో వచ్చాడు.

"వాసంతి గారూ! నేను పరీక్ష పాసయ్యాను. అందుకే ఈ స్వీట్!"

"ఉభయభాషా ప్రవీణా! లేదా ఎమ్.ఫిల్.. వీటిలో ఏది?" అంది వాసంతి.

"అలాంటిదేమీ కాదు. మీరు గణితంలో చేసినట్టే నేను గణాంకశాస్త్రంలో పరీక్ష పాసయ్యాను"

"అర్థం కాలేదు"

"ఫర్వాలేదు. నా పెళ్ళి అనుకుంటున్నారు ఇంట్లో! ఆ తాకిడి తట్టుకోలేకపోతున్నా! ఇప్పుడు పరీక్ష పాసయ్యానుకదా! ఆ వాడి, వేడిఎక్కువ అవుతాయి. అది సరే! మీరు ఇలా ఎలా? ఆడపిల్ల కదా!"

తమ ఇంట్లో రోజూ జరిగే తోలుబొమ్మలాట ఇతనికి తెలియదు. తెలిస్తే... ఇలా అనడు.

వాసంతి మనసులో చిన్న అలజడి. హాల్‌ధర్ అన్ని విధాలా బాగున్నాడు. తన తండ్రి తాతల్లాగే, వ్యవసాయం చేస్తున్నాడు. ఇతనికి పెళ్ళి అంటే వాసంతికి ఆందోళనగా ఉంది.


కానీ ఇతని తెలుగు... అది ఒక్కటే! అదే అడ్డంకి"

ఆ తర్వాత కొన్నాళ్ళకి రెండు విషయాలు తెలిశాయి. హాల్‌ధర్ ఉద్యోగం మానేస్తున్నాడు.

అతను పాసయినది సి.ఏ. అదే అతనన్న గణాంకశాస్త్రం! కొత్తగా ఉద్యోగం వచ్చింది. ఓ ఎమ్.ఎమ్.సి.లో ఫైనాన్స్ ఆఫీసర్!"

అది తెలియగానే హాల్‌ధర్ గదికి విసవిసా వెళ్ళి

దేశంలో నక్సలిజం అంతిమ దశకు చేరింది. అందుకే వారు పిరికిపందల చేష్టలు చేస్తున్నారు. -రాజ్‌నాథ్‌సింగ్, కేంద్రమంత్రి



అంది నిష్ఠూరంగా... "మీరు భలేవారే! తెలుగు పాఠాలు చెబుతూ సిఏ ఎలా? అసలు క్లూ లేదు"

"తెలుగు బాగా వస్తే సిఏ తేలిక. అది ఓ లంకె. మా సి.ఏలందరికీ భాషమీద అధికారం ఉంటుంది. నాకు తెలుగులో!"

"మీరు వెళ్ళిపోతున్నారు మమ్మల్నందరినీ వదిలి! నాకు బాధగా ఉంది" వాసంతికి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. హల్‌ధర్ వాసంతి దగ్గరగా వచ్చి "బాధపడకండి! మీకుగుర్తుందా! నాకు మీరు ఒక విషయంలో ఋణపడి ఉన్నారు" వాసంతి కళ్ళు తుడుచుకుని అంది "అదేదో తిమ్మనం నోము అదే కదా!"

"తిమ్మనం కాదు. చుంబనం... షోడశ చుంబన వ్రతం" అన్నాడు హల్‌ధర్.

"అది ఏదైనాసరే! నేను నా మాట మీద నిలబడతా! మీ వ్రతం నేను పూర్తిచేయిస్తాను"

"అది అంత సులువు కాదు. ఇది పదహారు పళ్ళ నోములాంటిది కాదు. ఆ వ్రతం చెయ్యాలంటే మీరు... మీరు.. నన్ను వివాహం చేసుకోవాలి"

వాసంతి బిత్తరపోయింది "మీరు తెలివైనవారు. గణాంకశాస్త్రం అన్నప్పుడే నాకు అనుమానం వచ్చింది. మా ఇంట్లో మాట్లాడండి"

"అదంతా ఎప్పుడో అయిపోయింది. మీకుగుర్తుండే ఉంటుంది. మీ నాయనమ్మ నా పేరు చెప్పినప్పుడే మీ వివాహ ప్రతిపాదన నా దగ్గర ఉంది. ఆమె తెలివిగా మిమ్మల్ని నా దగ్గరకి పంపింది. అలా మనిద్దర్నీ కలిపింది. ఇక మిగిలిన విషయాలు మా వాళ్ళూ, మీ వాళ్ళూ మీ నాయనమ్మగారి పదహారు ఫలాల నోములో మాట్లాడుకున్నారు.

ఆపైన మీ నాన్నగారూ, తాతగారూ మాట్లాడుకున్నారు. మరో సంగతి. వాయినాలు పుచ్చుకున్న వాళ్ళు మా చుట్టాలు.... మా బంధువులే! నాకు అక్కా, చెల్లెలు, పెద్దమ్మా, పిన్నీ, మేనత్తా వరసలు నాకు. మాది బహుకుటుంబం. వాళ్ళంతా మిమ్మల్నిచూశారు! మెచ్చుకున్నారు. వాళ్ళకి మీరు ఓకే"

".........." వాసంతి.

"నాకే ఏదో అనుమానం. సరే! నా షోడశ చుంబన వ్రతంలో భాగస్వాములు అవుతారా?" అడిగాడు.

"ముందే చెప్పానుగా! అది నా మాట. ఆ మాట తప్పదు" వాసంతి చటుక్కున హల్‌ధర్‌ని కౌగిలించుకుంది. తెలుగు డిపార్ట్‌మెంట్ చివర్లో ఉంది కాబట్టే సరిపోయింది. ఆ కౌగిలి చాలా సేపు అలాగే ఉండిపోయింది. కౌగిలి విడివడిన తర్వాత అంది "నాకూ ఓకే"

పంచమాధిపతి అయిన రవి తృతీయ షష్టాధిపతి అయినా బుధుని సరళ దృష్టితో చూడడం వల్ల, ఇతర గ్రహాల అనుగ్రహం వల్ల, వాసంతీ, హల్‌ధర్‌లు వివాహబంధంలో ఒక్కటయ్యారు.

పెళ్ళి అయిన తర్వాత పదహారు రోజుల పండుగకి అల్లుడ్ని తమ ఇంటికి ఆహ్వానించారు.

"మీరేదో వ్రతం అన్నారు. ఇక మన పెళ్ళిఅయింది కాబట్టి... నేను ఆ వ్రతం చెయ్యడానికి అర్హురాలినే కదా!"

"అవును... పూర్తి అర్హత మనిద్దరికీ వచ్చింది. ఆ వ్రతవిధానం ఎలాంటిది అంటే"

మన పురోహితుడు భావజుడు ఈ వ్రతంలో నేనూ, నీవూ తప్ప మరో మనిషికి స్థానం లేదు, అది రాత్రి చేసే వ్రతం" అన్నాడు. వాసంతికి అర్థమైంది. సిగ్గుతో బుగ్గలు ఎరుపెక్కాయి.

"రాత్రి మన ఏకాంతంలో వాడెవడు మధ్య?"

"తప్పు తప్పు భావజుడు అంటే మన్మథుడు. ఆయనే లేకపోతే ఈ సృష్టిలేదు. నేనూ, నువ్వూ ఆయన ఆరాధనవల్లే సుఖాలు పొందుతాము" అన్నాడు హల్‌ధర్.

"ఎలా?"

"చెబుతాను విను. చుంబనం అంటే ముద్దు. షోడశ అంటే పదహారు రకాల ముద్దులు. పదహారు రోజుల పండుగలో మనంరోజూ ఈ వ్రతం చేస్తామన్న మాట! తర్వాత అది నిత్యమూ కొనసాగుతుంది.

వాసంతి ఊహల్లో తేలిపోయింది. ఒళ్ళంతా అనేక పులకింతలు! సహజమైన సిగ్గుతో వాసంతి అంది. "ఛీ పాడు..."

"భావజుడు సంతృప్తిచెంది మనకి కలకాలం యవ్వనాన్ని ఇస్తాడు. బ్రహ్మచర్యం తర్వాత, వానప్రస్థ, సన్యాసాశ్రమాలకు ముందు ఉండే బంగారు కాలం ఇదే! ఈ సమయంలో... కోపం, దుఃఖం, లోభం, జగడంలాంటి నాలుగు శత్రువులను మన మంచందగ్గరకు రాకుండా చూసుకోవాలి. అదే బంగారు లోకాన్ని శాశ్వతంగా మనతోనే ఉండేటట్టు చేస్తుంది. ఇంకో రహస్యం" వాసంతి ఉత్సుకతో అడిగింది "రహస్యమా?"

"అవును. ఇది నిత్యం తప్పకుండా ఆచరించవలసిన నోము. అడ్డంకు లుండకూడదు" "అంటే ఇద్దరమే ఆచరించే నిత్యరహస్య నోము"

"ఇక ఉపన్యాసం అయింది. ఇక ఆచరణలో విన్యాసం మొదలుపెడదామా?"

"పెట్టండి! మీదే ఆలస్యం" ఆ కోణంలో, ఆ ప్రదేశంలో... కాలమూ, గాలీ కొన్ని నిమిషాల పాటు స్తంభించిపోయాయి.



ఎలా అయినా ఓకే

అందంలో ముందుంటూనే ఓ నటిగా తనలోని ప్రతిభను చాటిచెప్పేందుకు అదేపనిగా ప్రయత్నాలు సాగిస్తున్నది తమిళ పిల్ల ఆండ్రియా.

సినిమాల సంఖ్య పెరుగుతూ వచ్చినా, ఆమెకు తగినంత క్రేజ్ దక్కనే లేదు.

కథ డిమాండ్ చేస్తే తాను దేనికైనా సిద్ధమేనంటూ తాజాగా ఓ స్టేట్‌మెంట్ విసిరింది.

చాలామంది తారలు గ్లామర్ బాటపట్టారని,అటువంటి కథలనే అనేకమంది చేస్తున్నారని అంటూ, హిందీలో రాధికాఆప్టే చేసినట్లు కథ డిమాండ్ చేస్తే తానూ న్యూడ్‌గా నటించగలనంటూ ఓ జలక్ ఇచ్చింది. ఈ కబురే ప్రస్తుతం టాక్ ఆఫ్ ది కోలీవుడ్ అయిపోయింది.

అంతా రాజకీయమే

ఈశాన్య ఆశ

2014 ఎన్నికల్లో ఉత్తర భారతదేశంలో గెలిచినన్ని సీట్లు 2019 ఎన్నికల్లో గెలవలేమని బి.జె.పికి అర్థమయింది. వారి సొంత అంచనాల ప్రకారం 60-70 సీట్లు పోతాయి. ప్రత్యర్థుల అంచనాప్రకారం అవి 100-150 వరకు వుంటాయి.

ఉత్తరాదిన కోల్పోయే ఆ సీట్లను ఇతర ప్రాంతాలలో గెలుచుకోవాలి. అందుకోసం అమిత్ షా ఆశ ఈశాన్యంమీద పడింది. అక్కడి ఏడు రాష్ట్రాలలో కలిసివున్న 25 సీట్లలో కనీసం 21 సీట్లు గెలవాలన్నది లక్ష్యంగా నిర్దేశించాడు.

అది సాధ్యమో కాదో తెలియకపోయినా వారి 60-70 సీట్ల భర్తీ ఆలోచనలు మాత్రం స్పష్టమయ్యాయి. కర్ణాటక, ఒడిషా, బెంగాల్‌లలో కలిపి 30కి తక్కువ లేకుండా గెలుస్తామని అనుకుంటున్నది భారతీయ జనతా పార్టీ.

మరో 30 సీట్లు దక్షిణాది రాష్ట్రాలలోని మిత్ర పక్షాల నుండి పొందగలమన్నది ఆశ. అలా 100 సీట్లకు తాడువేస్తే కనీసం 60-70 దక్కుతాయన్నది అంచనా. అయితే వందకు మించి నష్టపోతే ఎలా అన్నదే అమిత్ షా మనసులో వున్న గుబులు. ◆

ఆ కులాలు మళ్లీ కావాలి

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా హైదరాబాద్ వున్నప్పుడు ఉత్తరాంధ్ర నుండి పలు కుటుంబాలు వలస వెళ్ళి అక్కడ స్థిరపడ్డాయి.

కొప్పుల వెలమ, కొండకాపులువంటి పలు కులాలవారు నాటి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌లో వుండి రిజర్వేషన్ సౌకర్యాలు పొందారు.

రాష్ట్ర విభజన తరువాత మా రాష్ట్రంలో ఆ కులాలు లేవుకాబట్టి వారికి ఎందుకు ఇవ్వాలి రిజర్వేషన్‌లు అంటూ కె.సి.ఆర్. అటువంటి ఆరేడు కులాలను బి.సిలను తొలగించాడు.

అప్పటికి అది రాజకీయం. ఇప్పుడు మళ్ళీ ఎన్నికలు రాబోతున్నాయి. హైదరాబాద్, సికింద్రాబాద్ నియోజక వర్గాలలో సీమాంధ్ర ప్రజల ఓట్లు గణనీయంగా వున్నాయి. ఆ ఓట్లు ఇతరుల పార్టీలకు వెళ్ళకుండా,టి.ఆర్.ఎస్.వైపు మొగ్గేలా చూసుకోవాల్సిన అవసరం వచ్చింది.

అందుకే ఇప్పుడు కొందరు ఎమ్.ఎల్.ఎల చేత ఆ కులాలతరఫున వినతిపత్రం ఇప్పించి, వారికి బి.సి. రిజర్వేషన్‌ల సౌకర్యం కల్పించే చర్యలు చేపట్టారు. ఇది ఇప్పటి రాజకీయం. రాజకీయ లబ్ధి లేకుండా ఏ పనీ జరగదు మరి. ◆

మారుమనసు

సి.పి.ఎమ్. పార్టీ జాతీయ సమావేశాలు ఏప్రిల్‌లో హైదరాబాద్ నగరంలో జరగనున్నాయి.

దీనికి ముందు జరిగిన కిందిస్థాయి సమావేశంలో కాంగ్రెస్ పార్టీతో పొత్తు విషయంలో వ్యతిరేకత వ్యక్తమయింది. ఆ వ్యతిరేకత వ్యక్తంచేసిన వర్గం ప్రకాష్‌కారత్‌ది. కాని త్రిపుర ఎన్నికలలో సి.పి.ఎమ్.కి తగిలిన షాక్ దెబ్బకు ఆ నాయకులకు మనుగడ బెంగపట్టుకుంది.

నిన్నటివరకు కాంగ్రెస్ నీడకూడా ఎర్రజెండా మీదపడటానికి వీలులేదని వాదించిన ప్రకాష్ కారత్ క్రమంగా మనసు మార్చుకుంటున్నాడు.

తన రాగం మారుస్తూ పార్టీ పత్రికలో వ్యాసం రాశాడు. తమ తక్షణ కర్తవ్యం బి.జె.పిని ఓడించటం. కాబట్టి అందుకోసం బి.జె.పి. వ్యతిరేకులందరితో చేతులు కలుపుతాం అంటున్నాడు.

కాంగ్రెస్‌తో పొత్తుకు తనకున్న అభ్యంతరాలను పక్కన పెట్టినట్టుంది ఆయన వ్యాసం.

ప్రకాష్‌కారత్ మనసు మార్చుకుంటున్నాడో, నెలరోజులలో కాంగ్రెస్ వ్యతిరేకత నుండి అనుకూలతకు ఎందుకు కుప్పిగంతు వేశాడో ఆ పార్టీలోని మిగిలినవారికే అర్థమవటంలేదు.

ఏమైతేనేం ఏప్రిల్ సమావేశాలలో పార్టీ చీలిక ఆపగలిగామన్న తృప్తి వారికుంది. ◆

నోరూ ఎత్తరేం!

బి.జె.పితో బంధం తెంచుకున్న చంద్రబాబు అసెంబ్లీని రాజకీయ వేదికగా అద్భుతంగా ఉపయోగించుకున్నాడు. అమిత్ షా తనకు రాసిన ఉత్తరాన్ని అసెంబ్లీలో చదివి వినిపించి, అక్కడికక్కడే శక్తివంతమైన రాజకీయ సమాధానం ఇచ్చాడు.

నిధుల విషయంలో కేంద్రం చేస్తున్న అన్యాయాన్ని ఎండగట్టాడు.

ఎక్కడనుండి ఎంత ఇచ్చామని అమిత్ షా రాసినవన్నీ అబద్ధాలేనని తేల్చి, తమకు ఎక్కడ నుండి ఎంత రావాలో తెలియజెప్పాడు.

అయితే వీరెవరి నోటి వెంట తెలంగాణ నుండి రావాల్సిన నిధుల ప్రస్తావన రాకపోవటం ఆశ్చర్యం. ఉమ్మడి ఆస్తుల నుండి రావాల్సిన వాటా ఇరవై నుండి ఏభైవేల కోట్లవరకు వుంటుందని అనధికార అంచనా.

నాలుగేళ్ళుగా ఆ వేల కోట్లు రాకున్నా చంద్రబాబుకు చీమ కుట్టినట్టు లేకపోవటం ఏమిటి! తెలుగుదేశం ప్రభుత్వం ఆ ఉమ్మడి వాటాను వదులుకుందామనుకుంటున్నదా? ◆

ఒడిషాలో కమలం

బి.జె.పి. జాతీయ పార్టీగా అన్ని రాష్ట్రాలలో స్థానం సంపాదించటానికి కారణం మరో జాతీయ పార్టీ కాంగ్రెస్ బలహీనపడటం. ప్రాంతీయ పార్టీలు బలంగా వున్నచోట బి.జె.పిని గట్టిగా అడ్డుకుంటున్నాయి. కాని ఆ పనిని కాంగ్రెస్ చెయ్యలేకపోతున్నది. త్రిపురలో కాంగ్రెస్‌ని కాదని బి.జె.పిని అధికారంలోకి తెచ్చారు ఓటర్లు.

బెంగాల్‌లో ఇప్పటికే మమతా బెనర్జీని వ్యతిరేకించేవారంతా బి.జె.పి.వైపు మొగ్గుతున్నారు. అందుకే ఆ యా రాష్ట్రాలలో కాంగ్రెస్ మూడు, నాలుగు స్థానాలలోకి వెళ్ళింది.

ఇక ఇప్పుడు అదే పరిస్థితి ఒడిషాలోనూ వచ్చేలా వుంది. అధికారంలో ప్రాంతీయ పార్టీ బి.జె.పి. వుంది. ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ వుంది.

క్రమంగా కాంగ్రెస్‌ని కాదని ఒడిషా ఓటర్లు బి.జె.పివైపు మొగ్గుతున్నారు. ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఎలు బి.జె.పివైపు దూకటానికి తగిన సమయంకోసం చూస్తున్నారు.

ఒడిషాలో కమల వికాసానికి పరిస్థితులు అనుకూలంగా వున్నాయి. సి.ఎమ్. నవీన్ పట్నాయక్ తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే తన ఎమ్ఎల్ఎలు ఫిరాయింపులకు సిద్ధమవుతారు. ◆

తాను గెలవడు కాని

కర్ణాటక ఎన్నికల నగారా మోగింది.

కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఉంటుంది, ఎవరికీ మెజారిటీ రాదు.

తాను మద్దతు పలికినవారిదే అధికారం అని మాజీ ప్రధాని దేవెగౌడ కలలు కనటమే కాదు, ఆ విషయం బహిరంగంగా ప్రకటించాడుకూడా.

అటువంటి దేవెగౌడకు కాంగ్రెస్ గట్టి షాక్ ఇచ్చింది. దేవెగౌడ పార్టీతరఫున ఎన్నికైన ఆరుగురు ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకుని కాంగ్రెస్ తరఫున అభ్యర్థులుగా నిలబెట్టింది.

పైగా దేవెగౌడ పార్టీ పేరు జె.డి.(ఎస్) అంటే జనతాదళ్‌సంఘ్ అంటే ఆర్.ఎస్.ఎస్. అనుబంధం అంటూ వ్యతిరేక ప్రచారం మొదలుపెట్టింది.

వాస్తవంలో దేవెగౌడ సొంతంగా గెలవగలిగిన సీట్లు ఎక్కువ. కాని ప్రతి నియోజకవర్గంలో అతనికి ఓట్లు ఉన్నాయి. ఆ ఓట్లతో ఏదో ఒక పార్టీని ఓడించగలడు. ఈసారి కాంగ్రెస్‌మీద కసితో బి.జె.పి.కి సహాయం చేస్తాడా! లేక ఎవరు గెలిచే అవకాశముంటే ఆ పార్టీకి ఓటు వేయిస్తాడా అనేది చూడాల్సిన విషయం. ◆

అన్నీ ఒకరికే!

ఆకాశాత్పతితం తోయం
యథా గచ్ఛతి సాగరమ్।
సర్వదేవ నమస్కారః కేశవం
ప్రతిగచ్ఛతి॥

ఆకాశం నుండి పడ్డ ప్రతినీటిచుక్కా ఏటిలో కలిసి నదిలోకి చేరి క్రమంగా సముద్రంలోనే కలిసిపోతుందో, అలా ఏ ప్రదేశంనుండి ఏ సమయంలోనైనా సరే ఏ దేవుడికైనా నమస్కరిస్తే అది కేశవునికే చెందుతుందని పైశ్లోకాని కర్థం. కొందరు తీర్థయాత్రలకి వెళ్ళి అక్కడ అందరు దేవతలకీ నమస్కరిస్తూ వస్తూ కుదరక-

దర్శించే సమయం లేక-కొందరికి దణ్ణం పెట్టుకోలేకపోతారు. ఆ కారణంగా మానసికంగా కుంగిపోతుంటారు. అలా కుంగిపోనవసరం లేదనేందుకు ఈ శ్లోకం ప్రమాణం. ❐

సత్యాన్వేషణ

సత్యం-ధర్మం

పలుకబడేదాన్ని సత్యం అంటారు. ఆచరింపబడేదాన్ని ధర్మం అంటారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టాలని చెప్పడం సత్యం.

అలా అన్నాన్ని ఇష్టంతో పెట్టడం (ఆచరించడమన్నమాట) ధర్మం.

ఆచరించాలంటే కొంత వస్తుసామగ్రీ, సమయం... ఇలా కొన్ని కావాల్సివుంటాయి. అదే మరి మంచి మాటని మాట్లాడడానికి ఏం కావాలి? ఏమీ అక్కర లేదుకదా! అందుకే పెద్దలన్నారు సత్యాన్ని పలకడం కూడా గొప్ప ధర్మమే' అని. ❐

విష్ణువు... అంటే?

వేవేష్టి సర్వత్ర వ్యాప్నోతీతి విష్ణుః - అన్నిటా అన్నివేళలా ఆ వస్తువు లేదా ప్రాణి నిండుగా వ్యాపించినవాడు విష్ణువని విష్ణువనే పదానికర్థం.

ఆ కారణంగా ఓ రావిచెట్టుకి నమస్కరిస్తే ఆ చెట్టు కాండం, ఆకులు, కొమ్మలు... అన్నిటినిండా ఉన్న విష్ణువుకి నమస్కరించినట్లే. ఓ నదికి నమస్కరిస్తే ఆ నదిలోని కెరటం, వరద, ప్రతి నీటిబిందువులో ఉన్న విష్ణువుకి నమస్కరించినట్లే.

ఇదే తీరుగా ఒక పర్వతం పాము... ఇలా వేటికి విష్ణువున్నాడనే భావంతో నమస్కరించినా అందులో ఉన్న విష్ణువుకి ఆ నమస్కారం తప్పకచేరితీరుతుంది. ప్రహ్లాదుడు తన తండ్రికి విష్ణువుని ఓ స్తంభంలో చూపించగలిగాడంటే దానిలోని రహస్యం ఇదే! ❐



శ్రీ సాయి ప్రార్థన

సదా సత్స్వరూపం చిదానందకందం
జగత్సంభవస్థాన సంహారహేతుం
స్వభక్తేచ్ఛయా మానుషం దర్శయంతం
నమామీశ్వరం సద్గురుం సాయినాథమ్॥

సత్యస్వరూపుడు, ఆనందదాయకుడు, జగత్తుయొక్క సృష్టి స్థితి, లయములకు కారకుడు, భక్తులను రక్షించుట కొఱకై మానవరూపమును ధరించినటువంటి ఈశ్వరుడు అయిన సద్గురు సాయినాథునకు ఎల్లవేళలా నమస్కరించెదను. ❐

కట్టేసినవాణ్ణి కట్టడమా?

ఏ భగవంతుడు సర్వప్రాణులకీ ఒక్కో రూపాన్నంటూ ఇచ్చి,'ఆదేహంలో మాత్రమే నువ్వు జీవించు! ఆ దేహానికి (ఉదాహరణకి పక్షిదేహమైతే చెట్టుమీద ఉండడం, ఆకాశంలో ఎగరడం...)ఉండే కట్టుబాట్లలోనే ఉండు!' అని భగవంతుడు మననందరినీ ఓ తీరుగా కట్టేసి ఉంచేవాడౌతూంటే,

దుర్యోధనుడు మూర్ఖుడు కాబట్టి ఆ అంశాన్నీ ఆయన గొప్పదనాన్నీ గ్రహించ(లే)క కృష్ణుణ్ణే కట్టేయదలిచి తాళ్లని తెప్పించాడు. విఫలుడయ్యాడు. దీన్నే మరో తీరుగా కూడా చెప్పచ్చు- 'భగవంతుడు మనని ఈ తీరుగా జీవితాన్ని నడుపుకో!అంటూ ఓ 'విధి'కి కట్టుబడేలా చేస్తే, ఎలాగైనా ఆ విధిని (భవిష్యత్తు) తప్పించుకోవాలని ప్రయత్నిస్తే ప్రయోజనం ఉండ'దని. ❐

రక్తపోటు తగ్గాలా?

భీమానది ఒడ్డున పాండురంగనికి సుప్రభాతసేవ పండరిపురంలో జరుగుతూ ఉంటుంది. ప్రత్యేకంగా రుక్మిణీదేవిని మేల్కొల్పుతూ చక్కగా శ్రావ్యంగా శ్లోకాలనీ, కీర్తనలనీ చేస్తారు తెలవారుజామున.

ఆయుర్వేద శాస్త్రరహస్యాలని గమనించిన కొందరు ఆ సమయంలో'విఠ్ఠల విఠ్ఠల విఠ్ఠల విఠ్ఠల పాండురంగా...' అంటూ, ఒక తేలికగా పలికే అక్షరం (వి), మళ్ళీ కఠినంగా పలికే అక్షరం (ఠ్ఠ),మళ్ళీ తేలికగా పలికే అక్షరం (ల) ఇలా కొంతసేపు పైకి గబగబా ఉచ్చరిస్తూ ఉంటుంటే మెల్లగా రక్తపోటు తగ్గడాన్ని గమనించారు.

అంతే!ఇప్పటికీ విఠ్ఠలస్వామినామం ఇటు ఆధ్యాత్మికంగా పుణ్యఫలాన్నీ, అటు వైద్యపరంగా రక్తపోటు తగ్గడాన్నీ ప్రయోజనంగా అందిస్తోంది భక్తులకి. ఎంత గొప్ప విషయం! ❐

ప్రోత్సహించకూడదు

ఈ మధ్య వాట్సప్‌లలో అలాగే సంక్షిప్త సమాచారాల్లో (ఎస్ ఎమ్ ఎస్) కొన్ని కొన్ని సందేశాలొస్తున్నాయి. ఏదో ఓ అర్థం, అపార్థం లేని మంత్రాన్ని (ఎప్పుడూ వినని కనని) రాసి 'దీన్ని ముప్పైమందికి పంపండి. లేకపోతే దుఃఖవార్తని వింటారు' అనీ,

అలాగే ఏదో ఓ శ్లోకాన్నో, వాక్యాన్నో రాసి 'దీన్ని ఇరవైమందికి పంపండి. ఒక్కరోజులోనే శుభవార్తని వింటారు' అనీ ఆ సమాచారాల సారాంశం.

ఎవరిమటుకు వారు స్తోత్రాన్నో, మంత్రాన్నో ఉచ్చరించుకుంటూంటే, మననం చేసుకుంటూంటే ఫలితం ఉంటుంది గాని,

ఇలా మౌనంగా ముప్పైమందికో నలభైమందికో సమాచారాన్ని చేరవేస్తే ప్రయోజనం ఉంటుందా? బలహీన హృదయం ఉన్నవాళ్ళు కంగారుపడిపోతారు పంపలేని పక్షంలో.

కాబట్టి ఇలాటివాటిని ప్రోత్సహించకూడదు. అవకాశముంటే ఈ తీరున పంపద్దు. ఇది తప్పు! అని ఖండిస్తే మరీ మంచిది కూడా.

{ ఆచారాన్నే గొప్ప ధర్మలక్షణంగా భావిస్తారు. }

పిచ్చమ్మకి అన్నీ భయాలే



Courtesy : MOTHER AND BABY

అమ్మ కాకముందు ఆలోచనలు ఒకలా ఉంటే, అమ్మ స్థానంలోకెళ్ళాక ఆలోచనలకు తోడు ఆందోళనలు జత అవుతాయి. ప్రతి విషయమూ ఒకింత అలజడికి గురిచేస్తుంటుంది. ఈ ఆందోళనలు అన్నీ కొత్త అమ్మకు సహజం, సాధారణం.

అమ్మ స్థానాన్ని ఉత్తమంగా నిర్వహించాలన్న ప్రక్రియలో అంతర్భాగాలు. అయితే, కొన్నిసార్లు సదరు భయాలు నియంత్రణ తప్పుతాయి.

ఏదో ఒక ఆందోళన మనస్సంతా ఆవరించి నిలవనీయదు. ఇంతకుముందు ఎవరికన్నా అనుభవం అయినదాన్ని గుర్తుకుతెచ్చుకునో లేదా ఏదయినా చదివో, ఊహించుకునో భయపడుతుంటారు.

వీటి అన్నింటినీ పక్కకు తోసేసి, పాపాయితో హాయిగా, చక్కగా ఎంజాయ్ చేస్తూ క్వాలిటీ సమయాన్ని వారితో గడపాలి.

భయ, సందేహాలపట్ల సరయిన అవగాహన వుంటే వాటన్నింటినీ దూరం నెట్టేసి ప్రశాంతంగా, హాయిగా ఉండవచ్చు. సాధారణంగా కొత్త అమ్మల్ని కదిలించే అంశాలు కొన్ని వుంటాయి.

» సరైన ఎదుగుదల క్రమం

బిడ్డ పుట్టిన తొలిరోజు నుంచీ తన ఎదుగుదల ప్రక్రియలో రోజుకో మార్పు సహజం.

తోటి పిల్లలతో పోల్చిచూసుకుని, వారిలో గల ఎదుగుదల తన పాపాయిలో రాలేదని ఆందోళన చెందుతుంటారు.

ఉదాహరణకు స్నేహితురాలికి గల తన బిడ్డ వయస్సు వున్న పాపాయి బోర్లాపడుతుందనో, పాకుతుందనో తన బిడ్డలో ఆ దశ కనపడడంలేదని ఆత్రుతపడుతుంటారు.

ఇటువంటి పోటీతత్వ పేరెంటింగ్ అక్కర్లేదన్నది పిల్లల వైద్యనిపుణుల అభిప్రాయం. దీనివలన బిడ్డ ఎదుగుదల క్రమాన్ని ఎంజాయ్ చేయడానికిబదులు ఆందోళన, ఆత్రుత కమ్మేస్తాయి.

ఒకే వయస్సు వున్న పిల్లలే అయినా వారి మానసిక, శారీరక పరిణితిలో ఎక్కువ, తక్కువలుండడం అన్నది సహజం. మనసులో మదనపడుతూ కూర్చునే కంటే పిల్లల వైద్యనిపుణుడితో మాట్లాడి సందేహ నివృత్తి చేసుకోవడం మంచిది.

పిల్లల వయస్సు ఒక్కటే అయినా ఒక్కొక్కరు ఒక్కో నైపుణ్యంమీద ఫోకస్ చేస్తుంటారు. కొందరికి ముందుగా మాటలు వస్తాయి. ఇంకొందరికి నడక ఆలస్యం అవుతుంది. మరికొందరికి మాట కంటే నడక ముందుగా వస్తుంది.

కాబట్టి బిడ్డ ఏం చేయడంలేదన్న విషయంకంటే ఏం చేస్తుందన్న అంశంపై ఫోకస్ చేయడం కొత్త అమ్మలకు ముఖ్యం, నేర్చుకోవాల్సిన అభ్యాసం.

దెబ్బ తగులుతుందేమో?

పిల్లలు లేచి నిలబడే ప్రయత్నాలు చేస్తూనో, పాకుతూనో, మంచంమీద నుంచునో పడిపోతారేమోనన్న భయాలు ఉంటాయి.

కాని అతిగా వాటిగురించి ఆలోచించకూడదు. కొంచెం జాగ్రత్త వహిస్తే సరిపోతుంది.

పిల్లలకు కాళ్ళొస్తే వాళ్ళను పట్టుకోవటం చాలా కష్టం. తల్లులు కాని, ఇంట్లో పెద్దలుకాని వాళ్ళను కనిపెట్టుకుని వుండితీరాలి.

కొన్నిసార్లు అడుగులు వేస్తూ పడుతుంటారు. ఇటువంటి చిన్న చిన్నవి తప్పవు. వాటిగురించి అతిగా ఆలోచిస్తూ భయపడాల్సిన పనిలేదు.

ఇంటిలో ఫస్ట్-ఎయిడ్ కిట్, అందుబాటులో ఎమర్జెన్సీ నెంబర్లు ఉంటే చాలు. ◆

» మంచి అమ్మను కాదా...

తమ పరిధిలో వీలయినంతగా, గరిష్ఠంగా పిల్లల పట్ల పూర్తి దృష్టి సారించాలని ప్రతి తల్లీ ఉబలాట పడుతుంటుంది. కాని, ఇరవైనాలుగుగంటలూ అది సాధ్యపడదు. పర్‌ఫెక్ట్ పేరెంట్ అనిపించుకోవాలన్న ఉబలాటాన్ని తగ్గించాలి.

ఇటువంటి ప్రయత్నాలు వృధాప్రయాసమాత్రమే కాదు, ఒత్తిడి కలిగిస్తాయి కూడా. బిడ్డ పుట్టడమన్నది తిరుగులేని ఎమోషనల్ మార్పు. పూర్తి బాధ్యతతో ఫీలవ్వాల్సిందే. కాని, మన చేతిలో లేని సమయం, పనులు తప్పవు. ఇవన్నీ చాలా సహజ రియాక్షన్లు.

అమ్మ కావడమన్నది కొత్త బాధ్యత, కొత్త అనిర్వచనీయమయిన ఆనందం. కాని, దానికి ఇలా అలా అంటూ నిబంధనలు విధించుకుని, అదే చట్రంలో వుండడమన్నది కుదరని వ్యవహారం.

ప్రతి బిడ్డ ఎవరికి వారే అసాధారణం, విభిన్నం. ఇతరుల సపోర్ట్ తీసుకుంటూ సమస్యను అధిగమించాలి. ఎంత సపోర్ట్ ఉంటే బిడ్డ పెంపకం అంత ఉత్తమంగా వుంటుంది. కుటుంబ సభ్యులు, కుటుంబ మిత్రులు ఎవరి సాయమైనా అందుకోవచ్చు.

పరస్పర మద్దతుకోసం, మనసులోని భావాలు పంచుకోవడానికి తోటివారితోనూ జత కలవాలి.

» పూర్తి మార్పు తప్పదా?

అమ్మతనం శరీరాన్ని పూర్తిగా మార్చేస్తుందని అనుకోకూడదు. తాత్కాలిక మార్పులు కొన్నాళ్ళకు సరయిపోతాయి. పూర్తిగా బిడ్డమీదే దృష్టి సారించాలన్న ఆలోచనతో వ్యక్తిగతాన్ని నిర్లక్ష్యం చెయ్యనక్కర్లేదు. స్వంత సమయానికి తప్పనిసరిగా ప్రాధాన్యం ఇవ్వాలి. వ్యక్తిగత ప్రాముఖ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. స్నేహితులు ఈ విషయంలో ఎక్కువగా తోడుంటారు, మద్దతు ఇస్తారు.



జీవిత భాగస్వామితో కూడా ఎక్కువ సమయాన్ని గడిపే ప్రయత్నాలు చేస్తుండాలి. స్వీయ విషయాల పట్ల అనుకూల దృక్పథం వుండాలి.

బిడ్డ పుట్టాక తల్లిదండ్రులుగా శారీరక, మానసిక మార్పులు రావడమన్నది అత్యంత సహజం. ఈ కొత్త మార్పులను ఆహ్వానిస్తూనే స్వంత సమయానికి, వ్యక్తిగతానికి ప్రాధాన్యం ఇస్తుండాలి.



» పోషకాలందుతున్నాయా?

ఈ భయం ప్రతి అమ్మలో ఉంటుంది. స్తన్యం ఇస్తున్నట్లైతే బిడ్డ ఎంత మోతాదులో పాలు తాగుతుందన్న విషయాన్ని చెప్పలేరు. సరిపోయాయో లేదోనన్న భయం ఉంటుంది.

బాటిల్ ఫీడింగ్ అయితే మోతాదు తెలుస్తుంది. అయితే, ప్రతిసారీ తన పూర్తి కోటా తాగలేకపోవచ్చు. ప్రతిసారీ ఖచ్చితంగా ఇదే సమయం అని గిరిగీసుకోనవసరంలేదు.

బిడ్డకు పాలు ఇస్తున్నప్పుడు వారి ఆహార వేళలు ఒక్కో సారి లాటరీగా వుంటుంటాయి. ఈ విషయంలో ఆందోళనపడడంలో వింతేమీ లేదు. పూర్తి ఆహార వేళల్ని విస్తృతంగా చూస్తూ రోజులో లేదా వారంలో బిడ్డ తీసుకోగలిగిన పాలను లేదా ఆహారాన్ని అంచనావేసుకోవాలి.

బిడ్డ ఆహారంతో తాను తీసుకునే ఆహార పానీయాల విషయంలోనూ శ్రద్ధ వహించాలి. సరయిన పోషకాలు తీసుకోకపోతే ఆందోళన, ఆత్రుత మరింత పెరుగుతాయి. కనుక తల్లికి ఆహారం, నిద్ర అత్యవసర విషయాలు. పోషకాలు, తగిన విశ్రాంతిదక్కేలా జాగ్రత్తపడాలి.

» ఇతరులతో సాన్నిహిత్యం

బిడ్డ పుట్టాక కొన్ని నెలలతర్వాత పనికి వెళ్ళక తప్పదు. అప్పుడు పాపాయి సంరక్షణ బాధ్యతను ఎవరో ఒకరికి అప్పగించాలి. పిల్లలు సహజంగానే ఆ బాధ్యతలు తీసుకున్నవారికి సన్నిహితులవుతారు.

తనకంటే వేరొకరిపట్ల చనువుగా వుంటున్నారన్న ఆందోళన అర్థరహితం. వీలయినంతవరకు తనకు మాత్రమే గల ప్రత్యేక బాంధవ్యాన్ని చూపే సమయాన్ని కేటాయించుకోవాలి. వీలయినంత ఎక్కువ సమయం గడుపుతూ, తరచూ దగ్గరకు తీసుకోవడం, ముద్దులాడడంవంటివి చేస్తుండాలి.

ఎందరు కేర్ గివర్స్ ఉన్నా అమ్మ స్థానం అమ్మదే. కనుక ఈ విషయంలో అతిగా ఆలోచించి ఆందోళన చెందనవసరంలేదు.

» నిద్ర లేవదేం?

బిడ్డ పుట్టాక తొలి నెలల్లో ఎక్కువసేపు నిద్ర పోతుంటుంది. ఇంకా లేవలేదనో, శ్వాసనో తరచూ గమనించే అలవాటు చాలామంది కొత్త అమ్మల్లో కనపడుతుంటుంది.

కొత్త జీవితంలో ఉండే సహజ భయం ఇది. పొట్టలో ఉన్నప్పుడు ఎంత సురక్షితంగా వుంటుందో, చక్కగా ఆహారాన్ని అమ్మ పేగునుంచి గ్రహిస్తుందో అదేమాదిరి వెలికి వచ్చాక కూడా భద్రంగా వుండాలన్నది అమ్మ ఆరాటం.

బిడ్డను ఎలర్ట్‌గా చూసుకోవడం మంచి చర్యే. కాని, అతిగా భయపడుతూ పదేపదే పరిశీలించుకోనక్కర్లేదు. ఆందోళన పడనక్కర్లేదు.

దుప్పటి ముఖంమీద వేసుకోకుండా చూడడం, బొమ్మలు మీదపడకుండా జాగ్రత్తపడడంవంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

కాని, నిద్ర ఎక్కువసేపు పోతున్నదన్న ఆందోళన, ఆత్రుత అవసరంలేదు.

కె.మనస్విని

సీరియల్

హృదయం ఎక్కడున్నదీ...?

"టూ ఎర్లీ కదా? మరోసారి ఎప్పుడన్నా..." తప్పించుకోబోయింది.

"నో నో...! చెల్లికి డెలివరీ డేట్ ఇచ్చారు. ఈ మంత్ ఎండ్‌లో మమ్మీవాళ్ళు అమెరికా వెళ్తున్నారు. తిరిగిరావటానికి ఆర్నెల్లపైనే పడ్తుంది"

"ఓకే! వస్తాను" మాట ఇచ్చింది.

తానుకూడా ఇంటికి ఫోన్‌చేసి, చూచాయగా విష్ణుగురించి చెప్పి, అతని ఇంటికి వెళ్ళబోతున్నట్టు అందరికీ చెప్పింది. కూతురు ముందుగానే అలా చెప్పినందుకు వాళ్ళు సంతోషించారు.

డాక్టర్ బొమ్మదేవర నాగకుమారి

ఫంక్షన్ సందర్భంగా ఇల్లంతా బంధువులతో నిండిపోయి కళకళలాడ్తోంది. విష్ణు నిమిషంకూడా ఖాళీ లేకుండా అన్ని పనుల్ని చూసుకోసాగాడు.

వేదపండితులు వచ్చారు. ఎన్నో ఔషధ మూలికలతో రకరకాల గంగా తీర్థాలతో పునీతంచేసిన నీటితో తాతగారికి ముందుగా ఓషధీస్నానం చేయించారు.

వినాయకుడి పూజతో మొదలుపెట్టి నవగ్రహాల పూజ, శివపూజ తర్వాత సప్త చిరంజీవులకు అశ్వత్థామ, బలి, వ్యాస మహర్షి, ఆంజనేయుడు, విభీషణుడు, కృపాచార్యుడు, పరశురాముడు) పూజలు ప్రత్యేకంగా చేశారు. 'ఆయుష్య హోమాన్ని' శ్రద్ధాభక్తులతో జరిపించారు. రుద్రాభిషేకం చేశారు.

తాతగారి బరువుకి సరిపడా బెల్లాన్ని తులాభారం వేస్తుంటే అందరికీ ఎంతో ముచ్చటేసింది.

ఈ పూజలతో తాతగారు అలిసిపోతారేమోనని విష్ణుకి ఒకపక్కన బెంగగా ఉంది. కానీ ఆయన ఎప్పట్లానే సరదాగా, ఉత్సాహంగా ఉన్నారు.

చిన్నపిల్లాడిలాగా ఎంజాయ్ చేస్తూ అన్నిరకాల పూజల్లో పాలుపంచుకున్నారు.

వేదమంత్రాలమధ్య వేదపండితులు తాతగారికి ఆయురారోగ్యాలు సంపూర్ణంగా కలగాలని దీవెనలు అందించారు.

మూడు రోజుల్నుంచి జరుగుతున్న పూజలన్నీ ఒక కొలిక్కివచ్చాయ్! ఆ సాయంత్రం భోజనాలు, తాతగారికి మంగళహారతుల కార్యక్రమంలాంటి ఒకటీ రెండూ చిన్న చిన్న కార్యక్రమాలు మిగిలిపోయాయ్! వస్తోన్న స్నేహితుల్ని సాదరంగా రిసీవ్ చేసుకోసాగారు. అందరికీ అన్నీ అందిస్తున్నా అతని కళ్ళుమాత్రం తన ప్రియబాంధవి యశస్వినికోసం ఎదురుచూస్తున్నాయ్.

అప్పుడప్పుడు గోడ గడియారాన్ని చూస్తున్నాడు. చెప్పిన టైమ్‌కల్లా యశస్వి, నీతూ కల్సివచ్చారు.

హెవీ మగ్గమ్ వర్క్ ఉన్న ఎంబ్రాయిడరీ బ్లవుజ్, లేత చిలకాకుపచ్చరంగు ప్లెయిన్ చీర, రెండు చేతుల నిండుగా గాజులు, హెవీ హ్యాంగింగ్స్‌తో యశస్వి ధగధగ మెరిసిపోతుంది.ఆ పొడవాటి జుట్టుని కొద్దిగా వదులుగా జడగా అల్లుకుంది. జడకు సగానికిపైగా మల్లెపూలమాల పెట్టుకుంది.

అతను గబగబా ఎదురువెళ్ళి "రండ్రండి!" అని అంటూ ఆహ్వానించాడు.



9

జరిగిన కథ

మైసూరు ప్యాలెస్‌కొచ్చిన స్టూడెంట్స్‌కు ఓ గైడ్, దర్బార్‌హాల్‌లోని మయూర సింహాసనము గురించి, రాజారవివర్మ ఆ ప్యాలెస్‌కు బహూకరించిన కళాఖండాల గురించి వివరిస్తాడు. ప్యాలెస్‌లో వున్న త్రినయనేశ్వర దేవాలయానికి వెళతారు విష్ణు, యశస్వి. అక్కడి బాలకృష్ణుని విగ్రహాన్ని దర్శిస్తారు.

ఏనుగుమీద వున్న పల్లకీలోకి యశస్వి, విష్ణు ఎక్కుతారు. ఆమెకు ఐలవ్‌యు చెప్పి గులాబీ ఇస్తాడు. ఆమె సిగ్గుపడుతుంది.

చందనంతో చేసిన మైసూరు ప్యాలెస్ బొమ్మను ఆమెకు గిఫ్ట్‌గా ఇస్తాడతను.

మైత్రేయి మెయిల్ పంపిస్తుంది.

అందులో తనూ, బిందు సహజీవనం చేయనున్నామని తెలియజేస్తుంది. ఇద్దరు ఆడవాళ్ళు జంటగా బ్రతకడమేమిటని అసహజంగా అనిపిస్తుంది యశస్వికి.

విష్ణు, యశస్వి ఇద్దరూ గాఢంగా ప్రేమలో పడతారు. తన తాతగారికి జరగబోయే సహస్ర చంద్ర దర్శనానంతర శాంతి కార్యక్రమంగా తన ఇంట్లో జరిగే గెట్‌టుగెదర్‌కు అందర్నీ ఆహ్వానిస్తాడు విష్ణు. యశస్విని కూడా రమ్మని చెప్తాడు. ఇక చదవండి.

విష్ణు కళ్ళల్లో మెరుపుని ఇద్దరూ గమనించారు. ఆమె తడబడింది.

అతని కళ్ళనిండా ఉన్న మెచ్చుకోలుని చూసి, 'నేను అందంగా తయారయితే నీకెందుకూ అంత సంతోషం?' అన్నట్టు మురిపెంగా చూసింది.

నీతూమాత్రం "హాయ్!" అంటూ విష్‌చేసి, విష్ణుని పరిశీలనగా చూసింది.

ఆఫీస్‌లో ఫార్మల్స్‌లో ఉండే అతను ఆ సాయంత్రము పంచెకట్టులో గమ్మత్తుగా అన్పించాడు.

అతనిమీదనుంచి చూపు తిప్పుకోవటం చాలా కష్టంగా ఉంది.

"హే మ్యాన్! యు ఆర్ లుకింగ్ వెరీ హ్యాండ్‌సమ్ ఇన్ దిస్ డ్రైవ్!" కాంప్లిమెంట్ ఇచ్చింది.

"థ్యాంక్యూ!" అని మాటవరసకు అని యశస్వి వైపు చూశాడు.

అతని కళ్ళల్లోని ఆరాధనని చూసి ఆమె తడబడింది. చూపు తిప్పుకుని శ్రద్ధగా గోడలకు వున్న తంజావూర్ చిత్రపటాన్ని చూడసాగింది.

ఓ షోకేసునిండా విష్ణుకి వచ్చిన ట్రోఫీల్ని అందంగా సర్దిపెట్టారు. గుమ్మాలకు మామిడి తోరణాలు, పూల దండలు, అగరొత్తుల ధూపం పండగ వాతావరణాన్ని తలపింపచేస్తున్నాయ్! హాల్ మధ్యగా ఉన్న హోమ గుండంనుంచి ఇంకా సన్నటి పొగ వస్తుంది.

ఇండోర్ ప్లాంట్స్ కూడా ఆరోగ్యంగా కళకళలాడుతూ ఉన్నాయి.

చివరికి టీపాయ్‌మీద కూడా ఒక చిన్న పాట్‌లో ఓ లేత మొక్క ఆరోగ్యంగా ఎదుగుతోంది.

"విష్ణూ! నీకు పంచె కట్టుకోవటం వచ్చా?" వదిలిపెట్టకుండా ఆశ్చర్యంగా నీతూ అడిగింది.

"ఏం? నీకు చీర కట్టుకోవటం రాదా?" సరదాగా అడిగాడతను ఓవైపు యశస్విని చూస్తూ.

"నో వే! అయినా ఈ ఫంక్షన్‌కి డ్రెస్‌కోడ్ ఉందా?" ఆశ్చర్యంగా అడిగిందామె.

"జస్ట్ కిడ్డింగ్!" అంటూ వాళ్ళను లోపలికి తీసుకువెళ్ళాడు. ఈలోగా అతని తల్లి సురేఖ ఎదురు వచ్చింది. తను కొత్తగా కనుగొన్న ఓ అద్భుతాన్ని తన తల్లికి పరిచయం చేయాలని అతను ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నాడు. వెంటనే తన తల్లికి ఆమెని పరిచయం చేశాడు.

"మమ్మీ! మా ఆఫీస్‌లో ఓ తెలుగమ్మాయ్ కొత్తగా చేరింది అని చెప్పానుకదా? తనే యశస్వి!"

"నమస్తే ఆంటీ!" అంటూ వినయంగా చేతులు జోడించింది యశస్వి.

బాస్కెట్ బాల్ గేమ్‌లో గెలుచుకొచ్చిన ట్రోఫీని చూపించినప్పుడు, కాలేజీ రోజుల్లో వచ్చిన గోల్డ్ మెడల్‌ని చూపించినప్పుడు, ఆఫీస్‌లో కనబరిచిన అతని అసామాన్య ప్రతిభకు గుర్తుగా ఇచ్చిన మెమెంటోని చూపించినప్పుడు కొడుకు కళ్ళల్లో గర్వంతో, సంతోషంతో మెరిసిన మెరుపు ఆవిడకింకా గుర్తే!

ఈ అమ్మాయిని పరిచయం చేస్తున్నప్పుడు ఆ కళ్ళల్లోని మెరుపుకి ఏ మెరుపూ సాటిరాదు అన్పించింది. "దీర్ఘాయుష్మాన్‌భవ...!" ఆవిడ కళ్ళనిండుగా ఆ అమ్మాయిని చూసుకుంది. ఆ అమ్మాయిని ఒక్క చూపులోనే స్కాన్ చేసిందావిడ.

ఆ అమ్మాయ్ అణువణువునా తన కొడుకుపట్ల ప్రేమ కన్పిస్తోంది. సందేహమే లేదు. తన తర్వాత తనలా తన కొడుకుని ప్రేమిస్తుంది.

"హాయ్ ఆంటీ!" అంటూ నీతూ విష్ చేసింది.

"హాయ్! రెండు నిమిషాలు కూర్చుని రిలాక్స్ అవ్వండి!" సోఫా చూపించింది.

ఈలోగా తండ్రి శ్యామ్‌సుందర్ కూడా బైట నుంచి రావటంతో ఆయనకు కూడా యశస్విని పరిచయం చేశాడు.

ఆయన చాలా మామూలుగా నీతూని రిసీవ్ చేసుకున్నట్టే ఆ అమ్మాయినీ రిసీవ్ చేసుకున్నాడు. బెంగళూరుకి కొత్త కాబట్టి "కన్నడం మాట్లాడడం నేర్చుకున్నావా?" అడిగాడు.

"స్వల్ప స్వల్ప...." ఆమెకూడా అంతే సరదాగా చెప్పటంతో ఆయన తల పైకెత్తి నవ్వేశాడు.

ఆమె ఎదురుగా వాళ్ళిద్దరూ కూర్చుని ఆమె తల్లి దండ్రుల గురించి, ఇతర కుటుంబ సభ్యుల గురించి, హైదరాబాద్ గురించి అడిగి తెలుసుకున్నారు.

హాల్ మధ్యలో ఉన్న హోమగుండాన్ని చూస్తూ నీతూ అడిగింది. "అదేమిటి విష్ణూ?"

"నానమ్మా, తాతయ్యగార్లతో ఉదయం శాంతి హోమం చేయించాంకదా?!" విష్ణు చెప్పాడు.

"ఆలస్యమవుతోంది... మేడమీదికి వెళదామా?" అతని తండ్రి అడిగాడు.

"అలాగే!" అంటూ విష్ణు లేచి నిలబడ్డాడు.

"అమ్మాయ్ మనింటికి ఫస్ట్‌టైమ్ వచ్చిందికదా? టెర్రెస్‌మీదకెళ్ళేముందు ఒకసారి ఇల్లంతా చూపించి తీసుకువెళ్ళు విష్ణూ!" అతని తల్లి చెప్పింది.

"భోంచేసినతరువాత తీరుబడిగా చూస్తుందిలే ఆంటీ!" నీతూ చనువుగా చెప్పింది.

ఈలోగా తన చిన్ననాటి స్నేహితులు రావటంతో ఆవిడ బయట గుమ్మందగ్గరికి వెళ్ళిపోయింది.


విష్ణు మెరుస్తున్న కళ్ళతో యశస్వినినే చూస్తూ హాలులో ఓ ప్రక్కగా ఉన్న మెట్లదగ్గరకు దారితీశాడు. విష్ణుతోపాటే వాళ్ళుకూడా రెండేసి మెట్లచొప్పున ఎక్కుతూ నవ్వుకుంటూ మేడమీదికి చేరుకున్నారు.

భోజనాలు మేడమీద ఏర్పాటుచేశారు.

వెన్నెల పుచ్చపువ్వులా కాస్తోంది.

అతని తల్లితండ్రుల తోబుట్టువులు... వారి కుటుంబ సభ్యులు, ఇతర స్నేహితుల కబుర్లతో, నవ్వులతో, కేరింతలతో ఆ వాతావరణం అంతా కూడా కళకళలాడుతోంది.

విష్ణు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా యశస్విని పరిచయం చేశాడు.



ఆమెను చూడగానే ముందు ఆశ్చర్యంతో వారి కనుబొమ్మలు పైకి లేస్తున్నాయ్!

తర్వాత ఏదో అర్థమయినట్టు వారందరి కళ్ళల్లో ఒకే రకమైన చిరునవ్వులు!

ఓ చివరగా కింగ్ సైజ్ కుర్చీలలో ఆదిదంపతుల్లా విష్ణు నానమ్మ, తాతయ్య కూర్చునివున్నారు.

తెలుపు రంగుకి ఎర్రంచున్న కంచిపట్టు చీరలో ఆవిడ పెద్దముత్తయిదువలా హుందాగా ఉంది.

పట్టుపంచె కట్టులో ఠీవీగా ఉన్న ఆయన్ని చూస్తుంటే పాత సినిమాల్లో ఎస్వీ రంగారావ్‌గారు గుర్తుకివచ్చారు. ఆవిడ మామూలుగా మాట్లాడుతున్నా ఎమ్మెస్ సుబ్బులక్ష్మిగారు 'లలితా సహస్రం' చదువుతున్నట్టే ఉంది. ఆవిడ గొంతులో అంత మాధుర్యం! అదే మార్దవం!

వారిరువురూ ప్రేమగా కర్పూరపు దండలు మార్చుకుంటున్న దృశ్యాన్ని అందరూ గబగబా తమ మొబైల్ కెమేరాల్లో అపురూపంగా బంధించారు.

తాతగారి పాదాల్ని కడిగి ఆ నీటిని తలపై జల్లుకున్నారు. గోధుమపిండితో ప్రమిదల్ని తయారుచేసి అందులో ఆవు నేతితో దీపాలను వెలిగించారు.

ఆ దీపాలతో తాతగారికి మంగళహారతినిచ్చారు. తరువాత అందరూ తాతగారి పాదాలకు నమస్కరించి ఆశీర్వచనం తీసుకున్నారు. అంతా ప్రశాంతంగా కన్నుల పండుగగా జరిగింది.

విష్ణు అంతటా తానే అయ్యి చురుగ్గా అటూ ఇటూ తిరుగుతున్నప్పటికీ ఆమెపట్ల అతను ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నాడన్న విషయం పార్టీకి వచ్చినవారందరికీ అర్థమయింది.

ఎవరైనా ఒకళ్ళిద్దరికి అర్థంకాకపోతే అర్థమయిన వాళ్ళు సైగలతో వారికి చూపించారు. వారిద్దరి జంట చూసేవాళ్ళకు చూడముచ్చటగా ఉంది.

డిన్నర్‌దగ్గర కూడా అతను పేపర్ నాప్కిన్‌తో ప్లేట్‌ని జాగ్రత్తగా తుడిచి మరీ ఆమెకి అందించాడు. నీతూ చాలా సీరియస్‌గా అతనిదగ్గరకు వచ్చి "విష్ణూ! డ్రింక్స్ లేవా?" ఆరాగా అడిగింది.



విష్ణుకి వెంటనే ఏం సమాధానము చెప్పాలో అర్థంగాక ఇబ్బందిగా అటూ ఇటూ చూస్తుంటే యశస్వి వస్తున్న నవ్వుని బలవంతంగా ఆపుకుంది. ఈలోగా విష్ణువాళ్ళ తాతగారు "పాపాయ్! ఇదిగో నిన్నే...!" అంటూ వాళ్ళ నానమ్మని పిలిచారు.

ఆవిడ వెంటనే "పిలిచారా?" అంటూ ఎంతో ప్రేమగా ఆయన దగ్గరకు వెళ్ళింది. చూస్తున్న యశస్వికి నవ్వొచ్చింది. కళ్ళతోనే విష్ణుని 'ఏమిటీ?' అన్నట్టుగా ప్రశ్నించింది.

అతను నెమ్మదిగా చెప్పాడు-

కొత్తగా విన్నవాళ్ళకు విడ్డూరంగా అనిపిస్తుంది. కానీ ఆవిడ పుట్టింటివారు ఆవిడని చిన్నప్పుడు అలాగే "పాపాయ్" అని పిలిచేవారంట. పెళ్ళయ్యాక ఆ పేరే ఆయనకు అలవాటయింది.

అమ్మమ్మ అయినా, నానమ్మ అయినా ఆవిడ కూడా ఒకరోజు పాపాయేకదా! అనుకుంది యశస్వి. చూస్తున్నకొద్దీ విష్ణువాళ్ళ నానమ్మ యశస్వికి బాగా నచ్చసాగింది. ఆవిడ పెట్టుకున్న ఎర్ర కుంకుమ బొట్టూ, మెడకింద అద్దుకున్న మంచి గంధమూ ఎంతో ప్రత్యేకంగా అన్పించాయ్!

ఆవిడ ధ్యాసంతా ఎంతసేపూ తాతగారిమీదే ఉంటుంది. ఒక కన్ను, ఒక చెవి ఆయనకోసమే ఎల్లవేళలా కేటాయించుకుందా అన్నట్టు ఆయన పిలిచిన మరుక్షణమే పలుకుతుంది.

ఆయన కాసేపు పిలవకపోతే దగ్గరికి వెళ్ళి "పిలిచారా?" అని అడుగుతుంది.

ప్రజలకు ఇచ్చే ఉచితాలకు స్వస్తిపలికే సమయం ఆసన్నమయింది.

-నరసింహన్, గవర్నర్

ఆయనకు సంబంధించిన ప్రతి పనీ... ఆయన కళ్ళద్దాలు, వాకింగ్ స్టిక్, న్యాప్‌కిన్ అందివ్వటందగ్గర్నుంచి అన్నీ ఆవిడే భక్తిగా, శ్రద్ధగా చేస్తోంది. ఒక జీవితకాలం అంతా ఆయన్ని ప్రేమించీ ప్రేమించీ ఆయనే ఆవిడగా, ఆవిడే ఆయనగా మారిపోయారా? అనిపించింది.

ఇటు చూస్తే విష్ణు మధ్యమధ్యలో ఎవరేది అడిగినా అందరికీ సమాధానం చెపుతూనే ఆమెకి కంపెనీ ఇచ్చాడు. అతను తనపట్ల అలా శ్రద్ధ కనపరచటం ఆమెకి కూడా నచ్చింది.

జీవిత సహచరిణిని జాగ్రత్తగా చూసుకోవటంలో విష్ణుకి తాతగారి పోలికా? అనుకుంది.

చివరగా ఐస్‌క్రీమ్ కప్ అందించాడు.

"అయామ్ ఫుల్!" చెప్పిందామె.

"ఐస్‌క్రీమ్ తినకపోతే పార్టీ పూర్తికాదు" సరదాగా చెప్పాడు అతను.

అప్పటికే ఓ పక్క విష్ణు కజిన్స్ దమ్ షరద్ ఆట పూర్తవ్వటంతో, అతని కజిన్ ఓ అమ్మాయి సరదాగా ఓ సూచన చేసింది- "తాతగారిగురించి ఒక్కొక్కరం ఒక్కో స్వీట్ మెమరీ షేర్ చేసుకుందాం"

తాతగారు పాడే తెలుగు పద్యాల తియ్యదనం, తాతగారు మగ్గబెట్టే మామిడిపళ్ళ తియ్యదనం, తాతగారు పొలంలో దింపించిన కొబ్బరిబోండాంలోని నీటి తియ్యదనం, తాతగారిదగ్గర నేర్చుకున్న కర్రసాములోని మెళుకువలు గుర్తుచేసుకున్నారు.

హిందూ పేపర్ చూడగానే తాతగారే గుర్తొస్తారని ఇంకొకరు చెప్పారు. విష్ణు తాతగారి గురించి గమ్మత్తయిన జ్ఞాపకాన్ని చెప్పాడు.

"తాతగారు వేసుకునే తీపి హోమియో మాత్రలంటే నాకెంతో ఇష్టం! నా చిన్నప్పుడు తాతగారు నిద్రలేచినతర్వాత ఆయన మంచం దగ్గరా, పడక్కుర్చీ దగ్గరా ఆ గుండ్రటి తియ్యటి మాత్రలకోసం వెతుక్కునేవాడిని! రోజూ ఒక్కటైనా దొరికేది"

అందరూ నవ్వేశారు.

అందరూ కలిసి అంత్యాక్షరి ప్రోగ్రామ్ ఆడుకుందామని డిసైడయిపోయారు.

నానమ్మ, తాతయ్యా కూడా చిన్నపిల్లల్లా సరదాపడిపోయి చెరోవైపు కూర్చున్నారు. యశు తాతయ్యవైపు కూర్చోగానే విష్ణుని నానమ్మ పార్టీవాళ్ళు తమ దగ్గర కూర్చోమని గొడవ చేశారు.

"అరె ఏమయ్యిందీ..." ఎవరో చిరంజీవి పాటతో మొదలుపెట్టారు.

"వావ్! వండర్‌ఫుల్ సాంగ్!" అంది నీతూ.

నేనో తెల్లకాగితం

తనకు నటిగా వచ్చిన గుర్తింపుకు, పేరుకు కారణం తన దర్శకులేనంటూ పూర్తి క్రెడిట్‌ను వారికి ఆపాదిస్తున్నది సాయిపల్లవి.

"నేను సెట్స్‌లోకి ఓ తెల్లకాగితంమాదిరి వెళ్ళి వారిముందు నిలబడతాను. నా నుంచి పాత్రకు తగిన నటనను రాబట్టుకునే బాధ్యత నా దర్శకులదే. స్క్రిప్టు వినడం, నాకు సరిపోతుందనుకుంటే సరేననడం నేను చేసే పనులు.

ఎప్పుడో మరీ అవసరం అనిపిస్తే తప్ప నేను స్క్రిప్టులో జోక్యం చేసుకోను. ఒకవేళ అలా జోక్యం చేసుకున్న సందర్భాలు వున్నా పెద్ద మనస్సుతో నా సూచనను నా దర్శకులు ఇప్పటిదాకా అర్థంచేసుకుంటూనేవున్నారు" అంటూ చెప్పుకొచ్చింది.



శృతి జ్ఞానంలేనివాళ్ళకు పాడటం ఎంతో సులువు! వాళ్ళకు తప్పులు ఏమిటో తెలీదు.

"మనసంతా నువ్వే"

"ఎన్నెన్నో జన్మలబంధం నీదీ నాదీ..."

అవకాశం దొరికిందే చాలని అతను తన మనస్సులో భావాల్ని తెలియచేసే పాటల్ని ఎన్నుకోసాగాడు. యశస్వికి బిడియంగా అన్పించింది. కానీ లోపల్లోప లెక్కడో ఇష్టంగా కూడా ఉంది.

యశస్వి తన వంతు రాగానే నవ్వుతూ "ముద్దుగారే యశోద ముంగిట ముత్యం వీడు" అంటూ పాడింది.

అంతే ఆమె పాటకు అందరూ ఫ్లాటయ్యారు.

అందరికన్నా ఎక్కువగా నానమ్మ ఫ్లాటయిపోయింది. "ఏం గాత్రమమ్మా నీది...?" అంటూ పరవశించిపోయింది.

యశస్వి చేతులు జోడించింది.

"మా యశు వయొలిన్ ఎంత బాగా ప్లే చేస్తుందో తెల్సా?" నీతూ గొప్పగా చెప్పింది.

"ఆ గాత్రశుద్ధి చూడగానే అనుకున్నాను. సంగీత జ్ఞానముందని! చెవుల్లో అమృతం పోసినట్టుంది. ఏదమ్మా? ఇంకొక్క కీర్తన వినిపించు తల్లీ!" ఆవిడ ప్రేమగా, చనువుగా అడిగింది.

"చాలా రోజులయ్యింది... ప్రాక్టీస్ లేదు..." అందరూ తననే చూస్తూవుంటే మొహమాటంగా అనిపించి నసిగింది.

"ఇప్పుడెవరన్నా పోటీలు పెట్టి బహుమతులిస్తున్నారా ఏమిటి? ఇలాంటి అద్భుతమయిన రోజున నా డాళింగ్ అడిగితే పాడనంటావా...? పోనీ నేను అడుగుతున్నాను పాడు!" సరదాగా తాతగారు దబాయించార్ధు. ఆమె సాధారణంగా ఎక్కువసేపు అడిగించుకోదు. అందుకే వెంటనే పాడేసింది.

"మరుగేలరా ఓ రాఘవా!..."

ఒక్కసారిగా నవ్వులు వెల్లివిరిశాయ్. తాతగారి పేరు రాఘవరావుగారని ఆమెకి తెలీదు. నానమ్మ మాత్రం ముసిముసి నవ్వుల్తో ఆలా మురిసిపోయింది. ఆవిడ్ని చూస్తుంటే సుదీర్ఘ సహచర్యం ఇంత గొప్ప తృప్తినిస్తుందా అన్పించింది.

"ఇంకొక్కటి..." మళ్ళీ అడిగింది.

ఒక్కక్షణం ఆలోచించి "మీ నగుమోము నా కనులారా..." పాడింది.

ఆ పాట పూర్తవ్వగానే ఆవిడ లేచివచ్చి, మెటికిలు విరిచి, ఆ అమ్మాయిని ముద్దు పెట్టేసుకుంది.



3జి వరకు అమెరికా, ఐరోపాల పెత్తనం నడిచింది. 4జి రాకతో 2019 నాటికి భారత్ ప్రపంచ లీడర్ అవుతుంది.
-ముఖేష్ అంబానీ, రిలయన్స్ అధినేత

హద్దు దాటను

గ్లామర్ ప్రస్తావన వస్తే కీర్తిసురేష్ ఎప్పుడూ పాడే పల్లవినే వినిపిస్తుంటుంది. గ్లామర్ విషయంలోని హద్దుల్ని చెరపననేదే ఆ పల్లవి సారాంశం.

పాత తరం కథానాయిక అయిన అమ్మ మేనక అందాన్ని పుణికిపుచ్చుకున్న కీర్తి తన తల్లి అడుగు జాడల్లోనే నడుస్తాననంటున్నది.

"నా కుటుంబ నేపథ్యం దృష్ట్యా కొన్ని పరిధులకు అనుగుణంగానే నేను నటిస్తున్నాను. గ్లామర్ విషయంలో నాకంటూ కొన్ని హద్దులున్నాయి. వాటిని అతిక్రమించలేను. ఐతే నేటి తరం తారగా తెరపై ట్రెండీగానే వుంటాను. నాకు సౌకర్యంగా వుండే ఎటువంటి పాత్రలలోనైనా నటిస్తాన"ని చెప్పింది.



అందరూ ఆశ్చర్యపోయి "నానమ్మ మదిని దోచుకునే అంత పాత పాట నీకెలా తెల్సు?" అడిగారు.

"మ్యూజిక్ నేర్చుకునేప్పుడు రాగాల్ని ప్రాక్టీస్ చేయటానికి అన్ని పాటలు నేర్చుకుంటాం!" చెప్పింది.

ఆ అమ్మాయంటే అతనికి అపురూపం! ఆ రోజు ఇంకా అపురూపం అన్పించసాగింది.

"యశూ! నీకు తెల్సా? నానమ్మ హార్మోనియం నేర్చుకున్నారు. ప్రతిరోజూ ఇంట్లో పూజ అయినతరువాత పూజలో భాగంగా ఈ రోజుకికూడా పూజగదిలో ఒక కీర్తన ఆలపిస్తారు..." విష్ణు చెప్పాడు.

ఆమె ఆశ్చర్యపోయింది. మనసునిండా పరుగులెత్తే ఓ తియ్యని తెలుగు పద్యం ఏదో పరుచుకుంటున్న తియ్యని అనుభూతి. ఒక్కొక్కరే వీడ్కోలు తీసుకుని బయల్దేరసాగారు.

సురేఖ దగ్గరుండి అందరికీ 'రిటర్న్ గిఫ్ట్'లు ఇచ్చి పంపిస్తోంది. చివరగా యశస్వికి బొట్టుపెట్టి గిఫ్టులు ఇచ్చింది. విష్ణు చూస్తూనేవున్నాడు.

బొట్టు పెడుతుండగా కుంకుమ కొద్దిగా యశస్వి ముక్కుమీదకు జారటంతో ఆమె అందం ద్విగుణీకృతం అయినట్టన్పించింది. ఎందుకో అతనికి ఆ అమ్మాయిని ఆ క్షణంలో ఒక్కసారిగా దగ్గరకు తీసుకుని ముద్దుపెట్టుకోవాలన్పించింది.

"విష్ణూ! ఆలస్యమైనట్టుంది. ఇద్దరూ ఆడపిల్లలే కదా? నువ్వెళ్ళి వాళ్ళను డ్రాప్‌చేసి రావొచ్చుకదా?" తల్లి అడగటంతో-

"ఒకే! నేను డ్రాప్ చేస్తాను" అంటూ కారు తాళం చేతులు తీసుకున్నాడతను.

"పర్లేదు ఆంటీ! క్యాబ్‌లో వెళ్ళిపోతాం!" యశస్వి మొహమాటంగా చెప్పింది.

"లేటయింది కదమ్మా! ఇక్కడ భాష మీకు రాదు. పైగా రోజులు బాగుండలేదు... ఎందుకు రిస్కు తీసుకుంటారు? కారులో వెళ్ళటం అన్నివిధాలా ఉత్తమంకదా!" అని నచ్చచెపుతున్నట్టుగా చెప్పింది. సరేనన్నట్టుగా తలూపింది.

అందరూ వచ్చి "బై! సీ యూ ఎగయిన్!" అంటూ వీడ్కోలు చెప్పారు.

ఆ ఇంటినుండి తిరిగివస్తున్నప్పుడు యశస్వికి తన మనస్సంతా విశాలమైనట్టనిపించింది. జీవితమంతా ఓ గొప్ప సెలబ్రేషన్‌లాగా తోచింది.

మమతల పొదరిల్లులాంటి ఆ ఇంట్లో ఒక్క విష్ణువల్ల తనకు ఇంతమంది ఆత్మీయులు తనకు లభ్యమయ్యారు అనుకుంది యశస్వి.

"చలో యార్!...." అంటూ నీతూ చనువుగా ఆమె భుజమ్మీద తట్టింది.

అప్పటికే విష్ణు కారు బయటకు తీశాడు.

ఇద్దరూ కారు దగ్గరకు వెళ్ళారు.

నీతూ కారు వెనక డోర్ తీయటానికి ఆ డోర్ హ్యాండిల్‌మీద చెయ్యేసింది.

యశస్వి కూడా ఆ హ్యాండిల్‌మీదే చెయ్యేసింది,

నీతూ అచ్చంగా చిన్నపిల్లకు చెప్పినట్టే చెప్పింది. "విష్ణు మన డ్రైవర్ కాదు, యశూ! నువ్వు వెళ్ళి ముందు సీట్లో కూర్చో"

ఆమె తల అడ్డంగా ఊపి, "ఊహు! నువ్వే వెళ్ళి కూర్చోవచ్చు కదా...?!" అని అడిగింది.

"నే చెబుతున్నా కదా? నువ్వు వెళ్ళు!" అంటూ ముందుకు తోసింది.

యశస్వి వెళ్ళి విష్ణుపక్క ముందు సీట్లో, నీతూ వెనక సీట్లో కూర్చున్నారు.

విష్ణు కారు స్టార్ట్ చేశాడు. కొంతదూరం వెళ్ళాక రియర్ వ్యూ మిర్రర్‌లోంచి చూస్తూ అడిగాడు-

కథ కథ కథ కథల పోటీ

ఒక్కొక్క కథకు ₹ 9,999 ల బహుమతి
సాధారణ ప్రచురణ కథకు ₹ 2,000

కథ అంటే కలలా కరిగిపోకూడదు. అది మనకు కనబడుతూవుండాలి. అందులో మనమూ వుండాలి. మన చుట్టు పక్కలవారూ, మనవాళ్ళూవుండాలి. చాలాకాలం గుర్తుకొస్తూవుండాలి. అందరికీచెప్పేలా వుండాలి. మన సమస్యలకు సమాధానాలు ఆ కథలో దొరికితే అది మరీ ఉత్తమమైన కథ. అటువంటి కథలను ఈ 'కథ కథ కథ కథల పోటీ'కి రాయండి. ఈ దిగువ ఇస్తున్న సబ్జెక్టులను ఇతివృత్తాలుగా చేసుకుని రచయిత(త్రు)లను కథలు రాయవలసిందిగా కోరుతున్నాం. ఒక్కరు ఒక్క సబ్జెక్టుపైనే రాయాలన్న నియమం లేదు. ఒకటికి మించి రాయొచ్చు. రాయగలిగితే అన్ని సబ్జెక్టులపైనా రాయొచ్చు. అది మీ ఇష్టం. పాఠకదేవుళ్ళకు అక్షరనైవేద్యంగా మీ కథలను అందించండి.

రచయిత(త్రు)లు కథలుగా మలచవలసిన సబ్జెక్టులు ఇవే:

1. ఉద్యోగి
2. వ్యాపారి
3. డాక్టర్
4. ఇంజనీర్
5. ఆర్కిటెక్ట్
6. రైటర్
7. ఎన్ఆర్ఐ
8. ఇండియన్
9. పై 8 గాక మీకు ఇష్టమైన సబ్జెక్ట్ ఏదైనా సరే 9వ కథ అవుతుంది

ఇవీ సబ్జెక్టులు. రాయండి, రాసి విజేతలుకండి.

9 కథలకు 9 బహుమతులు. ప్రతి కథకు ₹ 9,999 లను బహుమతిగా అందజేస్తాం.

రచనలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ 20.4.2018

ఈ పోటీలో పాల్గొనే రచయిత(త్రు)లు ఈ క్రింది విషయాలను గమనించవలసిందిగా మనవి.

: నిబంధనలు :

1. అనువాదాలు, అనుకరణలు, ఇతర పత్రికలకి పంపబడి పరిశీలనలో ఉన్న రచనలు పంపవద్దు.
2. కథల ఎంపికలో స్వాతిసంపాదకునిదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావులేదు. ఈ కథలపోటీ గడువు తేదీని పొడిగించేందుకుగానీ, పోటీనిరద్దు చేసేందుకుగానీ స్వాతి పబ్లికేషన్స్ యాజమాన్యానికి సర్వహక్కులున్నాయి.
3. కథ తమ స్వీయరచన అని, అముద్రితమని, తమ స్వదస్తూరితో రాసిన హామీపత్రాన్ని విధిగా జతపరచాలి.
4. మీరు రాసే కథపైన తప్పనిసరిగా తీసుకున్న సబ్జెక్టు రాయండి. కథ ప్రింటింగ్‌లో 3 పేజీలకు మించరాదు. కథలను త్రిప్పిపంపగోరువారు తగినన్ని స్టాంపులు అంటించిన స్వంత చిరునామాగల కవరు జతపరచాలి. కవరుమీద 'కథ కథ కథ కథల పోటీకి' అని రాయాలి.

కథలను పంపవలసిన చిరునామా:
ఎడిటర్, స్వాతి సపరివార పత్రిక
అనిల్ బిల్డింగ్స్, సూర్యారావుపేట
పోస్ట్ బాక్స్ 339, విజయవాడ 520 002

"నీతూ! డాడ్ ఎలా ఉన్నారు?"

"మిలట్రీలోంచి రిటైర్ అయినా ఆయన ఇంకా సర్వీస్‌లోనే ఉన్నాననీ, తనో యాంగ్రీ యంగ్‌మ్యాన్ అనీ అనుకుంటారు. అదీ ఆయన ప్రాబ్లమ్!" అని నవ్వుతూ చెప్పిందామె.

విష్ణు నవ్వి చెప్పాడు- "నిజమే నీతూ! మనం వాళ్ళని కూడా తప్పు పట్టలేం! అన్ని సంవత్సరాల పాటు ఒక ఫీల్డ్‌లో వర్క్ చేసినతరువాత ఇక వారి శరీరమూ, మెదడూ ఆ ఫీల్డ్‌కి తగ్గట్టుగా ఎడ్జస్ట్ అయిపోతాయ్. వాళ్ళని అందులోంచి బయటకు రమ్మన్నా రాలేరు"

"యు ఆర్ రైట్ విష్ణూ! అన్నట్టు నీ స్టార్టప్ ప్రోజెక్ట్ ఎంతవరకు వచ్చింది?" అని నీతూ అడిగింది.

"వర్క్ జరుగుతుంది నీతూ! పేరెంట్స్ యుఎస్ వెళుతున్నారుకదా? అప్పుడు కొంచెం ఎక్కువ టైమ్ ఈ స్టార్టప్‌మీదే పెట్టాలనుకుంటున్నాను. అలా అయితేనే పనవుతుంది" చెప్పాడు.

వాళ్ళిద్దరూ అలా మాట్లాడుకుంటుంటే యశస్వి ఒక్క మాట కూడా వినటంలేదు. ఇదే కార్లో, ఇదే సీట్లో కూర్చుని అతని సామీప్యాన్ని ఫీలవుతూ, మైసూరు ప్యాలెస్‌కి వెళ్ళటం గుర్తొచ్చింది.

ఉండుండి స్ట్రీట్ లైట్ వెలుతురు కారు విండో షీల్డ్‌మీద పడుతోంది.

రోడ్డువైపు చూస్తూ డ్రైవ్ చేస్తున్న విష్ణుతో "నిద్రొస్తోంది. మేకిట్ ఫాస్ట్!" నీతూ ఆవలించి చెప్పింది.

"వచ్చేశాం! టూ మినిట్స్"

వారి అపార్ట్‌మెంట్ పక్కనే ఉన్న పార్క్‌ముందు కారు ఆపాడతను.

"వీధిలోనుంచే వెళ్ళిపోతావా? ఒకసారి పైకిరావచ్చు కదా?" నీతూ మర్యాదపూర్వకంగా పిలిచింది.

యశస్వి గుండె ఝల్లుమంది. 'ఇప్పుడు విష్ణు ఇంటికి వస్తాడా?'

అతను కారుదిగి, రిమోట్‌తో డోర్ లాక్ చేశాడు. లిఫ్ట్‌లో ముగ్గురూ థర్డ్ ఫ్లోర్‌కి వెళ్ళారు.

యశస్వికి ఆ నిమిషంలో తనప్రక్కన నిలబడ్డ నీతూ ఎన్నడూ నచ్చనంతగా నచ్చేసింది.

నీతూ డోర్ లాక్ తీస్తుంటే వెనక నిలబడ్డ వీళ్ళిద్దరూ ఒకరి కళ్ళల్లోకి ఒకరు చూసుకున్నారు. ఆమె చూపుల్లో కలవరం!



'పర్లేదు! కూల్!' కళ్ళతోనే చెప్పాడతను.

"కమిన్!" తలుపుతీసి లోపలికి వెళ్తూ చెప్పిందామె. తర్వాత "ప్లీజ్ బి సీటెడ్!" సోఫా చూపించింది.

అతను కూర్చున్నాడో లేదో హడావుడిగా "అరెరె! నేను కార్లో మొబైల్ మర్చిపోయాను. విష్ణూ! ఒకసారి నీ కారు కీస్ ఇవ్వు!" అంటూ నీతూ చనువుగా అతని చేతిలోంచి తాళం చేతులు తీసుకుని, క్రిందికి వెళ్ళబోతుంటే యశస్వి అక్కడికీ అప్రయత్నంగా ప్రాధేయపూర్వకంగా ఆమె చెయ్యి పట్టుకుంది.

"వన్ మినిట్...!" అంటూ మృదువుగా ఆమె చేతిని విడిపించుకుని వెళ్ళిపోయింది.

ఆటోమేటిక్ లాక్ ఉన్న తలుపు కావటంతో డోర్ పడిపోయింది. యశస్వి అలాగే ఆ తలుపుకు ఆనుకుని నిలబడిపోయింది.

"కూర్చో...!" ఎదురుగా ఉన్న సోఫాని చూపించి సైగ చేశాడతను.

తల అడ్డంగా ఊపింది. అక్కడ్నుంచి కదల్లేదు. కొద్దిగా తలవంచుకుని కనురెప్పలు మాత్రమే ఎత్తి అతనివైపే చూసింది. అతనూ చిరునవ్వుతో ఆమెనే చూస్తున్నాడు.

మనస్సుని గిలిగింతలుపెట్టే చూపులు, తన మెడలో పూలమాలల్ని వేస్తున్నాయ్!

అతను చిరునవ్వు నవ్వుతూ లేచి నిలబడ్డాడు. ఆమె గుండె వేగంగా కొట్టుకోసాగింది.

ఇంకా ఉంది

పర్సనల్ ఎజెండా

రిమా కళింగల్

మిస్ కేరళ రన్నర్ అప్ టైటిల్‌తోపాటు అనేక అవార్డులు దక్కించుకున్న ఘనత కేరళ కుట్టి రీమా కళింగల్‌కు ఉంది.

మోడల్, మలయాళ తార. తన అభిప్రాయాలను యథేచ్ఛగా వెల్లడించడంలో ముందుంటుంది రీమా. ఆమె వ్యక్తిగత విశేషాలు.

▸ **నా తొలి అడిషన్ అనుభూతులు :** చాలా అద్భుతమైనవి. మరువలేనివి. నాకు అప్పట్లో పరిశ్రమ గురించి ఏమీ తెలియదు. డ్యాన్స్ రియాలిటీ షో, వొడా ఫోన్ థకథిమిమాత్రం తెలుసు.

సినిమాకోసం మొదటిసారిగా శ్యామ్‌ప్రసాద్ గారు అడిషన్‌కు పిలిచినప్పుడు మరో ఆలోచన లేకుండా వెళ్ళాను. సౌకర్యంగా ఫీలయ్యాను. ప్రాజెక్టు లభించింది

▸ **మొదట్లో చేసిన పాత్రలు :** సిటీ ఆఫ్ గాడ్, నిద్ర, 22 ఫిమేల్ కొట్టాయం సినిమాల్లోని పాత్రలన్నీ హెవీ డ్యూటీ రోల్సే. మానసికంగా, శారీరకంగా, ఎమోషనల్‌గా పూర్తిగా అలసిపోయాను. చాలా బరువు తగ్గానుకూడా

▸ **పాత్రల ఎంపిక :** ప్రతి పాత్రలోనూ ప్రేక్షకులను అలరించగలగాలి. నా ప్రేక్షకులు సినిమాలో నిమగ్నమయిపోవాలి. నేను చేసే పాత్రతో వారిలోని హావభావాలు బహిర్గతం కావాలి. అందుకే ఇంటెన్స్ క్యారెక్టర్లంటే నాకు ఇష్టం

▸ ***ఓ నటిగా నా అభిప్రాయం :*** సినిమా అన్నిరకాల పాత్రలను, ఎమోషన్లను ప్రతిబింబిస్తుంటుంది. సాదాసీదాగా నాలుగు పాటలు, నాలుగు సన్నివేశాలతో నేను సరిపుచ్చుకోలేను. విభిన్న పాత్రల్ని ప్రయత్నిస్తాను

▸ ***ఓ నటిగా ఎదుర్కొనే పెద్ద ఛాలెంజ్ :*** ఓ నటిగా పాత్రను వినడం నుంచి స్క్రీన్‌మీద చూసుకునేదాకా ప్రతి అంశాన్నీ నేను ప్రేమిస్తాను. పాత్రకోసం వంద శాతం కృషి సాగిస్తాను. ఇదంతా ఛాలెంజ్ అని నేను భావించను. నాలోని మంచిని, అనుకూలతను నా కళకు అంకితం చేస్తాను.

అయితే ఇదంతా ప్రతిసారీ గ్లామరస్‌గా, గ్లిట్టరీగా ఉండదు. మరో కోణం ఉంటుంది. నేను నటించనప్పుడు ఛాలెంజింగ్‌గా ఉంటుంది.

ఓ నటిగా మనుగడ, వ్యక్తిగతం చాలా డిమాండింగ్‌గా ఉంటాయి

▸ ***ఈ రోజుల్లో చాలా పాత్రలు :*** గ్లామరస్‌గా కనపడడానికి, సాదాగా సాగిపోవడానికి పరిమితమవుతున్నాయి. 99 శాతం వర్క్ ఫోర్స్ హీరోదే అవుతున్నది


Courtesy : RITZ

▸ ***నా పని :*** ఇతరులకు స్ఫూర్తికావాలని కోరుకుంటుంటా. నాలోని ప్రతిభ ద్వారా దృఢంగా ముద్ర వేయాలని భావిస్తాను

▸ ***పెళ్ళితర్వాత :*** ఆడవారి జీవితం ఖచ్చితంగా మారుతుంది. నేను పని కొనసాగించాలనుకున్నా ఆఫర్లు తగ్గాయనే చెప్పుకోవాలి. పెళ్ళయ్యాక మహిళలు మళ్ళీ ట్రాక్‌లోకి రావడానికి రెండు మూడేళ్ళు పడుతుంది

▸ **పునరుత్తేజం పొందేందుకు :** పనితర్వాత తిరిగి ఉత్తేజాన్ని తెచ్చుకోవడానికి నాకు మంచి జీవిత భాగస్వామి ఉన్నాడు.

మేము ప్రపంచంతో సంబంధం లేకుండా కావాలనుకున్నప్పుడల్లా ప్రయాణాలు చేస్తాం

▸ ***ఈ యేడాది :*** అభాసం సినిమా విడుదల అవుతుంది. పూర్తిస్థాయి డ్యాన్స్ ప్రొడక్షన్‌కు ప్లాన్ చేస్తున్నాం

సెక్స్ జాతకం



ఏ రాశిలో పుట్టినవారు ఎటువంటి సెక్స్ జీవితం కోరుకుంటారు. ఏ రాశివారికి ఏ రాశి పురుషుడు తగిన జోడి అవుతాడు అనే విషయం మీద పలురకాలుగా అధ్యయనాలు జరుగుతున్నాయి.

ఆ అధ్యయనాల ఆధారంగా పలు పుస్తకాలు వెలువడ్డాయి. వీటిలో ఏ రాశివారు ఎటువంటి లైంగిక జీవితాన్ని ఇష్టపడతారనేది స్పష్టం చేయబడింది. అవి చాలావరకు నిజమేనంటున్నారు అక్కడి మహిళలు. మన దేశ జాతక అంచనా విధానానికి, రాశుల నిర్ణయానికి, ఐరోపా ఖండ జాతక విధానాలకు తేడా వుంది. మనది నక్షత్ర ఆధారితమైతే వారి రాశులు తేదీల ఆధారంగా వుంటుంది.

పరిశోధనలు అక్కడ జరిగాయి కాబట్టి వారి రాశుల విధానం ప్రకారమే సెక్సీ జాతకాల వివరాలు ఆ పుస్తకాలలో వున్నాయి.

ఏరిస్ (మార్చి 21-ఏప్రిల్ 20)
టారస్ (ఏప్రిల్ 21-మే 21)
జెమిని (మే 22-జూన్ 21)
క్యాన్సర్ (జూన్ 22-జూలై 23)
లియో (జూలై 24-ఆగష్టు 23)
విర్గో (ఆగష్టు 24-సెప్టెంబర్ 23)
లిబ్రా (సెప్టెంబర్ 24-అక్టోబర్ 23)
స్కార్పియో (అక్టోబర్ 24-నవంబర్ 22)
సాజిట్టారస్ (నవంబర్ 23-డిశంబర్ 22)
కాప్రికాన్ (డిశంబర్ 23-జనవరి 20)
ఎక్వేరియస్ (జనవరి 21-ఫిబ్రవరి 19)
పిసెస్ (ఫిబ్రవరి 20-మార్చి 20)

మీ పుట్టినరోజును, ఐరోపావారి పద్ధతిలో మీ రాశిని గమనించి దానికి తగినట్టుగా సెక్స్ జాతకం తెలుసుకోవటంద్వారా జీవితంలో సెక్స్ ఆనందం పెరుగుతుంది.

ఏరియస్

ఈ రాశి ఆడవారికి అహంభావం అధికం. 'అందరికీ నచ్చినదే నాకసలే నచ్చదురోయ్' అన్నట్టుగా భిన్నమైన సెక్సీభంగిమలను ఆశిస్తారు. వీరికి సాధారణ, సాంప్రదాయ భంగిమలకన్నా ప్రయోగాత్మక భంగిమలు ఇష్టం.

వీరికి బాగా ఇష్టమైన భంగిమ పురుషుడు వెనక నుండి ఆమెలోకి ప్రవేశించటం. తన అంగసౌందర్యాన్ని కనులారా పురుషుడు చూడాలన్నది కోరిక. అలా అతని దృష్టి మొత్తం అక్కడే వుంటూ సెక్స్ చేయాలనుకుంటుంది. అది ఆమెకు బాగా ఇష్టమైన భంగిమ. ఈ భంగిమలో ఆమెకు అధికంగా తృప్తి లభించటమే కాదు ఆమె అహంభావం తృప్తి చెందుతుంది.

టారస్

టారస్ రాశిలో పుట్టిన ఆడవారు సాంప్రదాయవాదులు. సున్నితంగా వ్యవహరిస్తారు. సాధారణ భంగిమల్లో అయినా తృప్తి వుంటుందని, తృప్తికోసం ప్రయోగాల జోలికి వెళ్ళనక్కరలేదన్నది వీరి అభిప్రాయం.అందుకే వీరు సర్వసాధారణ సెక్సీ భంగిమ అయిన పురుషుడుపైన, స్త్రీ కింద వుండే భంగిమను కోరుకుంటారు.

ఇద్దరి శరీరాలు పూర్తిగా ఒకరితో మరొకరివి తగులుతూ వుండాలని, శరీరంలోని అన్ని భాగాలను పురుషుడు స్పృజించి, తృప్తిపరచాలని అందుకు తగినది పురుషుడుపైన వుండి సెక్స్ చెయ్యటం అనేది ఆడవారి అభిప్రాయం.

జెమిని

ప్రయోగాలకు పెట్టింది పేరు. జెమినిరాశి మగువలు సెక్స్‌లో ప్రయోగాలు లేకుంటే ఉప్పులేని పప్పులా చప్పగా వుంటుందనేది వారి అభిప్రాయం. ఎన్నోరకాల ప్రయోగభంగిమలను స్వాగతించినా జెమినిరాశివారు బాగాఇష్టపడే భంగిమ ఒకటుంది.అందులో శరీరభాగాలన్నీ తాకిడికన్నా, ముఖ్య లైంగికఅంగాల రాపిడికే ప్రాధాన్యత వుంటుంది. ఈ భంగిమలో జెమిని రాశి స్త్రీ తన కాళ్ళను మడిచి, పిరుదు భాగాన్ని కొంచెం పైకి ఎత్తి, తన బరువునంతా భుజం, మోచేతులు భరించేలా చేస్తుంది.

పురుషుడు తన మోకాళ్ళ మీద బరువునుంచుతూ అంగప్రవేశం చేయాలి. దీనితో రాపిడి అధికంగా, తృప్తి తారస్థాయిలో వుంటుంది.

అది జెమిని వారిష్టపడే భంగిమ.

క్యాన్సర్

క్యాన్సర్‌రాశి ఆడవారిది స్థిరమైన మనస్తత్వం. వారు కోరుకునేది శారీరక సుఖం కన్నా, మానసిక ఆత్మీయ అనుబంధం.తామునమ్మిన మగవారికి పూర్తిగా అంకితమైపోతారు.ఆ పురుషుడి కోసం ఏమైనా చేయటానికి సిద్ధం. అతని చిరుచూపులు, చిరుస్పర్శలకే పులకరిస్తారు.

తనచుట్టూ అతనిచేతులు బిగుసుకుంటేమరింత ఆనందిస్తారు. పడకగదిలో పక్కపక్కనే పడుకుని కళ్ళలోకి చూస్తూ వుండటం వీరికి బాగా ఇష్టం.

అలా తృప్తిగాకళ్ళలోకిచూసి, నెమ్మదిగా దగ్గరికి జరుగుతారు. అలా పక్కపక్కన పడుకున్న భంగిమలో జరిగే సెక్స్ వారికి ఇష్టం. వారి కాలును పురుషుడిమీద వేసి దగ్గరై, ఆ స్థితిలోనే తనలోకి రమ్మని పురుషాంగానికి స్వాగతం చెపుతారు.

లియో

ఏ పనిచేసినా తన మాట చెల్లాలనుకునే లియో అమ్మాయిలు లైంగిక అంశాలలో కూడా తనదే పైచేయి కావాలనుకుంటారు.

వారి దృష్టిలో పురుషుడుపైన, స్త్రీ కింద వుండే సెక్సీ భంగిమ అంటే పురుషుడి అధిపతి,ఆమె అందుకునేది అని ఒప్పుకోవటం.అందుకే వారికి ఈ సాంప్రదాయ భంగిమనచ్చదు.వీరికి బాగాఇష్టమైన భంగిమ ఆమెపైన పురుషుడు కింద వుండేటువంటిది.

ఈ భంగిమలో తాను సెక్స్‌ని నియంత్రిస్తున్నానని ఆమెమనసులో అనుకుంటుంది. సెక్స్‌లో వేగం,అంగప్రవేశ పద్ధతి, కదిలే వేగాలు అన్నీ తాను కోరుకున్నట్లుగా జరుగుతున్నాయన్నతృప్తి వీరిది.

విర్గో

విర్గో రాశి అమ్మాయిలకి అంతా ఒక క్రమపద్ధతిలోజరగాలని వుంటుంది.

అంతా పర్ఫెక్ట్‌గా జరగాలి. ఏ పనిలో అయినా ప్రత్యేకత కనిపించాలి.కాబట్టి ఆ పర్ఫెక్షన్‌కోసం అప్పుడప్పుడు సరికొత్త భంగిమలను ఆశ్రయిస్తారు. వీరు ఇష్టపడే ప్రయోగాత్మక భంగిమ కూర్చుని చేసేది.

పురుషుడు కూర్చుని, కాళ్ళను వెడల్పుగా విస్తరించి పురుషాంగప్రదర్శన ఆమెకు చూపించి, మోకాళ్ళను మడిచి, అంగభాగాన్ని ముందుకు నెట్టి

Courtesy : FEMINA

కూర్చుంటే, ఆమె నెమ్మదిగా వంగి దగ్గరగా వచ్చి, ఒక కాలు తర్వాత మరొక దానిని అతని భుజాల మీద వేసి దగ్గరిగా జరుగుతుంది. ఈ భంగిమలో పురుషాంగం తనలోకి ప్రవేశించినప్పుడు, ఇతర భంగిమల్లో వెళ్ళనంత లోతుకు వెళ్ళి, తమకు పర్ఫెక్ట్ తృప్తినిస్తుందంటారు వీరు.

లిబ్రా

సందర్భానుసారంగా వ్యవహరించే వారు లిబ్రా రాశి స్త్రీలు. ఒకరు ఒకరికి తృప్తిని ఇచ్చి, ఆ తర్వాత మరొకరు తృప్తిపొందటం కాక ఇద్దరూ ఏకకాలంలో ఒకేలాంటి తృప్తిని రెండవ వారికి అందించాలని కోరుకుంటారు. అందుకోసం వీరు కోరుకునే భంగిమ చిత్రంగా వుంటుంది.

వీరు ఇష్టపడే సెక్సీభంగిమ ఇద్దరికీ ఏకకాలంలో తృప్తిని ఇచ్చే 69 భంగిమ.

ఒకరి ముఖంరెండవవారి లైంగికఅంగం దగ్గర వుంటుంది. నోటితో అందించే సెక్స్ సుఖం ఆ భంగిమలో జరుగుతుంది.

ఇది వారుకోరుకునే ఒక ప్రయోగాత్మక భంగిమ. అలాగని దానితోనే తృప్తి పొందరు. మిగిలిన భంగిమలకు తోడుగా దీనిని ఇష్టపడతారు.

స్కార్పియో

రోజులోని మిగిలిన సమయంలో ఎలా వున్నప్పటికీ రాత్రి వేళ వీరిపద్ధతి మారిపోతుంది. మిగిలిన పనులలో పురుషుడి మాట ప్రకారం అనుసరించినా పడకగదిలో తనమాటే చెల్లాలనుకుంటారు స్కార్పియో రాశివారు.

ఒకరి ముఖంలోకి మరొకరు చూస్తూ, ఒకరి ఆనందాన్ని ఇంకొకరు గమనిస్తూ, సెక్స్‌లో పాల్గొనటం వీరికి ఇష్టం. అందుకోసం వీరు పురుషుడిని నగ్నంగా సోఫా లేదా పరుపు అంచున కూర్చోమంటారు.

తాము అతని ఒడిలోకి అటూ ఇటూ కాళ్ళువేసి చేరతారు. అతని మెడచుట్టూ చేతులు వేసి తన కదలికలతో సెక్స్ ప్రారంభిస్తారు. పురుషాంగ ప్రవేశ కోణం, యోనిలో లోపలికి, బయటకు కదిలే వేగం వంటివన్నీ తాను నియంత్రిస్తుంది. వేగం పెంచటం, తగ్గించటం, క్లైమాక్స్ వంటివన్నీ తన చేతుల్లో వుండే భంగిమ వారికి బాగా ఇష్టమైనది.

సాజిట్టారస్

వీరి ప్రయోగభంగిమలు మిగిలిన వారికన్నా కొత్తగా వుంటాయి. పురుషుడిని కుర్చీలో కూర్చోపెట్టి అతని ఒడిలో ఆమె కూర్చోటానికి ఇష్ట పడుతుంది. సెక్స్ సమయంలోనూ ఇటువంటి భంగిమాప్రయోగం కావాలంటుంది.

నగ్నంగా కూర్చుని అతగాడు తన ముఖకవళికలను చూసేందుకు వీలు లేకుండా, అతను చేసే చిలిపి పనులను ఆనందించటం ఈ రాశి వారికిష్టం.

ఆ భంగిమలోనే అతను తనలో ప్రవేశించాలన్నది కోరిక. ఆ భంగిమలో అతను తనలో ప్రవేశిస్తూండగా, తన శరీరం స్పందించే తీరును బట్టి అతగాడు వేగాన్ని పెంచటం, తగ్గించటం ఆమె గమనిస్తూ, తృప్తి పొందుతుంది.



Courtesy : GROVERSONS GROUP

కాప్రికాన్

బాగా నమ్మకం ఏర్పడిన తర్వాతగాని సెక్సీ అంశంలోవారు కొత్తదనం కోరుకోరు. ఒక సెక్సీ దశ లేదా భంగిమలో సంపూర్ణ తృప్తి, ఆనందం పొంది అది సౌకర్యవంతంగావున్నదనుకున్నతర్వాతే మరో పద్ధతికి పచ్చజండా ఊపుతారు.

అందుకే వీరిలో సెక్సీవిశ్వాసం కలగాలి. అది కలిగించేది ఫోర్‌ప్లే.

అందుకే ఈ రాశివారికి బాగా ఇష్టమైనది ఫోర్‌ప్లే. చేతలతో మాత్రమే కాక, మాటలతో ఆమెని మైమరిపించాలనుకుంటారు ఈ రాశివారు.

ఫోర్‌ప్లేని పొడిగించి, మాట్లాడి ఆమెను సిద్ధంచేస్తే అప్పుడే ఆమె సెక్సీ ప్రయోగాలకు రెడీ అవుతుంది. అప్పటివరకు ఆమెలో ఉత్సాహం లేక చాలా రొటీన్ సెక్స్ లైఫ్ సాగిస్తుంది.

ఎక్వేరియస్

మగవాడు కొత్త భంగిమను ప్రతిపాదిస్తే అంగీకరిస్తారు. ఒకవేళ అతనిలో చొరవ లేకుంటే తాను చొరవతీసుకోటానికి సిద్ధం. వీరికి ఇష్టమైన ప్రయోగ భంగిమ ఒకటుంది.

పురుషుడుని మోకాళ్ళమీద కూర్చోబెడతారు. తన వేళ్ళను అతని భుజాలమీద వేస్తారు.

ఆపైన చేతులమీద తన బరువును భరిస్తూ పిరుదుల భాగాన్ని పైకి ఎత్తుతారు.

దీనివలన యోని రంధ్రం చిన్నదవుతుంది. ఆ భంగిమలో పురుషాంగం రాపిడి ఆమెలోని 'జిస్పాట్'కి అందిస్తుంది. 'జిస్పాట్'కి రాపిడి అత్యంత ఆనందం, తృప్తినిస్తుంది. ఈ భంగిమలో అతని ముఖంలోని భావాలు కనిపించవు. అతని ఆనందాన్ని, తృప్తిని ఊహించుకుంటూ, మరింతగా అతనికినచ్చేలా కదలగలదు ఆమె.

పైసెస్

పైసెస్ రాశి అమ్మాయిలు అణుకువగా వ్యవహరించేవారు. తన భాగస్వామికి ముందుగా తృప్తినిచ్చి ఆపైన తాను తృప్తిపొందటం ఆమె ఆలోచన.

అందుకే అతడి తృప్తితో సెక్స్‌ఆగిపోదు ఈ రాశి ఆడవారితో. ఆ తర్వాతే అసలు మజా మొదలవుతుంది. తనలో స్ఖలించి తృప్తి పొందిన పురుషుడిని రెండవ రౌండ్‌కు సిద్ధంచేస్తుంది.

తొలిరౌండ్‌లో నిన్ను నేను తృప్తిపరిచా ఇక నువ్వు నాకు తృప్తినివ్వు అన్నట్టుగా అతనిని వెల్లకిలా పడుకుని, కాళ్ళను పక్కకుజరిపి, అంగాన్ని తనకు అందించమంటుంది.

అప్పుడుతాను అతనిమీద వుండి అతడి అంగం ఎక్కడెక్కడ తగిలితే తనకు తృప్తినిస్తుందో అది చేస్తుంది. క్లైటోరిస్‌మీద పురుషాంగంతో రాపిడిని పెంచుకుంటుంది. ఇది ఆమెలో అతివేగంగా భావప్రాప్తిని కలిగిస్తుంది. ఇటువంటి సెక్సీ భంగిమ ప్రయోగమంటే ఈ రాశివారికి ఇష్టం.

టి.సుదర్శన్



గుడ్డి జోస్యం

ఒకసారి ఒక పేదవాడూ, వాడి భార్యా పొట్టచేత పట్టుకుని బాగ్దాదు నగరానికి వచ్చారు. వాళ్ళు రోజూ పనికోసం వీధుల వెంట తిరుగుతూ ఉండటం చూసి ఒక పెద్ద మనిషి పేదవాడితో-

"ఎందుకు రోజూ మీరు వీధుల వెంబడి తిరుగుతున్నారు?" అన్నాడు.

"అయ్యా, కూలికోసం తిరుగుతున్నాను" అన్నాడు పేదవాడు.

"ఏదైనా వృత్తి చేసుకోరాదా?" అన్నాడు పెద్ద మనిషి.

"ఏం చెయ్యను? నాకే వృత్తీ రాదు" అన్నాడు పేదవాడు.

"అలా అయితే ఒక గొడ్డలి తీసుకుని సుంకాల కచేరీ దగ్గరికి పోతే కట్టెలు పేళ్ళువేసుకుని నాలుగు డబ్బులు సంపాదించుకోవచ్చునే!" అన్నాడు పెద్ద మనిషి. పేదవాడు మర్నాడు గొడ్డలి తీసుకుని సుంకాల కచేరీ ప్రాంతాలకు వెళ్ళాడు.


అక్కడ కట్టెలను పేళ్ళుగానరికి అందు వల్ల వచ్చిన కొద్ది డబ్బులతో తన పొట్టా, తన భార్య పొట్టా పోషించుకుంటూ కాలం గడపసాగాడు.

ఒకనాడు పేదవాడి భార్య, "ఇదుగో, నేను హమామ్‌కు వెళ్ళి స్నానం చేసిరావాలి, డబ్బులుంటే ఇయ్యి" అన్నది భర్తతో.

పేదవాడు డబ్బులు తీసి ఇచ్చాడు. భార్య స్నానశాలకు వెళ్ళింది.అక్కడ గొప్ప గొప్ప వాళ్ళంతా వచ్చి స్నానాలు చేస్తున్నారు. తన పేదరికం తలుచుకుని ఆవిడకు చచ్చే సిగ్గయింది.

ఇంతలో నలుగురూ, 'ఆస్థాన జ్యోతిష్కుడి భార్య!' అనుకోవటం విని పేదవాడి భార్య, అందరిలాగే తలఎత్తి, మెడనిక్కించి చూసింది. ఆ సమయంలో స్నానశాల లోకి ఆస్థాన జ్యోతిష్కుడి భార్య ఠీవిగా ప్రవేశించింది.





"ఛీ, నా బతుకు ఏం బతుకు! పెళ్ళామయితే ఆస్థాన జ్యోతిష్కుడి పెళ్ళామే కావాలి!" అనుకుంటూ పేదవాడి భార్య స్నానం చేసి ఇంటికి పోయింది.

తన భర్త ఇంటికి రాగానే ఆవిడ "ఇదుగో, నువ్వు వెంటనే ఆస్థాన జ్యోతిష్కుడి వవుతావా? లేక నన్ను వది లేసి వెళ్ళిపోతావా?ఏదో ఒకటి తేల్చుకో!" అన్నది.

పేదవాడు నిర్ఘాంత పోయి, "నాకు చదువేరాదే. నేను ఆస్థాన జ్యోతిష్కుడు కావటమెలాగ...?" అని అన్నాడు.

"అదంతా నాకు తెలీదు. ఆస్థాన జ్యోతిష్కుడివి అయి గాని నీ మొహం నాకు చూపకు!" అన్నది భార్య.

చేసేదిలేక పేదవాడు కాగితాలూ, కలమూ, సిరా బుడ్డీ పట్టుకుని స్నానశాల వద్దకు వెళ్ళి ద్వారంవద్ద కూర్చుని, నలుగురికీ కనిపించేలాగా "యంత్రాల" బొమ్మలు గీయసాగాడు.

కాస్సేపట్లో స్నానశాలకు ఖలీఫాయే స్వయంగా వచ్చాడు.

అందరూ ఆయనచుట్టూమూగి అవీ ఇవీ యాచిస్తూండటం చూసి పేదవాడు, "ఏలినవారు ఒక్కసారి ఇలా దయ చేస్తారా?" అని ద్వారం వద్ద నుంచి అడిగాడు.

ఏ బుద్ధిన ఉన్నాడో ఖలీఫా స్నానశాలలో నుంచి ద్వారం వద్దకు వచ్చాడు. ఆ క్షణంలోనే స్నానశాల కప్పు కాస్తా కూలిపడింది.

"కాస్త అయితే ఖలీఫాగారి ప్రాణం పోయి ఉండేది! ఆ జ్యోతిష్కుడెవడో చాలా గొప్పవాడై ఉండాలి, ఖలీఫా గారికి పెద్ద గండం తప్పించాడు!" అని అందరూ పేదవాణ్ణి మెచ్చుకున్నారు.


అక్కడ చేరిన వారంతా తమ దగ్గిర ఏది ఉంటే అది పేదవాడికి బహూకరించారు. ఖలీఫా మాట వేరే చెప్పనక్కర్లేదు.

ఆ బహుమానాలన్నిటినీ పట్టించుకుని పేదవాడు ఇంటికి వెళ్ళి, "ఓయ్, చూశావా ఈ బహుమానాలన్నీ?" అన్నాడు సంతోషంతో.

"ఎవడిక్కావాలి ఈ బహుమానాలు? నువ్వు ఆస్థాన జ్యోతిష్కుడివి అయావా, లేదా? అది ముందు చెప్పు!" అన్నది భార్య.

పేదవాడు బిక్క మొహం వేసి-

సేకరణ : చందమామ రావే



"ఇంకా లేదు" అన్నాడు.

"అయితే నీ మొహం నాకు చూపించకు!" అన్నది భార్య. పేదవాడు వెళ్ళిపోయి స్నానశాల బయట మళ్ళీ తిష్ఠవేశాడు.

ఒకరోజు ఖలీఫా గారి వజ్రపుటుంగరం పోయింది. ఎంత వెతికినా కనిపించలేదు.

చివరకు ఎవరో "ఆ హమామ్ ద్వారం వద్ద కూర్చునే జ్యోతిష్కుడు చాలా గట్టివాడు. ఖలీఫాగారి ప్రాణాలు కాపాడాడుకూడానూ. ఈ దొంగతనం అతనివల్లనే బయటపడాలి...!" అన్నారు.

ఇంకేముందీ? ఖలీఫా పేదవాణ్ణి పిలిపించి తన వజ్రపుటుంగరం ఎక్కడ ఉన్నదీ కనిపెట్టమన్నాడు.

"ఏలినవారు నాకు కొంచెం వ్యవధి ఇవ్వాలి" అన్నాడు పేదవాడు, ఏమి చెయ్యటానికీ తోచక.

"రెండు రోజులు తీసుకో కావలిస్తే" అన్నాడు ఖలీఫా. ఈలోపల బాగ్దాదు వదిలి పారిపోదామనుకున్నాడు పేదవాడు.

కాని ఖలీఫా మనుషులు అతణ్ణి రాజమందిరంలోనే ఒక పెద్ద గదిలో బంధించి అతనికి కావలిసిన ఆహారం వగైరాలన్నీ అక్కడికే తెచ్చిపెట్టారు. పేదవాడికి మతిపోయినట్టయింది. అతను రోజల్లా కిటికీ దగ్గర నిలబడి బయట ఉన్న మైదానం కేసి చూస్తూ ఉండి పోయాడు.

ఆ మైదానంమీద కొన్ని పెద్ద బాతులు కనిపించాయి. వాటిలో ఒక బాతు కుంటిది. అది జబ్బుగా కూడా ఉన్నట్టు పేదవాడి కళ్ళకు కనిపించింది.

పేదవాడు దాన్నిచూసి, "ఇదీ, పాపం, నాలాగే ఉంది" అనుకున్నాడు.

అతను రెండురోజులూ దాన్నే చూస్తూ ఉండిపోయాడు. మూడోరోజున ఖలీఫా మనుషులువచ్చి గదితలుపు తెరిచి, పేదవాణ్ణి ఖలీఫా వద్దకు తీసుకుపోయారు.

"నా ఉంగరం ఏమయ్యింది? దాని ఆచూకీ నీకేమైనా అంతుచిక్కిందా?" అని ఖలీఫా అడిగాడు.

"ఏలినవారు కరుణించాలి. నేనీ రెండు రోజులూ ఒక కుంటి బాతును తప్ప ఇంకేమీ చూడలేదు" అన్నాడు పేదవాడు.

"కుంటి బాతు" అని అతను అంటుండగానే ఖలీఫా మనుషులు పరిగెత్తుకుంటూ పోయి కుంటి బాతును పట్టుకుని దానిపొట్ట కొయ్యగా, అందులో ఖలీఫా పోగొట్టుకున్న వజ్రపుటుంగరం దొరికింది.

ఆ ఉంగరాన్ని ఒక దాసీది దొంగిలించి, ఎక్కడా దాచటానికి లేక, ఒక బాతుచేత మింగించి, గుర్తుగా ఉండగలందులకు దానికాలొకటి విరిచింది.

పేదవాడి జ్యోతిష ప్రజ్ఞకు ఖలీఫా మెచ్చుకుని అంతులేని బహుమతులిచ్చాడు.

పేదవాడు ఇంటికి పోయి, "ఎలాంటి బహుమతులు తెచ్చానో చూడు" అన్నాడు భార్యతో.

"నాకు బహుమతుల మాటచెప్పకు. ఆస్థాన జ్యోతిష్కుడివయావా లేదా?" అన్నది భార్య.

"ఇంకా లేదు" అన్నాడు భర్త విచారంగా మొహం పెట్టి.

"అయితే నాకు నీ మొహం చూపించకు!" అన్నది భార్య. పేదవాడికి ప్రాణం విసిగి పోయింది. నేరుగా ఖలీఫాను అడిగేసి లేదనిపించుకుదామనుకుని బయలుదేరి వెళ్ళాడు. ఖలీఫాగారు మిద్దెమీద కూర్చుని ఉన్నాడు ద్వారపాలకులు పేదవాణ్ణి అక్కడికి తీసుకుపోయారు.

"ఏలినవారిని ఒక్కటి కోరదామని వచ్చాను. తమరు కరుణించినట్టయితే నాకు తమ ఆస్థాన జ్యోతిష్కుడుగా ఉండాలని ఉంది" అన్నాడు పేదవాడు.

ఆ సమయానికి ఒక నౌకరు ఒకసంచీలో ఏదో పెట్టుకుని ఖలీఫా వద్దకు వస్తూ దూరాన కనిపించాడు.

"ఆ వచ్చేవాడు ఏం తెస్తున్నాడో చెబితే నిన్ను ఆలాగే ఆస్థాన జ్యోతిష్కుడుగా పెట్టుకుంటాను" అన్నాడు ఖలీఫా.

పేదవాడి గుండె జారిపోయింది.

"ఏలినవారు మన్నించాలి! తమరిని హమాము నుంచి బయటికి రమ్మన్నాను. ఆ సమయానికే కప్పు కూలింది. కుంటి బాతు కనపడిందన్నాను. దాని పొట్టలో వజ్రపుటుంగరం దొరికింది. కుందేలు ఎంత యుక్తిగలదైతే ఏం లాభం, వేటగాడి ఉచ్చులో పడక తప్పదు!" అన్నాడు పేదవాడు.

ఇంతలో నౌకరు దగ్గరికి వచ్చి మూటలో ఉన్న కుందేలును ఖలీఫాకు చూపించాడు.

"శభాష్! శభాష్! నీకంటె గొప్ప జ్యోతిష్కుడు ప్రపంచంలో ఉంటాడనుకోను. నిన్ను ఈ క్షణంనుంచే మా ఆస్థాన జ్యోతిష్కుడుగా నియమిస్తున్నాను!" అన్నాడు ఖలీఫా సంతోషంగా.

పేదవాడి రొట్టె విరిగి నేతిలో పడింది.

అతడు ఇంటికివచ్చి సంగతి చెప్పగానే, భార్య పొందిన ఆనందానికి అంతే లేదు.

ఆర్.సత్యనారాయణ



కామెడీ కథ

మధు ప్రపంచం



అన్నంరాజు పూర్ణచంద్రరావు

ఆఫీసు నుంచి ఇంటికి వస్తూనే మంచంమీద వాలిపోయాడు ముకుందరావు.

"ఏవండీ? ఏంటి ఒంట్లో బాగాలేదా?" వెనకాలే హడావుడిగా వచ్చింది భార్య జలజ.

"నీరసంగా ఉంది"

"అమ్మో సుగర్ ఏమైనా వచ్చిందేమోనండి. మా బాబాయికి కూడా ఈ వయసులోనే వచ్చింది. కాఫీ తాగి డాక్టర్ దగ్గరికి వెళ్దాం"

"ఏమీలేదులేవే. ఆఫీసులో పనిఎక్కువగా ఉంది"

జలజ కాఫీ ఇచ్చి బలవంతంగా డాక్టరు దగ్గరికి బయలుదేరదీసింది.

స్కూటర్‌మీద డాక్టరు దగ్గరికి బయలుదేరారు. దారి పొడుగునా "డాక్టర్‌గారు మాకు ముప్పై సంవత్సరాలనుంచి తెలుసు. హస్తవాసి మంచిది" ఆయన చరిత్ర అంతా చెప్తూనే ఉంది. స్కూటర్ 'కనకయ్య ఆర్.ఎమ్.పి.' ఇంటి ముందు ఆగింది.

"ఆర్.ఎమ్.పి.నా?" ముకుందం గొణిగాడు.

డాక్టరు ఒక పావుగంట స్టెతస్కోపుతో అన్ని పరీక్షలు చేశాడు. "అమ్మాయి... మీ ఆయనకి షుగర్‌అని అనుమానంగా ఉంది. రక్తపరీక్షలు చేయించి రేపు సాయంత్రం రండి" జలజ కంగారుపడింది.స్కూటర్ మీద ఇంటికి బయలుదేరారు.

కాసేపు పడుకున్నాక భోజనానికి పిలుపొచ్చింది. టేబుల్‌పై రెండురొట్టెలు,బెండకాయకూర."ఇదేంటి రైస్ చేయలేదా" ముకుందం అడిగాడు.

"మీకు ఇకనుంచి రాత్రి భోజనం ఇదే. జలజ నవ్వింది. మర్నాడు ప్రొద్దున్నే లేచి ల్యాబ్‌కి వెళ్ళి ఫాస్టింగ్, టిఫిన్ చేసి పోస్ట్‌లంచ్ బ్లడ్ సాంపిల్ ఇచ్చి వచ్చాడు ముకుందం. "జలజా కాఫీ తీసుకురా" జలజ కప్పు తెచ్చింది. కప్పు చల్లగా ఉంది.

"ఇదేంటి?"

"బెండకాయ కోసి రాత్రంతా నీళ్ళల్లో నాన పెట్టాను. ఆ నీళ్ళు షుగర్‌వాళ్ళకిమంచిది. వాట్సాప్‌లో మెసేజ్ చూశాను"

'దీనికి స్మార్ట్‌ఫోన్ కొనిచ్చి పెద్ద తప్పు చేశాను' లోపల గొణుక్కున్నాడు.

అరగంట తర్వాత చేదు కాఫీ తాగాడు. మళ్ళీ అరగంటకి జలజ కప్పులో కాకరకాయ రసం తెచ్చి "తాగండి. మా బాబాయి రోజూ ఇదే తాగేవాడు"

"ఆయన ఉన్నాడా? పోయాడా?" అరిచాడు ముకుందం. "ప్రస్తుతం కోమాలోఉన్నాడు"

కష్టంమీద రసంతాగి మిగతాది జలజ చూడకుండా వాకిట్లో మొక్కల్లో కుమ్మరించాడు.

ఆఫీసు టైమైంది. స్కూటరు మీద బయలుదేరాడు. వెళ్ళగానే మేనేజరు దగ్గర్నించి పిలుపు. "ముకుందం నీకు షుగరటగా. మీ ఆవిడ ఫోన్‌చేసింది. ఒక వారం శెలవు తీసుకో"

"అక్కర్లేదు సార్"

"షుగర్‌ని నిర్లక్ష్యం చేయకూడదు. మా ఫాదర్ ఇట్లాగే షుగర్‌ని నిర్లక్ష్యం చేసి చివరిరోజుల్లో ఇబ్బంది పడ్డాడు. ఇంటికి వెళ్ళి రెస్ట్‌తీసుకో"

చేసేదేమీలేక ఇంటికి చేరాడు ముకుందం. లంచ్ టైం అయింది.

"భోజనానికి రండి" జలజ పిల్చింది.

టేబుల్ దగ్గరికి వచ్చాడు. కంచంలో మూడు అన్నం ఉండలు ఉన్నాయి. పక్కన బెండకాయ కూర, పాలకూర పప్పు వాళ్ళ నాన్న ఆబ్దికానికి పెట్టిన మూడు పిండాలు గుర్తుకొచ్చాయి ముకుందానికి.

"షుగర్ వాళ్ళు అన్నం తక్కువతినాలి. ఆకు కూరలు, పచ్చికూరలు బాగా తినాలి" జలజ నవ్వుతూ చెప్పింది. కూరలు చప్పగా, చేదుగా ఉన్నాయి.

"మెంతిపొడి చల్లాను మంచిదని" జలజచెప్పింది.

"మరి ఉప్పు ఎందుకు వెయ్యలేదు?"

"రాజుగారు చెప్పారు. షుగర్ వాళ్ళు ఉప్పు తిన కూడదని"

"ఆయన ఎవరు?"

"ఆయుర్వేద డాక్టర్. మా నాన్న ఫ్రెండ్"

షుగర్ వ్యాధికి, ఉప్పుకి ఏమిటి సంబంధం. ముకుందానికి అర్థంకాలేదు. భోజనం అయింది కానీ కడుపు నిండలేదు.

ఒక గంట పడుకొని లేచాడు. వంటింట్లో మొన్న తెచ్చిన చక్రాలు ఉన్నాయి. డబ్బా తీశాడు. "ఏం చేస్తున్నారు" జలజ వెనకాలే వచ్చింది.

"మీరు ఆయిల్‌ఫుడ్ తినకూడదు" ఆకలేస్తే ఇవి తినండి. పెద్ద మేరీ బిస్కట్ ప్యాకెట్ చేతిలోపెట్టి చక్రాలడబ్బా తీసుకుని జలజ వెళ్ళిపోయింది.

"టీ పట్టుకురా" అరిచాడు. జలజ కప్పుతో వచ్చింది. లోపల ఏదో రసం.

"తాగండి గోధుమ గడ్డి జ్యూస్. టీ తర్వాత తాగొచ్చు"

"నా బొంద జ్యూస్" గొణుక్కుంటూ తాగాడు. కాస్సేపటికి తెచ్చింది. అందులో దాల్చిన చెక్కపొడి వేసింది. ఘాటుగా ఉంది.

"ఇవాళే ఫేస్‌బుక్‌లో చూశాను. దాల్చినచెక్క షుగర్ వాళ్ళకి మంచిది" జలజ కళ్ళు తిప్పుతూ చెప్పింది. ఒక అరగంట తర్వాత మళ్ళీ కప్పు తెచ్చింది.

"ఇదేంటి" అడిగాడు ముకుందం.

"నేరేడు, అలోవెరా జ్యూస్. తాగండి" గదమాయించింది. దీనికి జలజ బదులు జలగ అని పేరు పెట్టాల్సింది అనుకున్నాడు ముకుందరావు.

సాయంత్రం ఇద్దరూ వెళ్ళి రిపోర్టులు తీసుకుని డాక్టర్ దగ్గరకి వెళ్ళారు.

రిపోర్టులు చూసి "మీకు షుగర్ ప్రారంభ దశలో ఉంది. మందులు మొదలుపెట్టాలి. ఒక నెల అర ముక్క వేసుకుని తర్వాత పూర్తిగా వాడదాం. ఫాస్టింగ్ 110ఉంది.పోస్ట్ లంచ్ 140ఉంది" ఇంటికి చేరారు.

"మందులు తెచ్చుకోండి" జలజ చెప్పింది.

"ఒక వారం ఆగి మొదలుపెడదాంలే" విసుగ్గా అన్నాడు ముకుందం.

రాత్రి అయింది. రొట్టెల భోజనం పూర్తి చేసుకుని మంచంమీద వాలాడు. వంటగది సర్దుకుని టీవీ సీరియల్ చూసి జలజ 11 గంటలకు బెడ్‌రూమ్‌లోకి వచ్చింది. మల్లెపూలు గుభాళిస్తున్నాయి. జలజని దగ్గరికి లాక్కున్నాడు. దూరంగా జరిగింది.

"ఏమయింది?"

"పనిమనిషి కనకమ్మ చెప్పింది. వాళ్ళాయనకి షుగర్ ఉంది. సెక్సులో పాల్గొన్న వెంటనే హార్ట్ఎటాక్ వచ్చి పోయాడు. మీకు తగ్గేదాకా ఇవన్నీ మర్చిపోండి" జలజ ఇంకా దూరంగా జరిగింది.

"దాని మొగుడికి డెబ్బై ఏళ్ళు ఉన్నాయి. వాడు దేనికి చచ్చాడో. వాడికి నాకు పోలిక ఏమిటి?" ముకుందం విసుక్కున్నాడు.

"నే చెప్పాను కదా! మీ ఇంటికి వాస్తు బాగాలేదని. అందుకే అల్లుడుగారికి మధుమేహం వచ్చింది" మావగారి గొంతు.

కలా, నిజమా ఆలోచిస్తున్నాడు. "లేవండి. అమ్మావాళ్ళు వచ్చారు" జలజ తట్టి లేపింది.

"వాళ్ళు ఎందుకు వచ్చారు సెడన్‌గా?"

"మీకు బాగాలేదని ఫోన్ చేశాను. వచ్చారు" బ్రష్ చేసుకుని హాల్లోకివచ్చాడు. భారీకాయాన్ని ప్లాస్టిక్ కుర్చీలో ఇరికించి పేపరుచూస్తున్నాడు మావగారు. జలజ కాఫీ ఇచ్చింది ఇద్దరికీ.

"దాల్చిన చెక్కపొడి తేనెలో కలిపి రోజూ తాగించు అల్లుడుగారికి"

"రేపటినుండి మొదలుపెడతా నాన్నా" మావగారు లేచి కిటికీలోంచి బయటకు చూశాడు.

"అమ్మాయి" పెద్దగా కేకపెట్టాడు.

జలజ పరిగెత్తింది కిటికీ దగ్గరికి.

"అరటి గెల దక్షిణంగా తిరిగి ఉంది. అందుకే మీ ఆయనకి రోగం"

"దానికి దీనికీ ఏమిటి సంబంధం" ముకుందం విసుక్కున్నాడు.

"ఉంటుంది. మీకు శాస్త్రం తెలీదు"

"ఏశాస్త్రం?" మావగారు మాట్లాడలేదు.

ముకుందం లోపల కంప్యూటర్ ముందు కూర్చున్నాడు. గంట తర్వాత జలజ కేకేసింది టిఫిన్‌కి రమ్మని. అప్పటికే మావగారు డైనింగ్ టేబుల్ దగ్గరికి చేరాడు. "ఏవండీ ఇవాళ పెసరట్టు చేశాను. షుగర్ వాళ్ళకి మంచిదట. నిన్న పేపర్‌లో చూశాను" జలజ నవ్వుతూ చెప్పింది.

"ఉప్మా పెసరట్టు తిని చాలా రోజులయింది" అనుకున్నాడు ముకుందం. నోరూరుతుంది. మావగారికి ముందు ఉప్మా, పెసరట్టు పెట్టింది.

తర్వాత ముకుందానికి రెండుపెసరట్లు పెట్టింది. "ఉప్మా ఏదీ?" అడిగాడు.

"షుగర్‌వాళ్ళు ఉప్మా పెసరట్టు కలిపి తినకూడదు" మావగారు తేపుతూ అన్నాడు.

"మీరు తినొచ్చా? మీకు బి.పి. ఉందిగా?" ముకుందం అరిచాడు.

"తినొచ్చు" మావగారు మూడు ఉప్మా, పెసరట్లు లాగించేశాడు.

కాస్సేపు పేపరు చూసింతర్వాత జలజ వచ్చింది. "నోరు తెరవండి" నోట్లో పటికబెల్లం వేస్తుందనుకున్నాడు. నల్లగా ఏదో నాలుక మీద పడేసింది.

నోరంతా కటిక చేదు. "ముసాంబరం అండీ" మా ఫ్రెండ్ ఆయేషా ఇచ్చింది. ఇది 40 రోజులు వాడితే షుగర్ పారిపోతుంది.

"నేనుపారిపోతేదరిద్రంవదిలిపోతుంది" అనుకున్నాడు. ముసాంబరానికి ముసారం బాగ్‌కి ఏమైనా సంబంధం ఉందా? ఆలోచిస్తూ పడుకున్నాడు. పక్కింటి ఆండాళమ్మ గొంతు వినపడింది. ఆవిడ ఆవకాయ, మాగాయ పెట్టి చుట్టుపక్కల వాళ్ళకి అమ్ముతుంది.

ఈరోజు ఆవకాయ, ముద్దపప్పు, నెయ్యి భోజనం ముకుందం ఆలోచిస్తూ మురిసిపోయాడు.

తెలుగు చుట్టానే

తెలుగు సినిమాలన్నా, తెలుగు భాష అన్నా రకుల్ ప్రీత్‌సింగ్‌కు మహాఇష్టం అట.

మాటలూ, ఆలోచనలూ అన్నీ తెలుగుచుట్టానే అంటున్నది. ఎక్కడ పని చేసినా తెలుగు తారనని చెప్పుకోవడానికే ఇష్టపడతానంటున్నది.

"పరాజయాలు ఎప్పుడూ పాఠాలు నేర్పుతూనే వుంటాయి.విజయం విలువను చాటిచెప్తాయి. కష్టపడడంలో ఏమాత్రం తేడాలేదు. ఇప్పుడు సినిమాలు ఆచితూచి ఎంపిక చేసుకోగలుగుతున్నాను కాని, మొదట్లో అందరి మాదిరే నన్ను ఎంచుకునే సినిమా కోసం ఎదురుచూశా.

ఇప్పుడేమో నా ప్రతిభకు నేనే పరీక్ష పెట్టుకుంటున్నాను" అని చెప్పింది రకుల్.





ప్రభుత్వాలు లిఖితపూర్వక హామీలు ఇస్తున్నాయి...కాని వాటిలో ఏ ఒక్కటి అమలు చెయ్యటం లేదు.

-అన్నాహజారే, సామాజిక ఉద్యమకారుడు

అందాల రహస్యాలు

పాలమీగడ తరకలన్నీ రంగరించి కుప్పపోసినంత మృదువుగా వుంటుంది శ్రీలంక బ్యూటీ జాక్వెలిన్ ఫెర్నాండెజ్. తన అందాల రహస్యం గురించి అడిగితే తాను తీసుకునే జాగ్రత్తలన్నింటినీ ఏకరువు పెట్టింది.

"బోలెడన్ని నీరు, గ్రీన్ టీ రోజంతా తాగుతుంటా. వీటితిన్నా వాటినుంచి సరైన పోషకాలు లభించే విధంగా జాగ్రత్త వహిస్తుంటా. ప్రతిరోజూ నిద్ర పోయే ముందు క్లెన్సింగ్, టోనింగ్, మాయిశ్చరైజింగ్ చేస్తుంటాను. ఆహారం విషయంలో నియమాలు తప్పకుండా పాటిస్తాను.

పండ్లరసాలు, సూప్‌లు, సలాడ్‌లు రోజూ తింటుంటా. పోల్ అండ్ కార్డియో ఎక్సర్‌సైజులు, యోగా, డ్యాన్స్ చేస్తుంటా. జుట్టు అందాన్ని కాపాడుకోవడంలోనూ చాలా శ్రద్ధ వహిస్తాను. ప్రతిరోజూ జుట్టుకు నూనె రాస్తుంటా. ప్రత్యేక ఉత్పత్తులు వాడతా" అంటూ వివరించింది.



భోజనానికి పిలుపు వచ్చింది. మావగారు ముందే టేబుల్ దగ్గర కాళ్ళు ఊపుకుంటూ కూర్చున్నాడు. ప్లేట్‌లో అన్నం ఎర్రగా ఉంది.

"దంపుడు బియ్యం మీకు మంచిదని నాన్నగారు ఊరి నించి తెచ్చారు" జలజ నవ్వింది.

దొండకాయకూర దోసకాయ పచ్చడి వడ్డించింది.

"ఆవకాయ వెయ్యలేదే"

"ఆవకాయ మీరు తినకూడదండీ"

"ఎవరు చెప్పారు?" అరిచాడు ముకుందం.

"ఆండాళ్ళమ్మ చెప్పింది. వాళ్ళాయన షుగర్ వచ్చింతర్వాత ఆవకాయ తిని రోగం ముదిరి చాలా బాధపడ్డాడుట"

"వాడు ఉన్నాడా? పోయాడా" ముకుందానికి తిక్కరేగింది.

"అయ్యో. బాగానే ఉన్నారండీ" సాంబారు వడ్డించింది. మామగారు సాంబారులో తెల్ల అప్పడాలు రెండు వేసుకుని నంజుకుంటున్నాడు.

"నాకు అప్పడం ఏదీ" అడిగాడు.

"నూనెకదండీ. మీరు తినకూడదు"

"ఛీ.. అప్పడం కూడా తినని వెధవ బ్రతుకు" గొణుక్కున్నాడు. తొందరగా భోజనంచేసి వాష్ బేసిన్ దగ్గర చెయ్యి కడుక్కుంటున్నాడు. వెనకనుంచి జుర్రుజుర్రు శబ్దం విని ఉలిక్కిపడ్డాడు.

తిరిగి చూస్తే మావగారు నూజివీడు రసం పెరుగుతో తింటున్నాడు. కాసేపు పడుకున్నాడు. నిద్రపట్టలేదు. ఒక రెండుగంటలు అటు ఇటు పొర్లాడు. వంటగదిలోంచి కమ్మని ఉల్లిపాయ పకోడీ వాసన. ఎక్కడిది వాసన. జలజని పిల్చి అడిగాడు.

"మనింట్లోనే"

"నాకు తేలేదేం?"

"మీరు కొన్నాళ్ళు నూనె వంటకాలు తినకూడదండి" జలజ లోపలికి వెళ్ళి ఒక కప్పుతో పచ్చి ఉల్లిపాయ ముక్కలు తెచ్చింది.

"తినండి. మీకుమంచిది" తిని కళ్ళవెంట ముక్కువెంట నీళ్ళు వచ్చాయి. ముకుందానికి. ఇంకానయం వెల్లుల్లి తెచ్చింది కాదు. షుగర్ వాళ్ళకి మంచిదని. చచ్చేవాడిని అనుకున్నాడు. మావగారు, అత్తగారు బ్యాగ్ సర్దుకుంటున్నారు.

"అల్లుడూ వెళ్ళొస్తాం" చెప్పాడు మావగారు.

'మాయందు దయవుంచి ఇక రాకండి' లోపల గొణుక్కున్నాడు. పైకి మాత్రం "నాలుగు రోజులు ఉంటే బాగుండేది" అన్నాడు.

"పొలం పనులు ఉన్నాయి" జలజ ఇద్దరినీ ఆటో దాకా సాగనంపి వచ్చింది. వంటింట్లోంచి ఒక కప్పు అందులో సగం తేనె ఉన్నాయి.

అమ్మయ్య తేనె తాగొచ్చు అనుకున్నాడు. అందులో నల్ల జీలకర్ర, దాల్చినచెక్క కలిపింది.

మనం చేసే తప్పులను మనలోని లోపలి మనిషి గ్రహించి ఖచ్చితంగా హెచ్చరిస్తాడు. - శ్రీశ్రీ రవిశంకర్,
ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురు



"స్పూన్‌తో తినండి" ఎక్కడ పారేస్తాడోనన్నట్టుగా ఎదురుగా కూర్చుంది. లోపల ఏదో చీమలు పాకుతున్నట్లు అయింది ముకుందానికి.

సెల్ మోగింది. శివాజీ దగ్గరనించి "రేయ్ సాయంత్రం మా ఇంట్లో పార్టీ ఉంది. 7 గంటలకి వచ్చెయ్" ముకుందానికి నాలిక లాగేసింది.

మందు తాగి పది రోజులయింది.

"షుగర్ వాళ్ళు మందు తాగకూడదు. ఇప్పుడే టీవీలో చూశా" జలజ నవ్వుతుంది.

ఏడుపు మొహం వేసుకుని టీవీ చూస్తూ కూర్చున్నాడు. పక్కన జలజ పకోడీలు తింటూ కూర్చుంది. "అక్కయ్యా" అనుకుంటూ వచ్చింది రమణి. అమ్మాయి ఈ ఊర్లోనే హౌస్ సర్జన్ చేస్తుంది. గాంధీ హాస్పిటల్లో.

"ఏంటి బావా? మొహం పీక్కుపోయింది?"

"మీ బావకి షుగర్"

"డాక్టర్ గారికి చూపించారా"

జలజ ప్రిస్క్రిప్షన్ చూపించింది.

"స్పెషలిస్ట్‌కి చూపించాలికానీ, ఆర్.ఎమ్.పి.కి చూపిస్తారా" రమణి కోప్పడింది. రేపు మా ప్రొఫెసర్ గారి దగ్గరికి వెళ్దాం ఆయన షుగర్ స్పెషలిస్ట్. ఎండ్రోకనాలజిస్ట్ అంటారు 10 గంటలకి రెడీగా ఉండండి" భోజనం చేసి అమ్మాయి వెళ్ళిపోయింది.

మర్నాడు ప్రొద్దున్న ముగ్గురూ ఆటోలో డాక్టరు గారి దగ్గరికి వెళ్ళారు. బాగా రష్‌గాఉంది. ఒక గంట నిరీక్షణ తర్వాత పిలుపు వచ్చింది.

రిపోర్టు చూస్తూనే డాక్టర్‌గారు అన్నారు "మీకు డయాబెటిస్ లేదు. ఫాస్టింగ్ 125, పోస్ట్‌లంచ్ 200 వరకు డయాబెటిస్ క్రింద భావించం.

మీకు ప్రీడయాబెటిక్ కూడా కాదు. అన్నీ తినండి తాగండి" నవ్వాడు డాక్టర్. ముగ్గురూ బయటికి వచ్చారు. ఆటోలో ఇంటికి బయలుదేరారు.

జలజని నమిలి మింగేద్దాం అన్నంత కోపంగా ఉంది ముకుందానికి.

"మీ నాన్నగారికి ఉందికదా జబ్బు. మీకు వచ్చిందేమో అనుకున్నాను" సంజాయిషీ ఇచ్చింది.

"మంచి డాక్టర్‌కి చూపించి మందులు వాడాలి. మొత్తం మీద 3 రోజుల్లో బావగారిని మూడుకిలోలు బరువు తగ్గించావులే" రమణి నవ్వింది.

"రాత్రికి బావగారికి పాయసం చేసిపెట్టు" ఆటో ఇంటికి చేరింది.

ఫర్ U

సూపర్ ఫ్రూట్

మార్కెట్‌లో లభించే జామకాయల రకాల్లో ఏది మంచిదన్న మీమాంస కలుగుతుంటుంది. ఏ జామ అయినా జీర్ణకోశాన్ని శుభ్రంగా ఉంచుతుంది. జామ కాయలోని పీచు పదార్థం పేగుల్లోని మలినాలను వెలికి నెట్టేస్తుంది. మలబద్ధకం ఉండదు.

పన్నెండు వారాలపాటు జామకాయలు తినడం వల్ల బి.పి., కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరాయిడ్స్ తగ్గుతాయి. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. గులాబీరంగు జామకాయల్లో కెరటనాయిడ్స్ అధికంగా వుంటాయి. ఇది రక్తనాళాలను శుభ్రపరుస్తుంది.

రక్తసరఫరా చక్కగా జరుగుతుంది. జామకాయల్ని ఒక్క ఇరిటబుల్ బొవెల్ సిండ్రోమ్ వున్నవారు మినహా వయస్సుతో నిమిత్తం లేకుండా అందరూ తినవచ్చు. డయాబెటిస్ గలవారికి మంచి ఆహారం. ◆

పొటాషియం లోపమా?

అర్ధరాత్రి నిద్రలో గబుక్కున కాలి కండరాలు పట్టేసి, నొప్పి వస్తుందంటే అందుకు ఓ కారణం శరీరంలో పొటాషియం లోపించడం కూడా కావచ్చు. పోషకాహార లోపంవల్ల డయేరియా, వాంతులువంటి సమస్యలవల్ల పొటాషియం లోపం తలెత్తుతుంది.

అరటిపండు, బంగాళాదుంపలు, నిమ్మజాతి పండ్లు, పాలకూర, బీన్స్ వంటి వాటిలో పొటాషియం సమృద్ధిగా లభిస్తుంది. కండరాలను బాగా అలసటకు గురికానివ్వకూడదు. కాళ్ళు, పాదాలను పడుకునే ముందు మృదువుగా మసాజ్ చేసుకోవాలి.

పట్టేసే కండరాలపై వేడి నీటితో కాపడం పెట్టుకున్నా ఉపశమనంగా వుంటుంది. ◆


ఎంత నీరు?

రోజుకు నీళ్ళు ఎన్ని తాగాలి అంటే ఖచ్చితమైన లెక్కలు కట్టడం కుదరదు. ఎవరి శరీరతత్వం వారి అవసరాలనుబట్టి వారు తాగాల్సివుంటుంది.

ఒకవేళ శరీరానికి నీరు చాలకపోతే అది ఇచ్చే సంకేతాలు అర్థంచేసుకుని భర్తీచేసుకోవాలి. శరీరంలోని రోజువారి ప్రక్రియలు, జీవక్రియలు సజావుగా సాగాలన్నా, రక్తప్రసరణ సరిగ్గా వుండాలన్నా నీరు అవసరం. ఆకలిని క్రమబద్ధీకరిస్తుంది.

నీరు తగినంతగా తీసుకోకపోతే నీరసం వచ్చేస్తుంది. ఏ పనీ చేయలేకపోతారు. ఏకాగ్రత అసలు కుదరదు. ఒక్క శరీరమే కాదు, నీరు చాలకపోతే మెదడు చురుకుదనమూ తగ్గిపోతుంది. శరీరంలోని వ్యర్థాలు, విషతుల్యాలను వెలికి పంపేది నీరే. రోగనిరోధక వ్యవస్థను పటిష్ఠంగా వుంచుతుంది.

శరీరంలోని కణాలు పని చేయడానికి, కొత్త కణాలు పుట్టడానికి నీటి అవసరం ఉంది. ముఖ్యంగా స్వేదం ఎక్కువగా అలుముకునే ఈ సీజన్‌లో చాలినంత మోతాదులో నీరు తప్పనిసరిగా తాగాలి. ◆



Courtesy : VANITHA

ఎలా అయినా మంచిదే


వంటగదిలో కూరలు, చారు, పచ్చడి ఏది చేసిన టొమేటాలు వుంటే అదనపు రుచిని అందిస్తాయి.

వీటిని పచ్చిగా తినడంవలన ఎక్కువ పోషకాలు లభిస్తాయా, ఉడికిస్తేనా అన్న సంశయం అనేక మందిలో వుంటుంది. ఎలా తిన్నా మంచిదే.

టొమేటోలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ లికోపెనె మోతాదు ఉడికించడంవలన పెరుగుతుంది. వీటిని తిన్నప్పుడు శరీరం గ్రహిస్తుంది. అయితే ఉడికించినప్పుడు లికోపెనె పెరిగి, కొన్ని ఇతర పోషకాలు తగ్గిపోతాయి. ముఖ్యంగా విటమిన్ సి.

కాబట్టి అన్నిరకాల పోషకాలు అందాలంటే కొన్నిసార్లు ఉడికించి,ఇంకొన్నిసార్లు పచ్చిటొమేటోలు తినడంవల్ల అన్ని ప్రయోజనాలూ దక్కుతాయి.

When love beckons to you, follow him, Though his ways are hard and steep



Courtesy : THE MAN

Believe it or not, many men don't kiss the woman they're with when they're having sex

ఆకలి, దాహం వంటివి బహిరంగంగా కనిపించేవి. అందుకే వాటికి ఆఫర్స్ ఉంటాయి. మంచినీళ్ళు కావాలా, భోజనం చేస్తారా అనడుగుతారు. కాని సెక్స్ గురించి ఎవరూ అడగరు. అది ఆ దంపతులమధ్య మాత్రమే మిగిలిపోయే రహస్యం.

వారు ఎవరితోనైనా కావాలని చెప్పుకుంటే తెలుస్తుంది లేదా దాంపత్య అంశంలో బాగా అనుభవం కల్గిన పెద్దలు సెక్స్ జీవితం ఎలా సాగుతున్నది పసికట్టగలుగుతారు. ఇక అంతకుమించి మరెవరికి అంతుపట్టని ఆ సెక్స్ లేని దంపతుల సంఖ్య మన సమాజంలో పెరగటం ఆశ్చర్యం కలిగిస్తోంది.

ప్రేమించి పెళ్ళి చేసుకున్నవారు పెళ్ళికి ముందే తొందరపడతారనేది చాలామంది అనుకునే విషయం. అది చాలామందిలో నిజమే. అయితే ప్రేమలో పడి తిరుగుతున్నా చిలిపిచేష్టలను అంగీకరించని ప్రేమికులు దంపతులుగా మారినతర్వాత కూడా లైంగిక ఆనందం పొందలేక నిరాశకు గురవుతుంటారు.

భార్యాభర్తల మధ్య ప్రేమ ఉంటుంది. ఒకరంటే మరొకరికి ఇష్టమే. అయినా సెక్స్‌దగ్గరికి వచ్చేసరికి ఏదో తెలియని తెర అడ్డంగా నిలుస్తుంది. ఇదొక చిత్రమైన స్థితి. వివాహంతర్వాత సెక్స్‌కి దూరంగా ఉండటం అంత సులభం కాదు.

అలా ఉండాల్సిన పరిస్థితి వస్తే అదొక రకమైన శిక్ష. కారణం ఏదైనా సెక్స్‌లేని దాంపత్యం ఊహించుకోవటానికి కూడా ఇష్టపడరు యువతీయువకులు. అలాగని సెక్స్‌కి దూరంగా ఉండేవారంతా పిల్లల్ని

SEX AND సైకాలజీ

ఎల్.ఆర్. గుంటూరు

నేను నెలతప్పి నాలుగు నెలలైంది.నెల తప్పినదగ్గర నుంచి నాకు మూత్రం ఎక్కువసార్లు వస్తోంది. వక్షోజాలలో కొద్దిగా నలుపు ఏర్పడుతోంది. తెల్లబట్ట అవుతోంది. కాని నాకు ప్రత్యేకంగా వేరే బాధలు లేవు. ఇది ఏమైనా వ్యాధి చిహ్నాలా?

నేను మావారితో శృంగారంలో పాల్గొనవచ్చా, పాల్గొనకూడదా? నేను శృంగారంలో పాల్గొంటే నావల్ల ఆయనకి ఏమైనా వ్యాధులు కలుగుతాయా? ఎందుకిలా అడుగుతున్నానంటే నాకు ఇదివరకటికంటే తెల్లబట్ట అధికంగా అవుతోంది కదా?

గర్భం వచ్చిన స్త్రీలల్లో మూత్రం ఎక్కువసార్లు రావడం, వక్షోజాలలో మార్పులు రావడం, తెలుపు ఎక్కువ అవడం సాధారణ లక్షణాలు. ఇవేవీ వ్యాధి లక్షణాలు కాదు. గర్భం రావడం అనేది వ్యాధి కాదు. అందువల్ల శృంగారంలో పాల్గొనడంవల్ల ఎటువంటి బాధలూ కలగవు, హాయిగా దాంపత్య జీవితాన్ని ఎంజాయ్ చేయండి.

డి.ఆర్.కె. సికింద్రాబాద్

నేను సన్నగా ఉంటాను.చాలామంది పెళ్ళి అయితే లావు అవుతారని అన్నారు. అందులోనూ బొద్దుగా ఉన్న అమ్మాయిని పెళ్ళిచేసుకుంటే త్వరగా ఒళ్ళు వస్తుందని అన్నారు. అలా అనడంతో నేను బొద్దుగా ఉన్న అమ్మాయినే పెళ్ళిచేసుకున్నాను.

ఆమె పక్కన నేను బక్కగా కనపడుతున్నాను. నేను లావు అవలేదు సరికదా మా ఆవిడమాత్రం రోజురోజుకి మరింత లావు అవుతోంది. ఇప్పుడు నేను ఏంచేయాలి? ఏదైనా సలహా చెప్పండి.

బొద్దుగా ఉన్న అమ్మాయిని పెళ్ళిచేసుకుంటే బక్కగా ఉన్నవాడు లావుగా మారడం ఉండదు.



డా॥జి. సమరం

సాధారణంగా పెళ్ళి అయినతరువాత ఇంటిపట్టున ఉంటూ భార్య చేతివంట కడుపునిండా తింటూ ఉంటే కొద్ది రోజుల్లో బక్కగా ఉన్నవాళ్ళు ఒళ్ళు చేయడం ఉంటుంది.

అలా ఒళ్ళు చేయడం సెక్స్‌లో పాల్గొనడంవలన

లైంగిక అనుభవం కరువైన దాంపత్యం

వద్దనుకోవటం లేదు. పిల్లలు కావాలి, నలుగురిలో తల్లిని అని గర్వంగా చెప్పుకోవాలి.

మాతృత్వంతో వచ్చే గుర్తింపు కావాలి. పిల్లల ద్వారా పొందే ఆనందం వదులుకోలేరు. కాని మగ వాడి పొందుమాత్రం వద్దంటారు. ఇటువంటి అమ్మాయిల సంఖ్య పెరుగుతున్నదంటారు సైకాలజిస్టులు, కృత్రిమ గర్భోత్పత్తి నిపుణులు.

ఇదంతా సెక్స్‌మీద సరైన అవగాహన లేక వస్తున్న తిప్పలంటున్నారు నిపుణులు. అస్సలు సెక్సీ కోర్కెలు కలగనివారు కొందరైతే, కలిగిన కోర్కెనుండి ఆనందం అందుకోలేకపోతున్నవారు మరికొందరు.

సెక్స్ అనేది సహజమైన అవసరమే అయినా దానిని ఎలా అందుకోవటం అనేది చుట్టూ వున్న వాతావరణం నుండి నేర్చుకుంటారు. కుటుంబ వాతావరణంలో సెక్స్ గురించి వారు చేసిన అంశాలు, విన్న మాటలు అమ్మాయిలమీద ప్రభావం చూపుతాయి. అబ్బాయిలవైపు కన్నెత్తి చూడటమే తప్పు అన్న తీరులో అమ్మాయిలను పెంచితే ఆ అపరాధ భావం వివాహమైనా వదలదు.

భర్తను నేరుగా చూడటం తప్పనే అనుకుంటారు. భర్తకు మానసికంగా దగ్గరవలేరు. శారీరకంగా దగ్గరవటంలో ఇబ్బందులు తలెత్తుతాయి. సెక్స్ పాపమనే భావన ఉంటుంది కొందరిలో. ఫలితంగా నగ్నంగా కనిపించేందుకే ఇష్టపడరు.

తమనితాము నగ్నంగా చూసుకోలేనివారు పురుషుని నగ్నంగా చూడలేరు. చూసినా భయంతో కళ్ళు మూసుకుంటారు. సెక్స్ సమయంలో ఆమె కళ్ళు మూసుకుంటే 'ఆటోమేటిక్'గా యోని కండరాలు బిగుసుకుంటాయి. పురుషాంగాన్ని లోపలికి రానివ్వవు. బలవంతంగా ప్రవేశించే యత్నం జరిగితే అది బాధాకర సెక్స్ అవుతుంది.

మరుసటి రాత్రినుండి ఆ భయం మరింత పెరుగుతుంది.కొందరిలో ఆ భయం క్రమంగా పోవచ్చు.

సెక్స్‌లో ఆనందం ఎలా పొందాలో తెలియని మగవారు ఇంటర్నెట్‌లో పోర్నోగ్రఫీ చూసి అదే సెక్స్ అనుకుంటున్నారు. అటువంటి సెక్సీ దృశ్యాలు చూసేందుకు అలవాటుపడి అసలు సెక్స్‌ను అనుభవించటంలేదు. ఫలితంగా వారికి సెక్స్ కోర్కెలు సహజంగా కలగటంలేదు.

అసలు సెక్స్‌గురించి భార్యాభర్తలు మాట్లాడుకోలేకపోవటంలోనే తంటా వస్తున్నది. ఎవరికి ఏది అవసరమో కనుక్కోక తమకు తోచినదే సరయిన పద్ధతి అనుకుని ఎదుటివారి సుఖాన్ని పట్టించుకోక సెక్స్‌లో పూర్తిస్థాయి మజా పొందటంలేదు.

ఇన్ని కారణాలవల్ల జంటలు వివాహమైనా సెక్స్ అనుభవం లేని సంసారం గడుపుతున్నారు. ◆

కాదు. కడుపునిండా భోజనం చేయుండంవల్లనే.

మీ విషయంలో పెళ్ళి అయినప్పటికీ తినే తిండి పెరిగివుండదు. అందుకని బక్కగా మిగిలిపోయారు. మీ ఆవిడమాత్రం మరింత ఒళ్ళు చేసింది. దిగులు చెందకండి. ఇప్పటికైనా చక్కని ఆహారం తీసుకోండి. కొంత కాలానికి ఒళ్ళు చేస్తారు.

ఎ.ఎన్. బెంగళూరు

మగవాళ్ళకి కండోమ్ ఉన్నట్లుగానే స్త్రీలకి కూడా కండోమ్ ఉందని ఎక్కడో చదివాను. లేడీస్ కండోమ్ వాడితే ఇక పురుషులు వాడనవసరంలేదా?

ఫీమేల్ కండోమ్స్ ఉన్నాయి. కాని వాడకంగురించి సరైన అవగాహన లేకపోవడంతో అంతగా వాడుకలోకి రాలేదు. ఫీమేల్ కండోమ్స్ కూడా డిస్పోజబుల్ కండోమ్స్. ఎప్పటికప్పుడు కొత్త కండోమ్ వాడినట్లయితే వాళ్ళల్లో ఎయిడ్స్‌వంటి వ్యాధులు ఉన్నప్పటికీ ఆరోగ్యవంతునికి సంక్రమించవు.

లేడీస్ ఫీమేల్ కండోమ్ వాడినట్లయితే మగవాళ్ళు కండోమ్ వాడనవసరంలేదు. నిర్భయంగా ఉండవచ్చు.

హెచ్.ఆర్.కె. కర్నూలు

మా ఆవిడకి కీళ్ళనొప్పులు అధికంగా ఉన్నాయి. తుంటి కీలు, మోకాలు కీలు ముడవాలన్నా, జాపాలన్నా ఎంతో నొప్పి కల్గిస్తాయి.దానివల్ల సెక్స్‌లోపాల్గొనడానిక్కూడా ఆమెకు ఇంట్రస్ట్‌లేకుండా పోయింది.

ఈ కీళ్ళ బాధవల్ల కాళ్ళు ముడవలేదు, వెడల్పు చేయలేదు. దాంతో నేను ఎటువంటి రతిభంగిమలో కూడా పాల్గొనలేకపోతున్నాను.

ఇక మా సంసార జీవితం ముగిసినట్లేనా? ఏదైనా సలహా చెప్పండి.

తుంటి కీలు, మోకాలు కీలు ఆర్థ్రైటిస్ ఉన్నప్పుడు ముడవడం, జాపడం, వెడల్పు చేయడం కష్టంగానే ఉంటుంది. అటువంటప్పుడు సెక్స్ చేయడానికి కూడా ఇబ్బందిగానే ఉంటుంది. అంతమాత్రాన సంసార జీవితం ముగిసినట్లు కాదు.

మందులు ద్వారా, ఫిజియోథెరపీ ద్వారా చాలా వరకు బాధలు తొలగించి సెక్స్‌లో పాల్గొనేటట్లు చేయవచ్చు. కొందరికైతే ఆపరేషన్‌చేస్తే మామూలైపోతుంది. డాక్టర్‌ని సంప్రదించండి. తప్పకుండా మీ సంసార జీవితం ఆనందకరంగా మారుతుంది.

జె.కె. కోదాడ

నేను ఒక వేశ్య దగ్గరకు వెళ్ళాను. అంగప్రవేశం జరిపి 1-2 స్ట్రోక్స్ ఇచ్చేటప్పటికే వీర్యం పడిపోయింది. నేను ఎటువంటి కండోమ్ వాడలేదు. క్షణాల్లో వీర్యం పడిపోయింది కనుక నాకు ఎయిడ్స్ వచ్చే ప్రమాదం ఉందా? వేశ్యతో చాలాసేపు సెక్స్‌లో పాల్గొంటేనే ఎయిడ్స్ వ్యాధి వస్తుందని నా స్నేహితుడంటున్నాడు. అతని మాటలో నిజం ఉందా? నేను అతని మాటలు నమ్మి ఏ మందులు వాడకుండా ఉండిపోవచ్చా?

ప్రతి వేశ్యదగ్గర ఎయిడ్స్ వ్యాధి ఉండాలని లేదు. అంతేకాకుండా ఒక్కసారికే ఎయిడ్స్ వచ్చే అవకాశం 0.1-1 శాతం మాత్రమే ఉంది. ఆ విధంగా చూస్తే మీకు ఎయిడ్స్ వచ్చే అవకాశం చాలా తక్కువ.

మీ స్నేహితుడు చెప్పినట్లు ఎక్కువసేపు సెక్స్ చేస్తేనే ఎయిడ్స్ వస్తుందనే మాట కరెక్టు కాదు.

మీకు ఎయిడ్స్ వచ్చే అవకాశం చాలా తక్కువే అయినప్పటికీ డాక్టర్‌కి చూపించి అవసరంబట్టి చికిత్స పొందండి.

జె.కె. కర్నూలు

నేను పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేస్తున్నాను. నాకు ఒక గర్ల్‌ఫ్రెండ్ ఉంది. ఇద్దరం తరచు సెక్స్‌లో ఎంజాయ్ చేస్తుంటాం. ఇటీవల ఎందువలనో అంగం స్తంభించడంలేదు. దాంతో నా గర్ల్‌ఫ్రెండ్‌కి నా సెక్స్ సామర్థ్యంమీద డౌట్ ఏర్పడింది.

నేను సెక్స్‌కి పనికి రానని, మాటలకే పనికివస్తానని అని కూడా అనేసింది. ఇప్పుడు తాను నాతో క్లోజ్‌గా ఉండటంలేదు. నాకు ఏమయింది? ఇదివరకు నేను హస్తప్రయోగం చాలా ఎక్కువ చేసేవాడిని.

ఆ అలవాటుగురించి నాకు భయంగానే ఉండేది. మానుకోవాలని ఎంత ప్రయత్నించినా మానుకోలేకపోయాను. నేను భయపడ్డంతా అయింది.

నాకు అంగం స్తంభించకపోవడానికి పూర్వం నాకు వున్న హస్తప్రయోగం అలవాటే కారణమా? తిరిగి సెక్స్‌లో యాక్టీవ్‌గా మారాలంటే నేను ఏంచేయాలి? మందులు ఏమైనా ఉన్నాయా?

హస్తప్రయోగంవల్ల ఎటువంటి హానీ లేదు. హస్తప్రయోగం గురించి మనస్సులో అంతర్లీనంగా అనుమానం, భయం ఉంటే అది ఎప్పుడోకప్పుడు దెబ్బ తీస్తుంది. మీ విషయంలో అదే జరిగింది.


బహుశా మీరు ఏదో ఒకరోజు సెక్స్‌లో సరిగ్గా పాల్గొనలేకపోయి వుంటారు. దానికి అలసట కారణం కావచ్చు లేదా ఏదయినా ఇతర పనిమీద మనస్సు ఎక్కువ లగ్నమయివుండవచ్చు.

అది అర్థంచేసుకోలేదు. సెక్స్‌లో మీ ఫెయిల్యూర్‌కి హస్తప్రయోగం చేయడమే కారణం కావచ్చు అని మెరుపులాగా ఒక భయం మెదడులోనుంచి తొలుచుకువచ్చింది. ఆ భయమే మిమ్మల్ని సెక్స్‌లో పనికి రాకుండా చేసింది.

సెక్స్ విషయంలో ఏమాత్రం భయం కలిగినా, అనుమానం కలిగినా అంగం స్తంభించదు. అదే మీ విషయంలో జరుగుతోంది. మీ మనస్సుని ప్రశాంతంగా ఉంచుకోండి. ఏ మందులూ అవసరం లేదు. ఒకసారి డాక్టర్ దగ్గరకి వెళ్ళి కౌన్సిలింగ్ పొందండి. తిరిగి మామూలు అయిపోతారు.

డా॥ జి. సమరం వాసవ్య నర్సింగ్‌హోమ్ బెంజిసర్కిల్ విజయవాడ 520 010 ఫోన్ 0866-2472370 E-mail drsamaram@hotmail.com www.gsamaram.com

మనిషిలో మనిషి



"ఆనతివ్వండి స్వామీ. నేర్చుకుంటాను. దురుపయోగం చేయనని నా ప్రాణంలో ప్రాణమైన నా సంజనా మీద ఆనగా మీకు మాట ఇస్తున్నాను" అన్నాడు కార్తికేయ.

"అవశ్యం నాయనా.ఇప్పుడే ఇక్కడే ఉపవాస దీక్షతో ధాన్యంలో కూర్చో. నేను చెప్పే మంత్రాన్ని ఈ పగలు, రాత్రి నిష్టతో ధ్యానించు.రేపు ఉదయం శివసన్నిధిలో పరకాయ ప్రవేశవిద్యను నీకు ధారబోసి బోధిస్తాను" అంటూ కార్తికేయను దగ్గరకు పిలిచి మంత్రాన్ని ఉపదేశించాడు మణిసిద్ధుడు.

ఇంకేమీ ఆలోచించలేదు కార్తికేయ.

అక్కడే ఓ మూలకుపోయి పద్మాసనంలో కనులు మూసుకుని మంత్రజపంలో మునిగిపోయాడు.

మరునాడు ఉదయం.

సుమారు పదకొండుగంటల ప్రాంతం.

ఈ రోజు ఆకాశం నిర్మలంగా ఉంది.

సూర్యుడు దేదీప్యమానంగా ప్రకాశిస్తున్నాడు.



ఎండ అధికంగా ఉంది.

కొండ వెనక ప్రాంతం.

కార్తికేయ కోసం కాపువేసి, అతడి జీపు సమీపంలో ఓపిగ్గా మాటువేసి కూర్చుంది సాదూ భాయ్‌వర్గం. కార్తికేయ కన్పిస్తే

E-mail: Suryadevaranovelist@gmail.com

సూర్యదేవర రామ్‌మోహనరావు



చాలు, కాల్చి చంపటానికి సిద్ధంగా ఉన్నారంతా.

సాదూభాయ్ వాడి మనుషులు కలిపి మొత్తం అయిదుగురు డ్రయివర్‌తో సహా. అంతా ఢిల్లీనుంచి వచ్చారు. కిట్టప్పనాయుడు, వాడి మనుషులు కలిపి ఏడుగురు. మొత్తం పన్నెండు మంది.

అందరి వద్ద రివాల్వర్లు కత్తులు మొదలయిన మారణాయుధాలున్నాయి. రాత్రి దాడిచేసిన రెండు ఎలుగ్గొడ్లను చంపారు. ఉదయం ఎనిమిది గంటలకు మాటువేసి వచ్చిన ఒక చిరుతపులిని కూడ చంపారు. వాటి కళేబరాలు అక్కడే పడున్నాయి.

వెంట తెచ్చుకున్నవేవో తిని కార్తికేయ రాకకోసం ఓపిగ్గా వెయిట్ చేస్తున్నారు.

సాదూభాయ్‌కి విసుగ్గా ఉంది.

"ఎటుపోయాడ్రా వీడు. ఇంతవరకు రానే లేదు. అసలు వస్తాడా రాడా? కిట్టప్పనాయుడూ! ఏం చేద్దాం?" అసహనంగా అడిగాడు.

"వస్తాడు సార్. మన చేతిలో చావటానికయినా వస్తాడు. వెయిట్ చేద్దాం" అంటూ బదులిచ్చాడు కిట్టప్పనాయుడు.

"ఎన్నో హత్యలు చేశాన్రా. ఎప్పుడూ ఇంత టెన్షన్ పడలేదు. వీడ్ని చంపకపోతే, అవతల డ్రగ్ మాఫియా డాన్ పాబ్లో ఎస్కోబార్ నుంచి మాటవచ్చేలా ఉంది. ఈ సాదూభాయ్‌నే సాధిస్తున్నాడ్రా ఈ కార్తికేయ. నిజంగా వీడు గ్రేట్" అనరిచాడు.

అంతవరకుచచ్చిపడున్న చిరుతపులి సాదూభాయ్ పేరు వినగానే చటుక్కున కళ్ళు తెరిచింది. ఎదురుగా ఎవరెవరు ఎక్కడున్నారో గుర్తించింది.

మెరుపువేగంలో చివ్వున లేచి ఒళ్ళు దులుపుకొని చెంగున పొదల్లోకి దూకింది.

అలికిడికి అటు చూశారంతా.

చూడగానే కెవ్వున అరిచాడొకడు.

"బాస్...! పులి... చచ్చిపడున్న పులి ఏది?" అనరిచాడు. వాడి ప్రశ్నతో అలర్టయ్యారంతా.

ఏదో జంతువు చిరుతను లాక్కుపోయిందనుకున్నారు. అది తమమీద దాడిచేయకముందే చంపాలని రివాల్వర్లు గురిచేసి గాలింపు ఆరంభించారు.

ఇక మొదలయింది ఆట.

చిరుత పులివేట.

ఆచివరఒకడుకెవ్వునఅరిచాడు.అంతా చూస్తూండగానే ఎగిరి వాడి మెడపట్టి ఒక్క గుంజు గుంజి పొదల్లోకి లాక్కుపోయింది చిరుత. అలా గుంజగానే మెడ ఎముక విరిగి వాడి ప్రాణాలు ఎగిరిపోయాయి. గొల్లున అరిచారంతా.

రివాల్వర్లతో షూట్‌చేస్తూ పొదల వెనక్కి తరుము కెళ్ళారు. అక్కడ నెత్తురు మడుగులో కన్పించింది అనుచరుడి శవం. పులికోసం గాలిస్తున్నారంతా.

అంతలోనే ఎటునుంచి దూకిందోగాని మెరుపు వేగంతో వచ్చి వెనక తట్టున్న మరో అనుచరుడిమీద దాడిచేసి చంపి తప్పించుకుంది. సాదూభాయ్‌తో సహా అందరికీ పిచ్చిపట్టినట్టుంది.

సందేహం లేదు. అది తమ చేతిలో మూడుగంటల ముందు చచ్చిన చిరుత. చచ్చింది బ్రతకటం ఒక విడ్డూరమైతే పగబట్టి దాడిచేయుటం మరో వింత.

దాన్ని మళ్ళీ చంపకపోతే ఎవరినీ బ్రతకనివ్వదని కసితో ఒకర్నొకరు హెచ్చరించుకుంటూ ఆకు కదిలినా కాల్పులు జరుపుతున్నారు.

అంతలో మరొకడు తర్వాత ఇంకొకడు వరసగా చిరుతపులి వేటకు బలయిపోతున్నారు. అది ముగ్గురిని చంపగానే భయపడిపోయిన సాదూభాయ్ డ్రైవర్ తమ కారులో కూర్చుని డోర్ మూసుకున్నాడు.

అర్థగంటపాటు వీరవిహారం చేసింది చిరుత పులి. తరిమి తరిమి మరీ అందర్నీ చంపేసింది. అయితే సాదూభాయ్ విషయంలో అది వాడి పీక కొరకలేదు. పంజాతో వాడి గుండెమీద కొట్టిన దెబ్బకి వెంటనే గుండె ఆగి వాడు మరణించాడు. అందర్నీ చంపిన మరుక్షణం చిరుతపులి, అక్కడే దబ్బున కిందపడి చచ్చింది.

ఈ మారణకాండ మొత్తానికి ప్రత్యక్ష సాక్షిగా కారు డ్రయివరు ఒక్కడు మిగిలాడు. ఎటుచూసినా శవాలు. చిరుత చచ్చినా భయంతో కారు దిగలేక పోయాడు వాడు. ఏడుపు ఒక్కటే తక్కువ. ఎలాగో ధైర్యం చేసుకుని సాదూభాయ్ వద్దకు పరుగెత్తాడు.

శవంలాపడున్న సాదూభాయ్‌లో చిన్న కదలిక. బాస్ బ్రతికే ఉన్నాడని చిన్న ఆశ. గుండెలమీద చెవి

21

జరిగిన కథ

ఓ గుహలో శివలింగంతోపాటు చాలామంది యోగులు, సిద్ధులు కనిపిస్తారు.

వారిలో మణిసిద్ధుడు అనే సిద్ధయోగి కార్తికేయను పలకరిస్తాడు.

సాదూభాయ్‌కి అడవిలో కార్తికేయ జీప్ కనపడుతుంది. స్వామి సత్యానంద ఎంత దుర్మార్గుడో అతని నిజస్వరూపం ఏమిటో కార్తికేయకు వివరిస్తాడు మణిసిద్ధుడు.

మలయాళ మాంత్రికుడు భైరవేశ్వర్ ద్వారా రాకుమారిమీద మంత్రప్రయోగం స్వామి సత్యానంద చేయించాడని, ఆమె బ్రతికే రహస్యం కూడా చెబుతాడు మణిసిద్ధుడు.

భూమిలోపలవున్న నరకలోకాల గురించి చెప్పి అందులో ఒకటయిన అగ్నిగుండంలా మండే 'మసాయా'లో పట్టుచిలకరూపంలో సంజనా బందీగావుందని చెబుతాడు.

అష్టసిద్ధులు, అతీంద్రియశక్తుల గురించి మణిసిద్ధునివద్ద తెలుసుకుంటాడుకార్తికేయ. పరకాయప్రవేశవిద్య నేర్పడానికి సిద్ధమవుతాడు మణిసిద్ధుడు.

తర్వాత జరగబోయేది చదవండి.

మైండ్-బ్లోయింగ్

మలయాళంలో 'సోలో' సినిమాలో అంధురాలిగా నటించి ప్రశంసలు అందుకున్న సాయిధన్సిక ఏకంగా తెలుగులో హీరోయిన్ ప్రాధాన్యంగల 'మేళా'లో నటిస్తున్నది. ఇది తమిళ, తెలుగు భాషల్లో తీస్తున్న హారర్ థ్రిల్లర్.

"నేనే పాత్ర పోషిస్తున్నానన్న సంగతిని పక్కన పెడితే మైండ్-బ్లోయింగ్ స్క్రిప్టు. నేనిప్పుడే నా పాత్ర, కథ గురించి వివరించలేను.

నా యాక్షన్ సన్నివేశాలను డూప్ లేకుండా చేయడానికే నేను ఇష్టపడతాను. 'మేళా'లోనూ అంతే. క్లైమాక్స్ సన్నివేశాలు కీలకమైనవి.

రిస్కీ స్టంట్‌లు వుంటాయి. అలాగే అందమైన పాటలోనూ కష్టమైన స్టెప్పులతో డ్యాన్స్ చేయాలి" అంటూ చెప్పీ చెప్పనట్లు సినిమా విశేషాలు అనేకం ఏకరువుపెట్టింది.



పెట్టివిన్నాడు.గుండెకొట్టుకుంటోంది.అంత విషాదంలోనూ ఒకింత ఆనందం.

"బాస్... బాస్" అంటూ తట్టి లేపాడు. కాసేపటికి చిన్నగా కళ్ళు తెరిచి లేచి కూర్చున్నాడు సాదూభాయ్. ఓసారి చుట్టూ చూశాడు.

"ఏరా... అంతా పోయారా?" చుట్టూ శవాల్నిచూస్తూ అడిగాడు.

"పోయారు బాస్. మీరునేనూ మిగిలాం" చెప్పాడు డ్రయివరు బాధగా.

"ఏరా! నువ్వు నా డ్రయివర్‌వే కదూ. నీ పేరే మిత్రా?" అనడిగాడు సాదూభాయ్.

"అదేమిటి బాస్. పంజాదెబ్బకి మీకు గతం గతి తప్పినట్టుంది. నా పేరు దీనారాం కదా బాస్" అనడిగాడు వాడు.

"అవును దీనారాం. నాకంతా అయోమయంగా ఉంది" అంటూ లేచి నిలబడ్డాడు.

ఓసారి చుట్టూ పరికించి డ్రయివరు దీనారాం వంక చూశాడు.

"ఏరా... చిరుత కొట్టిన దెబ్బకి నాకు ఏదీ చప్పున గుర్తురావటం లేదురా. మనం ఇక్కడికెందుకొచ్చాం?" అనడిగాడు.

"అదే బాస్. ఆ సైంటిస్ట్ కార్తికేయను చంపాలని వచ్చాం. వాడేమయ్యాడో ఇంతవరకు తిరిగి రాలేదు. ఇంతలోనే ఇలాగ అయింది. చచ్చిన చిరుత బతకటం ఏమిటి? ఇందర్ని చంపి పగ తీర్చుకుని మళ్ళీ చావటం ఏమిటి? ఇలా కూడ జరుగుతుందా బాస్?" ఆశ్చర్యం నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటూ అడిగాడు డ్రైవరు దీనారాం.



బతికినంతకాలం పదవిలో వుండాలన్న కాంక్ష నాకు లేదు.
-పుతిన్, రష్యా అధ్యక్షుడు

"జరిగింది గదరా. దారుణంగా పగ తీర్చుకుంది. నేనూ ఇదే లైఫ్‌లో ఫస్ట్‌టైం చూడటం" అంటూ వచ్చి కారులో కూర్చుని వాటర్ బాటిల్ అందుకుని మంచి నీరు తాగాడు సాదూభాయ్.

"బాస్! ఇప్పుడేం చేద్దాం?" డోర్ పక్కన నిలబడి అడిగాడు దీనారాం.

"ఏం చేయలేంరా. కాసేపు ఇక్కడే ఉంటే చచ్చిన ఆ ఎలుగ్గొడ్లు కూడ లేచి మనమీద దాడిచేసి చంపి పగ తీర్చుకుంటాయేమో.

కార్తికేయ సంగతి మర్చిపోదాం. వెళ్ళిపోదాం. కారు స్టార్ట్ చెయ్యి... ఆగాగు. ఆ శవాల జేబుల్లో డబ్బు వస్తువులు సెల్‌ఫోన్లు వాచీలు అన్నీ తీసి పట్రా. సాక్ష్యాలుండకూడదు" అన్నాడు సాదూభాయ్.

పది నిముషాల్లో ఆ పని ముగించుకుని ఒకటవల్లో మూటగట్టి తెచ్చాడు దీనారాం. డబ్బు, వాచీలు,ఉంగరాలు, సెల్‌ఫోన్లు, నగలు చాలా దొరికింది సొత్తు. కిట్టప్పనాయుడు వ్యాన్‌లో బ్రీఫ్‌కేస్ కూడ దొరికింది. అవన్నీ పక్కనపెట్టి కారు స్టార్ట్ చేశాడు దీనారాం.

"ఏరా... ఇదంతా యాభై లక్షల రూపాయల వరకూ ఉండొచ్చు గదా?" దారిలో అడిగాడు సాదూభాయ్.

"ఉంటుంది బాస్"

"ఓ పనిచెయ్యి. ఈ సొత్తు మొత్తం నువ్వే తీసుకో. అంతా నీకే"

"నాకా... నిజంగానా బాస్!"

"నిజమేరా. నీకే. కాని నాకో సాయం చేయాలి"

"చెప్పండి బాస్. మీకోసం ఏమైనా చేస్తాను"

"చెప్పాగా. గతం చప్పున గుర్తొచ్చి చావటంలేదురా. అంతా అయోమయంగా ఉంది. ఢిల్లీ వెళ్ళాక కూడా నువ్వు నా పక్కనే ఉండి అంతా గుర్తుచేస్తూండాలి. ఇంటికెళ్ళాక మరికొంత డబ్బిస్తాలే. ఏమంటావ్?"

"అలాగే బాస్ మీరింత దయగా ఉండటం ఇప్పుడే చూస్తున్నాను బాస్. మీ పక్కనే ఉండి అంతా గుర్తు చేస్తాను బాస్. ఇంతకీ మనం ఎటువెళ్ళాలి బాస్?"

"ఛోటారాంనగర్‌పోనీ. అక్కడ డాక్టర్‌కి చూపించుకుని గాయాలకి కట్టు కట్టించుకుందాం. ఇవాళకి అక్కడే స్టేచేసి విశ్రాంతి తీసుకుని ఉదయం బయలుదేరాలి. భోపాల్ చేరుకుని ఫ్లైట్‌లో ఢిల్లీ వెళ్ళిపోదాం"

"మరి ఈ కారు?"

"కిట్టప్పనాయుడు ఏర్పాటు గదా. వాడే పోయాడు. కారేమయితే మనకేమి. ఎయిర్‌పోర్ట్ దగ్గరే వదిలేద్దాం. అన్నట్లు పొరబాటున కూడా అడవిలో ఏం జరిగిందో ఎవరికీ చెప్పకు. అవునూ! నా పర్సులోకి ఇంత అందమైన అమ్మాయి ఫోటో ఎలా వచ్చింది?" అంటూ పర్సు చూపించాడు.

దీనారాం మరోసారి ఆశ్చర్యంగా చూశాడు. "నిజంగానే మీరు గతం మర్చిపోతున్నట్టున్నారు బాస్.

లేకపోతే మీ భార్య సుదీప మేడమ్‌గార్ని మర్చిపోతారా!" కారును నెమ్మదిగా పోనిస్తూ కామెంట్ చేశాడు డ్రైవరు దీనారాం.

"సుదీప... చాలా అందంగా ఉందిరా. నా పెళ్ళి భార్యేగదా?" సందేహంగా అడిగాడు.

"మీకు పెళ్ళే కాలేదుగా బాస్. అప్పట్లో గుజరాత్ వెళ్ళినప్పుడు నచ్చిందని సుదీప మేడమ్‌ని ఎత్తుకొచ్చి ఉంచుకున్నారు. భార్యకన్నా ఎక్కువగా చూసుకుంటున్నారు. కాదంటే పిల్లల్లేరని పాపం మేడం బాధపడుతూంటారు"

"అవున్రా. సుదీపంటే నాకు ప్రాణం. పిల్లల్లేరని బాధపడుతూంటాం" అంటూ పర్సుమూసి జేబులో వేసుకున్నాడు.

చెట్లు, పుట్టలు దాటుకొంటూ నెమ్మదిగాపోతోంది కారు. ఏదో గుర్తొచ్చి డ్రైవరు వంక చూశాడు సాదూభాయ్. "ఏరా! ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి ఇంటికెలా వెళ్ళాలి?" అనడిగాడు.

"ఎయిర్‌పోర్ట్‌పార్కింగ్‌లో మన బెంజ్‌కారువుందిగా బాస్. అదీ మర్చిపోయారా?" అన్నాడు దీనారాం.

"అవును కదూ. అదేంటో ఏదీ చప్పున గుర్తొచ్చి చావటం లేదురా. కాసేపు నిద్రపోతాను. ఛోటారాంనగర్ చేరగానే లేపు"

"అలాగే బాస్. మీరు విశ్రాంతి తీసుకోండి.

సీటుకు జేరబడి కళ్ళు మూసుకున్నాడు సాదూభాయ్. తుళ్ళుతూ తూలుతూ నెమ్మదిగా చెట్టు

పుట్టల్ని తప్పించుకుంటూ హైవే దిశగా సాగుతోంది కారు. సాదూభాయ్ ఆలోచనలు వెనక్కిమళ్ళాయి.

కొత్త శరీరం, కొత్త జీవితం.

అంతా వింతగానూ థ్రిల్లింగ్‌గానూ ఉంది.

అయోమయంగా కూడ ఉంది.

మనిషిలో మనిషి అంటే ఇదేనేమో.

పరకాయ ప్రవేశం ఇంత గొప్పగా ఉంటుందని ఊహించలేదు. శరీరం సాదూభాయ్‌ది. లోన ఆత్మ కార్తికేయది. వాటే వండర్.


అద్భుతం... అపూర్వం. ఈ గొప్ప విద్యను తనకు ప్రసాదించిన గురుదేవుడు మణిసిద్ధులవారికి జీవితాంతం తను ఋణపడి ఉంటాడు.

కార్తికేయగా తనకు తెలిసిన ప్రపంచంవేరు. సాదూభాయ్‌కి తెలిసిన ప్రపంచం వేరు. తనిప్పుడు పరకాయ ప్రవేశంచేసి సాదూభాయ్ ప్రపంచంలో అడుగుపెట్టాడు.

తన పనులు పూర్తయ్యేవరకు తను సాదూభాయ్ కాదని ఎవరికీ అనుమానం రాకుండా మేనేజ్‌చేయాలి. అందుకే ముందుగా డ్రైవర్ దీనారాంని తన గ్రిప్‌లోకి తీసుకున్నాడు. సాదూభాయ్ శరీరాన్ని సొంతం చేసుకున్న కార్తికేయ మదిలో ఉదయం గుహలో జరిగిన సంఘటనలు మెదిలాయి.

గత పగలు, రాత్రి అంతా ఉపవాసదీక్షతో మంత్ర సాధనచేసి మణిసిద్ధుని అనుగ్రహానికి పాత్రుడయ్యాడు. ఉదయమే దీక్ష విరమింపజేశాడు.

శుచిగా శివలింగం ఎదుట పూజాదికాలు నిర్వహించాక దోసిలి పట్టమని తనకు సిద్ధించిన పరకాయ ప్రవేశవిద్యను కమండలం జలంతో కార్తికేయకు ధారబోశాడు మణిసిద్ధుడు. చెవిలో ఆ విద్యను ఎలా



ఉపయోగించుకోవాలో చెప్పాడు.

"చూడు నాయనా. సంవత్సరం పాటు కఠోర దీక్షతో జపతపాలు చేస్తేగాని సిద్ధించని పరకాయ ప్రవేశవిద్యను నీ అవసర నిమిత్తం ఒక్కరోజులోనే నీకు అనుగ్రహించాను.

సద్వినియోగం చేసుకో" అన్నాడు.

ముందుగా శివలింగానికి తర్వాత మణిసిద్ధుడికి సాష్టాంగ నమస్కారం చేశాడు కార్తికేయ.

ఒకచచ్చిన పాము దేహంలోకి పిమ్మట ఒకచచ్చిన కప్ప శరీరంలోకి పరకాయ ప్రవేశం చేసి విజయవంతంగా తన నిజజీవితంలోకి చేరాడు.

అలా కార్తికేయను పరీక్షించి మణిసిద్ధుడు సంతృప్తి చెందాడు.

"చూడు నాయనా. ఒక్క విషయం గుర్తుంచుకో. ప్రాణంతో ఉన్న ఏ జీవి శరీరంలోకి నీవు ప్రవేశించలేవు. ఖచ్చితంగా మృతదేహమై ఉండాలి.

ఆ మృతదేహం శిథిలమై ఉండకూడదు. ఒక శరీరంలో ఎంత కాలమైనా ఉండొచ్చు. కాని ఆ శరీరాన్ని వదిలిన మూడో నిమిషంలోనే మరో మృతదేహంలో ప్రవేశించాలి. అంటే మరో మృతదేహాన్ని చూసుకోకుండా ఉన్న దేహాన్ని వదలకూడదు.

మూడు నిమిషాలు దేహం లేకుండా గాలిలో ఉంటే నీ ఆత్మశక్తి కోల్పోయి మరణిస్తావు జాగ్రత్త. ఆత్మశక్తి అత్యంత శక్తివంతమైనది.

ఇక్కడ గుహలో మా చెంత నీ శరీరం భద్రంగా ఉంటుంది. ఇక్కడే వదిలివెళ్ళు.

కొండవెనక నీ జీపు వద్ద శత్రువులు నిన్ను చంపాలని కాపువేసి ఉన్నారు. ఉదయం వాళ్ళు చంపిన జంతు కళేబరాలూ అక్కడే ఉన్నాయి. వెళ్ళి అవకాశాన్ని సద్వినియోగం చేసుకో.

వీలయినంత త్వరగా తిరిగి నీ శరీరాన్ని చేరుకో" అంటూ జాగ్రత్తలు చెప్పాడు మణిసిద్ధుడు.

ఆ విధంగా పరకాయ ప్రవేశవిద్యను పొంది గురువు మణిసిద్ధుడి ఆశీస్సులతో తన శరీరాన్ని గుహలోనే విడిచివచ్చి చిరుతపులిలో ప్రవేశించాడు. పని ముగిశాక సాదూభాయ్ శరీరంలో చేరి స్థిరపడ్డాడు.

"బాస్!" అంటూ డ్రైవరు దీనారాం పిలుపుతో ఆలోచనల నుంచి బయటపడి కళ్ళు తెరిచాడు సాదూభాయ్.

"ఏమిట్రా?" అడిగాడు.

"సుదీప మేడం ఫోన్ బాస్. లిఫ్ట్ చేయండి" ఫోన్ ఇవ్వబోయాడు డ్రైవర్ దీనారాం.

"అడవిలో నెట్‌వర్క్ అందుతోందా?"

"హైవేని సమీపిస్తున్నాం బాస్. నెట్‌వర్క్ కవరేజ్‌లోకి వచ్చేశాం"

"సరి. మేడం క్వశ్చన్స్‌కి ఆన్సర్ చేసే ఓపిక లేదు. నువ్వేదో చెప్పి మేనేజ్ చెయ్యి. ఎలాగూ రేపు కొంపకి చేరుకుంటాంగా"

దీనారాం మాట్లాడి ఫోన్ కట్ చేశాడు.

ఒకసారి ప్యాలెస్‌కి ఫోన్‌చేసి అక్కడి పరిస్థితి

లక్కీ ఛాన్సులే



తెలుగు పరిశ్రమలోకి హంగామాగా ప్రవేశిస్తున్నది మాళవికశర్మ. 'నేల టిక్కెట్' చిత్రంలో రవితేజ సరసన నటించడానికి ఛాన్స్‌కొట్టేసింది.

మరోసినిమాకూ రామ్‌తో కలసి నటించేందుకు సంతకాలు చేసేసి ఒకటే సంతోషపడిపోతున్నది. ఏకంగా ఇద్దరు పేరున్న పెద్దనటుల సరసన నటించే అవకాశం లభించడం తన అదృష్టమని,

తనకు తప్పనిసరిగా ఈ సినిమాలు బ్రేక్ ఇవ్వగలవని ధీమాగా చెప్తోంది. ఆదిలో ఆశలు, హడావిడి ఇలాగే వుంటాయిలే!

ఏంటో తెలుసుకోవాలనుంది.

కాని తన మాటలు వింటే డ్రైవరు అనుమానించే ప్రమాదం ఉంది. బాధగా కళ్ళు మూసుకున్నాడు సాదూభాయ్. కారు ఛోటారాంనగర్ చేరుకోడానికి సాయంత్రం నాలుగు దాటింది సమయం.

అడవిలో ప్రయాణం ముప్పై కిలోమీటర్లే ఐనా దారి చూసుకుని బయటపడ్డానికి నాలుగు గంటలపైనే సమయం తీసుకుంది.

ఛోటారాంనగర్ ఊళ్ళోకి రాగానే లాడ్జిలో రూమ్ తీసుకున్నారు. స్నానాదికాలు ముగించాక దగ్గర్లోని క్లినిక్‌కి వెళ్ళి ఒంటిమీద చిన్న చిన్న గాయాలకు ట్రీట్‌మెంట్ తీసుకున్నారు.

"దీనారాం వెళ్ళరా. ఏం తాగుతావో ఏం తింటావో నీ ఇష్టం. ఎంజాయ్ చెయ్యి. నాకు మాత్రం..." క్లినిక్ లోంచి బయటపడగానే దీనారాంకి ట్రీడం ఇచ్చాడు సాదూభాయ్.

అతడి మాటలకు అడ్డువస్తూ "నాకు తెలుసు బాస్! మీ బ్రాండ్ సిగ్నేచర్ విస్కీ, ఒక ఫుల్ తెచ్చేస్తాను" అన్నాడు ఉత్సాహంగా దీనారాం.

"అలాగే బిర్యానీ పార్సిల్, వేయించిన జీడిపప్పు కూడ పట్రా. నేను లాడ్జ్‌కి వెళ్ళిపోతున్నాను. త్వరగా రా"

"అలాగే బాస్"

దీనారాం ఒక బార్‌లోకి పోవడం చూశాక ఒక కాయిన్ బాక్స్ నుంచి రాజావారి నెంబర్‌కి ఫోన్ చేశాడు. వెంటనే లైన్‌లోకొచ్చారు రాజా విష్ణు చంద్ర గజపతి మహదేవ్.

"మావయ్యా...నేను కార్తికేయను" చెప్పాడు.

"కార్తీ...! నువ్వేనా?" రాజావారి గొంతులో సందేహం.

"అవును మావయ్యా"

"నీ గొంతు... గొంతు మారింది ఏమిట్రా? ఎక్కడున్నావ్?"

"ప్రస్తుతం మధ్యప్రదేశ్‌లోని ఛోటారాంనగర్‌లో ఉన్నాను. మీ ఫోన్లమీద నిఘా ఉన్నా పరవాలేదు. పోలీసులు వచ్చేసరికి నేనిక్కడ ఉండను. కాబట్టి భయంలేదు. జలుబుచేసి నా గొంతు బొంగురుగా ఉంది. కంగారుపడకండి. అక్కడి పరిస్థితి ఏమిటి? సంజూ ఎలా వుంది మావయ్యా?"

"అలానే వుందిరా. మార్పేమీ లేదు. ఇక ప్యాలెస్‌లో పరిస్థితులంటావా. అవీ మారలేదు. మిలిటరీ ప్రొటెక్షన్‌లో కాస్త నిశ్చింతగా ఉన్నాం.

నువ్వు చెప్పినట్టే ప్యాలెస్ ఫోన్లమీద పోలీస్ నిఘా ఉంది. నువ్విలా ఫోన్ చేయుటం..."

"పరవాలేదు మావయ్య. వాళ్ళు నన్ను పట్టుకోలేరు. కాదంటే ఈ మొత్తం అనర్థాలకి సూత్రధారి కృష్ణశాస్త్రిగారు అనుమానించినట్టు... ఆ నీచుడే..."

"అంటే... వాడే మంత్ర ప్రయోగం చేశాడా?"

"చేయించింది వాడు. చేసింది ఒక మళయాళ మాంత్రికుడు. ఈ కుట్రను ఛేదించే ప్రయత్నంలో ముందుకెళ్తున్నాను.

ధైర్యంగా ఉండండి మావయ్య. ఆ కపట స్వామి ఫోన్‌చేస్తే మాట్లాడకండి. ఏ విషయం చెప్పకండి"

"అలాగే కార్తీ. కానినువ్వేమవుతావోననే భయంగా ఉందిరా" అన్నాడు గజపతి మహదేవ్.

"నాకేమీ కాదు. విజయంతో తిరిగిరావాలని ఆశీర్వదించండి మావయ్య.

బహుశ ఇదే చివరి ఫోన్ కావచ్చు. నేను రావటానికి కొద్దిరోజులు టైమ్ పడుతుంది. కంగారుపడకండి. ఉంటాను" అన్నాడు కార్తికేయ.

మేనమామతో మాట్లాడినతర్వాత మనసుకొంత తేలికనిపించింది సాదూభాయ్‌లోని కార్తికేయుకు. లాడ్జికి తిరిగి వచ్చేశాడు. ఆరాత్రి అక్కడే విశ్రాంతి పొంది వేకువనే భోపాల్‌కి బయలుదేరారు.

కారును భోపాల్ ఎయిర్‌పోర్ట్ వద్దే వదిలేసి ఫ్లైట్ ఎక్కారు. ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో విమానం దిగేసరికి ఢిల్లీ వీధుల్లో లైట్లు వెలిగాయి.

పాత ఢిల్లీ!

అవుట్‌స్కర్ట్స్‌లోని ఒక ఖరీదైన లొకాలిటీ. వీధి మధ్యలో ఎడంపక్క సువిశాలమైన ఆవరణలో ఉంది రెండంతస్తుల అధునాతన భవనం.

పైన, సుదీప నిలయం అని అందమైన హిందీ లోను, ఇంగ్లీష్‌లోను మెరుస్తున్నాయి. అదే ప్రముఖ మాఫియా డాన్ సాదూభాయ్ నివాసగృహం. అన్ని వసతులతో కూడిన అందమైన ఆ భవంతిలో సాదూభాయ్, సుదీప ఇద్దరే నివశిస్తున్నారు.

ఇంటిపని, వంట పనులు చేయడానికి నమ్మకమైన పనివాళ్ళు అరడజనుమంది ఉన్నారు.

వీళ్ళుగాక బయట ఆవరణలో ముప్పైమంది దృఢకాయులు వంతులవారీగా రేయింబవళ్ళు భవంతికి కావలి తిరుగుతూంటారు. మారణాయుధాలతో మనుషుల్ని చంపటం వాళ్ళకి చీమను చంపినంత తేలిక. చూడ్డానికి తోటపనివాళ్ళుగా కన్పించినా మరుగున ఎప్పుడూ కత్తులు ఇనుపరాడ్‌లు అందుబాటులో ఉంచుకుంటారు. అనుమతి లేకుండా ఎవరినీ గేటు దాటి రానీయరు.

సాదూభాయ్ ఇంత టైట్ సెక్యూరిటీ ఉంచుకోవడానికి తగిన కారణం ఉంది. అతనికి ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్ బిజినెస్ ఉంది. వేరేచోట దానికోఆఫీసు.పెద్దగోడౌన్ కూడ ఉన్నాయి.ఇది కవరేజ్ కోసమే. దీన్ని అడ్డుపెట్టుకొనే డ్రగ్స్ కార్యకలాపాలు సాగుతుంటాయి. **ఇంకా ఉంది**



అన్ని రంగాలలో అతివలదే పైచేయి... వారి ప్రమేయం లేకుండా ఏ పనులు జరగటం లేదు. -శివరాజ్‌సింగ్ చౌహాన్, మధ్యప్రదేశ్ సి.ఎమ్.

హెల్త్ బిట్స్

పీచుతో ఎముకల బలం

ఆహారంలో పీచుపదార్థం అవసరం.అదిరెండు రకాలుగా ఉపయోగపడుతుంది. ఉదయాన్నే మల విసర్జన సాఫీగా జరిగేలా చేస్తుంది. రెండవది కీళ్ళు, ఎముకలకు బలాన్ని ఇస్తుంది.

ఆహారం ప్రభావం ఆరోగ్యంమీద వుండటానికి కారణం పేగులో వుండే సూక్ష్మజీవులు. పలు జాతుల సూక్ష్మజీవులు పేగుల్లో వుంటాయి. ప్రతి ఒక్కమనిషి పేగులో దాదాపు రెండు కిలోల బరువు తూగే సూక్ష్మ జీవులు వుంటాయని అంచనా.

మనం తీసుకున్న ఆహారపదార్థాలమీద ఈ సూక్ష్మజీవులు ప్రభావం చూపుతాయి. పీచు పదార్థాలను పేగుగోడలు పీల్చుకోగలిగిన స్థాయికి తీసుకువస్తాయి. భిన్న సూక్ష్మజీవుల జాతులు సరైనసంఖ్యలో పేగులో వున్నప్పుడు పేగు గోడలు ఆరోగ్యంగా వుంటాయి. ప్రమాదకర సూక్ష్మజీవులు పేగు గోడలకు పుండ్లు పడనియ్యవు.

ఇటువంటి ఆరోగ్యం అందించే బ్యాక్టీరియా పేగులో వుండాలి. వాటి సంఖ్యను పెంచి, వాటివల్ల లాభం కలిగేలా చేయగలిగిన శక్తి పీచు పదార్థానికి ఉంది. బ్యాక్టీరియా సమతుల్యత లోపించినప్పుడు కీళ్ళనొప్పులు, ఎముకల బలహీనతలొస్తాయి. ◆

కంటికి టీ


కంటికి వచ్చే ఇబ్బందుల్లో నీటి కాసులు (గ్లకోమా) ఒకటి. దీని వలన కంటిచూపు మందగిస్తుంది. ఆ ఇబ్బంది నుండి బయటపడేందుకు వేడి టీ తాగే అలవాటు సహకరిస్తుందంటున్నారు.

ప్రతిరోజూ ఒక కప్పు వేడివేడి టీ తాగేవారికి గ్లకోమా వచ్చే ప్రమాదం 74% తగ్గుతుందట.

టీకి, కంటి ఆరోగ్యానికి వున్న సంబంధం ఏమిటో వారు వివరించలేదు. ◆



Courtesy : HEALTH ACTION



మెదడుకు ఆకుకూర

ఆకుకూరలు తింటే మెదడు చురుకుగా పనిచేస్తుంది.

ప్రతిరోజూ ఆకుకూరను ఆహారంలో భాగంగాచేసుకున్నవారికి మెదడు వయసు స్థిరంగా వుంటుంది, జ్ఞాపకశక్తి మెరుగ్గా వుంటుంది. ఒకే వయసులో వుండి ఆకుకూరలు తినని వారి కన్నా ఆకుకూరలు తినేవారి మెదడు పదకొండు సంవత్సరాలు 'తక్కువ వయసు' వారి మెదడులాగా చురుకుగా వుంటుంది. జ్ఞాపకశక్తి, నైపుణ్యాల పనులు వంటివి వీరిలో మెరుగ్గా వుంటాయి. వయసు మీదపడినా మెదడు చైతన్యం తగ్గదు. ◆



డైటింగ్ భ్రమ

బరువు తగ్గటం కోసం డైటింగ్ చేస్తున్నామంటారు చాలామంది. డైటింగ్ చేసినా బరువు తగ్గటం లేదంటారు మరికొందరు. ఇప్పుడు డైటింగ్‌తో బరువు తగ్గరంటున్నది పరిశోధన. కేవలం ఆహారం తీసుకోవటం మానేస్తే బరువు తగ్గుతారనేది భ్రమ మాత్రమే.

వ్యాయామం, క్రమం తప్పని ఆహారపు అలవాటు వల్లనే బరువు తగ్గుతారు కాని పూర్తిగా ఆహారం మానేసినంత మాత్రాన ఏం లాభం వుండదు. డైటింగ్‌తో సన్నపడినట్టు కనిపించవచ్చు. కాని అది బరువును నియంత్రించదు. డైటింగ్ అంటూ తిండి మానేసేవారు దీర్ఘకాలంలో లావెక్కుతారుగాని సన్నపడరు. డైటింగ్ ఆపేసి క్రమపద్ధతిలో ఆహారం తీసుకోమని, ఆహారం నెమ్మదిగా తినాలి. హడావుడిగా తినటంవల్ల పొట్ట పెరుగుతుంది. ఆహారం, వ్యాయామం నియమబద్ధంగా వుంటే బరువు సమస్య అవదు. ◆

పిల్లలలో దీర్ఘకాల ఇబ్బందులు

చిన్నతనంలో తగిలే దెబ్బలు దీర్ఘకాల ప్రభావం చూపిస్తాయి. ముఖ్యంగా మగపిల్లలలో అవి అధికం. వారిలోని చురుకుదనం, నిర్లక్ష్యం, అనుకరణధోరణి కలగలిపి వారికి పలురకాల గాయాలు తగిలేలా చేస్తాయి. ఆటల్లో తలకు గాయాలవుతాయి.

పిడిగుద్దులు గుద్దటంతో కడుపులో దెబ్బలు తగులుతాయి. కర్రలు, రాళ్ళు విసురుకోవటంలో కళ్ళకు గాయాలవుతాయి.

కంటిచూపు దెబ్బతింటుంది. కాబట్టి ఆడుకునే వయసులో పిల్లలకు జాగ్రత్తలు చెప్పాలి. కీలక అంగాలకు ఎటువంటి ఇబ్బందులు తగలనివిధంగా రక్షణ కల్పించాలి.

గాయాలైనప్పుడు వైద్య పరీక్షకు తీసుకువెళ్ళాలి. ◆

తెల్లని పళ్ళు

అందంలో నవ్వు పాత్ర వుంటుంది. నవ్వు అందంగా కనపడాలంటే పలువరుస మెరుగ్గా వుండాలి. కాని వయసుతో, పలురకాల అలవాట్లతో పంటిరంగు తెలుపు నుండి పసుపురంగుకి మారుతుంటాయి. పళ్ళ రంగును మార్చే అవకాశమున్న కాఫీ, టీ, మత్తు పానీయం, చాక్‌లెట్స్ వంటివి ఏవి తీసుకున్నా వెనువెంటనే నోటిలో నీళ్ళు పోసుకుని పుక్కిలించి ఉమ్మేయాలి.

పండ్లు తిన్నప్పుడు వాటిలోని ఆమ్లాలు పంటి ఆరోగ్యాన్ని పాడుచేస్తాయి. కాబట్టి పండు తిన్న తరువాత చిన్న జున్నుముక్కను నోటిలో వేసుకుని, కొద్ది నిమిషాలు వుంచుకుంటే ఆమ్లప్రభావం తగ్గుతుంది.

పళ్ళు బలంగా, మెరుగ్గా వుండాలంటే క్యాల్షియమ్, సి విటమిన్‌లు రెండూ ఆహారంలో అధికంగా తీసుకోవాలి. కాఫీ, టీ, ముఖ్యంగా బ్లాక్‌టీ ఎక్కువసార్లు తీసుకుని దంతాల ఆరోగ్యం పాడుచేసుకోవద్దు. ఇక పొగాకు, తమలపాకు, గుట్కా వంటివాటి వాడకం అంటే దంతాల అందాన్ని కోల్పోవటమే.

ప్రజ్ఞాత్రి

ఎలక్ట్రాన్



రాజశేఖరం - శ్యామలా దంపతులకు ఐదుగురు సంతానం. పెద్దవారిద్దరూ అబ్బాయిలు. తర్వాత వరసగా ముగ్గురమ్మాయిలు. మరీ అందగత్తెలుకాదుకాని,అనాకారులు మట్టుకుకారు. అయితే పెద్దమ్మాయి నర్సమ్మ వాళ్ళ నాయనమ్మగారి పోలికలు పుణికిపుచ్చుకొని పుట్టింది.

ఆ ఇంట్లో వారికన్నా, ఆ వీధిలో వారికన్నా, తను చదివే కాలేజీలో విద్యార్థినులకన్నా, ఉపన్యాసకుల కన్నా అయస్కాంతం లాంటి ఆకర్షణ కలది.

రంగు తెలుపు కాదు. చామనచాయ. ముఖాకృతి ఫోటోజెనిక్. శరీరావయవాల నిష్పత్తులు యమ పెర్‌ఫెక్ట్! ఆమెకి తనకి పెట్టిన పేరే ఇష్టం. అయితే అందరూ నర్సని పిలుస్తారు.

అలంకారమంటే చికాకు. ఆడపిల్ల బోసిమెడతో ఉండకూడదని నాయనమ్మ బలవంతపెట్టి తన మెడలోని ఒంటిపేట గొలుసుని నర్సు మెడలో వేస్తే మట్టుకు రాజీపడింది.

బొగ్గుపొడితో ఉప్పు కలిపి దంతధావనం చేసేది. నిత్యస్నానంలో షీకాయపొడితో ఒళ్ళు రుద్దుకొనేది. వారానికోసారి ఒంటికి నువ్వులనూనె పట్టించుకొని, పసుపు రాసుకొని,పెసలూ, ఖర్జూరాలూ కలిపి ఆడించిన సున్నిపిండితో ఒళ్ళు నలుచుకొని, కుంకుడుకాయలరసంతో తలంటుకొనేది.

కాలేజీలో హల్‌చల్ సృష్టించి, విశ్వవిద్యాలయంలో అడుగుపెట్టి అక్కడా చాలామంది మతుల్ని పోగొట్టింది. స్నేహంగా ప్రవర్తించేది కాని ఎవర్నీ దరిచేరనివ్వలేదు. మంచి ఉద్యోగమే సాధించింది. నాయనమ్మా, తల్లీ పెళ్ళివిషయం కదిపితే చేసుకోనంది.

'నువ్వు లైన్ క్లియర్ చెయ్యందే మాకు కష్టమైపోతుంది. నువ్వంటే చాలామంది పడిచస్తున్నారు. నీకిష్టమైన వాడిచేత ముడేయించేసుకో!' అంది మొదటి చెల్లి సరళ ఓరోజు.

'వెధవ భావదాస్యం కబుర్లు చెప్పకు. ఇవ్వాళ పలుపు తాడుతో మెళ్ళో ముడేయించుకొని, రేపు వాడి కోరికలు తీర్చి, ఎల్లుండి పిల్లల్ని కని,ఆ తర్వాత జీవితాంతమూ ఆ బరువు బాధ్యతల్ని నెత్తిమీద వేసుకొని బతకడం నాకిష్టంలేదు.

మీకు తొందరగా ఉంటే మీరు చేసేసుకోండి. నాకేమీ అభ్యంతరం లేదు! ఎవరైనా మిమ్మల్ని కాని, మీరు వారిని కాని, పరస్పరం ప్రేమించుకొంటే చెప్పండి, అమ్మానాన్నలకి విషయం వెంటనే చెవిన పడేస్తాను!' అంది నర్సు.

'ప్రేమవివాహానికైనా ముందు నువ్వు దారితీస్తేనే కదా, నిన్నుదహరించి మా మార్గాన్ని సుగమం చేసుకొనేది! భ్రమరాలన్నీ నీ చుట్టూ తిరుగుతున్నాయి కాని మా చుట్టూ కాదు. అందుకని నువ్వు పెళ్ళిచేసుకొని దారితొలిగితే అమ్మానాన్నలు మా గురించి ఆలోచిస్తారు. ప్రేమల రొచ్చుల్లో పడ్డం మాకిష్టంలేదు" అంది రెండో చెల్లెలు విమల.


"మీకింకా పీజీ చదువులు పూర్తికాలేదు, ఎందుకే ఇంత తొందరా?" నర్సు నవ్వుతూ అడిగింది.

"నీకు వయసుతోవచ్చే మనోవికారాలు కలగట్లేదా?" ప్రశ్నకు ప్రశ్నతోటే జవాబిచ్చింది సరళ.

నర్సు వెంటనే సమాధానమివ్వలేదు. తర్వాత ఆలోచించి అంది. "కలగటల్లేదని చెప్పడం అబద్ధమే అవుతుంది. లోకంలో ఎంతమంది బ్రహ్మచారులు లేరు. ఎంతమంది జైన్ సన్యాసినులు లేరు. వారు కోరికల్ని నియంత్రణలో ఉంచుకొన్నవారే కదా?

వివాహం జీవితానికి ఓ సంపూర్ణత్వం ఇస్తుందన్న ధోరణిపై నాకు నమ్మకం లేదు!"

"అంటేవైవాహికబంధం లేకుండా ఏ సహజీవనమో అంటూ..." విమల బెదురుగా ఆగింది.



"అది బంధాలు లేకుండా కుతి తీర్చుకొనే విపరీత ధోరణి. ఆధునికత ముసుగులో ఆడదాన్ని వంచన చేసే మార్గం! పడే ముద్ర గౌరవప్రదం కాదు.

నేనంతటి హీనస్థితికి దిగజారను. వివాహానికినేను సిద్ధపడిన రోజున నాన్న కట్నమిచ్చినా కూడా రాజీపడి పోతాను. కట్నంతీసుకొన్నమగాడు అమ్ముడుపోయి నట్లేకదా? అత్తింట అది స్త్రీకి ఓఆయుధంకిందేలెక్క. అయితే పెళ్ళయిన తర్వాత ఎలా కాపురం చేస్తానేమో నన్న భయం నన్ను వెంటాడుతూనే ఉంటుంది"

"భయమెందుకు? నిన్ను కట్టుకొన్నవాడు... సారీ నాన్న నీకు కొనిపెట్టినవాడు నువ్వు గీసిన గీతదాటడు. నీలోని ఆకర్షణ అటువంటిది మరి!" అంది సరళ నవ్వుతూ. "అదే నా భయం. గీత దాటి, ఆక్రమించి, నా శరీరంతో ఆడుకొని, వంశోద్ధారకులకి అస్తిత్వం కలగ చేయించి, ఈ ఆకర్షణయంత్రాన్ని మూలపడే స్తాడు. కొత్తగా కొన్న ఫ్రిజ్‌డోర్‌ని ఇల్లాలు అర్నెల్లలోగా మురికిచేతులతో తెరిచినట్లుగా!"

"మాసిపోతాయనీ, పాడైపోతాయనీ యంత్రాల్ని వాడకపోయినా పాడైపోతాయికదే?" అంది విమల.

"ఇతరులు పడిచచ్చే నా ఆకర్షణనాకుఅమితమైన విశ్వాసాన్నిస్తోంది. పెళ్ళిచేసుకొని ఒకరికి దాసోహమన లేను. సరే, ఇంతగా కెలుకుతున్నారు కాబట్టి మరో రహస్యం చెబ్తున్నాను. కానుపులంటే నాకు చాలా భయం. స్నేహితురాళ్ళిద్దరు కానుపుల్లో టపా కట్టే శారు. మరో నలుగురు నాలుగేళ్ళలో నాపసాని ముత్త యిదువ కబుర్లు చెప్పసాగారు.

నా శరీరాకృతిని కాపాడుకోవడం కోసం నేను వికారాలబంధాలకి దూరంగా ఉండాలనే పెళ్ళొద్దని అనుకొంటున్నాను!" అంది నర్సు.

"ఇదెక్కడి మనస్తత్వం?!" అనుకొంటూ ఇద్దరూ పోయి అక్క ఆలోచనాతీరుని గురించి నాయనమ్మకి చెప్పుకొన్నారు. నాయనమ్మ కొడుకునీ, కోడల్నీ పిలిచి ఇలాంటి తిక్కమాటలు మరింత ముదరమునుపే నర్సు మెడలు వంచి పెళ్ళిచేసెయ్యమంది.

"ఒసేవ్, నర్సూ! పెళ్ళి చేసుకోకపోవడం నీ ఇష్టం. కాదనను. కాని పెళ్ళంటే ఇష్టం ఉన్న ఇద్దరి చెల్లెళ్ళకీ సంబంధాలు వెదకడం మాకు కష్టమైపోతుంది. కొన్ని ప్రశ్నల్ని సమాజం లేవనెత్తుతుంది.

పెద్దదెందుకు పెళ్ళిచేసుకోలేదు? భగ్నప్రేమా? పురుషద్వేషా? మాయదారి రోగాలా? వెర్రితలలు వేస్తున్న సహజీవన సిద్ధాంతమా? ఇలా, ఇలా ఎన్నో ప్రశ్నలు. ఏ సమాధానం చెప్పినా నీ గుణవిశేషాలన్నీ చెల్లెళ్ళకీ ఆపాదించేసి వెనకడుగు వేసేస్తారు.

పెళ్ళిసంబంధాలు వెతుకుతున్నప్పుడు కుటుంబ సంప్రదాయాలు ప్రధానపాత్ర వహించేస్తాయి. అయినా, పెళ్ళయిన తర్వాత ఎవరి బతుకులెలా ఏడుస్తాయన్నది ఎవరూ చెప్పలేరు.

సంప్రదాయం చూసిచేసిన వివాహాలెన్నో వ్యక్తిగతమైన సంస్కారం లేకపోవడంతో కొండెక్కిన ఉదంతాలెన్నో. అయినా పెళ్ళీ, పెటాకులూ లేకుండా బ్రహ్మచారిణి బతుకు బతికితే రేపు నిన్ను చూసేవారెవరుంటారు? ఎవరిదారిన వాళ్ళు వెళ్ళిపోతే నీది ఒంటరి బతుకే! ఆలోచించుకో" అని తల్లి చివాట్లేయడంతో నర్సు సరేనంది.

ఆఫీసులో చాలామంది నర్సు వెనకపడ్డారు. ఓ సారి మేనేజింగ్ డైరెక్టర్ బావమరిది వింగ్ కమాండర్ శశికుమార్ చండీఘర్ నుంచి అప్పగార్ని చూడ్డానికి వచ్చి, బావగారి ఆఫీసులో నర్సుని చూడ్డం తటస్థిం చింది. వెంటనే మతిపోగొట్టుకొని, అక్కగారిని వేధిం చుకు తిని, బావగారిచేత మంతనాలు చేయించి, కట్నకానుకలు వద్దని చెప్పించి చివరికెలా అయితేనే నర్సుకి మొగుడై కూర్చున్నాడు.

నర్సు మొదటిరాత్రి శశికుమార్‌ని ఓ కుదుపు కుదిపింది. "మీరంటే ఇష్టం లేదని కాదుకానీ, అసలు పెళ్ళంటేనే ఇష్టంలేని నాకు మెడలు వంచి పెళ్ళిచేశారు. అందుచేత నా మనసు పూర్తిగా రాజీపడేవరకూ మీరు కంగారుపడకూడదు.

నాకు తొందరలో అనేకాదు, ఎప్పటికీ తల్లి కావడానికి ఇష్టం లేదు. నాకున్న కారణాలు నాకున్నాయి. మీ ఎయిర్‌ఫోర్స్ సమాజరీతి గురించి ఏదో కొంత అవగాహన ఉంది కానీ, ఎవరైనా హద్దుమీరి వెర్రివేషా లేస్తే చెంప పగలకొడ్తాను. నేను పనిచేసే ఆఫీసు తాలూకు బ్రాంచ్ చండీఘర్‌లో ఉందని చెప్పారు



కదా? బదిలీ చేయించే బాధ్యత మీదే!"

నర్సు భర్తతో చండీఘర్ వెళ్ళింది. అత్తమామలు కూడా అక్కడే కొడుకుతో ఉంటారు.

నెలరోజుల తర్వాత శశికుమార్‌పడే బాధని చూడ లేకా, చిరుస్పర్శలతో తనలోనూ బలపడ్డున్న కుతూహలాన్ని అణుచుకోలేకా నర్సు భర్తని కనికరించింది. ఆమె తీరుని గమనించి మనసులో రకరకాలుగా అనుమానించిన శశికుమార్, ఆమె తుమ్మెద వాలని పూవని తెలుసుకొని ఎంతగానో సంతోషించాడు.

"ఆబగా తింటే రుచులు మొహం మొత్తిపోతాయి. అర్ధాకలి అందుకే మంచిదంటారు.ఇదే నీతి మన జీవితాలకీ వర్తిస్తుంది.కోరికల్ని ఒకేసారి చంపుకోవడం మంచిది కాదు" అంటూ నర్సు భర్త శశికుమార్ మగమైండ్‌సెట్‌ని ప్రభావితం చేసింది. అది మొదట్లో కొద్దిగా బాధాకరమనిపించినా శశికుమార్ ఉన్న వాస్తవాన్ని గ్రహించాడు.

పిల్లలు కలగకుండా నర్సు అన్ని జాగ్రత్తలూతీసుకొంటూనే ఉంది. నర్సు చెల్లెళ్ళిద్దరికీ వివాహాలయి జీవితాల్లో సర్దుకొన్నారు. ఏణ్ణర్థం దాటేలోపే తల్లులయ్యారు. ఐదేళ్ళయినా కోడలి కడుపు పండనందుకు నర్సు అత్తమామలు ఆందోళన వ్యక్తం చెయ్యసాగారు.

ఇద్దరికీ బలవంతాన పరీక్షలు చేయించారు. ఇద్దరూ సంతానోత్పత్తికి అర్హులుగానే నిర్ధారింపబడ్డంతో,మానవులు ప్రయత్నాలెన్ని చేసినా ఫలితం దైవేచ్ఛప్రకారమే కదాని వారు సరిబెట్టేసుకొన్నారు.

శశికుమార్ నర్సుకి సంతు విషయమై నచ్చచెప్పడానికి చేసిన ప్రయత్నాలన్నీ వ్యర్థమే అయ్యాయి. ఆమె ఓ మెట్టుదిగి తల్లిదండ్రుల మనసు కష్టపెట్టడానికి ఇష్టంలేక వివాహానికి ఒప్పుకొంది. భయపడ్తూనే మరోమెట్టు దిగి తనతో కాపురం చేస్తోంది. మూలకారణమైన ప్రసవ భయాన్నుంచి బయటపడలేకపోతోంది.

ఆమెను మరింత ఒత్తిడికి గురిచెయ్యడం మంచిది కాదని శశికుమార్ గ్రహించాడు. బెంగళూరు ట్రెయినింగ్ క్యాంపుకి వెళ్ళినప్పుడు ఓ నాలుగు రోజులు సెలవు తీసుకొని శశికుమార్ అక్కడ ఆపరేషన్ బల్ల ఎక్కేశాడు. బింకం సడలని స్త్రీ శరీరమంటే ఏ భర్తకి ఇష్టముండదు కనక? తను ఆపరేషన్ బల్లెక్కిన సంగతి నర్సుకి చెప్పాడు.

"ఎంతటి జాగ్రత్తలుతీసుకొన్నా,గర్భధారణకి అవకాశముంటుంది. అందుకని శాశ్వత పరిష్కారంగా ఆపరేషన్ చేయించేసుకొన్నాను. అమ్మానాన్నలకి తెలియకుండా ఉండడానికి అక్కడ బల్లెక్కాను!"

నర్సుకి వెంటనే ఏం సమాధానం చెప్పాలో తెలియలేదు. పిల్లల్ని కనే అవకాశముండీ, వారి వంశవృక్షానికి భర్తద్వారా పుట్టుకొచ్చే మరో శాఖని మొలవకుండా తను తప్పుచేసిందా అన్న ఆలోచన మెదిలింది. అయినా తనకోసమని భర్త చేసిన త్యాగానికి ముచ్చటపడిపోయింది.

ఎయిర్‌ఫోర్స్ కాలనీలో లోరీ (భోగి) పండుగ ప్రతీ ఏడులాగే జరిగింది. ఐతే వివాహమై గత నాలుగు సంవత్సరాలుగా భోగిపండుగల్లో పాల్గొంటున్న నర్సు వద్దకు ఈ ఏడు చంటిపిల్లల్ని దీవెనలకోసం తీసుకు రాకుండా లౌక్యంగా వరస తప్పించారు.

గొడ్రాలి దీవెనలు పనికిరావని ఆమెపట్ల అసూయగల కొందరు స్త్రీలు చాపకింద నీరులా చేసిన ప్రచార ఫలితం అది. నర్సుకి సంగతి తెలిసి బాధపడింది. మరో పార్శ్వంలో ముద్దులుగారే



అకారణంగా చేయిచేసుకునే భర్తల విషయంలో భార్యలు వెనక్కి తగ్గొద్దు... తిరిగి కొట్టండి. -కిరణ్‌బేడీ, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్

ఆశల పందిరి

తెలుగునాట తొలి సినిమాపై బోల్డన్ని ఆశలు పెట్టుకుని కెరీర్ మేడలు కట్టేసి ఆకాశంలో విహరించిన మేఘా ఆకాష్‌కు ఫలితాలు పెద్దగా దక్కలేదు. 'లై' సినిమాకు కొత్తగా ప్రెజెంట్ చేశారన్న టాక్ అయితే వచ్చింది కాని, మేఘా ఆకాష్‌కు ఒరిగింది ఏమీ లేకపోయింది.

తర్వాత 'చల్ మోహనరంగా' సినిమాలోనూ నితిన్ సరసన నటిస్తున్నది. ఈ రెండో సినిమా తనకు తప్పకుండా లాభం చేకూర్చగలదని మరో మారు ఆశల మేడలు కట్టే పనిలోపడింది మేఘ.

చంటిపిల్లల్ని చూసి అప్పటికే కొద్దిగా మనసు మారసాగింది. అయితే ఆ తరుణంలోనే భర్త ఆపరేషన్ చేయించేసుకోవడం వల్ల తనకు మనసుమారినా ప్రయోజనం మిగలలేదు.

ఒక్కోసారి సాఫీగా సాగిపోతున్న జీవితాల్లో అనుకోని సంఘటనలు చోటుచేసుకోవడంతో దృశ్యం మారిపోతుంది. భారత్ చైనా పోరాటంలో శత్రుశతఘ్నుల దాడిలో విమానం కూలి శశికుమార్ అమరవీరుడయ్యాడు. గౌరవ పురస్కారాలు, నగదు బహుమతులు నర్సుకి లభించాయి.

అత్తమామలది గర్భశోకం. ముప్పై ఐదు సంవత్సరాల పైచిలుకు అంత్ర బంధం. తనదో? అయిదేళ్ళ కాపురంలోని అతని జ్ఞాపకాలేతప్ప ఆనవాలైనా లేని ఎడారి జీవితం. నర్సు ప్రాణ్వడిపోయింది.

"ఏమంత వయసని? సొగసు తగ్గనిదానివి? సంతు గొడవలేనిదానివి! మారుమనువు చేసుకో! లేదా ఎవర్నైనా దత్తు తీసుకో! మోడువారిన జీవితాన్ని మళ్ళీ చిగురించుకో" సలహాలమీద సలహాలు.

పెళ్ళిచేసుకొంటే బావుంటుందని తల్లిదండ్రుల ఆశ. మొదటిసారే కష్టంమీద ఒప్పించగలిగారు. ఇప్పుడది సాధ్యమా? వియ్యాలవారిని సమాధానపర్చాలి. కోడలు తప్పుదారులు పడ్తుందేమోనని అత్తమామల భయం.నర్సు వారిని చాలాచాలా గౌరవ మర్యాదలతో చూసింది.

మారుమనువు చేస్తే తమకే సమాజం పట్టం కడుతుంది. ఐనా ఆ మాట ఆమెకు చెప్పకుండా ఆమె తల్లిదండ్రులకు చెప్పారు.

తల్లిదండ్రులు అట్నుంచే ప్రతిపాదన రావడంతో సంతోషించినా, కాస్త జంకుతోనే ఆ మాటని నర్సు చెవిన పడేశారు.నర్సు తాపీగా అంది."నేనేంచెయ్యాలో నాకు తెలుసు. నన్ను వేధించకండి" నర్సు అత్తమామల్ని వదలలేదు. మారు మనువు చేసుకోలేదు. ఓ పదిమంది అనాథ బాలబాలికల్ని చేరదీసివారిని పెంచి పెద్దచేసే బాధ్యత నెత్తిన వేసుకొంది.

"మీ వంశానికి సంతునివ్వలేకపోయాను. ఈ పదిమందీ మన దేశానికే సంతు. వీరిని పెంచి పోషించే విషయంలో నాకు మీరు సహాయ సహకారాలందిస్తూ మార్గదర్శులు కండి! వీరినీ మనం సైన్యానికే అంకితం చేద్దాం!" అని అత్తమామలని వేడుకొంది"

వాళ్ళు సరేనన్నారు.వారి ఊరికి కాస్త దూరంలో సీతానగరం ఆశ్రమముంది.అందులో ఇప్పుడు నూట యాభైకి పైగానే అనాథబాల బాలికలున్నారు.

ఆ ఆశ్రమాన్ని నిర్వహించేది డెబ్బై ఐదేళ్ళ వయసులో ఉన్న నర్సు. సమర్థులైన గురు వులచేత విద్య నేర్పిస్తోంది. విశ్రాంత సైనికాధికారులచేత కవాతు శిక్షణలిప్పిస్తోంది.

కనిపెంచిన తల్లిదండ్రులు కన్న సంతానం నుంచిరక్షణ ఆశిస్తారు. నర్సు దేశాన్ని రక్షించే 'ప్రజాతి'ని సృష్టిస్తోంది. ఏ వంశాల మొక్కలో తెలియదు కాని, నర్సు ఆశ్రమంలో అందరూ దేశానికి సుశిక్షితమైన సంతానంలా పెరుగుతున్నారు!



నేనెవరో తెలుసా!

కొందరి జీవితాలు చిత్రంగా గడుస్తాయి. అసలు వారికంటూ ఒక లక్ష్యం వుందా జీవితంలో అనే సందేహం కలుగుతుంది వారి జీవన గమనం తిలకించినవారికి. ఎటు వెళుతున్నారో, ఏం చేస్తున్నారో తెలియనివారిని మన సమాజం దేశదిమ్మరి అంటుంది.

దేశదిమ్మరి అని ముద్రపడితే సరైన గౌరవం సమాజంలో వుండదు. కాని తెలుగు ప్రాంతంలో అటువంటి దేశదిమ్మరి వంటి జీవితం గడిపినా ప్రజలందరి గౌరవం అందుకున్నాడు. తన జీవితమే పూర్తిగా ప్రజలకు అంకితం చేశాడు.

తెలుగువాడిగా గర్వంగా చెప్పుకున్నప్పటికీ వాస్తవంలో వారిది తెలుగు కుటుంబం కాదు. తండ్రిది ఒక భాష, తల్లిది మరొక భాష.

ఇంటిలో ఏ భాష మాట్లాడుకున్నా తెలుగుప్రాంతానికి వచ్చి నివాసం ఏర్పరుచుకున్న తర్వాత వారిది తెలుగు భాష అయింది. తెలుగును తొక్కివేసే పరాయిపాలకుడికి ఎదురుతిరిగేలా చేసింది.

తెలుగులో కవిత్వం చెప్పించింది. తెలుగువారి హక్కులకోసం ఏర్పడిన ఆంధ్ర మహాసభ స్థాపక సమయం నుండి ఆయన కృషివుంది.

చదువుకున్న కొద్ది కొందరు సమాజానికి దూరంగా,వీలుచిక్కితే తమ జన్మభూమికి దూరంగా వెళ్ళిపోతుంటారు. తామెంతో గొప్పవాళ్ళమని, తమ జన్మస్థానంలో తగిన గుర్తింపు లేదని అనుకుంటారు. కాని కొందరు మాత్రమే తమ జన్మస్థానాన్ని కర్మస్థానంగా చేసుకుని జీవిస్తారు.

ఆ ప్రాంతంతో వారు ఎంతగా మమేకమవుతారంటే ఆ ఊరు పేరు చెప్పగానే ఠక్కున గుర్తుకువచ్చేంతగా ప్రముఖులవుతారు వారు.

కొంతమందికి డిగ్రీలు వుండకపోవచ్చు. కాని జ్ఞానంలో వారితో పోటీపడటం చాలా కష్టమవుతుంది. అటువంటి ప్రముఖుడే ఆయన. అనారోగ్యరీత్యా ఇంటర్మీడియేట్ స్థాయి విద్యను దాటలేకపోయాడు. అనారోగ్యం తెచ్చిన క్షయవ్యాధి విద్యార్థిదశలోనే అతనిని కబళిస్తుందన్నారు వైద్యులు.

కాని ఆయన పోరాటవీరుడు.ప్రజలపక్షాన పోరాడే వీరుడుగా రూపుదిద్దుకునే క్రమంలో ఆయన తొలిగా వ్యక్తిగతజీవితంలో క్షయవ్యాధిని అధిగమించాడు.ఆ వ్యాధి ఆయన ఊపిరితిత్తుల్లో ఒకదానిని కబళించింది. మిగిలింది ఒక ఊపిరితిత్తే అయినా ఆయన గళంలో మార్పులేదు. ఎప్పుడూ ప్రజాపక్షమే.

తిరుగుబాటు ఆయన స్వభావం. నలుగురికి నచ్చినది ఆయనకు నచ్చేది కాదు. స్వాతంత్ర్య పిపాసి. స్వేచ్ఛాజీవి.

ఇతరులతో విభేదించాలి, వాదించాలి గాని శతృత్వం వద్దనేది ఆయన విధానం. ఆ రోజుల్లో గణపతి నిమజ్జనంనాడు విద్యాసంస్థలకు సెలవు వుండేది.ఒకసారి సెలవు ఇవ్వని ప్రిన్సిపాల్‌కి తగిన గుణపాఠం గాంధేయ మార్గంలో చూపించిన నైపుణ్యం ఆయనది.

ఒక్కడే వెయ్యిమంది సహచర విద్యార్థులకు సెలవుచీటీలు రాసిఇచ్చి ప్రిన్సిపాల్ ఆఫీసుకు చేర్పించాడు.న్యాయమైన డిమాండ్‌కోసం ఐక్యంగాపోరాటం చెయ్యటమనేది విద్యార్థిదశలోనే మొదలైంది.

ఆ తర్వాతికాలంలో ఆయన వకీలువృత్తికి అర్హమైన విద్యను అభ్యసించి, తన కర్మభూమికి తిరిగి వచ్చినా న్యాయవాదిగా సాధనచేసింది బహుకొద్ది రోజులు మాత్రమే. న్యాయవాదికి ముక్కుసూటి వ్యవహారం తగినది కాదు. లౌక్యం అవసరం. అది పూర్తిగా కరువైనది ఆయన దగ్గర.

అందుకే న్యాయవాదవృత్తిని వదిలేసి ప్రజలకోసం పనిచేశాడు. ఆయన అవసరాలు చూసుకునే అన్నగారుండటం ఆయన అదృష్టం.చివరివరకు కుటుంబ అవసరాలకు పైసా సంపాదించాల్సిన అవసరం లేకుండా గడిచిపోయింది ఆయన జీవితం.

తమాషా ఏమిటంటే ప్రజలకోసం అంతగా పోరాడిన ఆ మనిషి స్వతంత్ర భారతదేశపు ప్రజాస్వామ్య ఎన్నికల్లో ఓడిపోవడం. ఒకసారి కాదు రెండు సార్లు ఎమ్.ఎల్.ఏ.గా పోటీచేసినా గెలవలేదు.

ప్రజలు తమ మనిషిని ఎందుకు ఎన్నుకోలేదు. తమకోసం నిలబడినవాడిని కాదనేటంతగా కాంగ్రెస్ పార్టీవారు ఓటర్లను నాడు మాయచెయ్యగలిగారు.

ఆ తర్వాత ఒక్కసారి ఉపాధ్యాయులంతా కలిసి ఆయన్ని తమ ప్రతినిధిగా శాసనమండలికి పంపించాయి. అధికారికంగా ప్రజాప్రతినిధిగా ఆయన వ్యవహరించిన సందర్భం అదే.

ఇక మిగిలిన జీవితంలో అంతా ఆయన ప్రజల పక్షంలో నిలబడి పోరాడటం.

మతపరంగా పాలన సాగుతున్న సమయంలో, ఆ పాలకుడి స్వభాషను బలవంతంగా మిగిలిన భాషలవారిమీద రుద్దుతున్న వేళ, తన భాష కోసం గళం విప్పిన సాహసి ఆయన. మతపరమైన కక్షతో అరెస్టులు చేయించినా, ఇతరత్రా హింసలు పెట్టినా, ఆ మతఛాందస మూకలు గ్రామాలమీద పడి తగులబెడుతున్నా అందరినీ తన కవిత్వంతో సమాయత్తం చేసి పోరాటమార్గంలో నిలిపినవాడు.

కాని ఏ రాజకీయపార్టీలో సభ్యుడు కాదు. అన్ని రాజకీయపార్టీలవారు ఆయన మాటను గౌరవించేవారు. ఏ రాజకీయపార్టీ అయినా తప్పు చేస్తే మీది తప్పు అని ధైర్యంగా చెప్పేవారు.

కమ్యూనిస్టులు వర్గపోరాటం అనేమాట తెచ్చినపుడు ఇప్పుడున్న కుల, మత పోరాటాలు చాలక ఇంకోరకంగా సమాజాన్ని చీల్చటానికి అని ప్రశ్నించిన సాహసి ఆయన. కాంగ్రెస్‌వారి పదవీలాలసతను ఎంతగా, ఎన్నిసార్లు ఎండగట్టాడో లెక్కలేదు.

ఆయనది మానవతావాదం. ఆయనది సామాన్యుల పక్షం. అణచివేతకు వ్యతిరేకం. అందుకే అత్యవసర పరిస్థితి వచ్చినపుడు దానిని వ్యతిరేకించాడు. అత్యవసర పరిస్థితిని అడ్డంపెట్టుకుని, చీకటి పాలనచేసి, అడవులలో పోలీసులు తుపాకులు ఉపయోగించి ఎందరో సాయుధపోరాటవీరులను సంహరించటాన్ని తప్పుపట్టాడు.

అత్యవసరపరిస్థితిని ఎత్తివేసినతర్వాత నాటి ముఖ్యమంత్రి మీద విచారణకు వేసిన తార్కుండే కమిటీకి సహకరించి నాటి అన్యాయాన్ని బయటి ప్రపంచానికి తెలియచేయటంలో ప్రముఖ పాత్ర వహించాడు.ఆయన 'రాజకీయాలు తెలియవు. నాకు తెలిసింది 'ప్రజాకీయాలు' మాత్రమే' అనేవాడు.

ప్రజలకు మేలు చెయ్యటం ముఖ్యం. అందుకు తగినవిధంగా నిబంధనలకు అనుగుణంగా నడచుకుంటే చాలన్నది ఆయన మాట.

ఆయనదొక చిత్రమైన జీవితం, విశాలతత్వం కలిగినవాడు. ఒక పట్టాన అర్థంకాడనేవారు. కస్సుబుస్సుల మనిషి అనేవారు. కవిత్వంలో విప్లవఛాయలు ఉంటాయి. అలాగని కమ్యూనిస్టు కాదు.

అందుకే ఒకప్రముఖుడు 'ఆయనకు బహుభాషలు తెలిసినా పండితుడు కాదు, పలు విషయాలు తెలిసినవాడు కాని ఏ ఒక్క విషయంలో పారంగతుడుకాదు. అన్నిరకాల ఉద్యమాలలో పాల్గొన్నవాడు. కాని నేటి పరిభాషలో నాయకుడు కాదు' అన్నాడు.

ప్రజలతో మమేకమవ్వాలంటే పార్టీలు అవసరం లేదన్నది ఆయన వాదన. పార్టీలో సభ్యుడైతే పార్టీకోసం పనిచేస్తాం, ప్రజలకోసం పనిచేయం. అందుకే నేటినాయకులది 'పార్టీవ్రత్యం' అంటూ వారిని నిరసించి, చివరిరోజువరకు తన స్వతంత్ర ధోరణిని నిలుపుకున్నాడు. ఇంతకీ...


1. ఆ ప్రజాపక్ష కవి ఎవరు?

2. ఆయన స్వగ్రామం ఏది?

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఇన్‌లాండ్ కవర్‌పై రాసి స్వాతి చిరునామాకు 14 ఏప్రిల్ 2018 తేదీలోగా పంపించండి. కరెక్టు సమాధానాలు రాసినవారిలో లాటరీ పద్ధతిద్వారా ఒకరిని విజేతగా ఎంపిక చేసి ₹ 500/- నగదు బహుమతిని అందజేస్తాం.

30.3.2018 సంచికలో ప్రచురించబడిన 'నేనెవరో తెలుసా!' శీర్షిక సమాధానాలు:
1. రోజర్ ఫెదరర్, 2. స్విట్జర్లాండ్, దక్షిణాఫ్రికా

₹ 500/- బహుమతి పొందిన విజేత :
డాక్టర్ ఎస్.సౌమ్య, ఇంటి నెం.3-198/1, గౌడ పేట, గన్నవరం 521 101, కృష్ణా జిల్లా



Courtesy : ABHIYAAN

స్వేట్

మానవశరీరం సృష్టిలో అద్భుతమైనది.తనను తాను రక్షించుకుంటుంది.స్వీయరక్షణలో భాగంగా స్వేదాన్ని విడుదలచేస్తుంది. మన శరీరం చెమట చిందించటం, ఆరోగ్యానికి మంచిది. కాని చెమటపట్టటం శరీర ఉష్ణోగ్రతను అదుపులో పెట్టటానికి చాలా అవసరం.

శరీరఉష్ణోగ్రత ఏ కారణం వల్లనైనా పెరిగినప్పుడు దాన్ని చల్లబరచటానికి చెమటపడుతుంది.

మనసు ఉద్రిక్తంగా వున్నప్పుడు, సెక్స్ కోరికలు కలిగినప్పుడు, కారం ఎక్కువ ఉన్న ఆహారం తిన్నప్పుడు, భయం, ఆందోళన తలెత్తినప్పుడు శరీరపు వేడి పెరుగుతుంది. ఆ వేడిని తగ్గించటానికి చర్మ రంధ్రాలనుండి చెమట బయటకొస్తుంది.

ఎక్రైయిన్ చెమటగ్రంధులుశరీరమంతా వ్యాపించి ఉంటాయి. ప్రత్యేకించి పాదాలు, అరిచేతులలో వుంటాయి. ఇవి శరీరఉష్ణోగ్రతను తగ్గించేపనిచేస్తాయి. మరో ప్రధానమైన స్వేద గ్రంధులు అపోక్రైన్‌లు.

నరాలు, భావోద్వేగాలకు అనుగుణంగా ఇవి స్పందిస్తాయి. చంకలలో, నడుం చుట్టూ, గజ్జలలో ఇవి వుంటాయి. క్షీరదాలలో, అపోక్రైన్ గ్రంధులు విడుదలచేసే స్వేదం వాసన, భాగస్వామిని తనవైపు ఆకర్షించేందుకు ఉపయోగపడుతుంది. కాని నేడు మనుషుల విషయంలో ఇది పనిచేయటంలేదు.

✿> చెమట అంటే :

చెమట అంటే ఎక్కువ నీరు, దానితోపాటు ఉప్పు, పొటాషియం మరియు ఇతర ఖనిజ లవణాలు వుంటాయి. ఇది మన శరీరంలో రక్తపోటును నియంత్రించటంలో, అవసరమైన నీటిని శరీరంలో నిల్వ వుంచటంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది.

అపోక్రైన్ గ్రంధులనుండి వెలువడే స్వేదం చిక్కగా, కొంచెం పచ్చగా వుంటుంది. అది జిడ్డు, మురికి కలిసివుంటుంది.చెమటలోని పదార్థాలను ఆహారంగా తీసుకునే బ్యాక్టీరియావల్ల 'కంపు' వస్తుంది.

✿> ఎంత చెమటపడుతుంది :

వంశపారంపర్యంగా వచ్చే జీన్స్‌పై ఆధారపడి, చెమటపట్టటం వుంటుంది. కదలకుండా కూర్చునే వారికి కొద్దిమాత్రం నుండి రెండు క్వార్ట్‌ల వరకు పడుతుంది. విపరీతమైన వేడి, అతిగా అలిసిపోయే పని చేసినప్పుడు గంటకు రెండు క్వార్ట్‌ల చెమటపట్టవచ్చు. వయసు,జాతి,స్త్రీ,పురుష తేడాలు మరియు పరిస్థితులనుబట్టి ఎంత చెమటపడుతుందో తెలుస్తుంది.

✿> వ్యాయామంచేస్తే చెమటెక్కువ పడుతుంది:

వ్యాయామం చేసేటప్పుడు కండరాలకు పని చెప్పటంవల్ల క్యాలరీలు ఎక్కువ ఖర్చు అవుతాయి. శరీరం వేడెక్కుతుంది. శరీరం చర్మంలోకి అధిక రక్తాన్ని పంపిస్తుంది. దానివల్ల చెమట ఎక్కువ విడుదలై శరీర ఉష్ణోగ్రత తగ్గుతుంది. పట్టిన చెమట ఆవిరి అవటంవల్ల శరీరం చల్లబడుతుంది.

✿> గాలిలో తేమఎక్కువుంటే, చెమట ఎక్కువా:

అవును, కాని శరీరపు వేడి తగ్గదు. ఎందుకంటే తేమ ఎక్కువగా వుండటంవల్ల చెమట ఆరదు/ఆవిరవదు. అందుకే వేడిగా వుండి, గాలిలో తేమ ఎక్కువ ఉంటే బాగాఎక్కువ ఇబ్బందిగా వుంటుంది. వేడిగా, పొడిగావుంటే అంత ఎక్కువ బాధ వుండదు.

ఉక్కపోత (వేడి, తడి వాతావరణం) ఎక్కువగా వున్నప్పుడు చెమట ఆరాలంటే ఫ్యాన్ కావాలి. సాధారణ గాలి, చెమట ఆవిరయ్యేట్లు చేయదు.

✿> చెమటపడితే దాహమేస్తుందా :

చెమట పట్టటంవల్ల, రక్తం యొక్క పరిమాణం తగ్గి సోడియం ఎక్కువైనట్లు అవుతుంది. దాంతో దాహం వేస్తుంది. వ్యాయామం చేసేటప్పుడు శరీరం వేడెక్కి చెమటెక్కువ పడుతుంది.శరీరంలో ద్రవాలు తగ్గుతాయి. అందుచేత వ్యాయామం మొదలుపెట్టేటప్పుడు మధ్యలోపూర్తైన తర్వాతకూడా నీరుతాగాలి లేకుంటే శరీరం నీరసపడి సరిగ్గా పనిచేయలేదు.

✿> 'డీహైడ్రేషన్' ఇబ్బందిపెడుతుందా :

చెమటపట్టినప్పుడు శరీరంలోని ద్రవాలు తగ్గుతాయి. వాటిని తిరిగి నింపకపోతే చెమటపట్టటం తగ్గుతుంది. శరీరం చల్లబడదు. వేడెక్కిపోతుంది.

దాంతో ఆ వేడి తట్టుకోలేకపోవటం, వడదెబ్బ తగలటం జరుగుతుంది.

శరీరంలో నీరు బాగా తగ్గటమే 'డీహైడ్రేషన్'. శరీరం ఉష్ణోగ్రత 104°Fకు చేరి,తీవ్రమైన తలనొప్పి, పల్స్ అతిగా కొట్టుకోవటం జరిగి మనిషిస్పృహకోల్పోతాడు. కొన్నిసార్లు చాలా దూరం, వేడి వాతావరణంలో నడవటం లేదా పరిగెత్తటం వల్ల చెమట విపరీతంగా పట్టి శరీరంలో సోడియం తగ్గిపోతుంది.

అప్పుడు స్పోర్ట్స్‌డ్రింక్‌లు,ఉప్పగా వుండే బిస్కెట్లు లాంటివి తినాలి. దీర్ఘకాలంలో రోజువారి సమతుల్య ఆహారం ద్వారా , చెమటద్వారా పోయిన సోడియం, లవణాలను తిరిగి పొందవచ్చు.

✿> చెమటెక్కువపడితే దృఢంగా ఉన్నట్లా?

పరిస్థితినిబట్టి వుంటుంది. మనిషిదృఢంగావుంటే శరీర ఉష్ణోగ్రత నిదానంగా పెరుగుతుంది. పనిచేసేటప్పుడు, వ్యాయామం చేసేటప్పుడు గుండె అతి వేగంగాకాక నిదానంగానే కొట్టుకుంటుంది.

ఆ స్థితిలో శరీరం అంతగా వేడి ఎక్కకపోయినా చెమటపట్టటం మొదలవుతుంది.వేడెక్కేకొద్దీ ఎక్కువ చెమటపడుతుంది. అందువల్ల శరీరం వేడెక్కకుండానే వేడి వాతావరణంలో ఎక్కువసేపు వ్యాయామం చేయవచ్చు. అలాగే దృఢంగావున్నవారు చెమట ద్వారా ఎక్కువ సోడియం పోగొట్టుకోరు.

మరోవైపునుండి చూస్తే ఎక్కువ లోపలే వుండి కదలకుండా పనిచేసేవారు ఎక్కువ వేడి తట్టుకోలేరు. అందుచేత వారు వ్యాయామం చేస్తే శరీరం త్వరగా వేడెక్కుతుంది. వారి గుండె వేగంగా కొట్టుకుంటుంది. దృఢంగా వున్న వ్యక్తులకంటే ఒకే తరహా పనిచేసేటప్పుడు వీరు ఎక్కువ చెమట కారుస్తారు. దాంతో తొందరగా అలసిపోతారు.

✿> మీరు వేడికి అలవాటుపడ్డారా?

అవును. గుండెనాళాలలో, నరాలవ్యవస్థలో మార్పుల వల్ల (గుండె నెమ్మదిగా కొట్టుకోవటం, చర్మంలోకి రక్తం ఎక్కువ ప్రవహించటం లాంటివి) మీరు వేడి వాతావరణానికి అలవాటుపడగలుగుతారు. స్వేదగ్రంధులు పెద్దవి అవుతాయి.

వేడికి అలవాటుపడటానికి 5 రోజులు సమయం పడుతుంది. పూర్తిగా అలవాటు అవ్వటానికి, రెండు వారాల సమయం పడుతుంది.దృఢంగా వుండి వేడి వాతావరణంలో ఎక్కువగా వ్యాయామం చేస్తే తొందరగా వేడిని తట్టుకోగలిగేట్టు తయారవుతారు.

✿> ఆడవారు వేడిని మగవారిలా తట్టుకోలేరా?

పూర్వం అలా భావించేవారు. కానీ దృఢంగావుంటే ఇద్దరూ ఒకేరకంగా వేడిని తట్టుకోగలరు. గుండె ఆరోగ్యంగా వుంటే వేడిని తట్టుకోవటం తేలికే.

కానీ సాధారణంగా మగవారిలో ఆడవారికంటే చెమటపట్టటం ఎక్కువ.అందుచేత వారు బాగా వేడి వాతావరణాన్ని కొంచెం ఎక్కువగా తట్టుకోగలరు.

ఋతుక్రమం, స్త్రీలు వేడిని తట్టుకోవటంపై ప్రభావం చూపదు. స్త్రీలు మెనోపాజ్ సమయంలో వున్నట్టుండి, విపరీతంగా వేడెక్కిపోతారు. ఎక్కువగా చెమట కూడా పడుతుంది.


✿> వృద్ధులు వేడిగాలులను తట్టుకోలేరు :

ఎందుకంటే వారి గుండె ఆరోగ్యం, వయసు ప్రభావంవల్ల కొంత తగ్గివుంటుంది. దాంతో చర్మంలోనికి రక్తప్రసరణ తగ్గుతుంది. అందుచేత తక్కువ చెమటపడుతుంది. లోపలి వేడి తగ్గదు.

ఆ వేడిని తట్టుకోవటంకోసం గుండె మరింత కష్టపడాల్సివస్తుంది. మరో కారణమేమిటంటే వృద్ధుల్లో సాధారణంగా దాహం తక్కువ.ఎక్కువ నీళ్ళుతాగరు. దాంతో ఎండలోకి వస్తే తొందరగా 'డీహైడ్రేషన్' బారినపడే ప్రమాదం వుంటుంది.

అందుచేతవారు ద్రవాహారం బాగా తీసుకోవాలి. రోజూ వ్యాయామం చేసే వృద్ధులు, వ్యాయామ క్రీడాకారులు వేడిని తట్టుకోగలరు.

వేట



"చెప్తాను. కొన్ని వందల మంది ప్రాణాలుపోవటానికి కారణమైన ఉగ్రవాదులను పట్టుకోవటానికి అడ్డువస్తున్నాడని, ఒక ఎమ్మెల్యేని చంపావు.

ఇప్పుడు కొన్ని లక్షలమందిని చంపబోయిన ఉగ్రవాదులు మనదేశంలో నిరాటంకంగా తిరుగుతున్నారు. వారిని పట్టుకోవటంలో" అని ఒక్కక్షణం ఆగి "పట్టుకోవటం కాదు, వారిని నీ పద్ధతిలో శిక్షించటానికి నిర్ణయించుకున్నాము.

అందుకు నిన్ను మించినవారు నాకు ఎవరూ కనిపించలేదు"

"లక్షల మందిని చంపబోయారా?"

"అవును. ఈ తెల్లవారుజామున నాలుగింటికి ఢిల్లీ నగరం నడిబొడ్డున పేలేలా న్యూక్లియర్ బాంబు ఏర్పాటు చేశారు"

"ఏమ్మాట్లాడుతున్నారు? న్యూక్లియర్ బాంబులు అంత చీప్ ఎప్పుడయ్యాయి?"

"ఒక చిన్న న్యూక్లియర్ బాంబ్ తయారుచెయ్యటం ఎప్పుడూ పెద్ద విషయం కాదు. కానీ దానికి కావల సినశుద్ధిచేసినయురేనియం,పోలోనియం,లిథియమ్ లాంటి లోహాలు ప్రస్తుతం ఉగ్రవాదులకు అందుబాటులో లేవు. కానీ ఒక దేశం తనే ఉగ్రవాదులకు సాయం చేయబోయిందనుకో అప్పుడువారికి న్యూక్లియర్ బాంబ్ చేయటం అసాధ్యం కాదు"

"మరి ఇంత జరుగుతుంటే మన ఇంటెలిజెన్స్ ఏం చేస్తోంది" అని అడిగాడు.

"ఆ ప్రశ్నకు సమాధానం నువ్వు చెప్పాలి"

"అయితే అందుకన్నమాట నన్ను పిలిపించింది. ఆ బాంబు దేశంలోకిరావటంలో, ఇంటెలిజెన్స్ లోపం ఉంది కాబట్టి, ఆ లోపాన్ని నాలాంటి ఒకడికి ఆపాదించటం సులువు కాబట్టి..."

"ఎక్కువ ఊహించుకోకు మిస్టర్ అవినాష్" కోపంగా అన్నాడు ధర్మేంద్ర.ఆయన కోపానికి అనుగుణంగా నోట్లో నుండి పొగకూడా దట్టంగా బయటకు వచ్చింది.

"నిజాయితీ నీ ఒక్కడి సొత్తు కాదు. అందరికీ కాకపోయినా, ఇంకా కొంతమందికయినా ఉంటుంది. నిన్నే బాధ్యుడ్ని చేయదలచుకుంటే, ఇంతదూరం పిలిపించి నీతో ఇంతసేపు మాట్లాడవలసిన అవసరం

జరిగిన కథ

3

రీసెర్చ్ అండ్ అనాలసిస్‌వింగ్‌లో సీనియర్ ఎనలిస్ట్ అవినాష్. అతను బ్లాక్ క్యాట్ కమాండోల యూనిట్ నుండి ట్రాన్స్‌ఫర్ అయి వస్తాడు. అతని అసిస్టెంట్ కుమార్.

డేవిడ్‌కి పాకిస్తాన్‌కి వున్న సంబంధం ఏమిటో మెయిల్స్‌లోని కోడ్‌ను డికోడ్‌చేసి మన డిఫెన్స్ రహస్యాలను డేవిడ్ చేరవేస్తున్నాడన్న విషయాన్ని పసిగడతాడు అవినాష్.

రిటైర్డ్ జనరల్ మరియు నేషనల్ సెక్యూరిటీ అడ్వయిజర్ ధర్మేంద్రను ఢిల్లీలో ఆయన పిలుపుతో వెళ్ళి కలుస్తాడు అవినాష్.

రెండేళ్ళ క్రితం జరిగిన సంఘటన ధర్మేంద్రకు చెబుతుంటాడు అవినాష్. అప్పట్లో ఇంఫాల్‌లో వుండే ఇండియన్ ఫోర్స్ యూనిట్‌కి అధికారి అవినాష్.

గుజరాత్‌లో బాంబు పేలుళ్ళకు పాల్పడిన ఉగ్రవాదుల బృందం, వారి లీడర్ ఖలీఫాతో పాటు మోరే దగ్గర మయన్మార్ సరిహద్దులు దాటబోతున్నారని ఇంటెలిజెన్స్ రిపోర్ట్ వచ్చేసరికి వారిని వేటాడతాడు అవినాష్.

అక్కడున్న లోకల్ ఎమ్ఎల్ఏ, ఉగ్రవాది ఖలీఫా పారిపోవడానికి సాయపడుతుండగా మొత్తం అందర్నీ కాల్చేస్తాడు. దాంతో తమ ఆర్డర్స్ లక్ష్యపెట్టలేదని కమాండో అధికారిగా వున్నతనని ట్రాన్స్ఫర్ చేస్తారు పైఅధికారులు.

జరిగిన సంఘటనను ధర్మేంద్ర దృష్టికి తీసుకువస్తాడతను. ఇక చదవండి.

సీరియల్

పుట్టగంటి గోపీకృష్ణ

లేదు" అన్నాడు.

అదీ నిజమే అనిపించింది అవినాష్‌కి.

"అయామ్ సారీ సర్..." అన్నాడు.

"నన్ను ఎందుకు పిలిపించారో చెప్పండి"

"ఈ తెల్లవారుజామున పేలేలా ఏర్పాటు చేసిన న్యూక్లియర్ బాంబ్ మన అదృష్టం కొద్దీ ఫెయిలయింది. పేలకుండా ఆగింది"

"అంతేతప్ప, మనవాళ్ళు దానిని పేలకుండా ఆపటం కాదన్నమాట"

"చెప్పాగా...! మనలో ఎవరికీ ఇసుమంతయినా దానిగురించి అవగాహన లేదు"

"మరి ఆ బాంబ్ పేలకుండా ఎలా ఆగింది?"

"తెల్లవారుజామున ఢిల్లీలో పెద్ద వాన పడింది. తెలుసుగా..."

"వరుసగా పిడుగులు కూడా పడ్డాయి. ఆ మోతలకి తెల్లవారుజామున నిద్రనుండి మెలకువ వచ్చింది నాకు"

"ఆ పిడుగే బాంబ్ పేలకుండా ఆపింది"

నమ్మలేనట్లు చూశాడు అవినాష్."ఎలా?"

"న్యూక్లియర్ బాంబ్ సెట్ చేసి డెటనేటర్ బిగించి దానికి టైమర్ అమర్చి.... ఒక పెంట్ హౌస్‌లో దానిని పెట్టి దుండగులు అక్కడ నుండి వెళ్ళిపోయారు.

వాళ్ళు వెళ్ళిపోయాక వాన, పిడుగులు మొదలయి ఉంటాయి. ఒక పిడుగు సరాసరి వచ్చి పెంట్ హౌస్ మీద పడింది. దాంతో ఇంట్లో వైరింగ్ షార్ట్ సర్క్యూట్‌కి లోనయింది.

మంటలు అంటుకున్నాయి. ఆ మంటల్లో న్యూక్లియర్ బాంబ్‌కి అమర్చిన టైమర్ పాడయింది. ఈలోపు ఎవరో ఫైర్‌డిపార్ట్‌మెంట్ వారినిషిలవటంతో వారు అక్కడకు చేరుకున్నారు.

మంటలు అదుపు చేసిన వారికి ఈ బాంబ్ కనిపించింది. దానిని డిస్పోజ్ చేయటానికి బాంబ్ డిస్పోజ్ స్క్వాడ్‌ని పిలిపించారు. వారికి అదేమిటో స్పష్టంగా తెలుసు కాబట్టి, విషయం నాకు చేరింది"

"మైగాడ్! నిజంగా ఈ ప్రమాదం తప్పటం ఒక మిరాకిల్"

"అవును. ఇప్పుడే ప్రధానమంత్రితో నా సమావేశం ముగిసింది. విషయం తెలిసిన ఆయన చాలా ఆవేశానికి గురయ్యారు. ఎందుకో తెలుసా...? ఆయన ప్రాణాలు తీయబోయినందుకు కాదు. ఆయనమీద కోపంతో లక్షలమందిని చంపబోయినందుకు"

అప్పటివరకు ఆ ఆలోచన రానందుకు తనను తాను నిందించుకున్నాడు అవినాష్.

"నిజమే! ఆ బాంబ్ పేలినట్లయితే ప్రధానమంత్రి ప్రాణాలు పోయి ఉండేవి"

"ఆయన ఒక్కడి ప్రాణాలు కాదు. దాదాపు కేంద్ర నాయకత్వం మొత్తం తుడిచి పెట్టుకుపోయి ఉండేది"

ఆ బాంబ్ పేలి ఉంటే జరిగే పర్యవసానాలు తలచుకున్న కొద్దీ అవినాష్ రక్తం ఉడుకుతున్నట్లయింది.

"ఇంత జరిగాక కూడా చూస్తూ ఊరుకోవటమేనా? ఈ దారుణానికి ఒడి కట్టింది ఎవరో తెలుసుకుని వారికి సరయిన బుద్ధిచెప్పకుండా, ఇంకా మాటలేమిటి?" ఆవేశంగా అన్నాడు.

"ఇలా న్యూక్లియర్ బాంబ్ పేలబోయిన విషయం ప్రధానమంత్రికి, మరో ఇద్దరు ముగ్గురుకు తప్ప ఇప్పటివరకు ఎవరికీ తెలియదు. ఈ విషయం బయటకు చెప్పాలని కూడా అనుకోవటం లేదు. ఈ విషయం ప్రజలకు తెలిస్తే భయభ్రాంతులవుతారు. దేశ రాజధానే సురక్షితం కాదని తెలిస్తే మన దేశ పరువుప్రతిష్టలు కూడా మసకబారతాయి"

"మరేం చెయ్యాలి?"

కాసేపు మౌనంగా ఉండిపోయాడు ధర్మేంద్ర.

"ఈ కుట్రకి మూలం ఎక్కడ ఉందో నువ్వు అంచనా వేయగలవ్. వేరే దేశాలతో డీల్ చేయవలసిన వ్యవహారాలు చాలా సున్నితమయినవి. వాటిని ప్రధానమంత్రి,విదేశాంగమంత్రి చూసుకుంటారు.

ఈ దురాగతానికి పాలుపడిన వారు ఇంకా మన దేశంలోనే సురక్షితంగా ఉన్నారు.

వారి సంగతి నువ్వుచూసుకో..." చేతిలోని పైపును వేళ్ళ మధ్య ఆడిస్తూ చెప్పాడు.

"ఎవరు వారు? ఎంత మంది ఉన్నారు?"

"తెలియదు"

"ఏ చిన్న క్లూ కూడా లేదా?"

"అవన్నీ ఉంటే నీఅవసరం ఉండేదికాదు. వారిని గుర్తించి ఏరి పారేసే బాధ్యత తీసుకొమ్మని అడగటానికే నిన్ను ఇక్కడకు పిలిపించింది"

"ఏరి వెయ్యటమంటే ఏంటి? వారిని అరెస్ట్ చేసి తీసుకువచ్చి మీకు అప్పచెప్పాలా?"

"కాదు. నీకు చెప్పాను కదా... ఈ విషయం బయటపడటం ప్రధానమంత్రికి ఇష్టంలేదు. వారిని ప్రాణాలతో పట్టుకుని వారిమీద విచారణ చేస్తే ఈ విషయం మనమే బయటపెట్టినట్లవుతుంది. కాబట్టి, వారిని నీ పద్ధతిలో డీల్ చెయ్యి"

అర్థంకానట్లు చూశాడు అవినాష్.

"ఈ కోరిక మీరు అఫీషియల్‌గా కోరుతున్నారా? అనఫిషియల్ గానా?" అడిగాడు.

"ఇలాంటి ఆర్డర్ అఫీషియల్‌గా ఇవ్వటం మన దేశంలో కుదురుతుందా అవినాష్?"

"అంటే ఆ దుర్మార్గులెవరో తెలుసుకుని వారిని నేను మర్డర్ చెయ్యాలి. అంతేనా?"

అవునన్నట్లు తల ఊపాడు ధర్మేంద్ర. "ఆ పనికి మర్డర్ అని పేరుపెట్టి నిన్ను నువ్వు తక్కువ చేసుకోకు. నేనైతే ఆ పనిని ఎలిమినేషన్ అంటాను"

"మధ్యలో నన్ను పోలీసులు పట్టుకుంటే..."

"చట్టపరంగా నేను కలగచేసుకోలేను. కానీ... ఈ పనికి నిన్ను పిలిపించిందిదేశంలోనే నువ్వుబెస్ట్ అని. నువ్వు పోలీసులకు పట్టుబడతావని నేను అనుకోవటం లేదు.

కానీ పట్టుబడితే మాత్రం అఫీషియల్‌గా నీకు ఎలాంటి రక్షణా దొరకదు. ఈ పనిచేయమని బల

సంతోష కారణం

సంతోషం అనేది ఒక్కొక్కరికి ఒక్కో విధమైన సంతృప్తివల్ల కలుగుతుంది. శ్రద్ధాకపూర్‌కు నచ్చినట్లు జీవించడం ఆనందాన్ని ఇస్తుందట.

"నేను సంతోషంగా వుండడానికి కారణం నేను సాధించే విజయాలు ఎంతమాత్రం కాదు. నేను కోరినట్లు జీవిస్తే నాకు ఆనందం కలుగుతుంది. నాకు నచ్చిన పనిని స్వేచ్ఛగా చేయడంలో సంతోషం దక్కుతుంది. ఒకవేళ నాకు నచ్చిన పనిలో అపజయం ఎదురైనా పెద్దగా బాధపడను.

ఎందుకంటే ఆ పనులు నాకు నచ్చి, ఏరికోరి చేస్తాను కదా" అంటూ మెరిసేకళ్ళతో చెప్పింది.



ముప్పై ఒక్క మొక్కలు

పుట్టినరోజంటే కేక్ కటింగ్‌లూ, స్నేహితులూ, పార్టీల హంగామా వుంటుంది. కాని, ఈసారి తన పుట్టినరోజును బాలీవుడ్ తార వినూత్నంగా, ప్రయోజనకరంగా జరుపుకున్నది.

తాను ముప్పై ఒకటో వత్సరంలోకి ప్రవేశించిన సందర్భంగా మనాలీలో తన ఇంటి చుట్టూ గోతులు స్వయంగా తవ్వి, 31 మొక్కలు నాటిందట.

వారం రోజులపాటు మొక్కలు నాటే పని సాగించిందట. "ఈ పుట్టినరోజు సందర్భంగా కొత్త నిర్ణయాలు తీసుకున్నాను.

పియానో నేర్చుకుంటున్నా. మొక్కలు నాటాను. గొయ్యి తవ్వి ఒక్కో మొక్క నాటడానికి అరగంట సమయం పట్టింది. నాకు ఇదో స్ట్రెస్ బస్టర్ మాదిరి కూడా ఉందనుకోండి" అని చెప్పింది.



వంతం ఏమీలేదు. ఆలోచించుకునే ఒప్పుకో..."

కాసేపు ఆలోచించాడు అవినాష్. తను ఆ పనికి ఒప్పుకుంటున్నట్లు తల ఊపాడు. "గుడ్. నువ్వు వెనక్కి తగ్గవని నాకు తెలుసు.

కాని నువ్వు ఈ పనికి ఒప్పుకున్నావు కాబట్టి, ఇప్పుడే ఈ క్షణం నుండే నీ పని మొదలుపెట్టు. ఈ సంగతి RAW అధికారులకు కూడా తెలియాల్సిన అవసరం లేదు" అన్నాడు.

"కానీ, ఏ విషయం చెప్పకుండా నేను ఆఫీసు వదిలి ఇలా వెళ్ళిపోతే ఎలా?"

"RAW డైరెక్టర్‌తో నేను మాట్లాడతాను. నువ్వు మాత్రం ఈ విషయం ఎవరికీ చెప్పటానికి వీలు లేదు. నీ డిపార్ట్‌మెంట్ మనుషులతో సహా..."

"సరే..."

ధర్మేంద్ర తన సీట్లో నుండి లేచాడు. మొదటిసారి చేతిలోని పైపును టేబుల్ మీద పెట్టి, గదిలోని ఒక మూల ఉన్న సేఫ్ తెరచి దానిలోనుండి కొన్ని డాక్యుమెంట్లుతీసి అవినాష్‌ముందు ఉంచాడు. అవి ఏమిటన్నట్లు కళ్ళెగరేశాడు అవినాష్.

"ఇవన్నీ రకరకాలరాష్ట్రాల్లో నీకు ఉపయోగపడే ఐడీ కార్డులు. ఈ డ్యూటీలో భాగంగా నువ్వు ఎన్నో రాష్ట్రాల్లో పర్యటించవలసి రావచ్చు. అక్కడ నీకు ఇవి ఉపయోగపడతాయి. ఇది ఒక కార్డ్.

దీని ద్వారా ఏ ఏటిఎమ్ ద్వారా అయినా కావలసినంత డబ్బు డ్రా చేసుకోవచ్చు. ఈ క్షణం నుండి నీ అసలు ఐడీ, అసలుకార్డు ఎప్పుడూ వాడకు. అవి నీ ఉనికిని బయటపెట్టవచ్చు" తను ఇస్తున్న వాటిని ఒకటొకటిగా చూపిస్తూ చెప్పాడు ధర్మేంద్ర. అవన్నీ తీసి జేబులో వేసుకున్నాడు అవినాష్.

"ఆఖరుగా ఇది నా ఫోన్ నెంబర్. ఈ ఫోన్ నెంబర్ గుర్తుపెట్టుకో. నీ పని పూర్తి చేశాక నాకు ఇన్ఫార్మ్ చేయటానికి తప్ప మరెప్పుడూ ఆ నెంబర్‌వాడకు. నన్ను కాంటాక్ట్ చేయటానికి కూడా ప్రయత్నించకు.సరేనా?" తలఆడించాడు అవినాష్.

"క్లుప్తంగా చెప్పాలంటే, ఈ నిమిషం నుండి ఆ బాంబ్‌పెట్టిన వాళ్ళని చంపటమే నీ ధ్యేయం. అది పూర్తయ్యేవరకుమరోఆలోచనకూడా రాకూడదు"

"రాదు. నా దేశానికి ద్రోహం చేసిన వారిని శిక్షించటంలో నాకు జాలి, దయ ఉండవు"

"ఇంకేమన్నా సందేహం ఉంటే అడుగు"

"మీరు ప్రధానమంత్రి గారి దగ్గర కూడా ఇలాపైపు కాలుస్తూనే మాట్లాడతారా?" అని అడిగాడు.

ఒక్కనిమిషం అతను అడిగిన సందేహం అర్థం కాలేదు ధర్మేంద్రకి. అర్థమయ్యాక ఫక్కున నవ్వాడు. "మా స్నేహం ఈనాటిది కాదు. ఆయన ముందు నేను మర్యాదలు పాటించాల్సిన అవసరం లేదు. అదీ కాక ఈపైపు నాలో ఒకభాగం అయిపోయింది. చేతిలో అది లేకపోతే నా మైండు పనిచేయదు..."

"చనువు తీసుకుంటున్నందుకు సారీ. కానీ అది మీ ఆరోగ్యానికి మంచిది కాదు"

"తెలుసు.కానీఆపలేను. అందుకే దాన్ని వ్యసనం అంటారు. ఎనీ హౌ, థాంక్స్‌ఫర్ సజెషన్.గుడ్‌డే"వీడ్కోలు చెప్తూ అన్నాడు ధర్మేంద్ర.

రిటైర్డ్ జనరల్ ధర్మేంద్ర ఆఫీసు నుండి బయటకు వచ్చిన అవినాష్‌కి తను ఈ పనిని ఒప్పుకుని సరయిన నిర్ణయం తీసుకున్నాడో, లేదా మూర్ఖంగా ముందుకు వెళ్తున్నాడో అర్థంకాలేదు.

బాంబ్‌పెట్టింది ఎవరో తెలియదు. వాళ్ళు ఇప్పుడు ఎక్కడ ఉన్నారో తెలియదు. మరి వారిని పట్టుకోవటం ఎలా? ఏ నేర పరిశోధన అయినా ఘటనాస్థలంనుండి మొదలుకావల్సిందే కాబట్టి సమయం వృథా చేయకుండా సరాసరి బాంబ్ దొరికిన అపార్ట్‌మెంట్ వైపు బయలుదేరాడు.

అతను అపార్ట్‌మెంట్ దగ్గర కారు దిగి సరాసరి సెక్యూరిటీ ఆఫీసు దగ్గరకు నడిచాడు.

ప్రశ్నార్థకంగా చూస్తున్న సెక్యూరిటీగార్డ్‌కి ఢిల్లీ పోలీస్ ఐడీకార్డ్ చూపించాడు. గార్డ్ చటుక్కున లేచి నిలబడి సెల్యూట్ చేశాడు.

"మీ పెంట్‌హౌస్ ఒకసారి చూడాలి"

"అది ఈ తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాదంలో కాలిపోయింది"

"తెలుసు. దాన్నే చూడాలి"

తాళాలు తీసుకుని బయలుదేరాడు అతను.

"అందులో ఎంతమంది ఉంటారు?"

"ఒక్కడే ఉంటాడు సార్. పేరు వినోద్ నాయక్"

"అతన్ని ఆఖరిసారి ఎప్పుడు చూశావ్?"

"నిన్న ఉదయం సార్. ఆయనే నా దగ్గరకు వచ్చి,



ఉద్యోగాలు, ఆదాయాలు కోల్పోతామని, మనుషుల స్థానంలో యంత్రాలు పని చేస్తాయన్న భయంతో ముందడుగు వేయకుండా ఆగిపోకూడదు. -రఘురామ్ రాజన్, ఆర్.బి.ఐ. మాజీ గవర్నర్

సాయంత్రంఅయిదుగురుఫ్రెండ్స్‌వస్తున్నారు. అందరినీ పెంట్‌హౌస్‌కు పంపు. తెల్లవారుజామున టూరు వెళ్తున్నామని చెప్పాడు"

'అయిదుగురు....' అని మనసులో మొదటి పాయింట్ నోట్ చేసుకున్నాడు అవినాష్.

తను వెతకవలసినవాళ్ళువినోద్ నాయక్‌తో కలిపి ఆరుగురు.

"ఫ్లాట్ అతని స్వంతమా? అద్దెదా?"

"స్వంతమే సార్" సమాధానం అదే వస్తుందని అవినాష్‌కి తెలుసు. వినోద్‌నాయక్ అన్న పేరు అసలు పేరు అయిఉండదని అతను ఊహించాడు.

ఇలాంటి పని చేయదలచుకున్నవాడు ఫేక్ ఐడెంటిటీని సంవత్సరాలుగా క్రియేట్‌చేసి పెట్టుకుంటాడు. అలాంటి వ్యవహారాలకు అద్దె ఫ్లాటయితే కుదరదు. కనీసం ఓనర్‌కి కొన్ని వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. అదే స్వంత ఫ్లాటయితే అడిగేవారు ఎవరూ ఉండరు.

"అతను ఏం చేసేవాడు?"

"ఏదో సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం అని చెప్పేవాడు సార్. రెండేళ్ళ క్రితం ఈ ఫ్లాటు కొనుక్కుని ఇక్కడకు వచ్చాడు"

లిఫ్టు పెంట్‌హౌస్ ముందు ఆగింది.

పెంట్‌హౌస్‌లోకి నడిచాడు అవినాష్. ఫైర్‌ఫైటింగ్ వాళ్ళు మంటలు ఆర్పటానికి తాళం పగుల కొట్టినట్లున్నారు. తలుపులు తీసే ఉన్నాయి.

లోపల ఫర్నిచర్ మొత్తం కాలిపోయి ఉంది. సగం కాలిపోయిన కాగితాలు ఫైర్ ఇంజన్లతో కొట్టిన నీటికి తడిచి చిందరవందరగా పడి ఉన్నాయి.

అగ్ని ప్రమాదం బాంబ్ పేలకుండా చేసి దేశానికి ఉపకారం చేసింది కానీ, ఫైర్ ఫైటింగ్ వాళ్ళు మాత్రం తన పనికి పూర్తిగా ఆటంకం కలిగించారు అనుకున్నాడు అవినాష్ మనసులో.



మనుషుల అక్రమ రవాణా అన్నది ఓ మానవ విషాదం. వ్యతిరేకంగా యువతేపోరాడాలి.
-జస్టిస్ దీపక్ మిశ్రా,
భారత ప్రధాని న్యాయమూర్తి

తనకి పనికి వచ్చే క్లూలు ఏమైనా దొరుకుతాయేమో అని ఇల్లంతా అంగుళం అంగుళం క్షుణ్ణంగా పరిశీలించాడు. ఏ రకమయిన ఆధారం లభించలేదు.

తరువాత కింద కూర్చుని సగం కాలిపోయిన కాయితాలను ఒక్కొక్కటి చూస్తూ పనికివచ్చే ఆధారం ఏదైనా దొరుకుతుందేమో అని వెతకసాగాడు.

"అతను ఏం చేశాడు సార్? ఏదన్నా నేరం చేశాడా?" ఇంకా వెనుకే నిలబడి ఉన్న సెక్యూరిటీ వ్యక్తి అడిగాడు.

"ఏం చేయలేదు. ఇల్లు ఇలా కాలిపోయిందంటే ఏమన్నా పేలుడుపదార్థాలు దాచాడేమో అని అనుమానంమీద వెతుకుతున్నాను" అని అన్నాడు.

"అదేం లేదు సార్. షార్ట్ సర్క్యూట్ మూలంగానే అగ్ని ప్రమాదం జరిగింది. ఫైర్ డిపార్ట్‌మెంట్ వాళ్ళు కూడా అదే అన్నారు"

"రోజులు బాలేదు. అందుకే కాస్త ఎక్కువ జాగ్రత్తగా ఉండాల్సి వస్తోంది... ఈ వినోద్ నాయక్ ఫోటో నీ దగ్గర ఉందా?"

"కింద రిజిస్టర్లో ఫ్లాట్ ఓనర్ల ఫోటోలు అతికించి ఉన్నాయి సార్"


"నేను వెతుకుతుంటాను. ఈలోపు ఆ రిజిస్టర్ పట్టుకురా..."

"యస్సర్...." అంటూ అతను కిందకు వెళ్ళిపోయాడు.

కిందపడి ఉన్న సగంకాలిన కాగితాలు అన్నీ వెతికాక కూడా తనకి పనికి వచ్చే ఆధారం ఏమీ దొరకలేదు అవినాష్‌కి. ఇంతలో సెక్యూరిటీ గార్డ్ మొహం వేలాడదీసుకుని వచ్చాడు.

"ఫోటో ఏది?" అడిగాడు అవినాష్.

"ఎవరు చేశారో ఏంటో, రిజిస్టర్లో ఫోటో చించేసి ఉంది సార్" అంత తేలిగ్గా అతని ఫోటో దొరుకుతుందనుకోలేదు అవినాష్.



కాళ్షీట్లు కళకళ

కేరళకుట్టి అనుపమా పరమేశ్వరన్ కెరీర్ పరుగులో రూటుమార్చిందనే చెప్పుకోవాలి. ఈమె కాల్షీట్లు కళకళలాడుతున్నాయి. నానితో కలసి 'కృష్ణార్జున యుద్ధం' సినిమా చేస్తున్నది.

సాయిధరమ్ తేజ్‌సరసన ఇంకో సినిమాచేస్తోంది. ఇటీవలే మొదలైన 'హలో ప్రేమ గురూ'లో కూడా ఈమె హీరోయిన్. మొత్తానికి హ్యాట్రిక్ చిత్రాలతో ఖుషీఖుషీగా వుంది. దక్షిణాదిలో కథానాయికల జోరు, పోటీ బావుండడంతో పారితోషికాలూ కాస్తంత తగ్గాయన్నది వినికిడి.

"ఈ అపార్ట్‌మెంట్లో వినోద్ నాయక్‌తో చనువుగా ఉండేవారు ఎవరైనా ఉన్నారా?" అని అడిగాడు.

"అతను ఎవరితోనూ ఎక్కువ మాట్లాడడు సార్. కానీ 302లో ఉండే రిటైర్డ్ ఆఫీసర్‌గారు మాత్రం తనే పలుకరించి, ఈ వినోద్ నాయక్‌తో మాట్లాడుతూ ఉంటాడు" చెప్పాడు గార్డ్.

ఇక అక్కడ వెతకటం వృథా అని నిర్ణయించుకుని, "సరే! ఆ పెద్దాయన ఫ్లాటుకు ఒకసారి తీసుకెళ్ళు" అన్నాడు అవినాష్. గార్డ్ ముందుండి దారిచూపిస్తూ 302 ఫ్లాట్‌దగ్గరకు తీసుకువెళ్ళి కాలింగ్‌బెల్ కొట్టాడు. ఒక పెద్దాయన తలుపుతీశాడు.

"ఈ సార్ పోలీస్ డిపార్ట్‌మెంట్ నుండి వచ్చారు. మీతో ఏదో మాట్లాడాలంట..." చెప్పాడు గార్డ్.

లోపలకు ఆహ్వానించి కూర్చోపెట్టాడాయన.

"మీకు వినోద్ నాయక్ గురించి ఏం తెలుసు?" అడిగాడు అవినాష్.

"ఆ కుర్రాడా?చూడటానికి బాగుంటాడు. మంచి ఉద్యోగం. చిన్న వయసులో ఫ్లాట్ ఓనరయ్యాడు. ఎవరి దిష్టి కొట్టిందో ఫ్లాటంతా కాలిపోయింది. రిపేర్లకే బోలెడు ఖర్చయ్యేలా ఉంది. సమయానికి అతను కూడా లేడు"

"అతను ఎక్కడ పని చేస్తాడో తెలుసా?"

"ఏదో సాఫ్ట్‌వేర్ కంపెనీ అని చెప్పిన గుర్తు. ఆ కంపెనీ పేర్లు నాకు గుర్తుండి చావవు. ఇంతకీ ఈ ఎంక్వయిరీ ఎందుకబ్బాయ్?"

"రొటీన్ ఎంక్వయిరీ అండీ. అతని ఫోటో మీ దగ్గర ఏదైనా ఉందా?"

"మొన్న ఒకరోజు అతను జాగింగ్ చేసి వస్తుంటే మొబైల్ నుండి అతనికి తెలియకుండా తీశాను. చూపించమంటావా?"


"చూపించండి..." ఆ పెద్దాయన ఫోన్‌లో ఫోటో కోసం వెతకటం మొదలుపెట్టాడు.

"అసలు అతని ఫోటో మీరెందుకు రహస్యంగా తీశారు?" అనుమానంగా అడిగాడు అవినాష్.

"అబ్బాయి బుద్ధిమంతుడిలా ఉన్నాడు. మా మనవరాలికి పంపుదామని తీశాను. దానికి నచ్చితే పెళ్ళిసంబంధం మాట్లాడదామని నా ఉద్దేశం"ఫోనులో వెతుకులాట ముగించి అవినాష్‌కి ఫోటో చూపిస్తూ అన్నాడు పెద్దాయన. ప్రాణం లేచివచ్చింది ఆ ఫోటో చూడగానే అవినాష్‌కి.

కనీసం తను వెతుకుతున్న వ్యక్తి ఎలా ఉంటాడో

చిలిపి



ప్రేమిస్తే ఏమవుతుంది?
పూర్వమైతే పెళ్ళి! ఇప్పుడైతే కడుపు!

నవలల్లో హీరోకి, సినిమాల్లో హీరోకి తేడా ఏమిటి?
6 అడుగుల పొడవు ఉండేవాడు నవలా హీరో! 60 మందిని చితక్కొట్టేవాడు సినిమా హీరో.

జేబులో డబ్బులు 'కానీ' ఖర్చవ్వకుండా రోజంతా గడిచిపోతే?
ఆ రోజు ఎవడికో తోక ఊపినట్టే!

చెప్పు తినెడు కుక్క చెరకు తీపి ఎరుగునా! అంటే?
పదవి మరగిన నాయకుడు ప్రజాసేవ ఎరుగునా! అని.

స్టేషన్‌మాస్టరు కామెంట్ ప్లీజ్!
ఏ రైలు ఎటునుండి ఎటుపోతుందో, వస్తుందో ప్రయాణీకుల్ని అడిగి తెలుసుకొనే సగటు మనిషి.

అమెరికాలో రోడ్డుమీద వంద రూపాయలు పడేసినా ఎవరూ తీసుకోరటగా?
రూపాయలుఎవరికి కావాలి? డాలర్లు పడేయమనండి చూద్దాం!

కోర్టులో భగవద్గీతపై ప్రమాణం చేస్తారెందుకు?
చేసేది, చేయించేది ఆయనే (లాయరే). నేను నిమిత్తమాత్రుణ్ణి అని కాబోలు!

'అసూయ ముందు పుట్టి ఆడది తరువాత పుట్టింది' అంటారు. ఎందుకు?
అలా అనకపోతే ఆడదానికి అసూయ పుట్టొచ్చు.

తెలిసింది. బ్లూటూత్ ఆన్‌చేసి ఆ ఫోటోను తన ఫోన్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేసుకున్నాడు.

"పెళ్ళిసంబంధం మాట్లాడదామనుకున్నారుకదా, అతని పుట్టుపూర్వోత్తరాలు కనుక్కోలేదా?"

"ఎక్కడబ్బాయ్! ఎప్పుడడిగినా ఏదో ఒక వంక పెట్టి దాటేసేవాడు"

ఈ లోపు అవినాష్‌ని ఎగాదిగా చూశాడు పెద్దాయన. "నీ జీతం ఎంతబ్బాయ్?" అని అడిగాడు.

"ఆ విషయం మీకెందుకండీ?"

"నువ్వయినా కంటికి నదురుగానే ఉన్నావ్. మా మనవరాలికి నచ్చుతావేమో అని..." ఇక మాటలు ముగించి లేచి బయటకునడిచాడు అవినాష్.

వెనుక నుండి "ఇప్పుడు బిజీగా ఉన్నట్లున్నావ్. నీ ఫోన్ నెంబర్ ఇవ్వు నాయనా. తరువాత కాంటాక్ట్‌చేస్తాను" అని వినిపిస్తున్న మాటలు వినపడనట్లు నటిస్తూ బయటకు నడిచాడు అవినాష్.

తిరిగి సెక్యూరిటీ గార్డ్‌తోకలిసి కింద అతనిఆఫీసు దగ్గరకు వచ్చాడు. ఇంతలో పోస్ట్‌మాన్ నాలుగయిదు లెటర్లు అక్కడ బాక్సులో వేసి వెళ్ళటం కనిపించింది. "ఆ బాక్స్ తెరువు. మన వినోద్ నాయక్‌కి ఏమన్నా లెటర్లు వచ్చాయేమోచూద్దాం" అన్నాడు అవినాష్.



"ఈరోజూ రేపూ ఎవరికయినా లెటర్లంటే ఏమొస్తాయి సార్! అప్పుడప్పుడూ వచ్చే టెలిఫోన్ బిల్లులూ, క్రెడిట్‌కార్డ్ బిల్లులూ తప్ప..." అంటూనే బాక్స్ ఓపెన్ చేశాడు గార్డ్. అతను చెప్పినట్లే అక్కడ ఫ్లాటులో ఉంటున్న వారికి వచ్చిన రకరకాల బిల్లులు ఉన్నాయి.అందులో ఒక కవర్ వినోద్ నాయక్ పేరుతో ఉంది. అది క్రెడిట్ కార్డ్ బిల్లు.

వెంటనే దానిని తెరచి చూశాడు అవినాష్. నెల మొత్తంలో పెట్టిన ఖర్చుల వివరాలు ఉన్నాయి అందులో. ఎక్కువభాగం రెస్టారెంట్ బిల్లులూ, పెట్రోల్‌బిల్లులూఉన్నాయి. వాటన్నిటిమధ్య ఒకఎంట్రీ మాత్రం ప్రత్యేకంగా అవినాష్ కంట్లోపడింది.

అది ఒక హోటల్ బుకింగ్ బిల్లు. వారంరోజుల క్రితం బుక్ చేసినట్లు ఉంది. కాకపోతే హోటల్ వివరాలు కానీ, ఊరి పేరు కానీ ఏమీ లేదు.

తన దగ్గర అన్నిరకాల అధికారిక ఐడీలు ఉన్నాయి కాబట్టి ఏ సిబీఐ ఐడీనో ఉపయోగించి ఆ వివరాలు బ్యాంకు వాళ్ళదగ్గరనుండి సేకరించటం పెద్దవిషయం కాదు అనుకున్నాడు. అందుకే ఆ క్రెడిట్ కార్డ్ బిల్ తనదగ్గరఉంచుకుని బయటకునడిచాడుఅవినాష్.

వినోద్ నాయక్, మనాలీలోని ఒక రిసార్ట్ లాబీలో కూర్చుని ఉన్నాడు. అతని ఎదురుగా ఉన్న టేబుల్ మీద సగం ఖాళీ అయిన స్కాచ్ బాటిల్ ఉంది. అతను గత రెండు గంటలుగా అక్కడే కూర్చుని తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.

తెల్లవారుజామున నాలుగింటికి పేలవలసిన న్యూక్లియర్ బాంబ్ పేలలేదన్న సంగతి అతనికి తెలిసేటప్పటికి, అతను చండీగఢ్ దాటి మనాలీదారిలో ఉన్నాడు.

> **తమ చుట్టూ వున్న మహిళలకు మిగిలిన మద్దతు తగినంత ఇస్తున్నామా అనేది సందేహమే.** -కత్రినాకైఫ్, నటి

దారిపొడవునా అతను కారులోని ఎఫ్.ఎమ్‌రేడియో ఆన్‌చేసి వార్తలు వింటూనే ఉన్నాడు. అన్నీ మామూలు వార్తలే తప్ప బాంబువార్త ఎక్కడా రాలేదు.

అసలు పొరపాటు ఎక్కడ జరిగిందో అతనికి అర్థం కాలేదు. పొరపాటో, గ్రహపాటో ప్లాన్ ఫెయిలయింది. ఇప్పుడు తన తరువాత స్టెప్ ఏమిటో ఆలోచించుకున్నాడతను.

న్యూక్లియర్ బాంబ్ పేలకపోయినా అది తన ఫ్లాటులోనే ఉండి ఉంటుంది. ఎవరికీ దాని విషయం తెలిసే అవకాశం లేదు. కానీ, తనని ఈ పనికి పురమాయించిన వారికి మాత్రం, తన ఫెయిల్యూర్ విషయం ఎప్పుడో తెలిసిపోయి ఉంటుంది.

వారు ఫెయిల్యూర్‌ని తేలిగ్గా తీసుకునే మనుషులు కాదు. ఈ ఫెయిల్యూర్ కారణంగా వారి కసి తన మీదకు మరలుతుంది.

ముందుగా అతను, తన ఫ్లాట్‌లో పెట్టిన బాంబ్ విషయం ఎవరికయినా తెలిసిందో లేదో కన్ఫర్మ్ చేసుకోదలచుకున్నాడు.

తన మొబైల్ నుండి కాకుండా, హోటల్ లాబీలో ఉన్న ల్యాండ్‌లైన్ నుండి, అపార్ట్‌మెంట్ సెక్యూరిటీ నెంబర్‌కి ఫోన్ చేశాడు.

"హలో..."అన్నాడు అటు ఉన్న గార్డు.

"నేను వినోద్‌నాయక్‌ని మాట్లాడుతున్నాను..." అతను మాట పూర్తి చేయక ముందే ఆత్రుతగా అందుకున్నాడు గార్డ్.

ఇంకా ఉంది

లవ్లీ లెహంగా



సరికొత్త ప్రింట్లు, రకాలు, అందమైన సిల్హౌట్టీలు లెహంగాలకు మరింత నిగారింపు ఇస్తుంటాయి.

లెహంగాలు నేటి ట్రెండ్.

వస్త్రధారణలో సెలబ్రిటీలు స్టయిల్స్ ట్రెండ్ సెట్‌లో ముందుంటాయి.ఒకనాటి సంప్రదాయ పరికిణీలకు నేటి లెహంగాలు ఆధునిక రూపం.

చక్కదనాల చుక్క కాజల్ అగర్వాల్ మేనిఛాయలో ఆమె ధరించిన గోధుమవన్నె లెహంగా మిళితమై పోయింది. బ్లౌజ్‌పైన గిరిజనుల స్ఫూర్తిగా నిండు రంగులో ప్రింట్స్‌వుంటే,స్కర్టుపైన లేతరంగు ప్రింట్స్ వుండి కళాత్మకంగా కనపడుతున్నాయి. ధగధగ మెరిసే చోకర్ మరింత బాగా జతకూడింది.

సంప్రదాయబద్ధమైన ప్రింటెడ్ ప్యూర్‌శిల్క్‌లెహంగాపై, మిడ్‌నైట్‌బ్లూ వెల్వెట్ బ్లౌజ్ ధరించి అదితిరావ్ హైదరి దేవకన్యలా వుంది.

భుజాలు దిగిన జాకెట్ చేతులపై బంగారువన్నె జరీకి, కుందన్ నెక్లెస్ జోడు కుదిరింది. మెరిసిపోయే లెహంగాలో అదితి అందం అదరహో!

Courtesy : You & I





టెక్నాలజీ పిల్లలు

టెక్నాలజీని పద్ధతిగా వాడుకుంటే పిల్లలు నేర్చుకోవటానికీ, అభివృద్ధి చెందటానికీ ఎంతో ఉపయోగపడుతుంది.

వివిధ వయస్సుల పిల్లలు టెక్నాలజీని అతిగా వాడితే ఏమవుతుంది? ఎలావాడుకోవాలి?వారికి ఎటువంటి సహాయం అవసరం? అన్న విషయాలను కింద మీకు అందిస్తున్నాం.

⇛ పసిపిల్లలు, నడక నేర్చిన పిల్లలు

కార్టూన్లు చూసి పసిపిల్లలు నవ్వుతుంటే చూడటం ఎంతో బావుంటుంది.కానీ పిల్లలు తమ పంచేంద్రియాలను వాడి విషయాలను నేర్చుకుంటారు. అమెరికన్ ఎకాడమి ఆఫ్ పీడియాట్రిక్స్ వారు పద్దెనిమిది నెలల వయస్సులోపు పిల్లలకు గాడ్జెట్లు ఇవ్వకూడదన్నారు.

అప్పుడప్పుడు వీడియో ఛాట్‌లు పర్వాలేదు. 18 నెలలు దాటిన పిల్లలను రోజుకు 30 నిమిషాలు మించి వాడనివ్వకూడదు.

తల్లిదండ్రులు, పనికివచ్చే విషయాలు మాత్రమే పిల్లలు చూసేలా గమనించుకోవాలి. పిల్లలతో కలిసి తాము చూడాలి.

⇛ టీనేజి పిల్లలు

పదమూడు ఏళ్ళ వయస్సు టీనేజిలోకి తొలి అడుగు. ఆ వయస్సునుంచే సోషల్ మీడియాను అధికారికంగా అడుగుపెట్టగలుగుతారు. టీనేజి పిల్లలు తమను తాము అర్థంచేసుకోవటానికి ప్రయత్నిస్తూ తమదైన ప్రత్యేకతను చాటుకోవాలని అనుకుంటారు. ఈ సమయంలో వారికి కొంత మార్గదర్శనం అవసరం. ఈ సమయంలో వారు ఎక్కువగా టెక్నాలజీ మీద ఆధారపడతారు.

దానిలో చెప్పినంత తేలిగ్గా నిజజీవితంలో విషయాలుండవని తెలుసుకోలేరు. దీనివల్ల కొన్నిసార్లు వారు తమపై తాము నమ్మకాన్ని కోల్పోతాం.

మీకు తెలుసా? 'ఫేస్‌బుక్ డిప్రెషన్' అనే డిజార్డర్ వుందని? గాడ్జెట్లను అతిగా వాడటంవల్ల అవి ఒక రకంగా మాదకద్రవ్యంలా పనిచేస్తాయి. ఒక వీడియో గేమ్ గెలిచినప్పుడో, ఫేస్‌బుక్‌లో లైక్స్ పెరిగినప్పుడో వారిలో సంతోషానికి కారణమయ్యే డోపమైన్ అనే హార్మోన్ స్థాయిలు పెరుగుతాయి.

దాంతో వారి మెదడు ఆనందాన్ని, అనుభూతిని చెందుతుంది. అంతేగాక అప్పటికప్పుడు తాత్కాలిక ఆనందాన్ని పొందటంకోసం టెక్నాలజీని ఆయుధంగా వాడుకుంటారు.

నిజజీవితంలో అపజయాలను, నిరుత్సాహాన్ని ఎలా ఎదుర్కోవాలో వారికి తెలియదు.

మీ పిల్లలతో రోజుకు ఎంత సమయం గాడ్జెట్లు వాడాలో ఒక ప్రతిపాదనను చేయండి, దానికి తగ్గట్టు ఇంటర్‌నెట్ వాడకంపై ఒక సాఫ్ట్‌వేర్ సహాయంతో నియంత్రణ పెట్టండి. కొత్త యాప్‌లు లేదా గేమ్‌లు కొనడంపై నిషేధాన్ని అమలుచేయండి.

ఇలా ఐతే వెంటనే స్పందించాలి :

- ఆందోళనగా, ఏదో కోల్పోయినట్లుగా వుంటే
- స్కూలులో సమస్యలుంటే
- తెరమీది ఫ్రెండ్స్‌తో ఎక్కువ సంభాషిస్తూ వుంటే
- అతిగా ఆవేశపడుతుంటే మాట వినకుంటే
- గాడ్జెట్లు లేకపోతే, చికాకుపడిపోతూవుంటారు
- ఆన్‌లైన్ కొనుగోళ్ళు ఒక వ్యసనంలా మారితే
- బూతు సంభాషణలతో ఛాటింగు చేయటం, బూతుబొమ్మలు చూడటానికి అలవాటుపడ్తే

ఎలా సహాయం చేయాలి? :

- పిల్లలు ఎంతసేపు గాడ్జెట్లు చూడాలి అన్న విషయంలో తేడాలు వచ్చి పిల్లలు మాట వినకుండా వుంటే, వచ్చే ఇబ్బందులు, జరిగే భవిష్యత్తు పరిణామాల గురించి గట్టిగా హెచ్చరించండి. నియమపాలన తప్పదని నొక్కి చెప్పండి.
- అతిగా ఆన్‌లైన్ కొనుగోలువల్ల వచ్చే ఇబ్బందులను పిల్లలకు అర్థమయ్యేట్టు చెప్పండి.
- పిల్లలు 10 మంది మధ్యలో గాడ్జెట్లు వాడేట్టు చూడండి.
- ఇంట్లో వాతావరణం, టీనేజీ పిల్లలకు, సంతోషాన్ని కలిగించేట్టు వుంచండి. వారు అందరితో కలిసి మెలిసి వుండేట్టు చేయండి.
- మొదటగా తల్లిదండ్రులు గాడ్జెట్లు వాడేటప్పుడు బాధ్యతతో వ్యవహరించాలి. పద్ధతైన ప్రోగ్రామ్‌నే చూడాలి.

⇛ గాడ్జెట్ల వాడకంపై క్విజ్

ఈ క్రింది ఇచ్చిన క్విజ్‌లోని ప్రశ్నలకు సమాధానాలను ఎన్నికచేయటంద్వారా, మీరు గాడ్జెట్ల వినియోగంలో ఎంత బాధ్యతగా వ్యవహరిస్తున్నారు అన్నది తెలుస్తుంది.

1. మీ పిల్లలు తింటున్నప్పుడు టీవీ చూస్తారా?
   ఎ) లేదు,మేము డైనింగ్‌టేబుల్ దగ్గరతింటాం.
   బి) కొన్నిసార్లు
   సి) టీవీ ఆన్‌చేస్తేనే తినటానికి నోరుతెరుస్తారు.
2. మీ ఇంట్లో గాడ్జెట్లు వాడని సమయం అంటూ వుందా?
   ఎ) ఉంది, డిన్నర్ తర్వాత
   బి) కొన్నిసార్లు
   సి) లేదు, మా పిల్లలు గాడ్జెట్లు వాడి ప్రతి నిమిషం ఏదోఒకటి నేర్చుకుంటూనేవుంటారు.
3. మీ పిల్లలు నిద్రపోయేముందు టాబ్ లేదా ఫోన్ చూస్తారా?
   ఎ) లేదు
   బి) కొన్నిసార్లు
   సి) అవును, ప్రతిరోజూ
4. రోజుకు ఎన్నిగంటలు మీ పిల్లలు టీవీ చూస్తారు?
   ఎ) గంటలోపు బి) సుమారు 2 గంటలు
   సి) 3 గంటల కంటే ఎక్కువ
5. మీ టీనేజీ పిల్లలు రోజుకు ఎన్నిసార్లు సోషల్

మీడియాలోకి లాగిన్ అవుతారు.
ఎ) ఒకసారి బి) 3 సార్లు సి) ఎల్లప్పుడూ

6. మీ చిన్నపిల్లలతో కలిసి మీరు ఏమి చేయాలను కుంటున్నారు?
ఎ) వారితోకలిసిరైమ్స్‌పాడటం,డ్యాన్స్‌చేయటం
బి) ఎలక్ట్రానిక్ ఆటబొమ్మ పాట పాడటం
సి) మీ ల్యాప్‌టాప్ మీద యానిమేషన్ చేసిన రైమ్స్ చూపించటం

7. మీరు, మీ పిల్లలకు గేమ్స్ ఆడటానికి వీడియోలు చూడటానికి మీ ఫోన్ ఇస్తారా?
ఎ) చాలా అరుదుగా
బి) వారాంతాలలో
సి) దాదాపు ప్రతిరోజు

8. మీ ప్రీస్కూల్ పిల్లలు ఏవిధంగా నేర్చుకోవాలి అనుకుంటారు?
ఎ) ఇతరులతో కలిసి
బి) ఇంటర్ యాక్టివ్ ఎడ్యుకేషనల్ ప్రోగ్రామ్ ద్వారా
సి) కూర్చుని వీడియోలు చూడటం ద్వారా

9. మీ పిల్లలు, కొత్త విషయాలను డౌన్‌లోడ్ చేయాలనుకున్నప్పుడు లేదా కొత్త వీడియోలను చూడా లనుకున్నప్పుడు
ఎ) మొదటగా దాన్ని పరీక్షిస్తారు
బి) తరువాత ఎప్పుడో చూస్తారు
సి) పట్టించుకోరు

10. మీరు, మీ స్కూల్‌వయస్సు పిల్లలతో కలిసి ఒక ఫంక్షన్‌కు వెళ్ళారనుకుందాం? అక్కడ మీ పిల్లలు ఎలావుంటే బావుంటుంది?
ఎ) మిగతాపిల్లలతో కలిసి ఆడుకుంటే
బి) మిగతాపిల్లల్తోకలిసి వీడియోలు చూస్తుంటే
సి) తాను ఒక్కడే మొబైల్‌ఫోన్లో వున్న వీడియో ఆడుకుంటే

⇒ క్విజ్ సమాధానాలు

1. ఎక్కువ(ఎ)లువస్తే మీ కుటుంబం టెక్నాలజీని చాలా బాధ్యాతాయుతంగా వినియోగిస్తోంది.

2. ఎక్కువ (బి)లు వస్తే పర్వాలేదు. పిల్లలకు గాడ్జెట్ల వినియోగంపై నిర్ణీతసమయాన్ని అమలు పరచాలి.

3. ఎక్కువ (సి)లు వస్తే పరిస్థితి విషమించింది. తక్షణం దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి.

గాడ్జెట్ల వినియోగాన్ని నియంత్రించటం :

పిల్లలు అతిగా వాడకుండా, గాడ్జెట్లపరంగాను, ప్రోగ్రామ్‌లపరంగాను, యాప్‌ల పరంగాను, పాస్ వర్డ్‌లను లేదా పాట్రన్‌లను వినియోగించాలి.

యాప్‌లు మరియు సాఫ్ట్‌వేర్‌లు :

పిల్లలు వాడే గాడ్జెట్లు ఎంతసేపు వాడాలి అన్న నియంత్రణకోసం స్క్రీన్ లిమిట్, లిమిటీ స్క్రీన్ టైమ్ లాంటి యాప్‌లు అందుబాటులో వున్నాయి. ఈ యాప్‌లద్వారా మీ పిల్లలు చూస్తున్న విషయాలపై సమయాన్ని నిర్ణయించటం, వాడకాన్ని నియంత్రించటం చేయవచ్చు.

గూగుల్ ప్లే స్టోర్‌లలోను, యాపిల్ స్టోర్‌లలో కూడా పేరంటల్ కంట్రోల్స్ అందుబాటులోవున్నాయి.


Courtesy : UNISHKURI

మీరు వాడే కంప్యూటర్ కుటుంబమంతటికీ ఉపయోగపడేలా దానిలో ఫ్యామిలీ షీల్డ్ మరియు కిడ్ లాగర్‌లాంటి ప్రోగ్రామ్‌లను ఇన్‌స్టాల్ చేయండి.

దానిద్వారా పనికిరాని విషయాల జోలికి పిల్లలు వెళ్ళకుండా కాపాడవచ్చు.

సెర్చ్ ఇంజన్లు :

పిల్లలకోసమే ప్రత్యేకంగా తయారు చేయబడిన కిడిల్‌మరియు కిడ్స్‌క్లిక్‌లాంటి సెర్చ్ ఇంజన్లు వాడేట్టు చేయండి.

గేమ్స్ :

ఎక్కువ వీడియోగేమ్‌లలో పేరంటల్ కంట్రోల్స్ అందుబాటులో వుంటాయి.

వాటిల్లో ఇంటర్‌నెట్ వినియోగాన్ని తగ్గించి కొను గోలు చేసుకునేందుకు కూడా అవకాశాలుంటాయి. కొన్నింటిలో నిర్ణీతసమయం తర్వాత వాటంతట అవే ఆగిపోయే ఆప్షన్లు ఉంటాయి.

పాలపర్తి శ్రీకాంత్

ప్రైమరీ మరియు మిడిల్ స్కూల్ పిల్లలు

ఇటీవల జరిగిన అధ్యయనంప్రకారం భారతదేశంలో స్కూలు పిల్లలు రోజుకు ఆరుగంటల సమయం గాడ్జెట్లపై గడుపుతున్నారని తేలింది. ఇలా చేయటంవల్ల వస్తున్న అతిపెద్ద ముప్పు ఊబకాయం, రెండవ పెద్దఇబ్బంది పిల్లలు విషయాలపై సరిగ్గా దృష్టినిలపలేకపోవటం, టీవీలు లేదా వీడియోగేమ్‌లకు అతిగా అలవాటు పడ్డ పిల్లల్లో ఏకాగ్రత లోపం.

మిగతాపిల్లలతో పోలిస్తే రెండింతలు కనిపిస్తోంది. పిల్లలు గాడ్జెట్లలో ఏదైతే చూస్తారో అది వారి మానసికస్థితిపై నేరుగా ప్రభావం చూపిస్తుంది.

వారి భావోద్వేగాలు, వారి అనుభూతులు సరిగ్గావుండాలి అంటే వారుచూసే విషయాలు సరైనవై వుండాలి. ఈ వయస్సులో పిల్లలువాస్తవానికి, కల్పనకుమధ్య వుండే తేడా అర్థంచేసుకోలేరు. హింసను ప్రేరేపించే ప్రోగ్రామ్‌లను పిల్లలు చూడకుండా తప్పని సరిచేయాలి.

అలాగే రకరకాల వ్యాపార ప్రకటనలు కూడా పిల్లల మనస్సులపై చెడు ప్రభావాన్నివేయవచ్చు. గమనింపు అవసరం.

ఇలాగైతే వెంటనే స్పందించండి:

- చదువులో సరైనసత్తా చూపకపోతే
- ఎక్కువగా తొందరపాటుతనంతో హింసాత్మకంగా ప్రవర్తిస్తుంటే
- ఎక్కువ కదలకుండా ఒకేచోట కూర్చుంటే, గాడ్జెట్లను చూస్తున్నప్పుడు పిలిచినా, పలకరించినా, అనవసరపు వాదనలకు దిగటం
- స్నేహితులతో సరైన సంబంధాలను నెరపలేకపోవటం. తక్కువ నిద్రపోవటం

సహాయం చేయటం ఎలా? :

- పిల్లలకు ఏ ప్రోగ్రామ్‌లు పనికివస్తాయో అవి మాత్రమే వాటికి అందుబాటులో వుండేలా గాడ్జెట్లను నియంత్రించటం చేయాలి.
- పెద్దలు వారి గాడ్జెట్లను వారి మంచంమీదకు తీసుకువెళ్ళరాదు. పిల్లలు కూడా గాడ్జెట్లను బెడ్‌రూమ్‌లోకి తీసుకువెళ్ళరాదు.
- గాడ్జెట్లు వాడని సమయాలను, ఇంట్లో గాడ్జెట్లు వాడకూడని ప్రదేశాన్ని నిర్ణయించి అమలుపరచండి.
- పిల్లలతో కలిసి ఆరుబయట ఆటలాడండి. ఇంట్లో క్యారమ్స్‌బోర్డు, చెస్‌లాంటి ఆటలు నేర్పండి.మీ పిల్లలు చూసే టీవీ. ప్రోగ్రామ్‌లు, వీడియోలు, యాప్‌లలో ఏ కంటెంట్ వుందో ఓ కంటితో గమనిస్తూ వుండండి. ◆

వారఫలం

ఏప్రిల్ 5 నుండి 11, 2018 వరకు

పిడపర్తి వీరేశ్వరశాస్త్రి, పిడపర్తి భాస్కర సుబ్రహ్మణ్యశాస్త్రి
సెల్ : 94921 56064



మేషం: అశ్విని, భరణి, కృత్తిక 1వ పా. ఈ వారమందు మీ ప్రయత్నములను ముమ్మరంగా సాగించగలరు. కొన్ని ఆటంక ములు వంటివి ఎదురైనా అధిగమించగలరు. కుటుంబమున సహ కారములు పెరుగుతాయి. ఆదాయములు అనుకూలించుటచే పొదుపు పథక ములపట్ల ఆకర్షితులవ్వగలరు. పెద్దవైన వ్యవహారములందు పెద్దవారితోను ఆలోచనలతో సాగాలి. మీ పరిధికి తగిన ఆలోచనలచే ప్రయోజనములు పొందు తారు. గురు, శుక్రవారములందు స్వల్పజాగ్రత్తలు అవసరం.



వృషభం: కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా. మీ యత్నములకు పట్టుదలలు అవసరం. ఆదాయం అనుకూలము. ఖర్చులకు తగిన ప్రయోజనాలుంటాయి. అవకాశాలను చేజారనీయ కుండా పట్టుదలలతో సాగాలి. ముఖ్యపనులందు భాగస్వామి నిర్ణయములకు ప్రాధాన్యతనీయండి. ప్రయాణములందు ప్రతికూలములేర్పడకుండా జాగ్రత్తల వసరము. శని, ఆది వారములందు అన్నిటా మెలకువలు అవసరము.



మిథునం: మృగశిర 3, 4పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా. భాగస్వామి ఆరోగ్యవిషయములందు మెలకువలు అవసరం. బంధుమిత్రులతో వ్యవహారములందు వివాదములేర్పడకుండా లౌక్యములు అవసరం. ఖర్చులు కొన్ని అంచనాలను మించి ఉండగలవు. అధి కార ప్రదర్శనలకు దూరంగా ఉండండి. అభిమానస్తులతో ఆచి-తూచి వ్యవ హరించుకోవాలి. ఊహించుకొన్న చెడులు ఆవిధముగానే జరుగుతాయి. సల హాలను, సాయమును ఆశించకండి. ఈ రాశివారికి సోమ, మంగళ వారములందు అన్ని విషయములందు మెలకువలు అవసరం.



కర్కాటకం: పునర్వసు 4వ పా, పుష్యమి, ఆశ్లేష. అవసరాలు తీరగలవు.అనుకొన్నవి పూర్తిచేసుకొందుకు ముమ్మరంగాయత్నించు కోగలరు. మీ అధికారులు, పెద్దలు వంటివారి సహకారములు తీసుకోగలరు. కుటుంబవ్యక్తులతో కలసి ప్రయాణించండి. ఒంటరి పోకడలు పనికిరావు. చెల్లింపులను పూర్తిచేసుకోగలుగుతారు. కృష్యానుకూల ఫలితములు విద్యార్థులను హుషారుపరుస్తాయి. శని, ఆది, సోమ వారములు అనువైనవి.



సింహం: మఖ, పూర్వఫల్గుని,ఉత్తరఫల్గుని 1వ పా. నిత్యకృత్య ములను బిజీబిజీగా నిర్వహించవలసిరావచ్చును. శారీరక అల సటలు, మానసికంగా హుషారుగా వ్యవహరించుకోలేకపోవుట వంటివి ఉంటాయి. ధన సహాయాలకు దూరంగా ఉండండి. ఉపకార, ప్రత్యుప కారములు, కృతజ్ఞతలు వంటివి పొందగలరు. స్థిరాస్తులపై పెట్టుబడులు, పొదుపు పథకములపట్ల ఆకర్షితులు అవుట వంటివి ఉంటాయి. సోమ, బుధ వారములందు ముఖ్యపనులను తలపెట్టుకోండి.



కన్య: ఉత్తరఫల్గుని 2, 3, 4పా, హస్త, చిత్త 1, 2పా. ఫలితములు ఏర్పడని ప్రయత్నములతో, పట్టుదలతో సాగుతారు. విసుగు, విరామాదులకు గురికాకుండా సాగగలరు. మనోధైర్యములు ప్రద ర్శించగలరు. అవసరములకు సరిపడునట్లు ఆదాయాలు ఉంటాయి. సలహాలు, సూచనలు ఇచ్చుటకు దూరంగా ఉండండి. మీపై ఆధిపత్యాన్ని ప్రదర్శించువారి విషయములో మెతకవైఖరి చూపకండి. ఈ రాశివారు ముఖ్యమైన పనులు చేపట్టుటకు గురు, శుక్ర, బుధ వారములు అనువైనవి.



తుల: చిత్త 3, 4పా, స్వాతి, విశాఖ 1, 2, 3 పా. ప్రయత్నములు అనుకూలిస్తాయి. పనులు చిందరవందరగా సాగుతాయి. ఖర్చులు కొన్ని ఎక్కువైనా సంతృప్తి ఉండగలదు. ఆత్మీయులకి ఇచ్చు హామీలందు ఆలోచనలతో సాగండి. శ్రమలకు తగిన ప్రయోజనములు ఉంటాయి. విందులకు ప్రాధాన్యతనీయండి. నలుగురితో కలిసిసాగండి. వాస్తుమార్పులకు, గృహమార్పులకు దూరంగా ఉండండి. కృషి నిదానంగా ఫలి స్తుంది. శని, ఆది, సోమ వారములు అనువైనవి.



వృశ్చికం: విశాఖ 4వ పా,అనూరాధ, జ్యేష్ఠ. ఊహించుకొన్న ఖర్చులైన సర్దుబాట్లు అవసరమవుతాయి. ప్రణాళికాయుతంగా సాగలేకపోతారు. ఇతరులను నమ్మి బాధ్యతలను అప్పగించవద్దు. విమర్శించేవారిని దూరముగా ఉంచకండి. సంప్రదింపులు, ఉపగృహనిర్మాణాదులు వంటివి చేపట్టుకోగలరు. కుటుంబమున ఏకవాక్యతలు ఏర్పడగలవు. వాగ్దానము లందు వాగ్పారుష్యములందు యోచనలు అవసరం. ఈ రాశివారికి గురు, శుక్ర, సోమ వారములు అనువైనవి.



ధనుస్సు: మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పా. మీరు శాంతముగా ఉంటూ మీ యత్నములను సాగించవలసివుంటుంది. చెడు ఆలోచనలు, తప్పుడు విధానాలు చూపుతారు. మిత్రులవ్వగల సూచనలున్నాయి. వ్యాపార, వ్యవహారములు తలపెట్టుటకు ప్రతికూల సమయం. భాగస్వామి సలహాలకు ప్రాధాన్యతనీయండి. ఆదాయము, ఖర్చు వంటి విష యములందు సమన్వయంతో సాగండి. ఆచార, వ్యవహారములకు ప్రాధాన్యతని ఈయండి. శని, ఆది, బుధ వారములు అనువైనవి.



మకరం: ఉత్తరాషాఢ 2, 3, 4పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2పా. మీ ప్రయత్నములను మీ తరహాలో ముమ్మరం చేయగలరు. సమస్య లను ధీటుగా ఎదుర్కొనగలరు. అనారోగ్యభావనలు తగ్గగలవు. ఆదాయములు అనుకూలం. వృత్తి, వ్యాపారములందు మీరు తీసుకొనే నిర్ణ యముల గురించి ఎక్కువ ఆలోచించుకోవాలి. సహోద్యోగులు, అధికారులతోను సూచనలు, సలహాలు ఇచ్చిపుచ్చుకోగలరు. భ్రాతృవర్గమువారితో అనవసరపు వాగ్వివాదాలు వంటివి తలెత్తు సూచనలు ఉన్నాయి. ఈ రాశివారికి గురు, శుక్ర, సోమ వారములు అనువైనవి.



కుంభం: ధనిష్ఠ 3, 4పా, శతతార, పూర్వాభాద్ర 1, 2, 3పా. ఉత్సాహంతో పనిచేయగలరు. వృత్తి, ఉద్యోగ, వ్యాపారములందు మార్పులకై చేయు యత్నములు అనుకూలిస్తాయి. రాబడి సంతృప్తి కరంగా ఉంటుంది. అనారోగ్యభావనలు, ఔషధసేవలు వంటివి ఉంటాయి. విందులందు పాల్గొనుట, మీరే నిర్వహించుట వంటివి ఉండగలవు. వివాహ, ఉద్యోగసిద్ధి వంటివి ఏర్పడతాయి. పని ఒత్తిడిలు ఎక్కువ ఉండి సంతృప్తికరంగా ఉండగలదు. శని, ఆది, బుధ వారములు అనుకూలం.



మీనం: పూర్వాభాద్ర 4వ పా, ఉత్తరాభాద్ర, రేవతి. వృత్తి, ఉద్యోగములందు ఒత్తిడిలు ఏర్పడకుండా జాగ్రత్తలు పాటించు కోగలరు. కుటుంబ వ్యక్తులనుండి సహాయములు పెరుగుతాయి. అనారోగ్యభావనలు, ఔషధసేవలు వంటివి ఉంటాయి. సవాళ్ళకు దూరముగా నుంటూ బాధ్యతలపట్ల అంకితభావములతో సాగగలరు. ఖర్చులు మీరు ఊహించుకొన్నవాటి కంటే ఎక్కువ అవ్వగలవు. వివాహ, ఉద్యోగ యత్నములందు అవకాశములు చేజారకుండా జాగ్రత్తలు అవసరము. ఈ రాశివారు ముఖ్యమైన పనులు చేపట్టుటకు శని, ఆది, సోమ వారములు అనువైనవి.

వ్యక్తిలో జ్ఞానం లేకున్నా, నైతికత ఉంటే
అదే అతని గొప్పతనాన్ని చాటుతుంది.



జీవన మాధుర్యం

డా. కె. కిరణ్ కుమార్

దేవేందర్ చికాకుగా ఎక్కుతున్నాడు తిరుమల మెట్లు.భార్య బలవంతం వల్ల తిరుపతి బయలుదేరాడు. కాని అతడికి ఈ తిరుపతి యాత్ర అంటే ఇష్టం లేదు. తన భర్తని అస్వస్థత నుండి బయటపడేస్తే అతడితోపాటు తిరుపతి వస్తానని మొక్కుకున్న భార్య బలవంతంవల్ల అతడు బయలుదేరక తప్పలేదు. ఎప్పుడూ ఫ్లయిట్‌లో బయలుదేరే అతడిని బలవంతంగా ట్రెన్‌లో బయలుదేరదీసింది భార్య.

ట్రెన్ దిగుతూనే శ్రీవారి మెట్ల నుండి నడక ప్రారంభించారు. దేవేందర్ ఓ ప్రముఖ రచయిత. సస్పెన్స్ థ్రిల్లర్స్ రాయడంలో దిట్ట. ఆంధ్ర దేశంలో అతడికి అభిమానులు కొల్లలు.

దేవేందర్‌కి కోపం నషాళానికెక్కింది. తనకు నయమైతే కాలినడకన కొండ పైకి వస్తానని మొక్కుకుంది భార్య. దాంతో తనకు ఈ తిప్పలు తప్పలేదు.చేసేది లేక ఒక్కో మెట్టు ఎక్కసాగారు. సగం మెట్లు ఎక్కేసరికి అతడికి ఆయాసం వచ్చింది.

"ఇంకెన్ని మెట్లున్నాయి..?" అసహనంగా అడిగాడు.

"ఇప్పటికి వెయ్యిమెట్లు ఎక్కాం. ఇంకా 1400 మెట్లు ఉన్నాయి" ఆమెని మింగేసేటట్లుగా చూశాడు. మెట్టు మెట్టుకు ఆమెని సతాయించసాగాడు. ఆమెలో సహనం నశించింది.

"చూడండి! నేను మొక్కుకున్నది నా కోసం కాదు. ఆ వెంకన్న దయవల్లే మీకు ఆ ఫ్యాటీలివర్ సమస్య నయమైంది. ఐనా రోజూ వాకింగ్‌కని రెండుగంటలు ఉస్మానియా యూనివర్సిటీ తిరిగొస్తారు. అలాంటిది ఈ మెట్లని ప్రయాసగా భావిస్తారేమిటి?"

"వాకింగ్ వేరు, ఇది వేరు"

"ఎంజాయ్ చేసే మనస్తత్వం ఉంటే ఏదయినా ఒకటే. ఆ కొండల మధ్య ప్రకృతిని చూస్తూ ఒక్కో మెట్టు ఎక్కుతుంటే ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. ఏదిఏమైనా మనం చూసే దృక్పథాన్ని బట్టి, ఎంజాయ్ చేసే హృదయాన్ని బట్టి మన ఆనందం ఉంటుంది" చివరకు ఎలాగో మొత్తం మీద మెట్లు ఎక్కేశారు.

అక్కడ నుండి దర్శనానికి బయలుదేరారు. ప్రత్యేక దర్శనం కాబట్టి మూడు గంటల్లో ముగిసింది. ఆ మూడుగంటల్లో దేవేందర్ భార్యని ముప్పై సార్లు విసుక్కున్నాడు. ఆమె ఓపికగా భరించింది.

"ఇప్పుడేమి చెయ్యాలి?" దర్శనం అయ్యాక అడిగాడు దేవేందర్ అసహనంగా.

"భోజనం చేద్దాం" "భోజనం ఎక్కడా? మంచి హోటళ్ళున్నాయా ఇక్కడ" అడిగాడు దేవేందర్.

"హోటల్స్ ఎందుకండీ! వెంగమాంబ ఉచిత భోజనశాల ఉంది కదాండి!! అది తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఉచిత భోజనశాల"

"ఏమిటి ఉచిత భోజనశాలకా? నీకేమైనా మతిపోయిందా?"

"అమ్మో! నేను రాను. నా అభిమానులు చూస్తే నా పరువేం కాను. ప్రముఖ రచయిత దేవేందర్





మంచి ఆరంభం

మహేష్‌బాబు సరసన భరత్ అనే నేను చిత్రంలో నటించడానికి మించిన మంచి ఆరంభం మరొకటి లేదని కైరా అద్వానీ ఖుషీఖుషీగా చెప్తున్నది.

"కొరటాల శివగారి దర్శకత్వంలో మహేష్ బాబుతో కలసి నటించగలగడం నా అదృష్టం, నాకు లభించిన వరం. నాపట్ల ఉంచిన నమ్మకానికి నేను టీమ్ అంత టికీ కృతజ్ఞురాలినై వుంటాను. నా గ్రాడ్యుయేషన్ తర్వాత సినిమాల్లోకి రావాలని అనుకునేదాన్ని.

కాని, నటి కావడం అంటే అందం ఒక్కటే వుంటే సరిపోదు. ఎంతో హార్డ్‌వర్క్ చేయాలి. ఎమో షన్లను చక్కగా పండించగలగాలి. ఇక్కడ భాష పెద్ద ఛాలెంజ్‌గా వుంది కాని, దర్శకుడు ముందుగా డైలాగులు ఇస్తున్నారు. నెమ్మదిగా తెలుగు నేర్చు కుంటున్నా" అని తెలిపింది.

తిరుపతిలో ఉచిత భోజనశాలలలో ఉచితంగా అన్నం తింటున్నారని తెలిస్తే నా పరువేం కావాలి?"

"పరువు పోవడానికి మనమేమన్నా దొంగతనం చేస్తున్నామా? తిరుమలలో పవిత్ర భోజనంచేస్తున్నాం! పైగా అది మామూలు భోజనశాల కాదండి! ఓ అద్భు తమైన భోజనశాల. ఒకేసారి పదివేలమంది వచ్చినా భోజనంపెట్టగల సామర్థ్యం ఉందా భోజనశాలకు"

చుట్టూ హోటల్స్ కూడా కన్పించలేదు. విసుగ్గా చూశాడు దేవేందర్. ఇక బయలుదేరక తప్పలేదు. ఎవరూ తనను గుర్తుపెట్టకుండా మఫ్లర్‌ని తనమీదకు లాక్కున్నాడు దేవేందర్.

లోపల విశాలమైన రెండు పెద్ద హాళ్ళున్నాయి. చక్కటి అరటిఆకులో బెల్లంతో చేసిన పర మాన్నం, కందిపచ్చడి, ఓ వేపుడు ఉన్నాయి. ఓ పెద్ద ట్రేలో తెల్లగా ముత్యాల్లా మెరిసిపోయేఅన్నాన్ని ఓ పెద్ద హస్తంతో వడ్డిస్తూ వచ్చారో ఇద్దరు.

"తృప్తిగా తినండి. ఇది భోజనం కాదు, భగవం తుడు ప్రసాదించిన మహత్తర ప్రసాదం" అంటూ వడ్డించింది ఒకామె. దేవేందర్ చికాకుగా చూశాడు ఆమెకేసి. యూనిఫారమ్ వేసుకొని తలపైన టోపీ పెట్టుకుని చిరునవ్వుతో వడ్డిస్తోందామె.

"భోజనం దగ్గర మొహమాటం వద్దు. ఇది మీ ఇల్లే అనుకొని తినాలి. తృప్తిగా తినండి"

అఫ్ట్రాల్, ఓ వడ్డించే ఆమె తనకు నీతులు చెప్పడమా? తాను ఓ ప్రముఖ రచయిత, ఆమె వంటామె. అందుకే అతడిలో 'ఇగో' బుసకొట్టింది.

"చూడు! నేనెవరో తెలుసా?"

"ఎవరు బాబూ! ఈ దేవదేవుడికంటే గొప్పవారు ఎవరు ఉంటారు బాబూ?"

"దేవేందర్! ఆ పేరు విన్నావా? సస్పెన్స్ థ్రిల్లర్స్ గర్వంగా రాస్తుంటాను" అన్నాడు దేవేందర్.

ఆమె తెలియదన్నట్లుగా తల అడ్డంగా ఊపింది.

"అవునులే... గాడిదకేం తెలుసుంది పన్నీరు వాసన"ఆమె వెళ్ళబోతూ ఆగిపోయింది. ఆమే కాదు, పక్కనున్నవారు సైతం బిత్తరపోయారు.

ప్రక్కనున్న భార్య వెంటనే వారించింది.

"తప్పండి! ఇక్కడవారిని పనివారిగా ట్రీట్ చేయ కూడదు. భగవంతుడు తను స్వయంగా ప్రసాదం పెట్టలేడు కాబట్టి ఇలాంటి భక్తులచేత మనలాంటి వారికి భోజనాలు పెట్టిస్తారు.

ఆ వడ్డించేవారు ఇక్కడ పనివారు కాదండి. మనలాగే ఎక్కడనుంచో వచ్చి స్వామివారి సేవలో తరిద్దామని ఇలా పవిత్ర విధి నిర్వహిస్తున్నారు. అలాంటి వారిని తక్కువగా చూడకూడదు"

"విద్యాగంధం లేనివారుకూడా నన్ను విమర్శించ డమా"ఆ మాటలకు ఆమె తిరిగి వెనక్కివచ్చింది.

"మీరేం పుస్తకాలు రాస్తారు బాబూ?"

"సస్పెన్స్ థ్రిల్లర్స్! తర్వాత ఏం జరుగుతుందో అర్థంకాక సస్పెన్స్‌తో గుండె పగిలిపోయేట్లు రాయ డం నా ప్రత్యేకత. తెలియకపోతే నా పుస్తకాల్లో ఒక టయినా తెచ్చి చదువుకో"

"వద్దు బాబు! అలాంటి పుస్తకాలు ప్రజలను భ్రాంతిలో ఉంచుతాయి. ఏదో నన్ను ఇలాగే బ్రతకనీ"

"అవునులే! బావిలో కప్ప లాగే బ్రతికే మీకేమీ అర్థం అవుతాయా పుస్తకాలు"అన్నాడు దేవేందర్.

ఈలోగా భార్య ఆ వడ్డించే ఆమెకేసి చూసితిరిగి చెప్పింది. "క్షమించండి! ఆయన మాటలకు నేను క్షమాపణ చెబుతున్నాను"

"ఆ భగవంతుడే అందరినీ క్షమిస్తాడు" అంటూ చిరునవ్వుతో వెళ్ళిపోయిందామె. భార్య కోపంగా చూసింది అతడికేసి.

"ప్రపంచంలో 'ఈగో' అతిపెద్ద దుర్వ్యసనం. మీరు రచయితగా పేరు ప్రఖ్యాతులు పొందినవారు కావచ్చు. కాని అహాన్ని చంపుకోకపోతే చాలా సమ స్యలు ఎదుర్కోవాల్సివస్తుంది" "నోర్మూయ్..."

దేవేందర్ కోపంతో ఇంకా ఏదో అనబోయాడు. ఇందాక, వడ్డించిన ఆవిడ తిరిగివచ్చింది. ఆమె చేతిలో రెండు పుస్తకాలు ఉన్నాయి.

"బాబూ! ఈ రెండు పుస్తకాలు చదువు మనలో ఏదైనా మార్పు వస్తుందేమో"

ఆ పుస్తకాలకేసి చిరాగ్గా చూశాడు దేవేందర్. జీవితమంటే ఏమిటి? నిన్ను నీవు తెలుసుకో, ఆనంద మయ జీవితానికి మార్గాలు. "ఏమిటివి? ఆధ్యాత్మిక పుస్తకాలా? ఇలాంటి పుస్తకాలు నేను చదవను. నాకు ఇవి ఎక్కువ" మొండిగా అన్నాడు.

"తప్పు! అలా అనకూడదు"అని అతడి భార్య వారించి "నేను చదువుతాను.నాకు ఇవ్వండి" అంటూ తీసుకుంది. ఆవిడ చిరునవ్వుతో వెళ్ళిపోయింది.

రాత్రి పన్నెండయ్యింది.డీలక్స్ కాటేజీలో వున్న దేవేందర్‌కి నిద్రపట్టడంలేదు. అసహనంగా కదిలాడు, ప్రక్కనే భార్య ప్రశాంతంగా నిద్రపోతోంది. 'దీని పని బాగుంది, నిద్ర వెంటనే ముంచుకొస్తోంది దీనికి. ఈ గదిలో కనీసం టీవీ కూడా లేదు.

ఏం చెయ్యాలి'అని ఆలోచిస్తూ ప్రక్కకు చూశాడు. అక్కడ కన్పించాయి ఉదయం ఆవిడ ఇచ్చిన పుస్త కాలు 'జీవితమంటే ఏమిటి, నిన్ను నీవు తెలుసుకో'

'అసలు ఏముంటాయి ఈ పుస్తకంలో? చాద స్తాలు తప్ప' అంటూ వాటిని అందుకున్నాడు.

మొదట ఓ పుస్తకాన్ని తీసుకున్నాడు చేతిలోకి. అంతే! అతడి కళ్ళు ఆ అక్షరాల వంక కదిలాయి.

అదీ ప్రారంభం. ఆ పుస్తకాలు పూర్తయ్యేసరికి మూడు అయింది. మైగాడ్! ఆ భాషా చాతుర్యం! ఆ సబ్జెక్టు పరిజ్ఞానం అనన్య సామాన్యం. ఇంతకాలం తాను రాసిందంతా ట్రాష్‌మసాలా సాహిత్యం తనది. జనాలను మత్తులో ముంచే సాహిత్యం తనది.

కాని ఆ పుస్తకాలు.. జీవించడంలో మాధుర్యం, ఈ సృష్టికి అర్థం, అసలు మనమెందుకు బ్రతుకుతున్నాం, ఈజీవిత పరమార్థం ఏమిటి అన్న ప్రశ్నలకు చక్కటి సమాధానాలు అందిస్తున్నాయి.

ఇంతకాలం తాను రాసేదే గొప్ప సాహి త్యం అనుకున్నాడు. కాని వసంతకాలంలో మలయ మారుతంలా ఉండే ఆ ఆధ్యాత్మిక సాహిత్యమే జీవితానికి అసలు సిసలు అర్థాన్ని ఇస్తున్నాయి.

వార్తలను సృష్టించటంలో ఆరితేరింది నేటి బి.జె.పి. ప్రభుత్వం. -రణదీప్ సుర్జేవాలా, కాంగ్రెస్ అధికార ప్రతినిధి



అసలు జీవితానికి అర్థం, లయ, ప్రాస ఉంటాయని చాటిచెప్పాయా పుస్తకాలు. నిజంగా తనకు కనువిప్పు చేశాయి ఆ పుస్తకాలు.

బ్రాండ్ నేమ్ ఉందని తన పుస్తకాలు విస్తృతంగా అమ్ముడుపోతున్నాయి కాని అందులో ఏమైనా సారం ఉందా? లేదు. మైగాడ్! అంత చక్కగా రాసిన ఆ రచయిత్రి ఎవరో చూడాలి. ఇంతకాలం తాను భావించిన గొప్పంతా ఆమె ముందు దిగదుడుపే.

అలా ఆలోచిస్తూనే నిద్రలోకి జారుకున్నాడు.

"ఏమండీ! ఇక బయలుదేరుదామా?" ఉదయం భార్య లేపుతుంటే మెలకువ వచ్చింది. "పదండి! ట్రైన్ టైమయిపోతోంది. స్నానం చేసి రండి" దేవేందర్ లేచాడు బద్ధకంగా భార్యకేసి తిరిగి అన్నాడు. "ఇంకొక్కరోజు ఇక్కడే ఉందాం"

మతిపోయినట్టుగా చూసిందామె.

"అవును! ఇంకొక్కరోజు వుందాం" దేవేందర్ గట్టిగా చెప్పాడు. ఆమె ఆశ్చర్యంతో తల ఊపింది. అతడు స్నానం చేశాక ఇద్దరూ బయటకు వచ్చారు. భర్తలోని మార్పు ఆమెకు ఆశ్చర్యంగా ఉంది.

"ఏమండీ! టిఫిన్ చేద్దామా?"

"వద్దు. ఒకేసారి భోజనం చేద్దాం. ఆ వెంగమాంబ పవిత్ర ఆలయంలో భోజనం చేసేద్దాం"

భార్య నోరు ఆశ్చర్యంతో పెద్దదయ్యింది మౌనంగా భర్తను అనుసరించింది. వెంగమాంబ భోజనశాల లోపలికి ప్రవేశించారు.

అతడి భార్య ఉత్సాహంగా చెప్పింది. "ఈ భోజనశాలకు ఆ పేరెలా వచ్చిందో తెలుసా? వెంగమాంబ అనే ఆమె శ్రీ వేంకటేశ్వరస్వామికి భక్తురాలు.

ఇక్కడకు వచ్చే భక్తులకు ఆమె భోజనాలు పెట్టేది. ఆమె పేరునే ఇక్కడ సార్థకత్వం చేశారు"

"చాలా మంచి పనిచేశారు. జీవితంలో పరుల సేవకు మించిన పరమార్థమేముంది?"

నోరెళ్ళబెట్టింది భార్య. భర్తలోని మార్పు ఆమెకు మింగుడుపడలేదు. నిన్నటిదాకా అన్నింటినీ విమర్శించే అతడు ఈరోజు ఇలా మారిపోవడానికి కారణం అంతుచిక్కడంలేదు.

భార్య విచిత్రంగా చూస్తోందతడిని.

"నిన్న ఇక్కడ ఒకావిడ... తెల్లగా ఉంటారు. చేతికి రిస్ట్ వాచి... తలంతా కప్పుకొని వడ్డించిన ఆవిడ ఎక్కడున్నారు?" భోజనం అయ్యాక మేనేజర్‌లా కన్పిస్తున్న అతడిని అడిగాడు దేవేందర్.

"ఎవరు... శ్రీవాణి మేడమా?" వినయంగా అన్నాడతడు.

"అదే రిస్ట్‌వాచి... నిన్న ఈ వరసలో వడ్డించిన ఆవిడ..."

"ఓహ్ ఆవిడే శ్రీవాణి మేడమ్... ఆమె ఇక్కడకు ఈ దైవకార్యాన్ని నిర్వర్తించడానికి వారంరోజులు సేవికలా వచ్చారు. తన డ్యూటీ అయిపోయినతర్వాత ఉదయాన్నే వెళ్ళిపోయారు..."

"అవునా" నిరుత్సాహంగా అన్నాడు దేవేందర్. తన చేతిలోని ఆమె ఇచ్చిన పుస్తకాలు తెరిచాడు. రచయిత్రి పేరు 'పద్మావతి' అని ఉంది. "ఈ పుస్తకాలు రాసిన రచయిత్రి ఎవరో తెలుసా?"

"శ్రీవాణి మేడమే! ఆవిడే 'పద్మావతి' పేరుతో రాశారు"

ఆశ్చర్యంతో నోరు పెద్దదయ్యింది. మైగాడ్! ఆమె రచయిత్రా? అంత అద్భుత పుస్తకాలు రాసింది ఆమేనా? తనలాంటి మాస్ రచయితలకంటే వేయి రెట్లు ఉన్నతంగా రాసింది ఆమేనా? పైగా తనలా పేరు పిచ్చి కూడా లేదు.

శ్రీ వేంకటేశ్వరుడి అనుంగు భార్య 'పద్మావతి' పేరుమీద రాసి, దానిమీద వచ్చే పారితోషికం సైతం ఈ వెంగమాంబ భోజనశాలకు ఇచ్చేసింది. తానేమో ఓ పుస్తకం రాగానే ప్రపంచంలో తనంత గొప్పవాడు లేడనుకుంటూ భుజాలు చరుచుకుంటాడు.

ఆమేమో అజ్ఞాతంగా ఉంది. అందుకే అంటారు నిండుకుండ తొణకదని. కడుపులో ఆవేదన సుడులు తిరుగుతోంది. ఎలాగొలా భోజనం ముగించాడు.

అక్కడనుండి బయల్దేరుతూ ఆగాడు ఏదో గుర్తొచ్చి. "ఇంతకూ ఆ శ్రీవాణి ఏం చేస్తుంటారు?" అడిగాడు మేనేజర్‌ని.

"కలెక్టర్... చిత్తూరు డిస్ట్రిక్ట్"

షాక్‌మీద షాక్ కొట్టినట్లుగా శరీరం జలదరించింది. ఎక్కడ కలెక్టర్? ఎక్కడ వడ్డించే ఆమె? అతడలా షాక్‌లో ఉండగానే అన్నాడు మేనేజర్. "ప్రతి సంవత్సరం ఆమె తన పదవిలో పదిరోజులు మాధవసేవే మానవసేవలా ఇక్కడకు వచ్చి శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి సేవికలా పనిచేస్తుంటారు. ఇక్కడున్న పదిరోజులు తన ఉనికిని ఎవరికీ తెలియజేయవద్దని ఆమెకోరారు. నిన్న మీరు ఆమెని కించబరచడం నేను చూశాను. అసలు ఆమె ఏమిటో తెలియాలనే నేను ఆమె అసలు పొజిషన్‌ని తెలియజేస్తున్నాను"

అతడికి క్రితంరోజు చూసిన ఏడుకొండలు గుర్తొచ్చాయి. ఆ ఏడుకొండలంత ఎత్తు పెరిగిన ఆమె ఔన్నత్యం కళ్ళముందు గోచరించింది.

అంత పెద్ద పొజిషన్‌లో ఉన్న ఆమె రచయిత్రిగా ఓ చిన్నపాటి పబ్లిసిటీ కూడా కోరకుండా అజ్ఞాతంలా ఉంది. ఆమె ఔన్నత్యంముందుతనలాంటిఅల్పుడు ఎక్కడ? తన రాతల వల్ల ఎంతమంది బాగుపడ్డారో కాని ఆమె మాత్రం తనలాంటి కఠినుల హృదయాల్ని కదిలిస్తోంది. అటు వృత్తిలోనూ, ప్రవృత్తిలోనూ ఆమె తనకంటే కొన్ని వందలరెట్లు మెరుగు.

ఓ నిశ్చయానికి వచ్చినవాడిలా మేనేజర్ వైపు కదిలాడు దేవేందర్. "ఇక నుండి ప్రతి సంవత్సరం నేను కూడా పదిరోజులు శ్రీ వేంకటేశ్వరస్వామికి సేవ చేయాలనుకుంటున్నాను. నేను ఎక్కడ రిజిష్టర్ చేయించుకోవాలి?" అడిగాడు దేవేందర్.

అతడి భార్య కళ్ళల్లో నీరు, తానెప్పటి నుండో ఆ పనిచేయాలని భర్తను అడుగుతోంది. కాని తానా పనిచేయడానికి ఆయన ఒప్పుకోలేదు. ఈరోజు తనంతట తానే ఆ పనికి పూనుకున్నాడు. ఆ భగవంతుడు ఎంత దయామయుడు. కళ్ళల్లో నీళ్ళు చిప్పిల్లగా ఎదురుగా కన్పిస్తున్న వెంగమాంబ చిత్రం తనని దీవిస్తున్నట్లన్పించిందామెకు.

ప్రార్థనలు ఫలించాయి

బాలీవుడ్‌లోకి '3 దేవ్'తో అరంగేట్రం చేస్తున్నది పూనమ్ కౌర్. రాధ పాత్ర చేస్తూ, దాని గురించి ఉత్సాహంగా చెప్పింది. "నేను పాతికేళ్ళ రాధ పాత్ర చేస్తున్నా. దీని గురించి ఇప్పుడే ఏమీ చెప్పను.

బాలీవుడ్‌లో చారిత్రాత్మక పాత్ర చేయాలన్న కోరికఎప్పటినుంచో ఉంది. నిజానికి చిత్రనిర్మాతల నుంచి మూడేళ్ళ క్రితమే పిలుపు వచ్చింది. దర్శకుడు నాతో కొద్ది నిమిషాలు మాట్లాడారు. కనీసం ఆడిషన్ కూడా చెయ్యలేదు.

నమ్మలేకుండా ఉంది. నా తొలిషాట్‌ను రాజస్థాన్‌లోని మౌంట్ అబులో బ్రహ్మకుమారీల ఆశ్రమంలో తీశారు. అక్కడకు నేను ప్రతి సంవత్సరంవెళ్తుంటా. కాబట్టి నా ప్రార్థనలకు సమాధానం దొరికినట్లు భావిస్తున్నా అని చెప్పింది.





కాలుష్యం వెదజల్లుతున్నాయని మొత్తం పరిశ్రమనే వద్దనడం సరికాదు.

-కె.టి.ఆర్., తెలంగాణ మంత్రి

‘ఒక లైలా కోసం’ సినిమాతో తెలుగు చిత్రసీమలో కాలుపెట్టిన ముంబయి పోరి పూజా హెగ్డె, ‘మొహంజదారో’పై కోటి ఆశలతో బాలీవుడ్ చెక్కేసింది. అవకాశం మంచిదే అయినా, సదరు సినీనిర్మాణంలోని జాప్యంతో కొన్నేళ్ళు మరో సినిమావైపు కన్నెత్తి చూడలేకపోయింది. మళ్ళీ తెలుగులో ‘దువ్వాడ జగన్నాథం’ సినిమా చేసి దుమ్ము లేపేసింది. ఇప్పుడు ఏకంగా ముగ్గురు పెద్ద హీరోల సరసన మూడు పెద్ద సినిమాలు చేస్తున్నది. ప్రభాస్, జూనియర్ ఎన్టీఆర్, మహేష్‌బాబుల చిత్రాల్లో నటిస్తున్నది. ఆమెతో ఇంటర్వ్యూ విశేషాలు.


చాలా ఖుషీగా వున్నట్లున్నారు?

అవును. ఒకేసారి ముగ్గురు అగ్రహీరోల సరసన నటించగల అవ









కల్లోనైనా ఊహించని జీవితం

కాశం లభించింది. బాలీవుడ్‌లో ముగ్గురు ఖాన్‌ల మాదిరి తెలుగులో వీళ్ళు పేరున్న నటులు.

మూడు విభిన్న చిత్రాలు కదా?

(సంతోషంగా నవ్వేస్తూ) అవును. ఎన్టీఆర్, ప్రభాస్ లతో చేస్తున్నవి ప్రేమకథా చిత్రాలు. మహేష్‌బాబుతో కుటుంబ కథాచిత్రంలో నటిస్తున్నాను.

మరో హిందీ సినిమా ఎప్పుడంటారు?

తొలి సినిమా అపజయంపాలైనప్పుడు ఇంకో సినిమాను అంగీకరించాలంటే చాలా ఆలోచిస్తాం. ప్రస్తుతం నా మానసిక స్థితి కూడా అలాగే వుంది. బాలీవుడ్ నుంచి వచ్చాక దక్షిణాదిలో వరస అవకాశాలు వచ్చాయి. తీరిక లేకుండా ఉన్నాను. త్వరలోనే బాలీవుడ్‌లో ఓ మంచి సినిమా చేస్తానేమో.

సినిమాల ఆలోచన చిన్నప్పటినుంచీ ఉందా?

(నవ్వేస్తూ) అయ్యో. అసలు లేదండి. మాది దక్షిణాదికి చెందిన మధ్యతరగతి కుటుంబం. నేను ముంబయిలో పుట్టి పెరిగాను.ఇంట్లో అందరం తుళు మాట్లాడతాము.నాకు విలాసపూరిత జీవితం గురించి తెలియదు. నేలమీదే వుండేదాన్ని.

చిన్నప్పుడు పోస్ట్‌మ్యాన్ ఉద్యోగం చేయాలనుకునేదాన్ని. ఇంకొంచెం పెద్దయ్యాక లాయర్ కావాలనుకునేదాన్ని. చివరకు ఏదోక సృజనాత్మక రంగంలో స్థిరపడాలనుకున్నాను.అంటే ఫ్యాషన్ డిజైనింగ్ కాని, ఫోటోగ్రఫీకాని చేయాలన్న ఆలోచన వుండేది.

కాని, కెరీర్ ఆలోచన పూర్తిగా మారిపోయింది?

అవును. స్కూల్‌లో నేను అగ్లీ డక్లింగ్ మాదిరి వుండేదాన్ని. షార్ట్ హెయిర్‌తో టామ్‌బాయ్ మాదిరి వుండేదాన్ని.అలాంటి నేను ఆరంగుళాల హీల్స్‌ధరించి ర్యాంప్‌పై నడవగలనని కలలో సైతం ఊహించగలనా? స్కూల్‌లో నేను ఇంట్రోవర్ట్‌ను. అటువంటి నేను కాలేజీలో చేరాక మారిపోయాను. 2009నాటి అందాలపోటీ నా జీవితాన్ని మార్చేసింది.

దక్షిణాది బాగా నచ్చిందా?

చాలా. దక్షిణాది చిత్రపరిశ్రమ అంటే నాకు ఎంతో ఇష్టం. గౌరవం. ఇక్కడినుంచే ప్రయాణాన్ని ఆరంభించాను. కొత్తవారిని ఇక్కడివారు సాదరంగా ఆహ్వానిస్తారు. నన్ను బాగా ఆదరిస్తున్నారు. నా అభిమానుల సంఖ్య చాలా పెరిగింది.

షూటింగ్‌ను బాగా ఎంజాయ్ చేస్తున్నాను.

బాలీవుడ్‌కు, దక్షిణాదికి వ్యత్యాసం ఉందా?

నా వరకు పని ఎక్కడైనా పనే. ఒక్క భాష తప్ప మరే ఇతర తేడా లేదు.

ప్రస్తుతం మీ దృష్టి?

మంచి సినిమాలు చేయాలన్నదే ప్రస్తుత ప్రాధాన్యం. నిరంతరం పని కావాలి. ఏదైనా కొత్తను సృష్టించడం, అన్వేషించడం నాకు ఇష్టం.

ఎన్నోచిత్రాలు చేయాలన్న కోరిక ఉంది.

స్వీట్ రొమాంటిక్, కామెడీ స్వీట్ లవ్‌స్టోరీలు చేయాలన్న ఆశ ఉంది.

మీ కెరీర్ ప్రయాణం ఎలా ఉంది?

స్మూత్‌గా సాగిందని నేను చెప్పలేను.ఎత్తుపల్లాలు ఉన్నాయి. అయినా, పరిశ్రమ నేపథ్యం ఏమాత్రం లేని నాకు ఏకంగా హృతిక్‌రోషన్, ఆశుతోష్ గోవారికర్ వంటివారితో కలసిపనిచేయగల అవకాశంలభించింది. ఇదంతా నా అదృష్టంగానే భావిస్తున్నాను.

మీ అందాల రహస్యమేమిటో తెలుసుకోవచ్చా?

ఎంత అలసిపోయినా సరే మేకప్ తొలగించకుండా పడుకోను. మంచి ఫేస్‌వాష్‌తో శుభ్రం చేసుకుంటాను. నాణ్యమైన స్కిన్‌కేర్ ఉత్పత్తులు వాడతాను.

మనం నివసించే నగరాలు కాలుష్యపూరితం అయినవి. అటువంటి కాలుష్యాన్ని తొలగించుకోవడానికి జపనీస గ్రీన్ టీ వంటివి వాడుతుంటా.

మన దేశంలో చాలామంది స్కిన్‌కేర్ రొటీన్‌ను విస్మరిస్తుంటారు. నేను పరిశ్రమలో చేరాక మరింతగా మెరిసే, ఆరోగ్యపూరితమైన చర్మం కోసం అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నాను.

మీకు బాగా ఇష్టమైనవి?


నటన, ఆహారం, ప్రయాణాలు. హైదరాబాదీ ఆహారం అంటే నాకు అమిత ఇష్టం.

ఎవరితోనైనా ప్రేమలో పడ్డారా?

(మరోమారు నవ్వేస్తూ) నా జీవితంలో మజ్నూ లేడు. నేను పనితో చాలా బిజీ అంటూ ముగించింది పూజా హెగ్డె.

అయినపూరి సుజాత







సీరియల్

సామ్రాట్ సముద్రగుప్త

ఈసారి లావినియా ఈ లోకంలోకి పడింది. సిగ్గుపడింది. ఆ తర్వాత తలవంచుకుంది.

సౌగంధిని లావినియాను నఖశిఖపర్యంతం చూస్తోంది. ఆమె అంతరంగాన్ని చదవాలని ప్రయత్నం చేస్తోంది.

ఈసారి లావినియా అడిగింది- "ఇపుడేం చేయమంటావ్ సౌగంధినీ! నిన్ను సోదరిలాగా భావిస్తున్నాను... నాలోని ప్రతీకార అగ్నికుండలి ఎలా చల్లారుతుంది?"

"చెప్పానుగదా లావినియా!"

లావినియా కళ్ళు ఎత్తిచూసింది.

"మీ సమస్యను తీర్చగలవారు ఇరువురే. అయితే సామ్రాట్ లేకపోతే కచగుప్తులే" చెప్పింది సౌగంధిని.

లావినియాలో సంశయం.

"మీకు నేను చెప్పింది సత్యం లావినియా! వెళ్ళి సామ్రాట్‌ను ఆశ్రయించండి" అని చెప్పింది సౌగంధిని.

లావినియా తల అడ్డంగా తిప్పింది. ఈసారి అదోలా చూస్తూ "పోనీ యువరాజు కచగుప్తులను ఆశ్రయించండి" అన్నది సౌగంధిని.

లావినియా మళ్ళీ తల అడ్డంగా తిప్పింది.

"అయితే ఇక నేను చెప్పవలసింది ఏమీలేదు. కర్తవ్యాన్ని మీరే నిర్ణయించగలరు" అంది సౌగంధిని.

ఈసారి లావినియా కళ్ళలో నీళ్ళు నిండుకున్నాయ్. ఆ కన్నీటివెనుక సౌగంధినికి సత్యం సాక్షాత్కారమయినట్లుగా ఉంది.

'బహుశా ఈమెకూడా తనలాగ సముద్రగుప్తుడిని ప్రేమించటంలేదు కదా...!' ఈ భావం తోచగానే సౌగంధినిలో తీరని కలకలం. తన సొత్తును ఎవరో దొంగిలించుకుపోతున్న అనుభూతికి గురయింది.

ఒక్కసారిగా ఆమెలో అసూయా ద్వేషాలు ప్రజ్వరిల్లాయ్!

'ఇపుడు తను ఎంతో చాకచక్యంగా నడుచుకోవాలి. తన పథంలో అడ్డు వచ్చిన ఈ లావినియా ముల్లును శాశ్వతంగా పారవేయాలి. అలా చేయకపోతే సముద్రగుప్తుడు ఈమెనే కనుక వివాహం చేసుకుంటే తను శాశ్వతంగా లావినియా అడుగులకు మడుగులు ఒత్తే దాసీగా జీవించాల్సివుంటుంది. లావినియాను ఏంచేయాలి?'

ఏం చేయాలి?

ఏం చేయాలి??

సౌగంధిని మనస్సులో తుఫాను ఆవరించినట్టయింది. అయితే పైకి మాత్రం ఎంతో ప్రశాంతంగా కన్పడుతోంది. అలా కనపడటం రాజులకు అలవాటు. అలాగే వారి పరివారానికి కూడా ఈ అలవాట్లు వస్తాయ్.

సౌగంధినికి తనలోని హాలాహలాన్ని బయటకు కక్కకుండా శ్రేయోభిలాషి లాగా మాట్లాడటం, అలా కన్పడటం ఆమెకు వెన్నతో పెట్టిన విద్య.

లావినియా మాత్రం సౌగంధిని 'సోదరీ... సోదరీ' అంటూ అభిమానిస్తోంది. అమాయకంగా నమ్ముతోంది, 'గొర్రెపిల్ల కసాయివాడ్ని నమ్మినట్టుగా'

సౌగంధిని "లావినియా...! నీవు సాక్షాత్తూ సోదరిలాంటిదానివి" అని తలవిదిల్చి "కాదు, కాదు సోదరి కన్నా ఎక్కువ. నీ మనసులో మాట చెపితే నీకు సాయపడగలను. నన్ను నమ్ము సోదరీ!" అంది.

లావినియా కళ్ళు ఈసారి సిగ్గుతో నేలమీదకు వాలాయ్..! కాలి బొటన వేళ్ళతో నేలమీద గీతలు రాస్తోంది.

ఈసారి సౌగంధిని ధృవీకరించు

జరిగిన కథ

జాక్ - డాస్ పక్షుల జంట గురించి వింటుంది లావినియా.

అడవిలో గురుదేవుడైన సారంగుడు తటస్థపడతాడు సముద్రగుప్తుడికి. సూర్యభగవానుడికి అర్ఘ్యమిచ్చే అలవాటును వదులుకున్న సముద్రగుప్తుడిని మందలిస్తాడు సారంగుడు.

అంతేకాదు, నీవు అసమర్థుడివి, రాజ్యాన్ని ఏం పాలించగలవంటూ హేళన చేసేసరికి సముద్రగుప్తుడిలో ఆవేశం రగులుకుంటుంది.

తనకి సన్యాసం ఇప్పించమని గురువుగారిని కోరతాడు సముద్రగుప్తుడు. ఓ ఆగంతకుడు జాక్ డాస్ పక్షుల జంటను లావినియాకు



సి. శివరామమూర్తి

కొంది. ఐనా గుండె దిటవు చేసుకొని అడిగింది- "యువరాజులంటే మీకిష్టం ఏర్పడింది అవునా లావినియా!"

కొన్ని లిప్తలు గడిచాక లావినియా అతిసున్నితంగా తలను తాటించింది.

సౌగంధిని హృదయం భగ్గుమని మండిపోయింది.

'నిన్నగాక మొన్న వచ్చింది, ఎన్నో సంవత్సరాలుగా ఆరా ధిస్తూ వేచివున్న తన ఆశాలతపై గొడ్డలిపెట్టు వేసేం దుకు వచ్చింది ఈ రాక్షసి'

"సోదరీ! సౌగంధినీ!" లావినియా గొంతు పెగుల్చుకుంది.

"నా లో ఏదో అయోమయం. ఒకవైపు ప్రజ్వరిల్లుతున్న అగ్నికుండం. మరోవైపు ఏదో తెలియని పాశం... రెండింటి మధ్య నలిగిపోతు న్నాను. యువరాజు నా ప్రతీకారజ్వాల నార్పలేదంటే నాకు ఎందుకనో నమ్మ శక్యం కావటం లేదు. మరి ఈ పని యువరాజువల్లనే అవుతుందని అత డెలా చెప్పగలిగాడు?"

సౌగంధిని వెంటనే పట్టుకుంది ఆ మాటను. "అతడు... ఎవరు?"

లావినియాకు తను చేసిన తప్పిదం గుర్తుకువచ్చింది. 'ఇది అత్యంత పరమ రహస్యం. తనెవరివలన ప్రేరితురాలై ఈ మందిరానికొచ్చిన విషయం ఎట్టి పరిస్థితులలో బయటకు రాకూడదు. అలా అని చనిపోయిన తన తల్లిదం డ్రులమీద, అగ్నిని చేతబూని ప్రమాణం చేసింది ఆ వ్యక్తికి'

12

అప్పజెప్పి వెళ్తాడు. అవి ఆమెకు బాగా మాలిమి అవుతాయి.

సముద్రగుప్తుడేమైనాడా అని కలత చెందుతున్న మహారాణి కుమారదేవికి పుత్రుడు సారం గుడి ఆశ్రమంలో క్షేమంగా ఉన్నా డని తెలియజేస్తాడు సామ్రాట్ చంద్రగుప్తుడు.

కచుడువచ్చి తల్లిని కలుస్తాడు. సముద్రగుప్తుడికి రాజ్యభారాన్ని అప్పజెప్పాలని తండ్రి చూస్తున్నా డంటూ తన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తాడు కచుడు. యువరాజు అదృశ్యమయ్యాడని తెలిసి లావి నియా ఆందోళన పడుతుంది.

తను అతడ్ని ప్రేమిస్తున్నట్లు గ్రహిస్తుంది. ఇక చదవండి.

లావినియాలో తడబాటు "ఎవరు... ఎవరు వారు... ఎవరు వారు...సౌగంధినీ ఏదో ఏదో మాట్లాడాను" అంది.

సౌగంధినికి స్పష్టమయింది, లావి నియా అబద్ధం చెబుతున్న విషయం. అలాగే లావినియా ఆ విషయాన్ని అంత తేలికగా కూడా బయటకు కక్క దన్న విషయం అర్థమైంది.

"చెప్పు సోదరీ! చెప్పు... నీ మనోరథాన్ని నెరవేరుస్తాను... నీకు సముద్రగుప్త యువరాజుకు వివాహం అయ్యేవరకూ నేను నిద్రపోను. ఇదే నా శపథం.

కానీ నువ్వు ఏ విషయం దాచుకో కుండా అన్ని విషయాలూ చెపితేనే నాకు సాధ్యపడుతుంది.అలాగే నీ ప్రతీ కారాగ్ని చల్లార్చే పరిష్కారం కూడా ఇవ్వగలుగుతాను" అంది.

ఆ మాటలకు లావినియాలో మైకం కమ్ముకున్నట్లయింది... గమనించిన సౌగంధిని మరింత తేనె మాటలు చొప్పించి లావి నియాను లొంగదీసుకోవడం ప్రారంభించింది.

'చనిపోయిన తన తల్లిదం డ్రుల తర్వాత తనగురించి ఇంత తాపత్రయ పడు తున్న ఈ సౌగంధిని నిజంగా తన సోదరికన్నా ఎక్కు వయినది.

పోనీ చెబితే... అయినా తనకు మేలుచేసే వ్యక్తిదగ్గర అరమరికలు ఎందుకు?'

లావినియా పూర్తిగా మెత్త బడింది "చెబుతాను సోదరీ... నీకుగాక ఎవ్వరికి చెబుతాను" సౌగంధిని ఉత్కంఠతో ఎదురుచూడటం మొదలుపెట్టింది.





భలే భలే షాపింగ్

సెలవుల్లో ట్రిప్స్ వేయడం అంటే త్రిషకు మహా సరదా. ఎప్పటికప్పుడు ట్రిప్స్ గురించి ఎగ్జయిట్ అవుతూనే వుంటుందట.

"షాపింగ్ మాల్స్ వున్నాయంటే చాలు.నాకు ఇంకేవీ అవసరం లేదు. లండన్, దుబాయ్, న్యూయార్క్ నగరాలు షాపింగ్‌కు మంచి ప్రదేశాలు. వెనిస్ వెళ్ళినప్పుడు కొనుక్కున్న స్విస్‌వాచి నా బెస్ట్ షాపింగ్.

నేను ఇలా ట్రిప్స్‌కు వెళ్ళానంటే వచ్చేటప్పుడు నా వెనుక సూట్ కేసులు వుండాల్సిందే.

వెళ్ళేటప్పుడు ప్యాకింగ్ తేలిగ్గానే వుంటుంది. వచ్చేటప్పుడు సూట్ కేస్‌ల సంఖ్య పెరిగిపోతుంది" అంటూ తన షాపింగ్ ముచ్చట్లను మురిపెంగా చెప్పుకున్నది త్రిష.

సరిగ్గా అదే సమయంలో అక్కడికి సుకన్య వచ్చింది.

"లావినియాను ఉన్న ఫళాన మహారాణి కుమారదేవి సన్నిధికి తోడ్కొని రమ్మనమని ఆజ్ఞ"

ఆ ఇరువురిలో విస్మయం.

లావినియా వెంటనే లేచి "ముందు మహారాణి ఆజ్ఞను పాటించనీ సోదరీ. ఆ తర్వాత తీరిగ్గా చర్చించుకుందాం" సుకన్యననుసరించి నిష్క్రమించింది.

సారంగుడు మరోసారి యువరాజు వైపు చూశాడు.

'సముద్రగుప్తుడు రాత్రి అంతా నిద్రపోకుండా ఆలోచించి ఇంతటి అపూర్వ నిర్ణయాన్ని చేసినట్టున్నాడు' మనసులో అనుకున్నాడు.

సారంగుడికి ఉన్నట్టుండి చంద్రగుప్తుడి మొహం గుర్తుకువచ్చింది... 'యువరాజు నోట ఈ నిర్ణయాన్ని వింటే సామ్రాట్ పరిస్థితెలా ఉంటుంది' సారంగుడికెందుకనో భయం వేసింది.

"సామ్రాట్‌కు ఆత్మహత్య సదృశం అవుతుంది... పైగా యువరాజు తన సన్నిధిలోనే ఈ నిర్ణయాన్ని తీసుకోవటం ఇంతకుమించిన దురదృష్టం ఏముంటుంది?"

"ఆచార్యా! సముద్రుడు సుకుమారుడు. వయసు పెరుగుతున్నకొద్దీ ఈ సౌకుమార్యం మరింత వికసిస్తోందికానీ, క్షాత్రగుణంమాత్రం వృద్ధి కావటంలేదు. ఈ సమస్యను మీరు ఎలాగైనా పరిష్కరించాలి"

"ప్రయత్నిస్తాను సామ్రాట్!" సారంగుడు సామ్రాట్‌కు మాట ఇచ్చాడు, గురుకులంలో సముద్రుడు చదువుతున్న సందర్భంలో. కానీ ఆ తర్వాత ఆ మాటను నిలుపుకోలేకపోయాడు.

తన ఓటమిని ఒప్పుకొనవలసి వచ్చింది. ఎంత ప్రయత్నించినా యుద్ధ విద్యలందు ఆసక్తిని రేకెత్తించలేకపోయాడు. అతికష్టంమీద ఒకానొక రోజున ఒప్పించి ఖడ్గాన్ని చేతికిచ్చాడు. కానీ దురదృష్టముకొద్దీ సముద్రుడి ఏమరుపాటువల్ల తీవ్ర గాయమైంది.

ఒళ్ళంతా రక్తసిక్తమయిపోయిన తనను చూసి సముద్రుడు స్పృహతప్పిపోయాడు. ఆ తర్వాత ఖడ్గాన్ని విసిరి పారేశాడు. చివరకు ఆ ఖడ్గవిద్య మూడునాళ్ళ ముచ్చటే అయింది.

'ఇపుడు మళ్ళీ తన సాన్నిధ్యానికొచ్చి యువరాజు సన్యసిస్తున్నానని అంటున్నాడు. సారంగుడికి మనసు పరిపరి విధాల పోతోంది... ఇందుకు తను బాధ్యుడు కాకపోవచ్చు కాని, ఈ దురదృష్టనిర్ణయాన్ని తనవద్దనే తీసుకోవటం సారంగుడికి బాధను కల్గిస్తోంది'

"సముద్రా! నీకు మతిచలించిందా?" సారంగుడు కఠినంగా అడిగాడు.

"లేదు"

"మరేమిటి... ఈ హఠాత్ నిర్ణయం..." అన్నాడు సారంగుడు.

"అవును గురుదేవా! ఎంతో జాగ్రత్తగా ఆలోచించి ఈ నిర్ణయాన్ని చేశాను. కాషాయాంబరాలు తెప్పించండి... వెంటనే దీక్ష ఇవ్వండి..." సారంగుడు ఈసారి పగలబడి పగలబడి నవ్వాడు. "ఓహో! కాషాయాంబరాలు ధరిస్తే సన్యసించినట్టవుతుందా?"

"... ... ..."

"బలహీనులు సన్యాసానికి పనికి రారు రాకుమారా?"

"... ... ..."

"సంపూర్ణ విరక్తి అలవరచుకున్ననాడు ఈ కాషాయాలతో పనేముంది సముద్రా? కాషాయరంగు ఆవహించవలసింది మనసుకు, అంతేకానీ శరీరానికి కాదు యువరాజా!"

"మరయితే మీరు ఎందుకు కాషాయాలు ధరించారు గురుదేవా!"

"లోకం కోసం. ఈ లోకంలో ఆ ఈశ్వరుడు నాకిచ్చిన పాత్రకు నేను మోయవలసిన వేషమిది. నా ధర్మపత్ని గతించాక, జీవిత చరమాంకంలో ప్రవేశించిన నాకు మిగిలిన పాత్ర ఈ సన్యాసిపాత్ర మాత్రమే"

".... ... ..."

"కానీ నీ సంగతి అలా కాదే! భగవంతుడు నీకు ఇచ్చిన పాత్ర అదికాదే. రాజాధిరాజు సాక్షాత్ సామ్రాట్ చంద్రగుప్తుడి కుమారుడివి. భగవంతుడు నీకు ఈ జన్మనిచ్చింది, ఈ మహదైక అదృష్ట జన్మనిచ్చింది కేవలం నిన్ను సన్యసించమనా రాకుమారా?"

సముద్రగుప్తుడికి ఎందుకనో సారంగుడి విశ్వరూపము చూస్తున్నట్టుగా ఉంది. ఎన్నడూ లేనిదీ, సారంగుడు కఠినంగా, స్పష్టంగా, శాసిస్తున్న ధోరణిలో మాట్లాడుతున్నాడు.

"నీకు జీవితంలో ఉన్న పాత్ర సుందరాంగుల నడుమ శృంగారకేళీలు మాత్రమే కావు!"

సముద్రగుప్తుడికి ఆ మాటలు చురుక్కుమని తగిలాయ్! చివాల్న తలెత్తి గురువువైపు తీక్షణంగా చూశాడు. సారంగుడు అంతకు రెట్టింపు నిర్లక్ష్యంతో చూశాడు శిష్యుడ్ని.

"కత్తి చేతబూని సామ్రాజ్యాన్ని విస్తరింపజేసి దిగంతాలవరకు ధర్మరాజ్య ప్రతిష్ఠ చేసి ప్రజారంజకంగా పరిపాలించవలసిన పాత్ర నీది. నీలో శౌర్యం నీరుకారిపోయిందా? నిర్వీర్యమైందా?"

"గురుదేవా!" పదునుబాకుల్లాంటి మాటలకు సముద్రుడిలో ఉక్రోషం.

"నన్ను మాటలతో పొడవద్దు దయచేసి నన్ను మాట్లాడనివ్వండి"


సారంగుడు ఈసారి మౌనంవహించాడు. "గురుదేవా! అనేక లక్షల కోట్ల సంవత్సరాల జీవపరిణామ పరాకాష్ఠే ఈ మానవ జన్మ. అంతటి ఉత్కృష్ట నరజన్మలో నాకు ఈ మహోత్కృష్ట జన్మనిచ్చాడు ఆ పరమేశ్వరుడు, అది ఒక చక్రవర్తి కుమారుడిగా.

కానీ వీటన్నింటికి మించి ఈ నరజన్మలో ఒక అద్భుత అంశం ఉన్నది. అది మోక్షకాంక్ష. అయితే ఈ మోక్షానికి మొదటి చివరి ప్రతిబంధకం రెండూ ఒక్కటే, అది మనసు. మనసునించి విముక్తి కల్గటమే మోక్షం గురుదేవా!"

"నిన్నరాత్రి తెల్లవార్లూ ఆలోచించాను. నాకు ఎందుకనో ఈ మనసు గారడీ చేస్తున్నట్లుగా అన్పించింది. ఈ మనసు ఇంద్రజాలాన్ని సృష్టిస్తున్నట్లుగా ఉంది. అనేక రాజ్యాల్ని జయించవచ్చు, ఈ విశ్వాన్ని జయించవచ్చుగానీ, మనసును జయించటం దుర్లభమని అన్పించింది.

లావణ్యాకోసం ఈ హృదయం పరితపించిపోయింది... లావణ్యాకోసం దారుణ రక్తపాతానికి దిగయినా సరే నాగాయకుడ్ని బంధించి తెమ్మనమని సామ్రాట్‌ను కోరాను. దీనికి కారణం

పెద్దనోట్ల రద్దు,
జిఎస్‌టిలతో నరేంద్రమోడీకి
ప్రజాదరణ తగ్గింది.
-దేవెగౌడ, మాజీ ప్రధాని



లావణ్య కాదు. నా మనసే. నాలో ఎందుకనో వివేకం మేల్కొంది. నన్న్యసించాలని కోరిక కలిగింది''

సారంగుడు రెండు చేతులు నెత్తి మీద పెట్టుకున్నాడు. ఒక్కసారిగా నీరు కారిపోయాడు.

శిష్యుడికి సరి అయిన ప్రత్యుత్తరం ఇచ్చేందుకు తనదగ్గిర తగిన సమాధానం లేదు... సముద్రుడు చెప్పింది కఠోర కఠినసత్యాలు... వేదశాస్త్ర ప్రమాణాలు. ప్రాజ్ఞుల జీవితానుభవసారాలు. సారంగుడు ఏమీ తోచక అలా వెళ్ళి వనంలోని ఒక రావిచెట్టు నీడను ఆశ్రయించాడు.

పద్మాసనం వేసుకొని ఆ బ్రహ్మ ముహూర్తంలో సూర్యుడికి అభిముఖంగా కూర్చుని అంతర్ముఖుడయ్యాడు. సారంగుడిలో తీవ్రమయిన ఏకాగ్రత ఆవరించింది.

"నిజంగా ఈసరికి ధ్యానముద్రలోకి జారిపోయాడు. తన ఇష్టదైవమయిన ఆ పరమేష్టిని, ఆ పార్వతీదేవిని మనసులో ఆవాహన చేసుకున్నాడు.

అలా ఎంతసేపు కూర్చున్నాడో తెలియదుకాని, సారంగుడికి ఒక అంతర్వాణి విన్పించింది.

లోపల నుండి ఒక భావోద్వేగం 'ఉత్తర దిక్కుగా పయనించమని తన మనసు తనను ఆదేశిస్తోంది''

సారంగుడు కళ్ళు విప్పాడు.

ఎదురుగా సూర్యదేవుడి తేజోకిరణాలు సారంగుడ్ని స్పృశిస్తున్నాయ్!

సాంగుడు వెంటనే లేచి సంధ్యావందనం చేసి సూర్యుడికి అర్ఘ్యంఇచ్చి, ఆ తర్వాత జగన్మాత పార్వతిని ప్రార్థన చేసి ఉత్తరదిక్కుగా బయలుదేరాడు. అలా ఎంతసేపు పయనించాడో కాని కొన్ని ఘడియలకాలం అయ్యాయ్. అలా అవిశ్రాంతంగా ప్రయాణం చేసి చివరకు అక్కడ ఆగిపోయాడు.

అక్కడ ఎదురుగా కనపడిన ఆ దృశ్యం అతడ్ని చకితుడ్ని చేసింది.

సారంగుడు అప్పటికే ఆ కీకారణ్య మధ్యంలో ప్రవేశించి ఉన్నాడు.

అక్కడ ఎదురుగా ఉన్న మర్రిచెట్టు కొమ్మకు కాళ్ళతో పైకి ముడివేసికొని క్రింద శిరస్సును వ్రేలాడదీసి తపస్సు చేస్తున్నాడు అతడు.

సారంగుడు దగ్గిరకు వెళ్ళి పరీక్షగా చూశాడు. అతని ఒంటిమీద చీమలు బారు కట్టాయ్. శరీరంమీద అక్కడక్కడా తేనెటీగల సమూహం గుబురు గుబురుగా కదులుతోంది.

వెళ్ళి సారంగుడు భక్తితో వినమ్రంగా నమస్కరించాడు.

అతడు కళ్ళువిప్పి తెరచి సారంగుడితో అన్నాడు "వచ్చావా?''

సారంగుడికి ఆశ్చర్యం వేసింది. మరింత వినయంగా తలవంచి... "ఈ అరణ్యంలో తిరుగుతూంటే ఇక్కడ మీరు తారసపడ్డారు''

"అవును, ఆ పరమేష్టి నిన్ను నా దగ్గరకు ప్రేరేపించింది. అవునా!''

ఈసారి సారంగుడు సాష్టాంగ ప్రమాణం చేశాడు.

"ఔను మహాపురుషా!'' భక్తితో సారంగుడి కళ్ళు అర్ధనిమిలితమయ్యాయ్.

"ఈ చెట్టు ఎక్కి ఈ కొమ్మ ఊడలతో బంధించిన నా కాళ్ళ బంధికాల్ని తొలగించు సారంగా!''

సారంగుడు ఆశ్చర్యపోతూ ఆచెట్టు ఎక్కి ఆ కొమ్మదగ్గిర చేరాడు.

భుజంలో ఉన్న అమ్ములపొది నుండి ఒక బాణాన్ని తీసుకొని దాని మొనతో ఆ కట్లను కోసి బంధ విముక్తుడిని చేశాడు. ఈసారి స్పష్టంగా కనపడుతున్నాడు అతడు.

సారంగుడు ఆశ్చర్యపోయాడు. ఆ జటాధారుడు నడి యవ్వనంలో ఉన్న ఒక వ్యక్తి. ఆహార పానీయాలు, దేహ సంస్కారం లేకుండా ఎన్నాల్టినుంచి అలా ఉన్నాడో కానీ, దేహం శుష్కించుకుపోయి, ఒడలంతా మురికి కమ్ముకుని, తలంతా పొడవయిన జడలు కట్టుకుపోయింది. "మిమ్మల్ని ఎవరు ఇలా బంధించారు మహాత్మా?''

"దోపిడీ దొంగతనాలు చేసే రక్తబాహుడు''

"రక్తబాహుడా!''

"అవును దారిదోపిడీలు చేసి తెచ్చిన సొమ్మును రక్తబాహుడు అనుచరులు ఈ అరణ్యానికి చేర్చి పంచుకుంటుంటే నేను తారసపడ్డాను. ఈ వృత్తిని మానమని వారికి హితవు చెప్పి ధర్మాన్ని ఉపదేశించాను. వారు తమ కర్తవ్యాన్ని ముగించి వెళ్ళారు''

"అంటే....''

"ఇలా చెట్టుకు బంధించి చీమలకు ఆహారం కమ్మనమని నిర్దేశించి వెళ్ళారు. ఆ తర్వాత నేనూ నా కర్తవ్యాన్ని నిర్వహించాను''

"ఏమిటి మహాభోగా?''

"తపస్సు చేసుకున్నాను''

"ఎంత కాలంనుంచి?''

"తెలియదు. రోజులో, నెలలో, సంవత్సరాలో తెలియదు''

ఒక్కసారిగా సాష్టాంగపడ్డాడు సారంగుడు. "ఇంతటి చిన్నవయసులో మీకు ఈ తపస్సు చేయగల శక్తి ఎలా వచ్చింది మహాత్మా''

"విరక్తినుంచి. ఈ ప్రపంచమంటే నాకు అవలేశమయినా రక్తి లేదు. ఈ విరక్తియే మహా మనోబలాన్ని ప్రసాదించింది'' అన్నారు.

"ఎంత ఆశ్చర్యం?''

"ఆశ్చర్యం దేనికి సారంగా! ఈ భారతావనిలో నాలాంటివాళ్ళు కోకొల్లలు. మహాతపస్వులు, మోక్షకాములందరూ తమ చివరి జన్మగా ఈ భారతావనిలోనే జన్మించవలసివుంటుంది. ఈ కర్మభూమిలోనే పరిభ్రమించవలసివుంటుంది. చాలామందికి తెలియదు ఈ రహస్యం''

"... ... ...''

"ఈ భారతావనిలో జన్మ ఎత్తటమే ఒక మహదైక అదృష్టం సారంగా!

ఈ భూమిలో, ఈ ఆర్యావర్తం మినహాయించి మిగిలిన భూభాగం అంతా భోగభూమియే.

ఈ దేశంలో ఎవరయినా జన్మించాడంటే దాని సరియైన అర్థం భగవంతుడు మోక్షానికి చేరువగా తీసుకొని వెడుతున్నాడని''

సారంగుడు అత్యంత భక్తిశ్రద్ధలతో వింటున్నాడు.

"కలి విజృంభించబోతున్నాడు సారంగా! క్రమంగా తాపసుల సంఖ్య



చిన్నదాని పెద్ద కోరిక

మల్టీస్టారర్ సినిమాలంటే ఒకరి కంటే ఎక్కువమంది హీరోలు ఉంటారు. కాని, మల్టీ హీరోయిన్ సినిమాలో నటించాలని వుందంటున్నది అలియాభట్.

"ఇద్దరు హీరోయిన్లు ఉన్న సినిమాలు చేశాను. అయితే నాకు మల్టీ హీరోయిన్లుగల సినిమాలో నటించాలని ఉంది.

అందరూ హీరోయిన్లుండే వినోదాత్మక చిత్రంలో నటించాలన్న కోరిక ఉంది. కత్రినాకైఫ్, దీపికా పడుకొనెవంటి పవర్‌ఫుల్ హీరోయిన్లతో కలిసి నటిస్తే చాలా బావుంటుందని ఆశపడుతున్నాను.


వీళ్ళిద్దరితో నాకు మంచి స్నేహం కూడా ఉంది'' అంటూ ఈ చిన్నది మనస్సులోని పెద్ద కోరికను బైట పెట్టింది అలియాభట్.



2017 ఎన్నికల్లో అభివృద్ధి ఎజెండాతో వెళ్ళి ఓడిపోయాం... ఇప్పుడు కుల ఆధారిత ఎజెండాతో గెలిచాం.

-అఖిలేష్ యాదవ్, ఎస్.పి. అధ్యక్షుడు

ఫిట్‌నెస్ & డైట్



'టాయ్‌లెట్: ఏక్ ప్రేమ్ కథ' ఫేమ్ భూమిపడ్నేకర్ ఫిట్‌నెస్‌కోసం చాలా కష్టపడతానంటున్నది. "బాగా వర్కవుట్లు చేస్తుంటా. బ్యాడ్మింటన్ కూడా ఆడతాను. రన్నింగ్ లేదా వాకింగ్‌కు వెళుతుంటా.

సరైన ఆహారం తింటాను. ఆరోగ్యపూరితమైన జీవనశైలి అనుసరిస్తాను. ఇందుకోసం అవసరమైన పెట్టుబడులూ పెడతాను. చిన్న చిన్న అంశాలతోనే జీవితం బాగా మారిపోతుంది. ఉదయాన్నే ఓ ఆమ్లెట్, గ్లుటెన్-ఫ్రీ బ్రెడ్ స్లైస్‌తో రోజును ప్రారంభిస్తాను. లంచ్‌లో ఒక జొన్నరొట్టెను కూరగాయలు, పప్పుతో కలిపి తింటాను. డిన్నర్‌లో చికెన్ పదార్థం లేదా గ్రిల్డ్ ఫిష్ వుంటాయి" అంటూ తన వ్యాయామ, ఆహార అలవాట్లను వివరించింది.

తరిగిపోతుంది... ఒక్క ధర్మభూమి మాత్రమే తపోభూమి కాగలదు. అందుకని ఈ దేశంలో ధర్మాన్ని రక్షించి పెంపొందించగల చక్రవర్తి కావాలి సారంగా!"

సారంగుడు తల ఊపాడు.

"వెళ్ళి నీ యువరాజును నీ వెంట తోడ్కొనిరా!" అని చెప్పాడు. సారంగుడు మరోసారి వినయంగా తలవంచి మొక్కాడు.

'ఇతడు ఎవరోకాని సర్వజ్ఞుడు... ప్రశ్నించకుండా మారుమాటాడకుండా మౌనంగా ఆ మహా తపస్వి ఆజ్ఞను స్వీకరించటమే తన తక్షణ కర్తవ్యం"

సారంగుడు బయలుదేరాడు.

వెళుతున్న సారంగుడితో అన్నాడు.

"మీరిద్దరూ బయలుదేరుతున్నపుడు కుండపోతగా వర్షం కురుస్తుంది... అందుకని ఆగిపోవద్దు సుమా!"

సారంగుడు తల ఎత్తి ఆకాశంవైపు చూశాడు. ఎక్కడా వర్షం వచ్చే సూచనలు కానీ మేఘాలు కమ్ముకున్న వాతావరణం కాని లేదు.

సారంగుడు వినమ్రంగా- "పిడుగులుపడ్డా, భూప్రళయం వచ్చినా ఆగిపోం మహాభాగా...! మీ ఆజ్ఞాబద్ధులు అయేటట్టుగా ఆశీర్వదించండి, సంకల్పించండి" అని వెళ్ళిపోయాడు.

సారంగుడు ఎక్కడా ఆగకుండా ఆశ్రమానికి చేరాడు. అప్పటికి అపరాహ్ణం దాటి, సూర్యాస్తమయం మరో మూడు ఘడియలు వుండనగా సారంగుడు చేరాడు.

అంతవరకు యువరాజు అన్నపానీయాలు లేకుండా శిలావిగ్రహంలా ఉన్నచోటున కదలకుండా అన్ని ఘడియలు ఒకేచోట కూర్చున్నాడు. ఆ దృశ్యానికి సారంగుడు చలించిపోయాడు. "సముద్రుడు కూడా ఎవరో పూర్వజన్మలో నిస్సందేహంగా ఒక మహాపురుషుడే... ఇతడిలో ఉన్న పట్టుదల, దీక్ష సామాన్యమయినవి కావు"

"సముద్రా! నా వెంటరా!"

గురువు ఆజ్ఞను మారుమాటాడకుండా పాటించాడు సముద్రుడు. గురుశిష్యులిరువురూ బయలుదేరారు. అలా బయలుదేరి ఒక అర ఘడియ అయిందో లేదో ఒక్కసారిగా వాతావరణంలో పెనుమార్పు వచ్చింది. ఆకాశం మేఘావృతం అయింది.

చూస్తుండగా కొద్దిక్షణాల్లో కుండపోత వర్షం మొదలయింది.

సముద్రుడు వర్షంనుంచి రక్షించుకోవాలని ఓ చెట్టుకింద చేరాడు.

సారంగుడు ఆజ్ఞాపించాడు "బయల్దేరు సముద్రా!" అన్నాడు.

"బయట వర్షం తీవ్రంగా కురుస్తోంది" అన్నాడు సముద్రుడు.

"ప్రకృతి తన ధర్మాలను తాను నిర్వర్తిస్తోంది... మధ్యలో మనం ఆగిపోవటం దేనికి?"

"ఎక్కడకు గురుదేవా!"

"గమ్యానికి"

"గమ్యమా..." అయోమయంగా చూశాడు సముద్రుడు.

"అవును గమ్యస్థానానికి. అయినా గురువు ఆజ్ఞను ప్రశ్నించకూడదని తెలియదా సముద్రా!"

సముద్రగుప్తుడు మారుమాటాడకుండా సారంగుడ్ని అనుసరించాడు. సూర్యాస్తమయం అయి చీకటి కురుస్తున్న సమయములో ఎడతెగని ఆ వర్షంలో పూర్తిగా తడిసిపోయి, ఓ చెట్టు మొదలుకు రొప్పుకుంటూ చేరారు.

సారంగుడు వచ్చి ఆ జటాధారికి నమస్కరించాడు. గురువును అనుసరిస్తూ సముద్రుడు నమస్కరించాడు. సముద్రుడికి ఏమీ అర్థంకావటంలేదు. తాను ఎక్కడకు వచ్చాడో, ఎందుకు వచ్చాడో అర్థంకావటంలేదు!

అప్పటికి వర్షం పూర్తిగా తగ్గిపోయింది. ఆకాశంలో బహుశా సప్తమి చంద్రుడు కాంతులీనుతున్నాడు.

ఆ చంద్రకాంతికి వనమంతా విరిసిన ముద్దమందారంలా ఉంది. అరణ్యంలో నలువైపుల నుండి నానావిధ జంతువులు చేసే కూతలు భయంకరంగా కన్పడుతున్నాయ్.

ఎందుకనోగాని సముద్రగుప్తుడు ఒళ్ళంతా జలదరించినట్టయింది.

అన్ని ప్రాణుల దేహాలు దేవాలయాలే. కానీ
మానవుడు మహోన్నతమైన మందిరంలాంటివాడు.
దానిలోని దేవుణ్ణి ఆరాధించలేనివారు
ఏ ఇతర ఆలయాన్ని సందర్శించినా
ప్రయోజనం ఏమీ
వుండదు.

ఇంకా ఉంది

Whats App

ఓ బ్రహ్మచారి తన తండ్రితో :
"నేను పెళ్ళి చేసుకోను నాన్నా, నాకు ఆడ వాళ్ళంటే చాలా భయం" అన్నాడు.
తండ్రి : ముందు పెళ్ళిచేసుకో. తరువాత ఆ ఒక్క స్త్రీకే భయపడతావు. మిగిలిన స్త్రీలంద రిని ఇష్టపడతావు.

⌃

అమ్మాయి, దేవుడితో : "నేను పెళ్ళిచేసుకోను. నేను చదువుకున్నా, నా కాళ్ళమీద నేను నిల బడ్డాను. నాకు భర్త అవసరంలేదు. కాని అమ్మా, నాన్న పెళ్ళిచేసుకోమని ఒకటే పోరుపెడుతున్నారు. ఏం చెయ్యను?"
దేవుడు : నువ్వు సృష్టిలోనే అందమైనదానివి. ఆత్మగౌరవం ఎక్కువ.
ఏదైనా సాధించగలవు.
కాని నువ్వనుకున్నట్లు ఎల్లవేళలా జరుగదు. కొన్నిసార్లు మొత్తం నాశనమవుతుంది. మరి ఆ పరిస్థితులకు కారణమెవరని చూపిస్తావు? నిన్ను నీవు తిట్టుకుంటావా?
అమ్మాయి : లేదు.
దేవుడు : వెరీగుడ్, అందుకే నీకు మొగుడు కావాలి. అప్పుడు అబ్బాయి దేవుని అడిగాడు- "అదే పరిస్థితులు నాకొస్తే నేనెవరిని తిట్టాలి"
దేవుడు : నా సామ్రాజ్యం చాలా విశాలం నాయనా! నువ్వు పరిస్థితులు సరిగ్గా లేనందుకు ప్రభు త్వాన్ని తిట్టవచ్చు, కోర్టులను తిట్టవచ్చు, ఎకా నమినీ తిట్టవచ్చు, రాజకీయ నాయకులను తిట్ట వచ్చు, చివరికి నన్ను కూడా తిట్టవచ్చు.
కాని, గట్టిగా గుర్తుపెట్టుకో, పెళ్ళాన్నిమాత్రం తిట్టకూడదు నాయనా.

⌃

భార్య : ఎక్కడికెళుతున్నారు?
భర్త కోపంగా : ఆత్మహత్య చేసుకోవటానికి.
భార్య : మీతో ఒక సంచీ కూడా పట్టుకువెళ్ళ కూడదూ?
భర్త : ఎందుకు?
భార్య : ఒకవేళ మీ నిర్ణయం మార్చుకుంటే వచ్చే టప్పుడు అరకేజీ చింతపండు, కేజీ టమోటోలు తెస్తారని.

⌃

డాక్టర్ పేషెంట్‌తో : నీ కడుపునొప్పికి కారణం తెలియాలంటే 'సిటీ స్కాన్' చేయాలి.
పేషెంట్ : నా ఒక్కటి ప్రాబ్లమ్ కోసం 'సిటీ' అంతా స్కాన్ చేయాలా డాక్టర్. అంత ఖర్చు భరించటం నావల్లకాదు.



ఫిన్‌లాండ్ దేశంలో ఓ ఖాళీ రోడ్, ఓ బాట సారి యొకడు అలవాటుగా, సిగ్నల్ లేకుండా దాటబోయాడు. పక్కనే ఉన్న ఆ దేశం వ్యక్తి దాటవద్దు అన్నాడు.
మనవాడు "రోడ్డు ఖాళీగానే ఉందికదా...? దాటితే ఏం?" అన్నాడు.
అప్పుడా వ్యక్తి "పిల్లలు ఎవరైనా చూస్తారేమో" అన్నాడు.
మనవాడికి అర్థంకాలేదు. "పోలీ సులు చూస్తే సమస్య కాని, పిల్లలు చూస్తే ఏమిటి?"
"పోలీసులు చూస్తే క్రమశిక్షణ లేనందుకు 'ఫైన్' వేస్తారు. కానిపిల్లలు చూస్తే వాళ్ళు క్రమశిక్షణ తప్పి ఒక తరం పాడవుతుంది" అని చెప్పాడు ఫిన్‌లాండ్ మనిషి.
మనవాడు తేరుకోవడానికి కొద్ది సమయం పట్టింది. అదే భావితరాల్ని తయారుచేసే పద్ధతి. మనం గుర్తుపెట్టుకోవలసింది ఏమిటంటే- "మనం చెప్పింది పిల్లలు చేయరు, మనం చేసిందే పిల్లలు చేస్తారు" ◆

నేటి రాజకీయం :
కాబోయే భార్య : భర్త అనే ప్రత్యేక హోదా కావాలా? వరకట్నం అనే ప్యాకేజీ కావాలా?
రెండూ కుదరవు... ఒక్కటే కోరుకో.

⌃

డాక్టర్ : నీది, నీ భార్యదీ ఒకటే బ్లడ్ గ్రూపు.
భర్త : ముందే అనుకున్నా, ఒకటా, రెండా, ఇరవై ఏళ్ళనుండి నా రక్తం పీలుస్తూనే వుంది.

⌃

వయసు : చీమ, ఏనుగుతో : నీ వయసెంత?
ఏనుగు : ఐదేళ్ళు
చీమ : ఐదేళ్ళకే ఇంత పెద్దగా ఉన్నావేమిటి?
ఏనుగు : నేను రోజూ 'కాంప్లాన్' తాగుతాను. మరి, నీ వయసెంత?
చీమ : 30 ఏళ్ళు
ఏనుగు : అయినా, ఇంత చిన్నగా వున్నావే?
చీమ : నేను రోజూ 'సంతూర్' సబ్బు వాడతా!

⌃

రామాయణం : మన హక్కులకంటే బాధ్యత గొప్పదన్నది - రాము తత్వం
కష్టంలో కలిసి నడవాలన్నది - సీత తత్వం
కుటుంబ బాధ్యత పంచుకోమంటుంది
- లక్ష్మణ తత్వం
మనకు అండ నిలిచేవారికి అండ
- ఆంజనేయ తత్వం

⌃

ఒకచోట ఓ పోటీ జరుగుతోంది.
'శాంతి, ప్రశాంతత మరియు సంతోషం' అనే మూడు పదాలగురించి ఒక వాక్యం రాయాలి.
400 మందిని పక్కనపెట్టి జడ్జీలు ఆంజనేయు లుకు అవార్డు ప్రకటించారు.
అవార్డును బహూకరిస్తూ జడ్జీలు అతన్ని హత్తు కున్నారు.
అసలు ఆంజనేయులు ఏం రాశాడంటే...
"మా ఆవిడ నిద్రపోతోంది...."

⌃

ఆరోగ్య సుధ :
1. అధిక చింత, ఆందోళన 'గుండె'ను బలహీనం చేస్తాయి.
2. ఆందోళన, భయం శరీరంలో 'వాతం' పెంచు తాయి.
3. ఈర్ష్య, కోపంవల్ల శరీరంలో పిత్తం (వేడి) పెరిగి జీర్ణసంబంధ వ్యాధులు వస్తాయి.
4. దురాశ, అధిక ఆందోళన, ఒత్తిడి, కఫాన్ని పెంచి శ్వాసకోశ వ్యాధులకు కారణమవుతాయి. S

కదిలే బొమ్మల కబుర్లు

Review

1980 నాటి రంగస్థలం

మనకు నచ్చేటట్లు, జనం మెచ్చేటట్లు మలుపులు రాసుకుని కథను సినిమాటిక్‌గా మలుచుకుంటే అది సినిమా.

కథ దాని చిత్తానికి అది వెళ్తే జీవితం. సినిమాలకు అలవాటుపడిన జనం, జీవితాలను అనుభవిస్తూ, సినిమాలను చూసి సాంత్వన పొందడం అలవాటు చేసుకున్నారు. తెరపై జీవితాలను చూపిస్తే చూసే ఆసక్తిని పూర్తిగా తగ్గించుకున్నారు.

దాంతో జీవితాల్లోంచి వచ్చే కథలను తెరపైకి తీసుకురావడం మానేశారు. పక్కభాషల్లో అప్పుడప్పుడు వచ్చిన సినిమాలు చూసి, మనవాళ్ళమీద, మన సినిమాలమీద ప్రేక్షకులు సెటైర్లు వేసినాకూడా మన మేకర్లు ధైర్యం చేయడం తక్కువే. ఎందుకంటే మన ప్రేక్షకులకు ఉన్న పొరుగింటి పుల్లకూర అభిరుచిమీద అపార నమ్మకంతోనే.

ఇలాంటి టైమ్‌లో ఓ రియలిస్టిక్ పీరియాడికల్ మూవీని అందించాడు దర్శకుడు సుకుమార్. సింపుల్‌గా చెప్పాలంటే 80ల నాటి ప్రేమకథను, ఈనాటి అట్మాస్ఫియర్‌లో ఎలా అయితే దర్శకుడు త్రివిక్రమ్ 'అ... ఆ'సినిమాగా మార్చి చూపించాడో? 80ల నాటి గ్రామీణ నేపథ్యపు కథను అదే పాత అట్మాస్ఫియర్‌లో తీసి చూపించాడు దర్శకుడు సుకుమార్.

ఈ రెండింటిలో కామన్ పాయింట్ ఏమిటంటే, ఈ ఇద్దరు దర్శకులుకూడా అలనాటి కథలనే నమ్ముకున్నారు అన్నది. ఇంతకీ సుకుమార్ చెప్పిన 80ల నాటి కథేంటంటే... అనగనగా ఓ ఊళ్ళో ఓ ప్రెసిడెంట్ (జగపతిబాబు). ముప్పై ఏళ్ళుగా అతనే ప్రెసిడెంట్. ఊరివారందరికీ అతనంటే భయం.

అతగాడు క్రెడిట్ సొసైటీని తన చేతిలో ఉంచుకుని, రైతుల అప్పులు డబుల్ డబుల్ చేస్తూ, దోచుకుంటూవుంటాడు.

ఇలాంటి టైమ్‌లో అతనికి ఎదురుతిరగాల్సిన పరిస్థితి వస్తుంది కుమార్‌బాబు (ఆది పినిశెట్టి),అతని తమ్ముడు చిట్టిబాబు (రామ్‌చరణ్)లకు. దాంతో ప్రెసిడెంట్‌పదవికి పోటీకి దిగుతాడు కుమార్‌బాబు. ఈ నేపథ్యంలోనే హత్యకు గురవుతాడు.

జనాలు ఆగ్రహించడంతో ఊరువదిలి పరార్ అయిపోతాడు ప్రెసిడెంట్. ఆ తరువాత ఏమైంది అన్నది మిగిలిన కథ.

'రంగస్థలం' సినిమా కాలం 1980వ దశాబ్దం. కేవలం సినిమా కాలంమాత్రమే కాదు, కథ కూడా ఆ కాలానికి సంబంధించినదే. అలనాటి 'మన వూరి పాండవులు', 'ప్రాణం ఖరీదు' లాంటి సినిమాలు గుర్తుకువస్తాయి 'రంగస్థలం' సినిమా చూస్తుంటే.

పైగా కథలో చూపించిన గ్రామీణ పరిస్థితులు కానీ, ఇతరత్రా వ్యవహారాలు కానీ ఇప్పుడు లేవు. బహుశా ఈ కథను ఇలాగే తీయాలంటే 1980 నాటి కథగా చూపించాల్సిందే.

అందుకే ఆనాటి గ్రామాన్ని డిజైన్‌చేసి, పీరియాడికల్‌సినిమాగా తీయాల్సివచ్చింది.'రంగస్థలం'సినిమా తొలి సగం అంతా సమస్యను ఎస్టాబ్లిష్ చేసి, కన్‌ఫ్లిక్ట్



కుటుంబచరిత్ర కావాలి

తన కుటుంబ చరిత్ర, ఫ్యామిలీ ట్రీ గురించి తెలుసుకోవడానికి అమీజాక్సన్ ఒకటే ఆతృత పడుతున్నది. అందుకోసం ఇప్పటికే క్రోమోజోమ్ డిఎన్ఎ టెస్ట్ కూడా చేయించేసుకున్నదట.

ఇది నాన్నవైపు పూర్వీకుల్ని తెలుసుకోవడానికి ఉపకరించే పరీక్ష కాగా, అమ్మ వైపు వివరాలకోసం మైటోకాండ్రియల్ డిఎన్ఎ టెస్ట్ అవసరమవుతుంది.

"నన్ను చాలామంది, నువ్వు ఇంగ్లండ్ అమ్మాయి మాదిరి లేవు. నీలో ఆ పోలికలు అంత స్పష్టంగాలేవు అంటున్నారు. 1990లో మా నానమ్మ పోర్చుగల్‌లో వుండేవారు. అంతకుముందు సంగతి తెలియదు.

అందుకే నా ఫ్యామిలీ గురించి తెలుసుకోవడం నాకు ముఖ్యం.మా నాన్నగారివైపు గురించి తెలుసుకోవాలని వుంది. కష్టమని తెలిసినా ప్రయత్నిస్తున్నా" అని చెప్పింది అమీజాక్సన్. ◆

మా సమస్యలు అర్థంకావు


నటీనటుల గురించి అనేక అపోహలు ఉంటున్నాయంటున్నది పరిణీతి చోప్రా. మేము ఎప్పుడూ కోపాన్ని ప్రదర్శిస్తామని, విపరీతమైన యాటిట్యూడ్ కలిగివుంటామని, కాబట్టి మమ్మల్ని హ్యాండిల్ చెయ్యడం కష్టమని భావిస్తుంటారు.

కాని, ఇవేమీ నిజం కాదు. నటీనటులు చాలా హంబుల్‌గా వుండే వ్యక్తులు. పబ్లిక్ కళ్ళన్నీ మామీద కేంద్రీకృతం అయివుంటాయి కాబట్టి, చాలా జాగ్రత్తగా వుండాల్సివస్తుంది.

మాకు ఉండే ఇబ్బందులు మాకు ఉంటాయి. ఈ కారణంగా మా ధోరణిని తప్పుపట్టడం, అపార్థం చేసుకోవడం సరయినది కాదు.

మా సమస్యలు బయటివారికి అర్థంకావు" అంటూ ఆవేదన వ్యక్తం చేసింది పరిణీతిచోప్రా. ◆





ఫిక్స్ చేయడంవరకు సరిపోతుంది. ఇందులో చిట్టి బాబు ప్రేమవ్యవహారం, అతగాడికి ఉన్న వినికిడి సమస్య కారణంగా వచ్చే ఫన్‌ను మిక్స్‌చేశారు.అందు వల్ల పెద్దగాఎక్కడా ఎమోషన్ కంటెంట్ ఉండదు.

ఎక్కువగా కనిపించేది ఎంటర్‌టైన్‌మెంట్ పార్టే. అందువల్ల ప్రేక్షకులు పూర్తిగా ఎంజాయ్‌చేస్తారు.

సినిమా ద్వితీయార్థంలోకి ప్రవేశించాక రాజకీయాలు, ఎన్నికలు, ఎమోషన్ మొదలవుతాయి. ఇక్కడ కొంచెం నిడివి గుర్తుకువస్తుంది. అయినా 80ల నాటి వాతావరణం, సామాజిక పరిస్థితులు అన్నీ కలిసి కాస్త మెస్మరైజ్ చేస్తాయి. అలాంటి టైమ్‌లో క్లయిమాక్స్ బలంగా ఆకట్టుకుంటుంది.

ఎప్పుడైతే సినిమా ముగిసేముందు బలమైన ముద్రపడుతుందో ఆ సినిమా విజయం కాస్త సులువు అవుతుంది. ఇక్కడ కూడా జరిగింది అదే. సినిమా ముగింపు జనాలను ఆకట్టుకుని, బయటకు వచ్చినతరువాత కాసేపు వెన్నాడుతుంది.

మొత్తంమీద చూసుకుంటే సినిమాకు, కథేమీ పెద్ద బలం కాదు. ఆ కథను ఆలంబన చేసుకుని, సినిమా తయారుచేసేందుకు వాడుకున్న హంగులే పెద్ద బలం. 1980ల నాటి గ్రామీణ వాతావరణాన్ని, వస్తువులను తిరిగి కళ్ళముందుకు తెచ్చిన ఆర్ట్ డైరెక్టర్ రామకృష్ణ

సినిమాలో నాలుగు మంచి పాటలు, బలమైన నేపథ్య సంగీతం అందించిన దేవిశ్రీ ప్రసాద్, అందమైన దృశ్యకావ్యంగా కథను చూపించిన సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, నటించిన ప్రతిఒక్కరినుంచీ బలమైన నటనను తీసుకున్న దర్శకుడు సుకుమార్, ఇవీ సినిమాకు అసలుసిసలు బలం.

అన్నింటికీమించి ఇప్పటివరకు హీరోగానే కనిపించిన రామ్‌చరణ్, ఈ సినిమాతో పరిపూర్ణనటుడు అనిపించుకున్నాడు. సినిమా మొత్తం తానై విజృంభించేశాడు. అసలు ఇన్నిరకాల వేరియేషన్ల ఆ పాత్ర కోసం చూపించి, చిట్టిబాబు అంటే ఇలాగే ఉంటాడు కాబోలు అని అనుకునేలా చేశాడు.

సమంత లాంటి గ్లామరస్ హీరోయిన్ ఇలాంటి డీగ్లామర్ రోల్‌చేయడం విశేషమే.జగపతిబాబు ఎన్నో వైవిధ్యమైన పాత్రలు చేసివుండొచ్చుకానీ, ఇలాంటి సెటిల్డ్ పాత్ర చేయడం ఇదే తొలిసారేమో? ఇక చిన్న చిన్న నటులదగ్గర నుంచి అనసూయ, బ్రహ్మాజీవరకు అందరూ అద్భుతమైన పెర్‌ఫార్మెన్స్ ఇచ్చారు.

ఎప్పుడైతే ప్రతి ఒక్క టెక్నీషియన్, ప్రతి ఒక్క నటుడు పూర్తిస్థాయిలో తమ ప్రతిభ ప్రదర్శించారో, సినిమాకు మంచి మార్కులు పడిపోయాయి.

ప్రేక్షకులు ఓ విధమైన మ్యాజిక్ చూసి అనుభూతికి గురయ్యారు. దాంతో సినిమా పాస్ అయిపోయింది. అయితే లాజికల్ లాగుడు లాగితే సినిమా కథలో చాలా లోపాలు కనిపిస్తాయి. కానీ ఓ మంచి ప్రయత్నం చేశారు కనుక ఇక ఆ లాజిక్ లోపాలు అన్నీ పక్కనపెట్టేయాల్సిందే.

అయితే తొలిసగంలో అక్కడక్కడ రెండునుంచి అయిదునిమిషాలు, మలిసగంలో ఓ పాట, కొన్ని చిన్న బిట్‌లు కట్‌చేస్తే, నిడివి కనీసం పదినుంచి పదిహేనునిమిషాలు తగ్గుతుంది. అప్పుడు మూడు గంటల సినిమా అనే భయం కాస్త తప్పుతుంది.

దర్శకుడు సుకుమార్ కృషిని ప్రత్యేకంగా మెచ్చుకోవాలి. కొన్ని కొన్ని సన్నివేశాల్లో చిన్న చిన్న డీటైల్స్ విషయంలో కూడా తీసుకున్న కేర్ చూస్తే ముచ్చటేస్తుంది. ఇలాంటి కేర్, సినిమా పొడవునా కనిపిస్తుంది. సంభాషణల్లో ఎమోషన్‌లు ఎంతగా పండాయో, పల్లెటూరి సరసాలు, ద్వంద్వార్థాలు కూడా కాస్త బాగానే దొర్లాయి.

మొత్తంమీద చూసుకుంటే, కాస్త వైవిధ్యమైన సినిమాతీసే ప్రయత్నం మనవాళ్ళు కూడా చేయవచ్చు కదా? అనే సవాల్‌కు సమాధానం 'రంగస్థలం'.

ప్లస్‌పాయింట్స్...
రామ్‌చరణ్
సంగీతం
దర్శకత్వం... ఇంకా చాలా

మైనస్‌పాయింట్స్...
నిడివి
ద్వితీయార్థంలో కొన్ని సీన్లు

పంచ్‌లైన్
స్టేజీ ముస్తాబు అదిరింది ◆

పెళ్ళి ఆలోచనే లేదు ☆

ఓ దశలో కెరీర్‌లో పరుగులు పెట్టేసిన పంజాబీ బొమ్మ ఛార్మీకి రానురాను అవకాశాలు సన్నగిల్లిపోయాయి. ఎన్నో ఆశలతో చేసిన సినిమాలూ తుస్సుమనడంతో ఇక సినీనిర్మాణం వైపునకు దృష్టి సారించింది. ఇవన్నీ పక్కన పెట్టేస్తే, పెళ్ళిగురించి గట్టిగా తన అభిప్రాయాన్ని వెల్లడించింది.

తాను పెళ్ళేచేసుకోనంటూ ఓ స్టేట్‌మెంట్ విసిరింది. తాను పరిశ్రమలో ఓ వ్యక్తిని ప్రేమించానని, రెండు అంశాలదృష్ట్యా అది విఫలమయిందని, ఒకవేళ పెళ్ళి చేసుకున్నా విడిపోవాల్సివచ్చేదని, దీంతో తనకు ప్రేమ,పెళ్ళిపట్ల నమ్మకం పోయిందని చెప్తోంది.

అంతేకాదు తన వ్యక్తిగతజీవితాన్ని ఇంకొకరు లీడ్‌చేయడం, అతని కోసం సమయాన్ని కేటాయించడం, ఇంటిపనులు చూసుకోవడం లాంటివి తనకు చేతకావని, అందుకే పెళ్ళిచేసుకోనంటూ వెరైటీగా చెప్పింది. ఇంతకూ తను ప్రేమించిన వ్యక్తి మంచివాడే నంటూ కితాబు ఇచ్చింది. ◆



వ్యక్తిగతం అవసరమా ☆

వ్యక్తిగత విషయాల్లోకి ప్రతి ఒక్కరూ దూరిపోయి ఏవేవో ఊహాగానాలతో మాట్లాడేయడం గోవా బ్యూటీ ఇలియానాకు అస్సలు నచ్చలేదట. నా గురించి ఆండ్రూ నీబోన్ గురించి రకరకాల వార్తలు రాశారు. వాటిలో ఊహాగానలే ఎక్కువ.

మా వ్యక్తిగత విషయాల్లో జోక్యం అవసరమా? నా వ్యక్తిగతం గురించి అందరితోనూ చర్చించడానికి నేను అస్సలు ఇష్టపడను" అంటున్న ఇల్లీ సినీరంగం గురించీ సుదీర్ఘంగా చెప్పుకొచ్చింది.

"నా దృష్టిలో సినీరంగం అనేది అందరికీ సరిపోయేది కాదు. ఇక్కడ పైకి రావాలంటే ఏం చేయాలన్న విషయంలో ప్రత్యేకించి పద్ధతులూ, పుస్తకాలూ ఏవీ ఉండవు. ఇప్పుడు ఇక్కడ మరింత పోటీ పెరిగింది. సినీజీవితం, కెరీర్ పూలపాన్పు అయితే కాదు" అని చెప్పింది ఇలియానా. ◆





పర్ఫ్యూమ్‌లు అంటే పిచ్చి ☆

'సవ్యసాచి' హీరోయిన్ నిధి అగర్వాల్‌కు పర్ఫ్యూమ్‌లంటే చెప్పలేనంత మోజు అట. ఖచ్చితంగా నెలకో కొత్త పర్ఫ్యూమ్ బాటిల్ మార్చాల్సిందేనంటున్నది. "నచ్చిన పర్ఫ్యూమ్ ఏది అని అడిగితే అస్సలు చెప్పలేను. ఎందుకంటే ప్రతి ముప్పయ్ రోజులకూ ఒక్కటి మార్చేస్తుంటా.

అలా కొత్తవాటిని ఎన్ని తెచ్చానో కూడా అస్సలు గుర్తేలేదు. 'టాయ్‌లెట్', 'ఏక్‌ప్రేమ్‌కథ' చిత్ర దర్శకుడు తీయబోయే తదుపరి సినిమాలో నేనే హీరోయిన్. టైటిల్ ఇంకా ఖరారు చేయలేదు.

సినిమా జూన్‌లో మొదలవుతుంది" అని ఎంతో సంతోషంగా చెప్పింది నిధి అగర్వాల్. ◆

ఎలా ఆడుతున్నాయి? ☆

- సమ్మర్ సీజన్ ఇప్పుడే ప్రారంభమైంది. పరీక్షలు ముగిశాయి కాబట్టి, ఇక థియేటర్లు కాస్త కళకళలాడే అవకాశం వుంది.
- 'కిర్రాక్ పార్టీ' ఏవరేజ్‌గా మిగిలింది.
- 'ఎమ్మెల్యే' సినిమాను తక్కువ రేట్లకు అమ్మడంతో, అమ్మిన రేట్ల మేరకు ఇప్పుడిప్పుడే బయ్యర్లు సేఫ్‌జోన్‌కు చేరుతున్నారు.
- 'రంగస్థలం'లాంటి పెద్ద సినిమా ఈ వారం విడుదలయింది. వరల్డ్ వైడ్‌గా దాదాపు 80 కోట్ల మేరకు థియేటర్ రైట్స్ అమ్ముడుపోయిన సినిమా ఇది. అంటే ప్రపంచవ్యాప్తంగా దగ్గర దగ్గర వందకోట్లు వసూలుచేయాలి. ఎలావుంటుందో చూడాలి. ◆


బ్యూటీ సీక్రెట్స్ ☆

ఎప్పుడు చూసినా నాజూగ్గా, మెరుపులీనుతూ కనపడే దీపికా పడుకునే తన బ్యూటీ సీక్రెట్స్‌ను ఇలా వివరించింది. "ఉదయం లేస్తూనే ఒక గ్లాసు మంచినీళ్ళు తాగడంతో నా దినచర్య మొదలవుతుంది. ఎటువంటి పరిస్థితుల్లోనూ బ్రేక్‌ఫాస్ట్ మానను. ఇడ్లీ, గుడ్లు లేదా దోసె తింటాను.

ప్రధానంగా మూడు భోజనాలు చేయడం నాకు అలవాటు. పుచ్చ, ద్రాక్ష, మామిడి వంటి తాజా పండ్లతో పాటు ఆకుకూరలతో సింపుల్‌గా తింటుంటా.

భోజనంలో అన్నం, రొట్టె, పప్పు, కాయగూరలు ఉంటాయి. భోజనాల నడుమ ఎక్కువ విరామాలు తీసుకోను. సమతులాహారంతోపాటు వ్యాయామాలు చేస్తాను. మంచి స్కిన్‌కేర్ ఉత్పత్తులు వాడతాను. సహజసిద్ధమైన ఉత్పత్తులకే ప్రాధాన్యం ఇస్తా.

ఎనిమిదినుంచి పదిగ్లాసులు మంచినీరు తాగుతాను. వారానికోమారు గోరువెచ్చని కొబ్బరినూనె లేదా బేబీ ఆయిల్‌తో మసాజ్ చేసుకుంటాను. దీని వల్ల మృతకణాలు తొలగిపోయి చర్మానికి నిగారింపు వస్తుంది" అంటూ వివరించింది.



చివరి రోజుల్లో...

ఒకనాటి బాలీవుడ్ అందాల భామ పర్వీన్‌బాబీ. హీరోయిన్స్‌లో తొలి బాలీవుడ్ సూపర్‌స్టార్. చూపులకు విదేశీ వనిత పోలికలు, పుట్టింది సాంప్రదాయ గుజరాతీ ముస్లిమ్ కుటుంబంలో.

పాశ్చాత్య దుస్తుల్లో అద్భుతంగా ఇమిడిపోయే అందమయిన శరీరం ఆమెది.

చక్కగా మలచిన శిల్పంవంటి ఆ శరీరం, ముఖ వర్చస్సు, అందమయిన నవ్వు ఆమెకు మోడలింగ్ ఆఫర్స్‌ని తెచ్చిపెడితే, ఒకే ఒక్క సంవత్సరం మోడలింగ్ తర్వాత సినిమా ఆఫర్ వచ్చింది.

పర్వీన్ నటించిన తొలి సినిమా 'చరిత్ర'లో హీరో ఒకనాటి క్రికెటర్ సలీమ్ దురానీ. అంతకుముందే క్రికెట్‌లో అద్భుతంగా ఆ రాజస్థానీ క్రికెటర్‌ని సినిమా హీరోగా ఎందుకు పరిచయం చెయ్యాలనుకున్నారో తెలియదు. అతని సరసన కొత్త హీరోయిన్‌కోసం వెతికి పర్వీన్‌బాబీని ఎంపికచేశారు.

ఆ సినిమా అట్టర్ ఫ్లాప్. సాధారణంగా తొలి సినిమా ఫ్లాప్ అయితే అందులో హీరోయిన్‌కి 'ఐరెన్ లెగ్' ముద్ర వేస్తుంది సినిమా ఇండస్ట్రీ. కాని అటువంటి ప్రమాదం పర్వీన్‌కి కలగలేదు. ఆమెలోని గ్లామర్ వెనువెంటనే సినిమా ఛాన్స్ ఇచ్చింది.

ఆ సినిమా పోతేనేం అందమైన పిల్ల అయితేనూ అని 'మజబూర్' సినిమాలో బుక్ చేశారు.

అమితాబ్ సరసన చేసిన ఆ సినిమాతో పర్వీన్‌కి గుర్తింపు రావటమే కాదు, హిందీ హీరోయిన్ ఇమేజ్‌నే మార్చివేసింది. నాటివరకు ఉన్న హీరోయిన్స్ డ్రస్‌లకు, హెయిర్‌స్టైల్స్‌కి భిన్నంగా పర్వీన్‌బాబీ, 'జీనత్ అమన్'లో హాలీవుడ్ హీరోయిన్‌ల మేకప్, దుస్తులతో ప్రేక్షకులకు కనువిందు చేశారు.

'మజబూర్' తర్వాత పర్వీన్‌బాబీ డిమాండ్ పెరిగింది. ప్రముఖ హీరోలందరూ పర్వీన్ సరసన నటించేందుకు ముందుకు వచ్చారు.

1974 నుండి దాదాపుగా పదిసంవత్సరాలపాటు ఆమెకు పలు సూపర్ డూపర్ హిట్స్ దక్కాయి. అమితాబ్‌తో ఏడు సినిమాలు చేసింది.

శశికపూర్, ధర్మేంద్ర, ఫిరోజ్‌ఖాన్‌వంటి టాప్ హీరోలతో చేసింది. ఇద్దరు హీరోయిన్లు ఉన్న సినిమాలో కూడా పర్వీన్‌బాబీదే పైచేయిగా ఉండేది.

హేమమాలిని హీరోయిన్‌గా పర్వీన్‌బాబీ రెండవ హీరోయిన్‌గా చేసిన 'క్రాంతి' సినిమాలో గుర్తింపు హేమమాలినికన్నా పర్వీన్‌బాబీదే.

సినిమాలో మంచి ఊపుమీదున్నప్పుడే పర్వీన్ బాబీ ప్రేమలో పడింది. ఆమె తొలి ప్రేమికుడు విలన్ పాత్రలు వేస్తున్న డానీ నేపాలీ జాతికి చెందిన వాడు. దాదాపు మూడేళ్ళ ప్రేమ వ్యవహారం గడిచాక వారిద్దరూ విడిపోయారు.



పర్వీన్ బాబీ (1949-2005)

ఆ తరువాత కబీర్ బేడీ పర్వీన్ జీవితంలోకి ప్రవేశించాడు. అతనితో రెండు మూడేళ్ళపాటు జీవితం కొనసాగిస్తున్న సమయంలో హీరో అమితాబ్‌తో సంబంధాలు పెట్టుకుంది పర్వీన్. ఏ కారణం చేతనో అమితాబ్ ఆమెను వదిలేశాడు.

పర్వీన్‌బాబీకి దొరికిన నిజమయిన ప్రేమికుడు మహేష్‌భట్. అప్పటికి అతను అవకాశాలు లేని దర్శకుడు. ముప్పైల వయసులో పడిన పర్వీన్‌లో మానసిక సమస్యలు మొదలయ్యాయి.

మహేష్‌భట్ ఆమెను అమెరికా తీసుకువెళ్ళి చికిత్స చేయించినా, వాతావరణ మార్పుకు బెంగళూరులో కాపురం పెట్టించినా పర్వీన్‌బాబీలో మానసిక ఇబ్బంది తగ్గలేదు. తనకేదో ప్రమాదం జరగబోతుందన్న భయం. ఎవరో తనను చంపేందుకు వస్తున్నారన్న ఆందోళన. చీకటిగదిలో ఆత్మరక్షణకు ఒక చాకు పట్టుకుని కూర్చునేది.

> తనకేదో ప్రమాదం జరగబోతుందన్న భయం. ఎవరో తనను చంపేందుకు వస్తున్నారన్న ఆందోళన. చీకటిగదిలో ఆత్మరక్షణకు ఒక చాకు పట్టుకుని కూర్చునేది. పర్వీన్‌కి పిచ్చిపట్టిందన్న వార్త గుప్పుమంది. బాలీవుడ్ ఇండస్ట్రీ పర్వీన్‌ని వదిలేసింది.

పర్వీన్‌కి పిచ్చి పట్టిందన్న వార్త గుప్పుమంది. బాలీవుడ్ ఇండస్ట్రీ పర్వీన్‌ని వదిలేసింది.

1976లో ఆమె అందాన్ని పొగుడుతూ టైమ్ పత్రిక కవర్ పేజీ కథనం రాస్తే, 1983కల్లా పిచ్చి చూపుల పర్వీన్‌బాబీ అయింది.

1983లో హఠాత్తుగా అమెరికా పారిపోయింది. ఆమె ఆధ్యాత్మిక గురువుగా స్వీకరించిన యు.జి.కృష్ణమూర్తితో ప్రయాణం చేసింది. అమెరికాలో ఉండగా ఎయిర్‌పోర్టులోని ఆమె ప్రవర్తనకు అరెస్టుచేసి, బేడీలు తగిలించి పిచ్చాసుపత్రికి తరలించారు.

అలా ఎక్కడ తిరిగిందో, ఏం చేసిందో, ఎలా బ్రతికిందో తెలియదు. అందం పోయింది. రూపం మారిపోయింది. చూపులు పిచ్చిచూపులయ్యాయి.

ఆరేళ్ళతర్వాత హఠాత్తుగా విమానం దిగిన పర్వీన్ బాబీని ఎవరూ గుర్తుపట్టలేదు. ఆ విషయం ఆమెకు అర్థమైంది. 'నేనే పర్వీన్‌బాబీ'ని అంటూ ఒక కాగితం మీద రాసుకుని విమానాశ్రయంలో తన సెక్రటరీ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి.

జుహులోని కలుమాల్ ఎస్టేట్‌లో పెంట్‌హౌస్‌లో ఒంటరి జీవితం మొదలుపెట్టింది. ఎప్పుడూ భయమే. ఎవరో తనని చంపేస్తారని ఆందోళన.

ఆందోళన, భయంనుండి దూరం చేస్తామంటూ కొందరు క్రైస్తవ మతప్రచారకులు దగ్గరయ్యారు. 1990ల్లో వారి ప్రభావాన క్రైస్తవంలోకి మారింది. అసలు పిచ్చితగ్గలేదుగాని కొత్త పిచ్చి పట్టుకుంది.

ఎప్పుడూ ఏదో మతగ్రంథం చదివి ఏవేవో పణిగేది. ఐతే ఆమెకు ఆర్థిక ఇబ్బందులు లేవు. సంపాదన బాగున్న రోజుల్లో తెలివిగా పెట్టిన పెట్టుబడులు ఆమెకు తగినంత రాబడి ఇచ్చేవి. విలాసవంతంగానే గడిపేది. లావెక్కిన శరీరం డయాబెటిస్‌ని తెచ్చింది. చివరి ఆరేడు సంవత్సరాలు అస్సలు ఇల్లు వదిలి రాలేదు. చక్రాల కుర్చీలో ఇంట్లో తిరిగేది.

కాలికి గాయం అయింది. అది కురుపుగా మారి గాంగ్రిన్ ఏర్పడింది. ఆ గాయానికి తనకుతానే ఏదో మందు పూసుకుని శుభ్రం చేసుకునేది.

ఆమె ఫ్లాట్‌లో లైట్లు వెలగటంలేదన్న ఫిర్యాదుతో పోలీసులు తలుపులు పగలగొట్టి చూస్తే మంచం మీద పడివుంది. మరణించి కనీసం మూడురోజులు అయివుంటుందన్నారు. ఆమె తరఫువారు అంటూ ఆ క్షణంలో ఎవరూ రాలేదు.

మాజీ ప్రేమికుడు మహేష్‌భట్ అంత్యక్రియలు జరిపించేందుకు బాధ్యత తీసుకున్నాడు. ఆమె మాట ప్రకారం క్రైస్తవ విధానంలో అంత్యక్రియలకు సిద్ధం చేస్తుంటే, ముస్లిమ్‌లు, ఆమె బంధువులు వచ్చి అభ్యంతరంపెట్టి ముస్లిమ్ కబ్రిస్థాన్‌కి తీసుకువెళ్ళారు.

బ్రతికుండగా పట్టించుకున్నవారు లేరు. మరణం తర్వాత మతప్రాతిపదికన పోట్లాడుకున్నారు. అదీ మన సమాజం. ఆ తరువాత పర్వీన్‌బాబీ ఆస్తుల పంపకంలోనూ బంధువులు గొడవపడ్డారు. అటువంటి పిచ్చిలోకంలో నుండి పర్వీన్‌బాబీ త్వరగా వెళ్ళిపోయి మంచిపనే చేసింది.

ఈ శీర్షిక మీదే

ఉత్తమ ప్రశ్నకు ₹ 500,
ప్రతి ప్రశ్నకు ₹ 300
బహుమతి

ఉత్తమ ప్రశ్న-సమాధానం

- ఎ.అశోక్‌కుమార్, హైదరాబాద్

చీపురుది ఏ నక్షత్రం?
మూల నక్షత్రం.

- ఎస్.సుభాష్ చంద్రబోస్, విశాఖపట్నం

'సినీ జీవితానికీ', 'నిజజీవితానికీ' తేడా?
సినిమాల్లో చాలా 'కష్టాల' తర్వాత పెళ్ళవుతుంది... 'నిజజీవితంలో' పెళ్ళి తర్వాత కష్టాలు మొదలవుతాయి.

- వై.శ్రీలక్ష్మీ సరోజ, రాయకుదురు

వడియాలు వేసవికాలం పెడతారెందుకు?
వర్షాకాలం కొట్టుకుపోతాయని.

- డి.వి.చంద్రశేఖర్, కర్నూలు

తెలివైన గూఢచారి?
సీక్రెట్ మెసేజ్‌ని డాక్టర్ చేత రాయించి పంపేవాడు.

- పి.స్వర్ణలత, గాజువాక

'పచ్చపోటు' అంటారెందుకు?
'పచ్చనిచెట్ల'ను నరికి తయారుచేస్తారు కాబట్టి.


- ఎస్ఎస్.సుభాష్ చంద్రబోస్, విశాఖపట్నం

పిల్లలు పెద్దలకు నేర్పే పాఠాలు?
నోరారా ఏడవడం, మనసారా నవ్వడం, 'కడుపారా' 'తినకపోవడం'.

- ఎ.ఆరాధ్య, హైదరాబాద్

ఎత్తుకు పై ఎత్తంటే?
బ్రా.

ఈ కార్టూన్ మీదే



B హ్యాపీ



"ఏమిట్రా అది చేప పిల్లలను నీళ్ళలో నుండి తీసి బయటపడేశావు" అడిగాడు మనవడిని.

"అవి నీళ్ళలో అటూ ఇటూ తిరుగుతూ కొట్టుకుంటున్నాయి తాతయ్యా... ఆపదలో వున్నవాటిని ఆదుకోవాలన్నావు కదా అందుకు"

'అంత సంతోష వార్త చెప్పినా మీ ఆయనేమిటే ముఖం అలా ముడుచుకుని కూర్చుంటాడు'

'అదా ఆయనకీ మధ్య షుగర్ వచ్చింది. అందుకని స్వీట్ కబుర్లు నచ్చటం లేదే...'

'చదువుకోవటం వల్ల లాభం చెప్పరా!' అడిగాడు డి.ఇ.ఓ. స్కూల్ ఇన్‌స్పెక్షన్‌లో.

'ఏ సినిమాహాల్లో ఏ సినిమా ఆడుతోందో పోస్టర్‌లో చదివి తెలుసుకోగలుగుతాం సర్'

చిలుకను తెచ్చి దానికి బాగా శిక్షణ ఇచ్చిమాటలు నేర్పించాడు. ఆ విషయం అందరికీ గర్వంగా ప్రదర్శించాలని ఒక రోజున మిత్రులందరినీ ఆహ్వానించాడు. అందరూ వచ్చినతర్వాత చిలుకను 'హలో' అంటూ పలకరించాడు.

ఎంతసేపు పలకరించినా అది మాట్లాడటం లేదు. విసుగుపుట్టి 'ఏమైందేనీకు' అని గట్టిగా అరిస్తే,

'సరిగా తిండిపెట్టవు గాని నీవు అడిగినప్పుడల్లా మాట్లాడాలా 'పో...' అంటూ అటు తిరిగింది.

'ఒకే ఇంటిలో వరసగా నాలుగు సార్లు దొంగతనం చేశావా!' అంటూ బోనులో వున్న దొంగను గద్దించాడు జడ్జి.

'అవును సార్... ఎప్పటికైనా వాళ్ళ ఫ్యామిలీ దొంగగా గుర్తింపు పొందాలన్న తపన సార్ నాది'

'మీ ఆవిడ హార్మోనీ వేసుకుని సంగీతసాధన చెయ్యటం మాన్పిస్తారా లేదా' అంటూ చుట్టుపక్కల వాళ్ళంతా వచ్చి వెంకట్రావ్ మీద ఎగబడ్డారు.

కాని పక్క పోర్షన్‌లో వుండే పాణి మాత్రం వాళ్ళతో కలవకపోవటం ఆశ్చర్యం వేసి 'ఏమి మీరు ఫిర్యాదు చెయ్యలేదు' అని అడిగాడు.

'మీ ఆవిడ పాట ఎత్తగానే అదిగో బూచి అంటూ మా పసిపిల్లలను ఈజీగా నిద్రబుచ్చుకుంటున్నాం' అన్నాడు వెంకట్రావ్.

చర్చికి రోజు వెళ్ళివచ్చిన జోసెఫ్ ఆ తర్వాతపిచ్చి పిచ్చి పనులు చేయటం మొదలుపెట్టాడు. ఏమిట్రా ఆ పాపపుపనులు అని తండ్రి గద్దిస్తే పాపప్రక్షాళన బాధ్యతప్రభువుది అని పాస్టర్‌చెప్పారుకదా డాడీ...

'మన హైస్కూల్ ఫంక్షన్‌కి ఎవరికైనా పెద్దపేరున్న వ్యక్తిని గెస్టుగా పిలుద్దాం' అన్నాడు హెడ్మాస్టర్.

పిల్లలంతా వెళ్ళి నల్లగా, సన్నగా వున్న ఒకాయన్ని తెచ్చి 'ఈయనేనండి మన గెస్ట్' అన్నారు.

'ఏమిట్రా ఆయన మన గెస్ట్ ఏమిటి!' అన్నాడు హెడ్మాస్టర్. 'మరే కదండీ పెద్ద పేరున్న వారినన్నారు. ఈయన పేరు వీర వెంకట అన్నవరపు రమా సత్యానందం సార్'

ప్రతి వైఫల్యం మనల్ని
విజయానికి మరింత
చేరువ చేస్తుంది.

SWATI SAPARIVARA PATRIKA PRINTED AT ANIL SWATI PRESS AUTONAGAR VIJAYAWADA
RNI 38008 / 1984 REGD NO VJ / 025 / 2018-20